# కర్మాతీతస్థితి యొక్క గుర్తులు.... 18-1-87

బంధన్ముక్తులుగా తయారుచేసే, స్నేహ సాగరుడైన బాప్‌దాదా గీతా పాఠశాలలకు నిమిత్తమైన సేవాధారి పిల్లల సమ్ముఖంలో మాట్లాడుతున్నారు -

ఈరోజు అవ్యక్త బాప్‌దాదా తన యొక్క " అవ్యక్తస్థితిభవ" అనే వరదాని పిల్లలను మరియు అవ్యక్త ఫరిస్తాలను కలుకోవడానికి వచ్చారు. ఈ అవ్యక్తకలయిక మొత్తం కల్పంలో ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. సత్యయుగంలో దేవతల కలయిక ఉంటుంది కానీ ఫరిస్తాల కలయిక, అవ్యక్త కలయిక ఈ సమయంలోనే ఉంటుంది. నిరాకారుడైన బాబా కూడా అవ్యక్తబ్రహ్మ ద్వారా కలుసుకుంటారు. నిరాకారునికి కూడా ఈ అవ్యక్త ఫరిస్తాలసభ చాలా ప్రియమనిపిస్తుంది అందువలనే తన ధామాన్ని వదలి ఆకారి లేదా సాకారి ప్రపంచంలోకి కలుసుకోవడానికి వచ్చారు. ఫరిస్తా పిల్లల యొక్క స్నేహమనే ఆకర్షణతో బాబా కూడా రూపం, వేషం మార్చి పిల్లల ప్రపంచంలోకి రావల్సివస్తుంది. ఈ సంగమయుగం బాబా మరియు పిల్లల యొక్క అతి ప్రియమైన మరియు అతీతమైన ప్రపంచం. స్నేహమనేది అన్నిటికంటే ఎక్కువ ఆకర్షించేశక్తి. బంధనముక్తుడైన పరమాత్మని, శరీరం నుండి ముక్తుడైన బాబాని కూడా స్నేహం యొక్క బంధనలో బంధిస్తున్నారు, అశరీరీని కూడా అద్దె శరీరధారిగా చేస్తున్నారు. ఇదే పిల్లల స్నేహం యొక్క ప్రత్యక్షఋజువు.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లల స్నేహం యొక్క ధారలు స్నేహసాగరంలో ఇమిడిపోయే రోజు. పిల్లలు అంటారు –" మేము బాప్‌దాదాని కలుసుకోవడానికి వచ్చాము అని". పిల్లలు బాబాని కలుసుకోవడానికి వచ్చారా లేదా పిల్లలని కలుసుకోవడానికి బాబా వచ్చారా? లేదా ఇద్దరూ మధువనంలో కలుసుకోవడానికి వచ్చారా? పిల్లలు స్నేహసాగరంలో లీనం అవ్వడానికి వచ్చారా లేక సాగరుడు గంగల్లో స్నానం చేయటానికి వచ్చారా? పిల్లలైతే ఒకే సాగరంలో స్నానం చేయటానికి వచ్చారు కానీ బాబా వేల గంగలలో స్నానం చేయటానికి వస్తారు. అందువలన గంగలు మరియు సాగరుని యొక్క మేళా విచిత్రమైన మేళా. స్నేహసాగరంలో ఇమిడిపోయి సాగరుని సమానంగా అవుతున్నారు. ఈరోజుని బాబా సమానంగా అయ్యే స్మృతిదినోత్సవం అంటే సమర్ధదినోత్సవం అని అంటారు. ఎందుకు? ఈరోజు బ్రహ్మాబాబా బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయిన స్మృతిచిహ్నాం యొక్క రోజు. బ్రహ్మా పిల్లవాని నుండి తండ్రి అంటే బ్రహ్మా పిల్లవాడు కూడా మరియు తండ్రి కూడా! . ఈరోజు బ్రహ్మా పిల్లవాని రూపంలో సుపుత్రునిగా అయ్యే ఋజువు ఇచ్చారు, స్నేహస్వరూపంగా, సమానంగా అయ్యే ఋజువు ఇచ్చారు. అతి ప్రియం మరియు అతీతంగా అయ్యే ఋజువు ఇచ్చారు, బాబా సమానంగా కర్మాతీతంగా అంటే కర్మ బంధనాలనుండి ముక్తిగా, అతీతంగా అయ్యే ఋజువు ఇచ్చారు, కల్పమంతా కర్మలఖాతా నుండి ముక్తి అయ్యే ఋజువు ఇచ్చారు. సేవా స్నేహం తప్ప ఇంకే బంధన లేదు. సేవలో కూడా సేవ యొక్క బంధనలో బంధిచబడే సేవాధారి కాదు. ఎందుకంటే సేవలో కూడా కొందరు బంధనయుక్తులుగా (బంధనలో బంధించబడి) అయ్యి సేవ చేస్తారు కొందరు బంధన్ముక్తులుగా (బంధన నుండి ముక్తులుగా) అయ్యి సేవ చేస్తారు. బ్రహ్మాబాబా కూడా సేవాధారియే కానీ సేవలో హద్దు యొక్క రాయల్ కోరికలు సేవలో కూడా కర్మలఖాతా యొక్క బంధనలో బంధిస్తాయి కానీ సత్యమైన సేవాధారులు ఈ కర్మలఖాతా నుండి కూడా

Created by Universal Document Converter

ముక్తులుగా ఉంటారు. దీనినే కర్మాతీతస్థితి అని అంటారు. దేహబంధన, దేహసంబంధాల బంధన ఇవి ఎలా అయితే బంధనాలో అదేవిధంగా సేవలో స్వార్థం అనేది కూడా బంధన, ఈ బంధన కూడా కర్మాతీతంగా అవ్వటంలో విఘ్నం వేస్తుంది.కర్మాతీతంగా అవ్వటం అంటే ఈ రాయల్ కర్మలఖాతా నుండి కూడా ముక్తి అవ్వాలి.

ఎక్కువమంది గీతాపాఠశాలలకు నిమిత్తమైన సేవాధారులు వచ్చారు కదా! సేవ అంటే ఇతరులని కూడా ముక్తులుగా చేయటం. ఇతరులని ముక్తులుగా చేస్తూ స్వయం బంధనలో బంధించబడటం లేదు కదా? నష్టోమోహులుగా అవ్వటానికి బదులు అంటే లౌకిక పిల్లలపై మోహాన్ని త్యాగం చేసి అలౌకిక విద్యార్థులపై మోహం పెట్టుకోవటం లేదు కదా? వీరు చాలా మంచివారు, చాలా మంచివారు అని. ఇలా మంచివారు,మంచివారు అని అనుకుంటూ వీళ్ళు నా వాళ్ళు అనే బంధనలో బంధించబడటం లేదు కదా? బంగారు సంకెళ్ళు ఇష్టమనిపించటం లేదు కదా? ఈరోజుని నాది,నాది అనే దాని నుండి ముక్తులుగా అంటే కర్మాతీతంగా అయ్యే రోజుగా జరుపుకోండి. ఇదే స్నేహానికి రుజువు. కర్మాతీతంగా అవ్వాలనే లక్ష్యం అందరికీ మంచిగా ఉంది. ఇప్పుడు ఎంత వరకు కర్మబంధనాల నుండి అతీతంగా అయ్యాను? అనేది పరిశీలన చేసుకోండి. మొదటి విషయం – లౌకికం మరియు అలౌకికంలో, కర్మ మరియు సంబంధం రెండింటిలో స్వార్థభావం నుండి ముక్తులుగా అవ్వాలి. రెండవ విషయం – వెనుకటి జన్మల కర్మలఖాతా లేదా వర్తమాన పురుషార్థం యొక్క బలహీనత కారణంగా ఏ రకమైన వ్యర్థ స్వభావ, సంస్కారాలకు వశం అవ్వటం నుండి ముక్తిగా అయ్యానా? ఎప్పుడైనా ఏదైనా బలహీన స్వభావ, సంస్కారాలు లేదా వెనుకటి స్వభావ,సంస్కారాలు వశీభూతం చేస్తున్నాయి అంటే బంధనయుక్తులుగా ఉన్నట్లు అంటే బంధన ముక్తులుగా కాలేదు. చేయాలనుకోవటం లేదు కానీ స్వభావ, సంస్కారాలు చేయిస్తున్నాయి అని ఆలోచించకండి. ఇది కూడా బంధనముక్త స్థితికి గుర్తు కాదు, బంధనయుక్త స్థితికి గుర్తు. మరొక విషయం – ఏదైనా సేవ యొక్క , సంఘటన యొక్క ప్రకృతి యొక్క పరిస్థితి స్వస్థితిని అంటే శ్రేష్టస్థితిని అలజడి చేస్తుంది అంటే ఇది కూడా బంధనముక్త స్థితి కాదు.ఈ బంధన నుండి కూడా ముక్తి అవ్వాలి. మరొక విషయం – పాత ప్రపంచంలో, పాత అంతిమ శరీరం యొక్క ఏ రకమైన వ్యాధి మీ శ్రేష్టస్థితిని అలజడిలోకి తీసుకువచ్చినా కానీ దాని నుండి కూడా ముక్తి అవ్వాలి. ఒకటి, వ్యాధి రావటం, మరొకటి, వ్యాధి చలింపచేయటం.వ్యాధి రావటం అనేది జరుగుతుంది కానీ చలించటం అనేది బంధనముక్త స్థితికి గుర్తు. స్వచింతన, జ్ఞానచింతన, శుభచింతకులుగా అయ్యే చింతనకు బదులు శరీర వ్యాధి యొక్క చింతన చేయటం నుండి కూడా ముక్తి అవ్వాలి. ఎందుకంటే ఎక్కువగా ప్రకృతి (శరీరం) యొక్క చింతన కూడా చింత రూపంలోకి మారిపోతుంది. దీని నుండి కూడా ముక్తి అవ్వటాన్నే కర్మాతీతస్థితి అంటారు. ఈ అన్ని బంధనాలను వదలడమే కర్మాతీతస్థితికి గుర్తు. బ్రహ్మాబాబా ఈ అన్ని బంధనాల నుండి ముక్తి అయ్యి కర్మాతీతస్థితిని పొందారు. కనుక ఈరోజు బ్రహ్మాబాబా సమానంగా కర్మాతీతంగా అయ్యే రోజు. ఈరోజు యొక్క గొప్పతనం అర్థమైందా! మంచిది.

ఈరోజు విశేషంగా సేవాధారులు అంటే పుణ్యాత్మలుగా అయ్యేవారి సభ. గీతాపాఠశాల తెరవటం అంటే పుణ్యాత్మగా అవ్వటం. అన్నింటికంటే పెద్ద పుణ్యం – ప్రతి ఆత్మని సదాకాలికంగా అంటే అనేక జన్మలకు పాపాల నుండి ముక్తి చేయటం. ఇదే పుణ్యం. గీతాపాఠశాల అనే పేరు

Created by Universal Document Converter

చాలా బావుంది. కనుక గీతాపాఠశాల వారు అంటే స్వయం గీతాపాఠాన్ని చదువుకునేవారు మరియు చదివించేవారు. గీతాజ్ఞానం యొక్క మొదటి పాఠం – అశరీరీ ఆత్మగా అవ్వండి మరియు అంతిమ పాఠం – నష్టోమోహా, స్మృతిస్వరూపంగా అవ్వండి. కనుక మొదటి పాఠం అనేది విధి మరియు అంతిమ పాఠం విధి ద్వారా సిద్ధిని పొందటం. గీతాపాఠశాల వారు ప్రతి సమయం ఈ పాఠం చదువుకుంటున్నారా లేదా కేవలం మురళియే వినిపిస్తున్నారా? ఎందుకంటే సత్యమైన గీతాపాఠశాల యొక్క విధి ఏమిటంటే – మొదట స్వయం చదువుకోవటం అంటే తయారవ్వటం మరియు ఇతరులకు నిమిత్తంగా అయ్యి చదివించటం. గీతాపాఠశాలల వారందరు ఈ విధితో సేవ చేస్తున్నారా? ఎందుకంటే మీరందరు ఈ విశ్వం ముందు పరమాత్మ చదువుకి ఉదాహరణ. ఉదాహరణకి గొప్పతనం ఉంటుంది. ఉదాహరణ అనేది అనేకాత్మలకు ఆవిధంగా తయారయ్యేటందుకు ప్రేరణ ఇస్తుంది. గీతాపాఠశాల వారిపై చాలా పెద్ద బాధ్యత ఉంది. ఒకవేళ కొద్దిగా అయినా ఉదాహరణగా అవ్వటంలో లోపం ఉంటే అనేకాత్మల భాగ్యం తయారుచేయడానికి బదులు భాగ్యం నుండి వంచితం చేయడానికి కూడా నిమిత్తం అవుతారు. ఎందుకంటే చూసేవారు మరియు వినేవారు సాకారరూపంలో నిమిత్తాత్మలైన మిమ్మల్నే చూస్తారు.బాబా అయితే గుప్తం కదా! మీ శ్రేష్టకర్మలను చూసి అనేకాత్మలు శ్రేష్టకర్మల భాగ్యరేఖను శ్రేష్టంగా తయారుచేసుకునే శ్రేష్టకర్మను సదా చేసి చూపించండి. 1. స్వయాన్ని ఉదాహరణగా భావించాలి మరియు 2. సదా మీ గుర్తుని స్మృతిలో ఉంచుకోవాలి. గీతాపాఠశాలకు గుర్తు ఏమిటో తెలుసా? కమలపుష్పం. బాప్‌దాదా చెప్పారు కదా, కమలంగా అవ్వండి మరియు అమలు చేయండి అని. కమలంగా అయ్యే సాధనమే, అమలు చేయటం. ఒకవేళ అమలు చేయకపోతే కమలంగా కాలేరు. అందువలన సాంపిల్ (ఉదాహరణ) మరియు సింబల్ అంటే కమలపుష్పం యొక్క గుర్తు రెండింటిని సదా బుద్ధిలో ఉంచుకోండి. సేవ ఎంతగా వృద్ధి అవుతున్నా కానీ సేవ చేస్తూ అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వాలి. కేవలం ప్రియంగా అవ్వటం కాదు, అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వాలి. ఎందుకంటే సేవపై ప్రేమ అనేది మంచిదే కానీ ప్రేమ తగుల్పాటుగా మారకూడదు. దీనినే అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వటం అంటారు. సేవకు నిమిత్తంగా అయ్యారు, మంచిదే, పుణ్యాత్మ అనే బిరుదు అయితే లభించేసింది, అందువలనే విశేష ఆహ్వానం లభించింది ఎందుకంటే పుణ్య కర్మ చేసారు. ఇప్పుడిక ముందు సిద్ధి యొక్క పాఠం ఏదైతే చదివించారో ఆ సిద్ధి ద్వారా వృద్ధి పొందుతూ ఉండాలి. ఇక ముందు ఏమి చేయాలో అర్ధమైందా?

అందరు ఒక విషయం యొక్క నిరీక్షణలో ఉన్నారు, అది ఏమిటి? (ఫలితం చెప్పాలి) ఫలితం మీరు చెప్తారా లేదా బాబా చెప్పాలా? బాప్‌దాదా ఏమి చెప్పారు, ఫలితం తీసుకుంటాను అన్నారా లేదా ఇస్తాను అన్నారా? డ్రామా ప్లానానుసారంగా ఎవరు, ఎలా నడిచినా కానీ మంచిదనే అంటారు. అందరు లక్ష్యం అయితే బాగా పెట్టుకున్నారు, కర్మలో లక్షణాలను శక్తిననుసరించి చూపించారు. చాలా సమయం యొక్క వరదానాన్ని నెంబర్‌వారీగా ధారణ కూడా చేసారు మరియు ఇప్పుడు కూడా ఏ వరదానాన్ని పొందారో ఆ వరదానమూర్తి అయ్యి బాబా సమానంగా వరదాతగా అవుతూ ఉండాలి.ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? వరదానం అయితే లభించింది, ఇప్పుడు ఈ సంవత్సరం చాలా సమయం బంధనముక్తులుగా అంటే బాబా సమానంగా కర్మాతీతస్థితి యొక్క విశేష అభ్యాసం చేస్తూ ప్రపంచానికి అతీతస్థితి మరియు ప్రియమైన స్థితి అనుభవం

Created by Universal Document Converter

చేయించండి..అప్పుడప్పుడు అనుభవం చేయించే ఈ విధిని మార్చి చాలా సమయం యొక్క అనుభూతులను ప్రత్యక్ష స్వరూపంలో చూపించండి. చాలా సమయం ప్రాప్తి యొక్క వరదానానికి ప్రత్యక్షఫలంగా చాలా సమయం అచంచలమైన, స్థిరమైన, నిర్విఘ్న, నిర్బంధ, నిర్వికల్ప, నిర్వికర్మ, అంటే నిరాకారి, నిర్వికారి, నిరహంకారి స్థితిని విశ్వం ముందు ప్రత్యక్షరూపంలో తీసుకురండి. దీనినే బాబా సమానంగా అవ్వటం అంటారు.

ఫలితంలో మొదట స్వయంతో ఎంత సంతుష్టంగా ఉన్నాను? అనేది చూసుకోండి. ఎందుకంటే 1.స్వయం యొక్క సంతుష్టత 2.బ్రాహ్మణ పరివారం యొక్క సంతుష్టత 3.బాబా యొక్క సంతుష్టత. మూడింటి ఫలితంలో ఇప్పుడింకా మార్కులు తీసుకోవాలి. కనుక సంతుష్టంగా అవ్వండి మరియు సంతుష్టం చేయండి. బాబా యొక్క సంతుష్టమణిగా అయ్యి సదా మెరుస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలకు  గౌరవాన్ని కాపాడాలనుకుంటున్నారు కనుకే రికార్డ్‌ని గుప్తంగా చెప్తున్నారు. తెలివైనవారు అందువలన బాబా సదా సంపన్నస్థితిని చూస్తున్నారు.

అందరు సంతుష్టమణులే కదా? వృద్ధిని చూస్తూ  సంతోషంగా ఉండండి. ఆబూ రోడ్ వరకు క్యూ ఉండాలి అని మీరందరు నిరీక్షణలో ఉన్నారు. ఇప్పుడైతే కేవలం హాల్ నిండింది అంతే, ఆ తర్వాత ఏం చేస్తారు? అప్పుడు నిద్రపోతారా లేదా అఖండయోగం చేస్తారా? ఇది కూడా జరగాలి కదా! అందువలనే కొద్దిలోనే రాజీ అయిపోండి. మూడు అడుగుల స్థలానికి బదులు ఒక అడుగు స్థలం దొరికినా రాజీ అయిపోండి. మొదట్లో ఇలా ఉండేది అని ఆలోచించకండి. పరివారం వృద్ధి అవుతున్నారు అనే ఆనందంలో ఉండండి. ఆకాశం మరియు భూమికి అయితే హద్దు అనేది లేదు కదా!  పర్వతాలు  కూడా  చాలా ఉన్నాయి. ఇది కూడా ఉండాలి, ఇది కూడా లభించాలి అని పెద్ద విషయంగా చేసేస్తున్నారు. ఏమి చేయాలి? ఎలా చేయాలి? అని దాదీలు కూడా ఆలోచనలో పడిపోతున్నారు. పగలు ఎండలో నిద్రపోయి, రాత్రి మేల్కొనే రోజులు కూడా వస్తాయి. ప్రజలు అగ్ని వెలిగించుకుని వేడిగా అయ్యి కూర్చుంటారు మరియు మీరు యోగాగ్నిని వెలిగించి కూర్చుంటారు. ఇది ఇష్టమేనా లేదా మంచాలు కావాలా? కూర్చోవడానికి కుర్చీలు కావాలా? ఈ పర్వతాలనే కుర్చీలుగా చేసుకోవాలి. నడుముకి విశ్రాంతి కావాలి కదా, అంతే ఇంకేమీ లేదు. 5 వేల మంది వస్తే కుర్చీలు దిగవలసి వస్తుంది కదా! మరియు క్యూ వచ్చినప్పుడు మంచాలు కూడా వదలవలసి వస్తుంది. ఎవరెడిగా ఉండాలి. ఒకవేళ మంచాలు లభించినా అలాగే అనాలి, క్రింద పడుకోవలసి వచ్చినా అలాగే అనాలి. ఇలా ఆదిలో చాలా అభ్యాసం చేయించారు,15 రోజుల వరకు మందుల దుకాణం మూసేసేవారు, ఉబ్బస వ్యాధితో ఉన్నవారికి కూడా సజ్జలతో చేసిన రొట్టెలు మరియు మజ్జిగ ఇచ్చేవారు కానీ రోగం రాలేదు, అందరు ఆరోగ్యంగా ఉన్నారు. ఇలా ఆదిలో అభ్యాసం చేసి చూపించారు మరలా అంతిమంలో కూడా జరుగుతుంది కదా! ఆలోచించండి, ఉబ్బసం వ్యాధితో ఉన్న వారికి మజ్జిగ ఇస్తే మొదటే భయపడిపోతారు కానీ ఆశీర్వాదమనే మందు వెంట ఉన్న కారణంగా మనోరంజనంగా అయిపోతుంది. పరిక్షగా అనిపించదు, కష్టమనిపించదు, త్యాగం అనిపించదు, మనోరంజనంగా అనిపిస్తుంది.దీనికి అందరు తయారుగా ఉన్నారా లేదా ఏర్పాట్లు చేసేవారి దగ్గరికి టీచర్స్ జాబితా తయారుచేసి తీసుకువెళ్తారా? అందువలనే పిలవటం లేదు కదా! సమయం వచ్చినప్పుడు సాధనాలకు అతీతంగా సాధన యొక్క సిద్ధి స్వరూపాన్ని అనుభవం చేయిస్తారు. ఆత్మికసేన

Created by Universal Document Converter

కదా! సేన యొక్క పాత్రను కూడా అభినయించాలి. ఇప్పుడైతే స్నేహ పరివారం, మన ఇల్లు ఈ అనుభవం చేసుకుంటున్నారు కానీ సమయానికి ఆత్మికసేనగా అయ్యి ఏ సమయం వచ్చినా దానిని స్నేహంతో దాటాలి. ఇది కూడా సైన్యం యొక్క విశేషత.

**సర్వ స్నేహి ఆత్మలకు, సదా సమీపంగా ఉండే ఆత్మలకు, సదా బంధనముక్తులుగా, కర్మాతీతస్థితిని చాలా సమయం యొక్క అనుభవం చేసుకునే విశేషాత్మలకు, హృదయసింహాసనాధికారి, సంతుష్టమణులకు బాప్‌దాదా యొక్క అవ్యక్తస్థితి భవ యొక్క వరదానంతో పాటు ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ మరియు గుడ్‌నైట్.**

## స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారి .....21-1-87

**రాజులకి రాజుగా తయారుచేసేటువంటి భాగ్యవిధాత భగవంతుడు స్వరాజ్యాధికారి అయ్యేటందుకు చాలా సమయం నుండి అభ్యాసం చేస్తున్న పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు భాగ్యవిధాత తండ్రి తన యొక్క సర్వశ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ఎదురుగా ఇప్పుడు కేవలం ఈ సంఘటనే కాదు కానీ నలువైపుల ఉన్న భాగ్యవంతులైన పిల్లలందరూ ఎదురుగా ఉన్నారు. దేశంలో ఉన్నా, విదేశంలో ఏ మూల ఉన్నా కానీ అనంతమైన తండ్రి తన యొక్క అనంతమైన పిల్లలను చూస్తున్నారు. ఈ సాకార వతనంలో స్థానం యొక్క హద్దు వస్తుంది కానీ (బేహద్) అనంతమైన బాబా యొక్క దృష్టి యొక్క సృష్టి అనంతమైనది. బాబా యొక్క దృష్టిలో సర్వబ్రాహ్మణాత్మల సృష్టి నిండి ఉంది. కనుక ఆ దృష్టి యొక్క సృష్టిలో అందరు సన్ముఖంగా ఉన్నారు. భాగ్యవంతులైన పిల్లలను చూసి భాగ్యవిధాత భగవంతుడు సంతోషిస్తున్నారు. ఎలా అయితే పిల్లలు బాబాని చూసి సంతోషిస్తున్నారో అదేవిధంగా బాబా కూడా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. అనంతమైన తండ్రికి పిల్లలని చూసి ఆత్మిక సంతోషం మరియు గర్వంగా కూడా ఉంది - నా ఒక్కొక్క బిడ్డ ఈ విశ్వం ముందు విశేషాత్మల జాబితాలో ఉన్నారు అని. 16,000 మాలలో చివరిమణి అయినా కానీ బాబా దగ్గరికి రావటం ద్వారా, బాబా వారిగా అవ్వటం ద్వారా విశ్వం ముందు విశేషాత్మ. అందువలనే జ్ఞానం యొక్క విస్తారం తెలుసుకోలేక పోయినా లేదా వినిపించలేకపోయినా కానీ "బాబా" అనే మాట మనస్సుతో అంగీకరించి, మనస్సుతో ఇతరులకి చెప్పటం ద్వారా విశేషాత్మగా అయిపోయారు మరియు విశ్వం ముందు మహానాత్మ రూపంలో మహిమా యోగ్యంగా అయిపోయారు. ఇంత శ్రేష్ఠమైన మరియు సహజభాగ్యం గురించి తెలుసుకుంటున్నారా? ఎందుకంటే "బాబా" అనే మాటే తాళంచెవి. దేనికి తాళంచెవి? సర్వ ఖజానాలకు మరియు శ్రేష్ఠ భాగ్యానికి తాళంచెవి. తాళంచెవి లభిస్తే కనుక భాగ్యం మరియు ఖజానా తప్పకుండా లభిస్తుంది. కనుక మాతలు మరియు పాండవులు అందరూ తాళంచెవిని పొందే అధికారి అయ్యారా? తాళంచెవి ఉపయోగించటం వస్తుందా లేదా అప్పుడప్పుడు ఉపయోగించటం రావటం లేదా? తాళంచెవి ఉపయోగించే విధి-మనస్సుతో తెలుసుకోవటం మరియు అంగీకరించటం. కేవలం నోటి ద్వారా అనటం ద్వారా తాళంచెవి ఉన్నా కానీ ఉపయోగించటం

Created by Universal Document Converter

కదా! సేన యొక్క పాత్రను కూడా అభినయించాలి. ఇప్పుడైతే స్నేహ పరివారం, మన ఇల్లు ఈ అనుభవం చేసుకుంటున్నారు కానీ సమయానికి ఆత్మికసేనగా అయ్యి ఏ సమయం వచ్చినా దానిని స్నేహంతో దాటాలి. ఇది కూడా సైన్యం యొక్క విశేషత.

**సర్వ స్నేహి ఆత్మలకు, సదా సమీపంగా ఉండే ఆత్మలకు, సదా బంధనముక్తులుగా, కర్మాతీతస్థితిని చాలా సమయం యొక్క అనుభవం చేసుకునే విశేషాత్మలకు, హృదయసింహాసనాధికారి, సంతుష్టమణులకు బాప్‌దాదా యొక్క అవ్యక్తస్థితి భవ యొక్క వరదానంతో పాటు ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ మరియు గుడ్‌నైట్.**

## స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారి.....21-1-87

**రాజులకి రాజుగా తయారుచేసేటువంటి భాగ్యవిధాత భగవంతుడు స్వరాజ్యాధికారి అయ్యేటందుకు చాలా సమయం నుండి అభ్యాసం చేస్తున్న పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు భాగ్యవిధాత తండ్రి తన యొక్క సర్వశ్రేష్ట భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ఎదురుగా ఇప్పుడు కేవలం ఈ సంఘటనే కాదు కానీ నలువైపుల ఉన్న భాగ్యవంతులైన పిల్లలందరూ ఎదురుగా ఉన్నారు. దేశంలో ఉన్నా, విదేశంలో ఏ మూల ఉన్నా కానీ అనంతమైన తండ్రి తన యొక్క అనంతమైన పిల్లలను చూస్తున్నారు. ఈ సాకార వతనంలో స్థానం యొక్క హద్దు వస్తుంది కానీ (బేహద్) అనంతమైన బాబా యొక్క దృష్టి యొక్క సృష్టి అనంతమైనది. బాబా యొక్క దృష్టిలో సర్వబ్రహ్మణాత్మల సృష్టి నిండి ఉంది. కనుక ఆ దృష్టి యొక్క సృష్టిలో అందరు సన్ముఖంగా ఉన్నారు. భాగ్యవంతులైన పిల్లలను చూసి భాగ్యవిధాత భగవంతుడు సంతోషిస్తున్నారు. ఎలా అయితే పిల్లలు బాబాని చూసి సంతోషిస్తున్నారో అదేవిధంగా బాబా కూడా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. అనంతమైన తండ్రికి పిల్లలని చూసి ఆత్మిక సంతోషం మరియు గర్వంగా కూడా ఉంది - నా ఒక్కొక్క బిడ్డ ఈ విశ్వం ముందు విశేషాత్మల జాబితాలో ఉన్నారు అని. 16,000 మాలలో చివరిమణి అయినా కానీ బాబా దగ్గరికి రావటం ద్వారా, బాబా వారిగా అవ్వటం ద్వారా విశ్వం ముందు విశేషాత్మ. అందువలనే జ్ఞానం యొక్క విస్తారం తెలుసుకోలేక పోయినా లేదా వినిపించలేకపోయినా కానీ "బాబా" అనే మాట మనస్సుతో అంగీకరించి, మనస్సుతో ఇతరులకి చెప్పటం ద్వారా విశేషాత్మగా అయిపోయారు మరియు విశ్వం ముందు మహానాత్మ రూపంలో మహిమా యోగ్యంగా అయిపోయారు. ఇంత శ్రేష్టమైన మరియు సహజభాగ్యం గురించి తెలుసుకుంటున్నారా? ఎందుకంటే "బాబా" అనే మాటే తాళంచెవి. దేనికి తాళంచెవి? సర్వ ఖజానాలకు మరియు శ్రేష్ట భాగ్యానికి తాళంచెవి. తాళంచెవి లభిస్తే కనుక భాగ్యం మరియు ఖజానా తప్పకుండా లభిస్తుంది. కనుక మాతలు మరియు పాండవులు అందరూ తాళంచెవిని పొందే అధికారి అయ్యారా? తాళంచెవి ఉపయోగించటం వస్తుందా లేదా అప్పుడప్పుడు ఉపయోగించటం రావటం లేదా? తాళంచెవి ఉపయోగించే విధి-మనస్సుతో తెలుసుకోవటం మరియు అంగీకరించటం. కేవలం నోటి ద్వారా అనటం ద్వారా తాళంచెవి ఉన్నా కానీ ఉపయోగించటం

Created by Universal Document Converter

లేనట్లే. మనస్సుతో అనటం ద్వారా ఖజానాలు సదా హాజరవుతాయి. అనంతమైన ఖజానా కదా! అనంతమైన ఖజానా కనుకనే ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ అందరూ అధికారులే. తెరిచి ఉన్న ఖజానా మరియు నిండుగా ఉన్న ఖజానా. వెనుక వచ్చిన వారికి ఖజానా సమాప్తి అయిపోవటం అనేది ఉండదు. ఇప్పటివరకు ఎంతమంది వచ్చారో అంటే బాబా వారిగా అయ్యారో మరియు భవిష్యత్తులో ఎంతమంది తయారయ్యేవారు ఉన్నారో వారికి అనేక రెట్లు ఎక్కువ ఖజానా ఉంది. అందువలనే బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు (గోల్డెన్ ఛాన్స్) స్వర్ణిమ అవకాశం ఇస్తున్నారు. ఎవరు ఎంత ఖజానా తీసుకోవాలంటే అంత విశాలహృదయంతో తీసుకోండి. దాత దగ్గర లోటు లేదు, తీసుకొనేవారి ధైర్యం మరియు పురుషార్ధం పై ఆధారపడి ఉంటుంది. ఇంత మంది పిల్లల కలిగిన తండ్రి మరియు ప్రతి ఒక్క బిడ్డ భాగ్యవంతులుగా ఉన్న తండ్రి మొత్తం కల్పంలో ఎవరు లేరు. అందువలనే చెప్పాను, ఆత్మిక తండ్రికి ఆత్మికనషా ఉంది అని.

అందరికీ మధువనం రావాలి, బాబాని కలుసుకోవాలనే కోరిక పూర్తి అయ్యింది. భక్తి మార్గం యొక్క యాత్రల కంటే మధువనంలో విశ్రాంతిగా ఉండడానికి, కూర్చోవడానికి స్థలం దొరికింది కదా! మందిరాలలో అయితే నిలబడి, నిలబడి కేవలం దర్శనం మాత్రమే చేసుకుంటారు. ఇక్కడైతే విశ్రాంతిగా కూర్చున్నారు కదా! అక్కడైతే పరుగెత్తండి, పరుగెత్తండి లేదా నడవండి, నడవండి అంటారు మరియు ఇక్కడైతే విశ్రాంతిగా కూర్చోండి మరియు విశ్రాంతిగా స్మృతి యొక్క మజా జరుపుకోండి. సంగమయుగంలో సంతోషంగా జరుపుకోవడానికే వచ్చారు. కనుక ప్రతి సమయం నడుస్తూ, తిరుగుతూ, తింటూ,త్రాగుతూ సంతోషం యొక్క ఖజానాను జమ చేసుకున్నారా? ఎంత జమ చేసుకున్నారు? 21 జన్మలు విశ్రాంతిగా తినేవిధంగా జమ చేసుకున్నారా? మధువనం అంటే విశేషంగా సర్వఖజానాలు జమ చేసుకునే స్థానం ఎందుకంటే ఇక్కడ " ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనేది సాకార రూపంలో కూడా అనుభవం చేసుకుంటారు. అక్కడైతే బుద్ధి ద్వారా అనుభవం చేసుకుంటారు కానీ ఇక్కడ ప్రత్యక్ష జీవితంలో కూడా బాబా మరియు బ్రాహ్మణ పరివారం తప్ప ఇక ఏదైనా కనిపిస్తుందా? ఒకే సంలగ్నత, ఒకే విషయాలు, ఒకే పరివారం మరియు ఏకీరసస్థితి. ఇక ఏ రసన లేనే లేదు. చదువుకోవటం మరియు చదువు ద్వారా శక్తిశాలిగా అవ్వటం మధువనంలో ఇదే పని కదా! ఎన్ని క్లాస్‌లు చేస్తున్నారు? కనుక ఇక్కడ విశేషంగా జమ చేసుకునే సాధనం లభిస్తుంది.అందువలనే అందరు పరుగెత్తుకుంటూ వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరికీ విశేషంగా ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు - సదా స్వరాజ్యాధికారి స్థితిలో ముందుకు వెళ్తూ ఉండండి. స్వరాజ్యాధికారి - ఇదే విశ్వరాజ్యాధికారి అయ్యే గుర్తు.

కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణ చేస్తూ బాబాని అడుగుతున్నారు మేము భవిష్యత్తులో ఏమౌతాము, రాజు అవుతామా లేక ప్రజలు అవుతామా? అని. బాప్‌దాదా పిల్లల ప్రశ్నకు జవాబు చెప్తున్నారు - స్వయాన్ని ఒక రోజు పరిశీలన చేసుకుంటే నేను రాజు అవుతానా, ప్రజలుగా అవుతానా, షావుకారుగా అవుతానా అనేది తెలిసిపోతుంది. మొదట అమృతవేళ ముఖ్యంగా మీ కార్యవ్యవహారాల ముగ్గురు అధికారులను, మీ సహాయోగులను, మీ తోడుగా ఉండేవారిని పరిశీలన చేసుకోండి. అవి ఏమిటి? 1. మనస్సు అంటే సంకల్పశక్తి 2. బుద్ధి అంటే నిర్ణయశక్తి 3. వెనుకటి సంస్కారాలు లేదా వర్తమాన శ్రేష్ట సంస్కారాలు. ఈ మూడు విశేషంగా కార్యవ్యవహారాలు చేస్తాయి. ఏవిధంగా అయితే ఈరోజుల్లో రాజుకి మహామంత్రి లేదా విశేషమంత్రి ఉంటారు వారి

Created by Universal Document Converter

సహాయం ద్వారా రాజ్య కార్యవ్యవహారం జరుగుతుంది. సత్యయుగంలో మంత్రి ఉండరు కానీ సమీప సంబంధీకులే తోడుగా ఉంటారు. మీ సహాయోగులు అనుకోండి లేదా మంత్రి అనుకోండి ఏదైనా అనుకోండి కానీ ఈ 3 స్వ అధికారంతో నడుస్తున్నాయా? అనేది పరిశీలన చేసుకోండి. ఈ మూడింటిపై స్వరాజ్యం ఉందా లేదా వాటి అధికారంతో మీరు నడుస్తున్నారా? మనస్సు మిమ్మల్ని నడిపిస్తుందా లేదా మీరు మనస్సుని నడిపిస్తున్నారా?ఎప్పుడు కావాలంటే అప్పుడు ఏ సంకల్పం కావాలంటే ఆ సంకల్పం చేయగల్గుతున్నారా? బుద్ధిని ఎక్కడ ఉపయోగించాలో అక్కడ ఉపయోగిస్తున్నారా లేదా బుద్ధి రాజు అయిన మిమ్మల్ని భ్రమింపచేస్తుందా? సంస్కారం మీ వశంలో ఉందా లేదా మీరు సంస్కారాల వశంలో ఉన్నారా? రాజ్యం అంటే అధికారం. రాజ్యాధికారి అంటే ఏ సమయంలో ఏ శక్తిని ఆజ్ఞాపిస్తే ఆ శక్తి విధిపూర్వకంగా పని చేయాలి. ఒక రోజు యొక్క దినచర్యలో పరిశీలన చేసుకుని చూడండి - ఈ మూడు మీరు చెప్పిన విధిపూర్వకంగా పని చేస్తున్నాయా లేదా మీరు ఒక విషయం చెప్తే అవి ఇంకొక విషయం చేస్తున్నాయా? ఎందుకంటే నిరంతరయోగి అంటే స్వరాజ్యాధికారి అయ్యే టందుకు విశేష సాధనాలే - మనస్సు, బుద్ధి. మంత్రమే మన్మనాభవ.యోగాన్ని బుద్ధియోగం అని అంటారు. ఈ విశేష ఆధార స్థంబాలు మీ అధికారంలో లేవు, లేదా అప్పుడప్పుడు ఉంటు న్నాయి లేదా అప్పుడప్పుడు ఉండటం లేదు, ఇప్పుడిప్పుడే ఉంటున్నాయి లేదా ఇప్పుడిప్పుడే ఉండటం లేదు లేదా మూడింటిలో ఒకటి అయినా తక్కువ అధికారంలో ఉంటే దాని ద్వారానే మేము రాజుగా అవుతామా లేక ప్రజలు అవుతామా? అని పరిశీలన చేసుకోండి. ఎక్కువ సమయం రాజ్యాధికారిగా అయ్యే సంస్కారమే ఎక్కువ సమయం భవిష్య రాజ్యాధికారిగా చేస్తుంది. ఒకవేళ అప్పుడప్పుడు అధికారిగా, అప్పుడప్పుడు వశీభూతం అయిపోతుంటే అర్ధకల్పం అంటే పూర్తి రాజ్యాభాగ్యం యొక్క అధికారాన్ని పొందలేరు. సగం సమయం తర్వాత త్రేతాయుగీ రాజుగా అవుతారు, పూర్తి సమయం రాజ్యాధికారి అంటే రాజ్యం చేసే ఉన్నత కుటుంబీకుల సంబంధలో ఉండలేరు. మాటిమాటికి వశీభూతం అయ్యే సంస్కారం ఉంటే అధికారిగా ఉండరు కానీ రాజ్యాధికారుల రాజ్యంలో ఉంటారు. వారు ఎవరు అయ్యారు? వారు ప్రజలే అవుతారు. కనుక రాజుగా ఎవరౌతారు మరియు ప్రజలుగా ఎవరౌతారు అనేది అర్ధమైందా? మీ దర్పణంలోనే మీ అదృష్టమనే చిత్రాన్ని చూసుకోండి. ఈ జ్ఞానం అనేది దర్పణం (అద్దం) . అందరి దగ్గర దర్పణం ఉంది కదా! కనుక మీ ముఖాన్ని చూసుకుంటున్నారు కదా! ఇప్పుడు ఎక్కువ సమయం అధికారిగా అయ్యే అభ్యాసం చేయండి. అంతిమంలో అయిపోతాము అని అనుకోకండి. ఒకవేళ అంతిమంలో తయారైతే అంతిమంలో ఒక జన్మే కొద్దిగా రాజ్యం చేస్తారు. ఇది కూడా స్మృతి ఉంచుకోవాలి - ఒకవేళ చాలా సమయం యొక్క అభ్యాసం ఇప్పటి నుంచి లేదు, లేదా ఆది నుండి అభ్యాసిగా అవ్వలేదు, ఆది నుంచి ఇప్పటివరకు ఈ విశేషకార్యకర్తలు మిమ్మల్ని వాటి అధికారంలో నడిపించుకుంటున్నాయి లేక అలజడి చేస్తున్నాయి అంటే మోసం చేస్తున్నాయి, లేదా దు:ఖం యొక్క అలని అనుభవం చేయిస్తున్నాయి అంటే అంతిమంలో కూడా మోసం చేసేస్తాయి.మోసం చేయటం అంటే దు:ఖం యొక్క అల అనుభవం అవుతుంది. అంతిమంలో కూడా పశ్చాత్తాపమనే దు:ఖం యొక్క అల వస్తుంది. అందువలనే బాప్‌దాదా పిల్లలందరికి మరలా స్మృతి ఇప్పిస్తున్నారు - రాజుగా అవ్వండి మరియు మీ యొక్క విశేషసహయోగి కర్మచారులను లేదా కార్యవ్యవహారాల సహయోగులను

Created by Universal Document Converter

మీ అధికారంతో నడిపించండి. అర్థమైందా! బాప్‌దాదా ఇదే చూస్తున్నారు - ఎవరెవరు ఎంత స్వరాజ్యాధికారి అయ్యారు? అందరు ఏవిధంగా అవ్వాలనుకుంటున్నారు? రాజా అవ్వాలనుకుంటున్నారా? ఇప్పుడు స్వరాజ్యాధికారి అయ్యారా లేదా తయారవుతున్నాము, తయారైపోతాము అంటున్నారా? తయారైపోతాము అని ఇలా మనం చెప్తే బాబా కూడా రాజ్యభాగ్యం ఇవ్వటానికి కూడా చూస్తాను అంటారు. చెప్పాను కదా, చాలా సమయం యొక్క సంస్కారం ఇప్పటినుంచి కావాలి. చాలా సమయం యొక్క అభ్యాసం లేదు, కొద్ది సమయమే ఉంది కానీ ఇంత సమయం అభ్యాసిగా కాకుండా మరలా చివర్లో తయారైపోతాము అని అనుకున్నాము అని అంతిమ సమయంలో నిందించకండి. అందువలనే చెప్పాను - ఎప్పుడో కాదు, ఇప్పుడే అనాలి. ఎప్పుడో తయారవుతాము అనకూడదు, ఇప్పుడే జరగాలి మరియు తయారవ్వాలి అంతే. మీ పై మీరు రాజ్యం చేయండి, మీ సహయోగులపై రాజ్యం చేయటం ప్రారంభించకండి.

ఎవరికైతే స్వయంపై రాజ్యం ఉంటుందో, వారికి ఇప్పుడు కూడా స్నేహంతో లౌకిక లేదా అలౌకిక సహయోగులందరు అలాగే అని అంటూ హాజరైపోతారు, చిత్తం ప్రభూ! చిత్తం! అని అంటూ సహయోగిగా మరియు స్నేహిగా ఉంటారు. ఆజ్ఞాపించవలసిన అవసరం ఉండదు కానీ స్వయమే స్నేహి మరియు సహయోగి అయ్యి "అలాగే" (హాజీ) అనే పాఠాన్ని ప్రత్యక్షంలో చూపిస్తారు. ఎలా అయితే ప్రజలు రాజుకి సహయోగిగా, స్నేహిగా ఉంటారో అదే విధంగా మీ యొక్క సర్వకర్మేంద్రియాలు, విశేషశక్తులు సదా మీకు స్నేహిగా, సహయోగిగా ఉంటాయి మరియు దీని ప్రభావం మీ సేవా సహయోగులపై మరియు లౌకిక సంబంధీకులపై పడుతుంది. దైవీపరివారంలో అధికారి అయ్యి ఆజ్ఞాపించి నడిపించలేరు. స్వయం మీ కర్మేంద్రియాలను ఆజ్ఞలో ఉంచుకుంటే స్వతహాగానే మీరు ఆజ్ఞాపించే ముందే సహయోగులన్నీ మీ కార్యంలో సహయోగి అవుతాయి, అవే సహయోగి అయిపోతాయి మీరు ఆజ్ఞాపించక్కర్లేదు, తమ సహయోగం తీసుకోమని అవే కోరతాయి. ఎందుకంటే మీరు స్వరాజ్యాధికారులు. ఎలా అయితే రాజుల ముందు కానుకలు అర్పణ చేస్తారో అలాగే స్వరాజ్యాధికారులైన మీ ముందు సహయోగం అనే కానుకలు స్వయమే అర్పణ చేస్తాయి. ఎందుకంటే రాజు అంటే దాత. దాత అంటే చెప్పవలసిన అవసరం ఉండదు మరియు అడగవలసిన అవసరం ఉండదు. ఇలా స్వరాజ్యాధికారి అవ్వండి. ఈ మేళా కూడా డ్రామాలో నిర్ణయించబడి ఉంది "ఓహో డ్రామా" అంటున్నారు కదా! ప్రపంచంలో వారు అప్పుడప్పుడు " అయ్యో డ్రామా" అప్పుడప్పుడు " ఓహో డ్రామా" అంటారు మరియు మీరు సదా ఏమంటున్నారు? ఓహో డ్రామా! ఓహో! ఏదైనా ప్రాప్తి లభిస్తుంటే ఆ ప్రాప్తి ముందు ఏది కష్టమనిపించదు అదే విధంగా ఇంత మంది శ్రేష్టపరివారాన్ని కలుసుకునే ప్రాప్తి లభించింది కనుక దీనిలో కష్టం కూడా కష్టం అనిపించదు. కష్టమనిపిస్తుందా? భోజనానికి నిల్చోవలసి వస్తుంది భోజనం చేసేటప్పుడు కూడా ప్రభు యొక్క గుణాలని వర్ణన చేయండి మరియు క్యూ (వరస) లో నిల్చున్నప్పుడు కూడా ప్రభువు యొక్క గుణాలని వర్ణన చేయండి. ఇదే పని చేయాలి కదా! ఇప్పుడు ఇది రిహార్సల్ జరుగుతుంది ఇప్పుడైతే ఏమీ లేదు. ఇక ముందు ఇంకా వృద్ధి అవుతుంది కదా! ఆ విధంగా మిమ్మల్ని మీరు మలుచుకునే అలవాటు చేసుకోండి. ఏవిధమైన సమయమయో ఆవిధంగా మిమ్మల్ని మీరు నడిపించుకోవాలి. క్రింద పడుకునే అలవాటు కూడా అయిపోయింది కదా! మంచం ఉంటేనే కానీ నిద్ర రాదు అనే విధంగా లేరు కదా? టెంటులో ఉండే అలవాటు

Created by Universal Document Converter

అయ్యింది కదా! బావుందా? చలిగా అనిపించటం లేదు కదా? వస్తుందా? ఇప్పుడు మొత్తం ఆబూ అంతా టెంట్ వేసేయమంటారా? టెంట్‌లో పడుకోవటం బావుందనిపించిందా లేక గది కావాలా? మొట్టమొదట పాకిస్థాన్‌లో ఉన్నప్పుడు మహారథీలను కూడా పట్టాపైనే పడుకోపెట్టేవారు; జ్ఞాపకం ఉందా? ప్రసిద్ధ మహారథీగా ఉన్నవారిని కూడా హాల్‌లో మూడు అడుగుల స్థలం ఇచ్చి పట్టాపై పడుకోమనేవారు. బ్రాహ్మణ పరివారం యొక్క వృద్ధి కూడా ఎక్కడి నుండి ప్రారంభమైంది? టెంట్‌తోనే ప్రారంభమయ్యింది కదా! మొట్టమొదట్లో వచ్చిన వారు కూడా టెంట్‌లోనే ఉన్నారు. టెంట్‌లో ఉండి మహాత్ములు (సెయింట్) అయిపోయారు. సాకారపాత్ర ఉన్నప్పుడు కూడా టెంట్‌లోనే ఉన్నారు, మీరు కూడా అనుభవం చేసుకుంటారు కదా! ఈ పద్ధతితో అందరూ సంతోషంగా ఉన్నారా? మంచిది, మరో పదివేల మందికి సరిపడా టెంట్ వేయించే ఏర్పాట్లు చేస్తారు. స్నానాల గదుల ఏర్పాట్లు గురించి అందరు ఆలోచిస్తున్నారు, అవి కూడా ఏర్పాటు అయిపోతాయి. హాల్ తయారైన తర్వాత అందరూ ఏమన్నారో గుర్తు ఉందా? ఇన్ని స్నానాల గదులను ఏం చేసుకుంటాం? అన్నారు. కానీ అవి కూడా ఇప్పుడు తక్కువ అయిపోయాయి కదా! ఎంత తయారుచేసినా కానీ తక్కువ అవుతూనే ఉంటాయి. ఎందుకంటే ఆఖరుకి బేహద్‌లోకి వెళ్ళిపోవాలి. మంచిది.

నలువైపుల నుండి పిల్లలు వచ్చారు. బేహద్ హాల్ అంతా అలంకరించబడింది. క్రింద కూడా కూర్చున్నారు. (రకరకాలైన స్థానాలలో కూర్చుని మురళి వింటున్నారు) ఇలా వృద్ధి అవ్వటం కూడా అదృష్టానికి గుర్తు. వృద్ధి అయితే అయ్యింది కానీ విధిపూర్వకంగా నడవాలి. మధువనానికి వచ్చాము, బాబాని కూడా చూసేసాము, మధువనం కూడా చూసేసాము ఇప్పుడు ఎలా కావాలంటే అలా నడిచేయవచ్చు అనుకోకండి. ఇలా చేయకూడదు. కొంతమంది పిల్లలు ఎలా ఉంటున్నారంటే మధువనం రానంత వరకు పక్కాగా ఉంటున్నారు ఎప్పుడైతే మధువనం చూసేసారో ఇక తర్వాత సోమరిగా అయిపోతున్నారు. ఇలా సోమరిగా అవ్వకూడదు.బ్రాహ్మణులు అంటే బ్రాహ్మణులగానే ఉండాలి. ఇది బ్రాహ్మణజీవితం కనుక జీవితం ఎంత వరకు ఉంటుందో అంత వరకు పక్కాగా ఉండాలి. ఇలా జీవితంగా తయారుచేసుకున్నారు కదా! జీవితంగా తయారు చేసుకున్నారా లేదా కొద్ది సమయం కొరకు బ్రాహ్మణులుగా అయ్యారా? సదా మీ బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతలు వెంట ఉంచుకోవాలి ఎందుకంటే ఈ విశేషతల ద్వారా వర్తమానం మరియు భవిష్యత్తు కూడా శ్రేష్టంగా అవుతుంది.మంచిది. ఇక ఏమి మిగిలింది? టోలీ (ప్రసాదం) (వరదానం లభించలేదు) వరదాతకే పిల్లలుగా అయిపోయారు. వరదాత పిల్లలకి ప్రతి అడుగులో వరదాత ద్వారా వరదానాలు స్వతహాగానే లభిస్తూ ఉంటాయి. వరదానమే మీ యొక్క పాలన. వరదానాల యొక్క పాలన ద్వారానే పాలింపబడుతున్నారు. లేకపోతే ఏమిటి, ఆలోచించండి, ఇంత శ్రేష్టప్రాప్తి లభిస్తుంది, దీని కోసం ఏమి శ్రమ చేస్తున్నారు! శ్రమ లేకుండా లభించే దానినే వరదానం అంటారు.ఎంత శ్రమ చేస్తున్నారు మరియు ఎంత శ్రేష్ట ప్రాప్తిని పొందుతున్నారు! జన్మజన్మలకు ప్రాప్తికి అధికారి అయిపోయారు. ప్రతి అడుగులో వరదాత యొక్క వరదానం లభిస్తుంది మరియు సదా లభిస్తూనే ఉంటుంది. దృష్టి ద్వారా, మాట ద్వారా, సంబంధం ద్వారా వరదానమే వరదానం లభిస్తుంది.

స్వరాజ్యాధికారులకు, ఎక్కువ సమయం యొక్క ప్రాప్తిని పొందే అభ్యాసి ఆత్మలకు, మొత్తం విశ్వంలో విశేషాత్మలకు, వరదాత యొక్క వరదానాల ద్వారా పాలింపపడే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సఫలతా సితారల విశేషతలు ..... 23-1-87

జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు అయిన బాప్‌దాదా తన యొక్క కొత్త పిల్లలు మరియు కల్పపూర్వక పాత పిల్లల ఎదుట పరమాత్ముని నక్షత్ర మండలం యొక్క పరిస్థితి వివరిస్తూ అన్నారు

ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు తమ యొక్క మెరిసే నక్షత్రమండలాన్ని చూస్తున్నారు. అవి ఆకాశ సితారలు, ఇవి భూమి యొక్క సితారలు. అవి ప్రకాశ సితారలు, ఇవి పరమాత్ముని సితారలు, ఆత్మిక సితారలు కూడా రాత్రే ప్రత్యక్షమవుతాయి అలాగే ఈ ఆత్మిక సితారలు, జ్ఞానసితారలు మెరిసే సితారలు బ్రహ్మ రాత్రిలోనే ప్రత్యక్షమవుతాయి. ఆ సితారలు రాత్రిని పగలుగా చేయలేవు, రాత్రిని పగలుగా చేసేది సూర్యుడు. కానీ సితారలు అయిన మీరు జ్ఞాన సూర్యుడు మరియు చంద్రునితో పాటు మీరు కూడా సహయోగులై రాత్రిని పగలుగా తయారు చేస్తున్నారు. ప్రాకృతిక నక్షత్రమండలంలో అనేక రకాలైన సితారలు మెరుస్తూ కనిపిస్తాయి. అదేవిధంగా ఈ పరమాత్ముని నక్షత్ర మండలంలో కూడా భిన్న భిన్న రకాల సితారలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. కొందరు సఫలతా సితారలు, కొందరు ఆశా సితారలు. కొందరు ఒకే స్థితి కలిగిన వారు మరికొందరు స్థితిని మార్చుకునేవారు. అక్కడ ఆ సితారలు స్థానాన్ని మారతాయి, ఇక్కడ స్థితి మారుతుంది. ప్రకృతి యొక్క నక్షత్రమండంలో తోకచుక్కలను చూపించారు కదా! అదేవిధంగా పరమాత్మ సితారలలో కూడా కొన్ని తోకచుక్కలు ఉన్నాయి. తోకచుక్క అంటే ప్రతి విషయంలో, ప్రతి కార్యంలో ఇది ఎందుకు, ఇది ఏమిటి? అని అడిగే తోక కలిగినవారు అంటే ప్రశ్నార్ధకం పెట్టేవారు తోకచుక్కలు. ప్రకృతి యొక్క తోకచుక్కల ప్రభావం వృద్వికి భారం అని భావిస్తారు అదేవిధంగా మాటిమాటికి ప్రశ్నలు అడిగేవారు ఈ బ్రాహ్మణ పరివారంలో వాయుమండలాన్ని భారంగా చేస్తారు. అంరదూ అనుభవీలే. స్వయం గురించి అయినా కానీ సంకల్పంలో ఏమిటి మరియు ఎందుకు అనే తోక వస్తే మనస్సు మరియు బుద్ధి భారంగా అయిపోతాయి కదా! దానితో పాటు సంఘటన విషయంలో లేదా సేవాకార్యం గురించి ఎందుకు, ఏమిటి, ఇలా, అలా .... ఇలాంటి ప్రశ్నార్ధకాల వరుస యొక్క తోక వస్తే సంఘటన యొక్క వాతావరణం లేదా సేవాక్షేత్రం యొక్క వాతావరణం వెంటనే భారం అయిపోతుంది. ఇలా స్వయంపై లేదా సంఘటన లేదా సేవలో ప్రభావం పడుతుంది. అంతే కాకుండా ప్రకృతి యొక్క సితారలు కొన్ని క్రిందకి రాలిపోతుంటాయి కూడా! క్రిందకి పడిపోయినప్పుడు నక్షత్రం ఏవిధంగా అయిపోతుంది? రాయి అయిపోతుంది. అదేవిధంగా పరమాత్ముని సితారలలో కూడా ఎప్పుడైతే నిశ్చయం,సంబంధం లేదా స్వ ధారణ యొక్క ఉన్నత స్థితి నుండి క్రిందకి వచ్చేస్తున్నారు అప్పుడు రాతి బుద్ధిగా అయిపోతున్నారు. రాతిబుద్ధి అంటే ఏవిధంగా అవుతున్నారు? రాయిపై ఎన్ని నీళ్ళు చేసినా కానీ రాయి కరగదు, రూపం మారిపోతుంది కానీ కరగదు. రాతికి ఏ ధారణ ఉండదు. అదేవిధంగా ఇక్కడ రాతిబుద్ధిగా ఎలా అయిపోతున్నారంటే ఆ సమయంలో ఎంతగా, ఏ మంచి విషయాన్ని అనుభవం చేయించినా కానీ అనుభవం చేసుకోరు. జ్ఞాన జలాన్ని ఎంతగా వేసినా కానీ వారు మారరు. విషయాలనే మార్చేస్తారు కానీ స్వయం మారరు. దీనినే రాతిబుద్ధిగా అయిపోవటం అని అంటారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి – పరమాత్ముని ఈ నక్షత్ర మండలం యొక్క సితారలలో నేను ఏ సితారను?

Created by Universal Document Converter

అన్నింటికంటే శ్రేష్ఠ సితార - సఫలతా సితార. సఫలతా సితార అనగా సదా స్వయం యొక్క ప్రగతిలో సఫలతను అనుభవం చేసుకుంటారు అంటే తమ పురుషార్థం యొక్క విధిలో సదా సహజ సఫలతను అనుభవం చేసుకుంటారు. సఫలతా సితారల సంకల్పంలో కూడా స్వయం యొక్క పురుషార్థం విషయంలో ఎప్పుడూ కూడా ఇది జరుగుతుందో లేదో తెలియదు, చేయగలనో లేదో తెలియదు అని అసఫలత అనేది అంశ మాత్రంగా కూడా ఉండదు. సఫలత నా యొక్క జన్మసిద్ధ అధికారం అని సూక్తి కదా! అదేవిధంగా వారు స్వయం పట్ల సదా సఫలతను అధికార రూపంలో అనుభవం చేసుకుంటారు. అధికారం అంటే శ్రమ లేకుండా మరియు అడగకుండానే లభించేది. సహజంగా మరియు స్వతహాగా ప్రాప్తించేదానినే అధికారం అని అంటారు. అదేవిధంగా 1. స్వయం యొక్క సఫలత 2. సంబంధ సంపర్కాలలోకి వచ్చే బ్రాహ్మణాత్మల యొక్క మరియు లౌకిక పరివారం లేదా లౌకిక కార్యం యొక్క సంబంధంలో ఇలా సర్వుల సంబంధ సంపర్కాలలో వారి సంబంధంలోకి వస్తూ, సంపర్కంలోకి వస్తూ ఎంత కష్ట విషయాన్ని అయినా కానీ సఫలతా అధికారం యొక్క ఆధారంతో సహజంగా అనుభవం చేసుకుంటారు అంటే సఫలత యొక్క ప్రగతిలో ముందుకి వెళ్తూ ఉంటారు. సమయం పట్టవచ్చు కానీ సఫలత యొక్క అధికారాన్ని పొందే తీరతారు. ఇలా స్థూల కార్యం లేదా అలౌకిక సేవాకార్యం అంటే రెండు క్షేత్రాల కర్మలో సఫలత గురించి నిశ్చయబుద్ధిగా ఉంటారు. అక్కడక్కడ పరిస్థితులను ఎదుర్కోవలసి కూడా ఉంటుంది, వ్యక్తుల ద్వారా కూడా సహించవలసి ఉంటుంది కానీ ఆ సహించటం అనేది ఉన్నతికి మార్గం అయిపోతుంది. పరిస్థితిని ఎదుర్కుంటూ కూడా పరిస్థితి స్వ స్థితి యొక్క వృద్ధికళకు సాధనం అయిపోతుంది. అంటే ప్రతి విషయంలో సఫలత స్వతహాగా, సహజంగా మరియు తప్పక ప్రాప్తిస్తుంది.

సఫలతా సితారల విశేష గుర్తు - ఎప్పుడూ కూడా స్వ సఫలత యొక్క అభిమానం ఉండదు. సఫలత గురించి వర్ణించరు, తమ పాటలు పాడరు ఎంత సఫలతయో అంత నమ్రచిత్‌గా, నిర్మానంగా, నిర్మల స్వభావంతో ఉంటారు. ఇతరులు వారి పాటలు పాడతారు కానీ వారు మాత్రం సదా బాబా గుణాలను పాడుతూ ఉంటారు. సఫలతా సితారలు ఎప్పుడూ ప్రశ్నార్థకం పెట్టరు.సదా బిందు రూపంలో స్థితులై ప్రతి కార్యంలో ఇతరులకు కూడా డ్రామా బిందువు యొక్క స్మృతిని ఇప్పిస్తూ విఘ్నవినాశకులుగా, సమర్థంగా తయారు చేసి సఫలత అనే గమ్యానికి సమీపంగా తీసుకువస్తూ ఉంటారు. సఫలతా సితార ఎప్పుడూ కూడా హద్దులోని సఫలతను చూసుకుని ప్రాప్తి యొక్క స్థితిలో సంతోషంగా మరియు ఏదైనా పరిస్థితి వచ్చి ప్రాప్తి కొంచెం తక్కువ అయితే సంతోషం కూడా తక్కువ అయిపోవటం ఇలా స్థితిని పరివర్తన చేసుకునేవారిగా ఉండరు. సదా బేహద్ సఫలతామూర్తులుగా ఉంటారు. ఏకీరసంగా ఒకే శ్రేష్ఠ స్థితిలో స్థితులై ఉంటారు. బాహ్య పరిస్థితి లేదా కార్యంలో బాహ్యరూపంలో ఇతరులకు అసఫలతగా అనుభవం అయినా కానీ సఫలతా సితారలు అసఫలతా స్థితి యొక్క ప్రభావంలోకి రారు. సఫలత యొక్క స్వస్థితి ద్వారా అసఫలతను పరివర్తన చేసుకుంటారు. ఇవీ సఫలతా సితారల విశేషతలు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? కేవలం ఆశాసితారనా లేక సఫలతా స్వరూపాన్నా? ఆశా సితారలుగా అవ్వటం కూడా మంచిదే కానీ కేవలం ఆశాసితారలుగానే నడవడం, ప్రత్యక్ష సఫలతను అనుభవం చేసుకోకపోవటం దీనిలో ఒకొక్కసారి శక్తిశాలి, ఒకొక్కసారి మానసికంగా బలహీనంగా Created by Universal Document Converter

ఇలా పైకి కిందకి అయ్యే స్థితిని ఎక్కువగా అనుభవం చేసుకుంటారు. ఏ విషయంలోనైనా ఎక్కువగా పైకి కిందకి అయితే అలసట అనిపిస్తుంది కదా! అదేవిధంగా ఈ విషయంలో కూడా నడుస్తూ నడుస్తూ అలసట యొక్క అనుభవం మనస్సుని బలహీనంగా చేసేస్తుంది. నిరాశావాదులు కంటే ఆశావాదులు మంచివారే కానీ సఫలతా స్వరూపాన్ని అనుభవం చేసుకునేవారు సదా శ్రేష్టం. మంచిది. నక్షత్రమండలం యొక్క కథ విన్నారా? కేవలం మధువనం యొక్క హాలు మాత్రమే నక్షత్రమండలం కాదు, బేహద్ బ్రాహ్మణ ప్రపంచం అంతా నక్షత్రమండలమే. మంచిది.

వచ్చినటువంటి క్రొత్త పిల్లలు, క్రొత్త వారు కూడా మరియు చాలా పాతవారు కూడా. ఎందుకంటే అనేక కల్పాలు వచ్చారు కనుక చాలా పాతవారు. క్రొత్త పిల్లలు బాబాని కలుసుకోవాలనే ఉత్సాహ ఉల్లాసాలతో ఉన్నారు, డ్రామా యొక్క నిర్ణయాన్ని అనుసరించి అది ఇప్పుడు పూర్తి అయ్యింది. చాలా ఉల్లాసం ఉండేది కదా! వెళ్ళాలి, వెళ్ళాలి అని ఎంత ఉల్లాసం అంటే మధువనం యొక్క డైరెక్షన్‌ని కూడా వినలేదు. కలయిక యొక్క సంలగ్నతలో నిమగ్నం అయిపోయారు కదా! తక్కువమంది రండి, తక్కువమంది రండి అని ఎంతగా చెప్పినా కానీ ఎవరైనా విన్నారా? బాప్‌దాదా డ్రామా యొక్క ప్రతి దృశ్యాన్ని చూసి హర్షిస్తారు; ఇంతమంది పిల్లలు రావలసి ఉంది కనుక వచ్చారు.అన్నీ సహజంగా దొరుకుతున్నాయి కదా! ఏ కష్టం లేదు కదా? డ్రామానుసారం, సమయానుసారం ఇది కూడా రిహార్సల్. అందరూ సంతోషమే కదా? కష్టాన్ని సహజంగా చేసుకునేవారే కదా! ప్రతి కార్యంలో సహయోగాన్ని ఇవ్వాలి.లభించిన సలహా అనుసారంగా సహయోగిగా అవ్వాలి అంటే సహజంగా చేసుకోవాలి. ఒకరికొకరు సహయోగి అయితే 5000 మంది కూడా సరిపోతారు. సహయోగిగా కాకపోతే అంటే విధిపూర్వకంగా నడవకపోతే 500 మంది సరిపోవటం కూడా కష్టం. అందువలన మీ రికార్డుని ఈ విధంగా దాదీలకు చూపించి వెళ్ళాలి. 5000 మంది 500 మందిలా ఇమిడిపోయారు అని అందరి మనస్సుల నుండి రావాలి. దీనినే కష్టాన్ని సహజం చేసుకోవటం అని అంటారు. అయితే అందరూ తమ తమ రికార్డుని బాగా నింపుకున్నారు కదా! మంచి సర్టిఫికెట్ లభిస్తుంది కదా? ఈ విధంగానే సదా సంతోషంగా ఉండాలి మరియు సంతోషపరచాలి అప్పుడు సదా చప్పట్లు మ్రోగుతూ ఉంటాయి. రికార్డు బావుంది అందువలనే డ్రామానుసారం రెండుసార్లు కలుసుకోవటం జరిగింది చూడండి. క్రొత్తవారికి డ్రామానుసారం ఈ మర్యాద లభించింది. మంచిది.

సదా ఆత్మిక శ్రేష్ట సఫలతా సితారలకు, సదా ఏకీరస స్థితి ద్వారా విశ్వానికి వెలుగునిచ్చేవారికి, జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రునితో సదా కలిసి ఉండేవారికి, సదా అధికారం యొక్క నిశ్చయం ద్వారా నషా మరియు నమ్రచిత్ స్థితిలో ఉండేవారికి, పరమాత్ముని నక్షత్రమండంలో మెరిసే సితారలందరికీ జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు అయిన బాప్‌దాదా యొక్క ఆత్మిక స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# స్మృతి, పవిత్రత మరియు సత్యమైన సేవాధారి యొక్క 3 రేఖలు .... 20-2-87

ప్రతి బిడ్డ యొక్క వర్తమాన (రిజల్ట్) ఫలితాన్ని చూస్తూ విశ్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు సర్వస్నేహి, విశ్వసేవాధారి తండ్రి తన యొక్క సదా సేవాధారి పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. సేవాధారి అయిన బాప్‌దాదాకి తన సమానమైన సేవాధారి పిల్లలంటే ఇష్టం. ఈరోజు విశేషంగా సేవాధారి పిల్లలందరి మస్తకంలో మెరుస్తున్న 3 రేఖలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మస్తకం త్రిమూర్తి తిలకంతో మెరుస్తుంది. ఈ 3 రేఖలు దేనికి గుర్తు? ఈ 3 రకాలైన తిలకం ద్వారా ప్రతి ఒక్క బిడ్డ యొక్క వర్తమాన ఫలితం చూస్తున్నారు. 1. సంపూర్ణ యోగి జీవితం యొక్క రేఖ 2. పవిత్రత యొక్క రేఖ. 3. సత్యమైన సేవాధారి యొక్క రేఖ. ఈ 3 రేఖలలో ప్రతి ఒక్క బిడ్డ యొక్క ఫలితాన్ని చూస్తున్నారు. స్మృతి యొక్క రేఖ అందరికీ మెరుస్తుంది కానీ నెంబర్‌వార్‌గా ఉన్నారు. కొంతమంది రేఖ ఆది నుండి ఇప్పటి వరకు అవ్యభిచారిగా అంటే సదా ఒకే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉంటున్నారు. రెండవవిషయం - సదా ఏకీరసంగా, నిరంతరం, నిర్విఘ్నమైన మరియు తెగిపోని రేఖ. మధ్యమధ్యలో తెగిపోతూ మరియు మరలా జోడిస్తూ ఉంటున్నారా లేదా సదా తెగిపోనిదిగా ఉంటుందా? సదా స్పష్టమైన రేఖ అంటే డైరెక్ట్ బాబాతో సర్వసంబందాల అనుభూతి సదా ఉంటుందా లేదా ఏదోక నిమిత్తాత్మల ద్వారా బాబాతో సంబంధం జోడించే అనుభవీగా ఉన్నారా? డైరెక్ట్ బాబా యొక్క తోడు ఉందా లేదా ఏదోక ఆత్మ యొక్క తోడు ద్వారా బాబా యొక్క తోడు తీసుకుంటున్నారా? ఒకరు, స్పష్టమైనరేఖ కలిగినవారు. రెండవవారు మధ్యమధ్యలో కొద్దిగా వంకర రేఖ కలిగినవారు. ఇవి స్మృతి రేఖ యొక్క విశేషతలు.

రెండవది - సంపూర్ణపవిత్రత యొక్క రేఖ. దీనిలో కూడా నెంబర్‌వారీగా ఉన్నారు. ఒకరు, బ్రాహ్మణజీవితం తీసుకుంటూనే బ్రాహ్మణజీవితం యొక్క మరియు బాబా యొక్క విశేష వరదానాన్ని పొంది సదా మరియు సహజంగా ఈ వరదానాన్ని జీవితంలో అనుభవం చేసుకునేవారు. వారి రేఖ ఆది నుంచి ఇప్పటివరకు స్పష్టంగా ఉంటు ంది. రెండవ వారు, బ్రాహ్మణజీవితం యొక్క ఈ వరదానాన్ని అధికారరూపంలో అనుభవం చేసుకోవటంలేదు. అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు శ్రమ ద్వారా, అప్పుడప్పుడు పురుషార్థం ద్వారా పొందేవారు. వీరి యొక్క రేఖ సదా స్పష్టంగా మరియు మెరుస్తూ ఉండటంలేదు. స్మృతి మరియు సేవ యొక్క సఫలతకి ఆధారం - పవిత్రత. కేవలం బ్రహ్మచారిగా అవ్వటం అనేదే పవిత్రత కాదు కానీ సంపూర్ణ పవిత్రత అంటే బ్రహ్మచారిగా అవ్వటంతో పాటు బ్రహ్మాచారిగా అవ్వాలి. బ్రహ్మాచారి అంటే బ్రహ్మా యొక్క ఆచరణలో నడిచేవారు. వారినే ఫాలోఫాదర్ (తండ్రిని అనుసరించేవారు) అని అంటారు ఎందుకంటే బ్రహ్మాబాబానే అనుసరించాలి. స్థితిలో శివబాబా సమానంగా అవ్వాలి కానీ ఆచరణలో మరియు కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించాలి. ప్రతి అడుగులో బ్రహ్మాచారిగా అవ్వాలి. బ్రహ్మచర్యవ్రతం సదా సంకల్పం మరియు స్వప్నంలో కూడా ఉండాలి. పవిత్రత అంటే - సదా బాబాని తోడుగా చేసుకోవాలి మరియు సదా బాబా యొక్క సాంగత్యంలో ఉండాలి. బాబా నా వాడు అని తోడుగా చేసుకున్నారు ఇది అవసరమే కానీ ప్రతి సమయంలో బాబా యొక్క

Created by Universal Document Converter

సాంగత్యంలోనే ఉండాలి. దీనినే సంపూర్ణపవిత్రత అంటారు.సంఘటన యొక్క తోడు పరివారం యొక్క స్నేహ మర్యాద ఇది వేరే విషయం ఇది కూడా అవసరమే కానీ బాబా వలనే ఈ సంఘటన స్నేహం యొక్క తోడు లభించింది అనేది మర్చిపోకూడదు.పరివారం యొక్క ప్రేమ ఉంది కానీ ఆ పరివారం ఎవరిది? బాబాది. బాబాయే లేకపోతే పరివారం ఎక్కడి నుంచి వస్తుంది? పరివారం యొక్క ప్రేమలో, పరివారం యొక్క సంఘటనలో ఉండటం మంచిదే కానీ పరివారం యొక్క బీజాన్ని మర్చిపోకూడదు. బాబాని మర్చిపోయి పరివారాన్ని తోడుగా చేసేసుకుంటున్నారు. మధ్యమధ్యలో బాబాని వదిలేస్తే కనుక స్థానం ఖాళీ అయిపోయింది కనుక ఆ ఖాళీ స్థానంలోకి మాయ వచ్చేస్తుంది. అందువలన స్నేహంలో ఉంటూ, స్నేహం ఇస్తూ మరియు స్నేహాన్ని తీసుకుంటూ సమూహాన్ని మర్చిపోకండి. దీనినే పవిత్రత అంటారు. అర్థం చేసుకోవటంలో తెలివైనవారు కదా! కొంతమంది పిల్లలకు సంపూర్ణపవిత్రత యొక్క స్థితిలో ముందుకి వెళ్ళడంలో శ్రమ అనిపిస్తుంది అందువలన మధ్యమధ్యలో ఎవరోకరిని తోడుగా చేసుకోవాలనే సంకల్పం కూడా వస్తుంది మరియు సాంగత్యం కూడా అవసరం అనే సంకల్పం కూడా వస్తుంది.సన్యాసిగా అవ్వకూడదు కానీ ఆత్మల సాంగత్యంలో ఉంటూ బాబా యొక్క తోడుని మర్చిపోకండి లేకపోతే కనుక సమయానికి ఆ ఆత్మ యొక్క తోడు స్మృతి వస్తుంది మరియు బాబాని మర్చిపోతారు కనుక సమయానికి మోసపోతారు. ఎందుకంటే సాకార శరీరధారిని తోడుగా చేసుకునే అలవాటు అయితే కనుక అవ్యక్త బాబా మరియు నిరాకారి బాబా తర్వాత స్మృతి వస్తారు, మొదట శరీరధారియే స్మృతి వస్తారు. ఒకవేళ ఏ సమయంలోనైనా మొదట సాకారతోడు స్మృతి వస్తే ఆ ఆత్మ నెంబర్‌వన్ అయిపోతుంది మరియు బాబా రెండవ నెంబర్ అయిపోతారు. ఎవరైతే బాబాని రెండవనెంబర్‌గా పెడతారో వారికి ఏ పదవి లభిస్తుంది? మొదటి నెంబర్ పదవి లభిస్తుందా లేదా రెండవనెంబర్ పదవి లభిస్తుందా? సహయోగం తీసుకోవటం, స్నేహిగా ఉండడం ఇది వేరే విషయం కానీ తోడుగా చేసుకోవటం అనేది వేరే విషయం. ఇది చాలా గుహ్యమైన విషయం. దీనిని యదార్థంగా తెలుసుకోవాలి.మరికొందరు సంఘటనలో స్నేహి అవ్వడానికి బదులు అతీతం అయిపోతున్నారు. తెలియకుండా చిక్కుకుపోతామేమో, వీరి నుండి దూరంగా ఉండటం మంచిది అని భయపడుతున్నారు. కానీ ఇలా కూడా ఉండకూడదు. 21 జన్మలు ప్రవృత్తిలో, పరివారంతో ఉండాలి కదా! భయపడి వేరుగా అయిపోవటం, అతీతంగా అవ్వటం చేస్తే ఇది కర్మసన్యాసం యొక్క సంస్కారం అయిపోతుంది. కర్మయోగిగా అవ్వాలి కానీ కర్మసన్యాసిగా కాదు. సంఘటనలో ఉండాలి, స్నేహి అవ్వాలి కానీ బుద్ధి ఒక బాబా యొక్క తోడులో ఉండాలి. ఇంకెవ్వరు ఉండకూడదు. బుద్ధికి ఏ ఆత్మ యొక్క తోడు లేదా గుణాలు లేదా ఏ విశేషత ఆకర్షితం చేయకూడదు. దీనినే పవిత్రత అంటారు.

పవిత్రతలో శ్రమ అనిపిస్తుంది అంటే వరదాత బాబా నుండి జన్మ యొక్క వరదానం తీసుకోలేదు అని సిద్ధి అవుతుంది. వరదానంలో శ్రమ ఉండదు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకి బ్రాహ్మణజన్మ యొక్క మొదటి వరదానం – "యోగీభవ" మరియు "పవిత్రభవ". కనుక మిమ్మల్ని మీరు అడగండి – పవిత్రత యొక్క వరదాని ఆత్మనేనా లేదా శ్రమతో పవిత్రతను ధారణ చేసే ఆత్మనా? అని. మనది బ్రహ్మణజన్మ అనేది స్మృతి ఉంచుకోండి.దీనిలో కేవలం జీవితం పరివర్తన చేసుకోవటమే కాదు బ్రాహ్మణజన్మ ఆధారంగా జీవితాన్ని పరివర్తన చేసుకోవాలి. విస్మృతి వచ్చే

Created by Universal Document Converter

సంస్కారాలు చాలా పక్కాగా ఉంటాయి. పవిత్రత అనేది బ్రాహ్మణజన్మ యొక్క ఆది సంస్కారం. జన్మతో వచ్చే సంస్కారాలు సహజంగా మరియు స్వతహాగా ఉంటాయి. నాకు జన్మతోనే ఈ సంస్కారం ఉంది అని పరస్పరం కూడా అనుకుంటారు కదా! కానీ అవి బ్రాహ్మణజన్మ యొక్క సంస్కారాలు కావు వెనుకటి జన్మలలో మిగిలి ఉన్న సంస్కారాలు. బ్రాహ్మణజన్మ యొక్క సంస్కారాలు – “యోగీభవ” మరియు “పవిత్రభవ”. ఇవి మనకి వరదానం కూడా మరియు నిజసంస్కారాలు కూడా. జీవితంలో రెండు విషయాలు అవసరం అవుతాయి. 1. తోడు 2. సాంగత్యం. అందువలనే త్రికాలదర్శి అయిన బాబా అందరి అవసరాలు తెలుసుకుని చాలా గొప్ప తోడుని మరియు చాలా గొప్ప సాంగత్యాన్ని కూడా ఇస్తున్నారు. విశేషంగా డబల్ విదేశీ పిల్లలకు రెండూ కావాలి. అందువలనే బాప్‌దాదా బ్రహ్మణజన్మ తీసుకోవటంతోనే తోడుని అనుభవం చేయించారు మరియు సౌభాగ్యవంతులుగా తయారుచేసారు. జన్మతోనే తోడు లభించింది కదా? తోడు లభించిందా లేదా వెతుకుతున్నారా? కనుక పవిత్రత అనేది నిజ సంస్కార రూపంలో అనుభవం చేసుకోవాలి. దీనినే శ్రేష్ఠరేఖ లేదా శ్రేష్టరేఖ కలిగిన వారు అంటారు. పునాది పక్కాగా ఉంది కదా?

మూడవ రేఖ – సత్యమైన సేవాధారి యొక్క రేఖ. ఈ సేవాధారి యొక్క రేఖ కూడా అందరి మస్తకంలో ఉంది. సేవ లేకుండా కూడా ఉండలేరు. సేవ అనేది బ్రాహ్మణ జీవితాన్ని సదా నిర్విఘ్నంగా చేసే సాధనం కూడా మరియు సేవలోనే విఘ్నాల యొక్క పరీక్షలు కూడా చాలా వస్తాయి. నిర్విఘ్నసేవాధారినే సత్యమైన సేవాధారి అంటారు. విఘ్నాలు రావటం అనేది కూడా డ్రామాలో నిర్ణయించబడి ఉంది. రావల్సిందే మరియు వస్తూనే ఉంటాయి ఎందుకంటే ఈ విఘ్నాలు మరియు పరీక్షలు అనేవి అనుభవీగా చేస్తాయి. దానిని విఘ్నంగా భావించకుండా, అనుభవం యొక్క ఉన్నతి అవుతుంది అనే భావంతో చూస్తే ఉన్నతి యొక్క అనుభవం అవుతుంది. దీని ద్వారా ఇంకా ముందుకి వెళ్ళాలి. ఎందుకంటే సేవ అంటే సంఘటన యొక్క, మరియు సర్వాత్మల యొక్క ఆశీర్వాదాలను అనుభవం చేసుకోవటం. సేవాకార్యం అనేది సర్వాత్మల ఆశీర్వాదాలు పొందడానికి సాధనం. ఈ విధి ద్వారా, వృత్తి ద్వారా చూస్తే కనుక సదా అనుభవం యొక్క అధికారంతో ముందుకి వెళ్తున్నట్లు అనుభవం చేసుకుంటారు. విఘ్నాన్ని విఘ్నంగా భావించండి మరియు విఘ్నానికి నిమిత్తమైన ఆత్మని విఘ్నకారి ఆత్మగా చూడకండి. వారిని సదా పాఠం చదివించే మరియు ముందుకి తీసుకువెళ్ళే నిమిత్త ఆత్మగా భావించండి. ఎలా అయితే నిందించేవారే మిత్రులు అని అంటారు కదా అలాగే విఘ్నాలను దాటించి అనుభవీగా చేసేవారు శిక్షకులు అవుతారు కదా! పాఠం చదివించారు కదా! ఏవిధంగా అయితే ఈరోజుల్లో జబ్బులు తగ్గించే వైద్యులు కూడా వ్యాయామాన్ని చేయిస్తున్నారు, వ్యాయామంలో మొదట నొప్పిగా అనిపిస్తుంది, కానీ ఆ భాద సదాకాలికంగా నొప్పి లేకుండా చేయటానికి నిమిత్తమౌతుంది. కానీ వారు అర్ధంచేసుకోకుండా వీరు ఇంకా నొప్పి కలిగిస్తున్నారు అని అరుస్తారు. కానీ ఆ నొప్పిలోనే మందు దాగి ఉంటుంది. అదేవిధంగా భలే అది విఘ్నంగా కనిపిస్తుంది, మీకు ఆ ఆత్మ విఘ్నకారి ఆత్మగా కనిపిస్తుంది కానీ సదాకాలికంగా విఘ్నాలు దాటించడానికి నిమిత్తంగా, అచంచలంగా చేయడానికి ఆ ఆత్మే నిమిత్తం అవుతుంది. అందువలనే సదా నిర్విఘ్నసేవాధారినే సత్యమైన సేవాధారి అంటారు. ఈ విధమైన శ్రేష్టరేఖ కలిగిన వారినే సత్యమైన సేవాధారి అంటారు. సేవలో సదా స్వచ్ఛమైన బుద్ధి, స్వచ్ఛమైన వృత్తి మరియు స్వచ్ఛమైన కర్మ – సఫలతకి పునాది ఆధారం. ఏదైనా

Created by Universal Document Converter

సేవాకార్యం ప్రారంభించే ముందు పరిశీలించుకోండి - బుద్ధిలో ఏ ఆత్మ గురించి అయినా స్వచ్ఛతకి బదులు ఒకవేళ జరిగిపోయిన విషయాలు స్మృతి ఉంటే అదే వృత్తి మరియు దృష్టి ద్వారా చూడటం, మాట్లాడటం జరుగుతుంది అప్పుడు స్వచ్ఛత ద్వారా సేవలో ఏదైతే సంపూర్ణ సఫలత రావాలో అది రావటంలేదు. జరిగిపోయిన విషయాలు లేదా వృత్తులు మొదలైనవి అన్నీ సమాప్తి చేయటమే స్వచ్ఛత. జరిగిపోయిన వాటి గురించి సంకల్పం చేయటం కూడా పాపమే కానీ తక్కువ శాతం. సంకల్పం కూడా సృష్టిని తయారు చేస్తుంది. వర్ణన చేయటం అనేది చాలా పెద్ద విషయం కానీ సంకల్పం చేయటం ద్వారా కూడా పాత సంకల్పం యొక్క సృష్టి మరియు వాతావరణాన్ని కూడా ఆవిధంగా తయారుచేసేస్తుంది. మరలా ఆ తర్వాత నేను ఏమి చెప్పానో అదే అయ్యింది కదా అంటారు. కానీ ఎందుకు అలా అయ్యింది? మీ యొక్క బలహీన మరియు వ్యర్ధ సంకల్పం అనేది వ్యర్ధ వాయుమండలం యొక్క సృష్టిని తయారు చేసింది. అందువలనే సదా సత్యమైన సేవాధారి అంటే పాతతరంగాలను సమాప్తి చేసేవారు. ఎలా అయితే వైజ్ఞానికులు శస్త్రంతో శస్త్రాన్ని సమాప్తి చేస్తున్నారు, ఒక విమానంతో రెండవ విమానాన్ని పడేస్తున్నారు. ఇలా యుద్ధం చేసి సమాప్తి చేసేస్తున్నారు కదా! అలాగే మీ శుద్ధ తరంగాలు శుద్ధ తరంగాలను ప్రత్యక్షం చేస్తాయి మరియు వ్యర్ధ తరంగాలను సమాప్తి చేస్తాయి. సంకల్పం అనేది సంకల్పాన్ని సమాప్తి చేసేస్తుంది. ఒకవేళ మీ సంకల్పం శక్తిశాలిగా ఉంటే సమర్ధ సంకల్పం అనేది వ్యర్ధాన్ని తప్పకుండా సమాప్తి చేసేస్తుంది. అర్ధమైందా? సేవలో మొదట స్వచ్ఛత అంటే పవిత్రత శక్తి కావాలి. ఈ 3 రేఖలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. సేవా విశేషత యొక్క అనేక విషయాలు విన్నారు. అన్ని విషయాల యొక్క సారం - నిస్వార్ధ , నిర్వికల్ప స్థితిలో సేవ చేయటమే సఫలతకి ఆధారం. ఈ సేవలో స్వయం కూడా సంతుష్టంగా ఉంటారు మరియు సంతోషంగా ఉంటారు మరియు ఇతరులు కూడా సంతుష్టంగా ఉంటారు. సేవ లేకుండా సంఘటన ఉండదు. సంఘటనలో రకరకాల విషయాలు, రకరకాల పద్ధతులు, రకరకాల ఆలోచనలు, సాధనాలు - ఇవన్నీ ఉంటాయి. చాలా విషయాలు వస్తాయి కూడా కానీ రకరకాల సాధనల గురించి వింటున్నా కానీ మీరు మాత్రం అనేకాన్ని ఒకే బాబా స్మృతిలో కలిపేసేవారిగా మరియు ఏకీరసస్థితి కలిగినవారిగా ఉండండి. ఇప్పుడు ఏమి చేయాలి, చాలా ఆలోచనలు అయిపోయాయి, ఎవరిది అంగీకరించాలి, ఎవరిది అంగీకరించకూడదు? ఇలా అనేకతలో ఎప్పుడూ అయోమయం అయిపోకండి. నిస్వార్ధంగా మరియు నిర్వికల్పభావంతో నిర్ణయం చేస్తే ఎప్పుడూ ఎవరికీ ఏ వ్యర్ధసంకల్పం రాదు. ఎందుకంటే సేవ లేకుండా కూడా ఉండలేరు మరియు స్మృతి లేకుండా కూడా ఉండలేరు. అందువలన సేవని కూడా పెంచుకుంటూ వెళ్ళండి మరియు స్వయాన్ని కూడా స్నేహం, సహయోగం మరియు నిస్వార్ధభావంతో ముందుకి నడిపించుకుంటూ వెళ్ళండి. అర్ధమైందా!

బాప్‌దాదాకి సంతోషంగా ఉంది దేశ విదేశాలలో చిన్నవారు, పెద్దవారు అందరూ ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ యొక్క రుజువు చూపించారు. విదేశం యొక్క సేవ కూడా సఫలతాపూర్వకంగా సంపన్నం అయ్యింది మరియు దేశంలో కూడా అందరి సహయోగం ద్వారా సర్వకార్యాలు సఫలం అయ్యాయి మరియు సఫలం అయ్యాయి. బాప్‌దాదా పిల్లల సేవ యొక్క సంలగ్నత చూసి సంతోషిస్తున్నారు. బాబాని ప్రత్యక్షం చేయాలి అనే లక్ష్యం అందరికీ మంచిగా ఉంది మరియు బాబా యొక్క స్నేహంలో శ్రమని కూడా ప్రేమలోకి మార్చి సేవ యొక్క ప్రత్యక్షఫలం

Created by Universal Document Converter

చూపించారు.విశేషసేవకు నిమిత్తమైన పిల్లలందరు వచ్చారు. బాప్‌దాదా కూడా "ఓహో పిల్లలు" ఓహో అనే పాట పాడుతున్నారు. అందరు మంచిగా చేసారు. కొందరు చేసారు, కొందరు చేయలేదు అనేది లేదు. చిన్న స్థానం అయినా, పెద్ద స్థానం అయినా అందరూ మంచిగా సేవ చేసారు. కానీ చిన్న స్థానం వారు కూడా తక్కువగా చేయలేదు. సర్వుల శ్రేష్టభావనలు మరియు శ్రేష్టకామనల ద్వారా కార్యం మంచిగా జరిగింది మరియు సదా మంచిగా జరుగుతుంది. సమయాన్ని కూడా ఎక్కువగా ఉపయోగించారు మరియు సంకల్పాన్ని కూడా ఎక్కువగా ఉపయోగించారు. ప్లాన్ తయారుచేసారంటే సంకల్పం చేసారు కదా! శారీరకశక్తిని కూడా ఉపయోగించారు, ధనశక్తిని కూడా ఉపయోగించారు మరియు సంఘటనాశక్తిని కూడా ఉపయోగించారు.సర్వశక్తుల ఆహుతితో సేవాయజ్ఞం రెండు వైపుల (దేశ,విదేశాలలో) సఫలం అయ్యింది.చాలా మంచి కార్యం.మంచిగా చేసారా, చేయలేదా అనే ప్రశ్నే లేదు. సదా మంచిగా ఉంది మరియు సదా మంచిగానే ఉంటుంది. మల్టీమిలియన్ పీస్ కార్యక్రమం చేశారు మరియు గోల్డెన్‌జూబ్లీ కార్యక్రమం చేశారు రెండు కార్యాలు చాలా సుందరంగా ఉన్నాయి.ఏ విధితో చేసారో ఆ విధి కూడా బావుంది. అక్కడక్కడ వస్తువు యొక్క విలువను పెంచటానికి ఆ వస్తువుని పరదాలో ఉంచుతారు.పరదా దాని విలువని మరింత పెంచుతుంది.అది ఏమిటో చూడాలి, పరదా లోపల ఏదో ఉంది అనే జిజ్ఞాస వస్తుంది.కానీ ఈ పరదాయే ప్రత్యక్షతా పరదా అవుతుంది. ఇప్పుడు భూమిని తయారుచేసారు. భూమిలో బీజాన్ని నాటేటప్పుడు లోపల పెట్టి పాతుతారు. బీజాన్ని బయటికి ఉంచరు, లోపల పెట్టి పాతుతారు.ఆ గుప్త బీజానికి ప్రత్యక్ష స్వరూపంగా వృక్షం మరియు ఫలాలు వస్తాయి. కనుక ఇప్పుడు బీజం వేసారు కనుక వృక్షం అనేది బయట వేదికపైకి స్వతహాగానే వస్తుంది.సంతోషంలో నాట్యం చేస్తున్నారు కదా? ఓహో బాబా! అని అంటున్నారు కానీ ఓహో సేవ! అని కూడా అంటున్నారు.మంచిది. బాప్‌దాదా అయితే సమాచారం అంతా చెప్పారు.

**పవిత్రత యొక్క వరదానీ ఆత్మలకి, సదా ఏకీరసంగా మరియు నిరంతరం యోగీజీవితాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకి, సదా ప్రతి సంకల్పం, ప్రతి సమయం సత్యమైన సేవాధారి అయ్యే శ్రేష్టాత్మలకి విశ్వస్నేహి, విశ్వసేవాధారి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యమైన ఆత్మిక ప్రేయసిల గుర్తులు .... 18-3-87

**సదా ప్రాప్తులతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క అవినాశి ప్రేయసిలతో అన్నారు**

ఈరోజు ఆత్మిక ప్రియుడు తన యొక్క ఆత్మిక ప్రేయసి ఆత్మలను కలుసుకునేటందుకు వచ్చారు. కల్పమంతటిలో ఈ సమయంలో ఆత్మిక ప్రేయసి ప్రియుల మిలనం జరుగుతుంది. బాప్‌దాదా తన యొక్క ప్రతి ప్రేయసి ఆత్మను చూసి హర్షిస్తున్నారు – ఆత్మిక ఆకర్షణకి ఆకర్షితమై తమ యొక్క సత్యమైన ప్రియుడిని గుర్తించారు మరియు పొందారు. విడిపోయిన ప్రేయసిలు తిరిగి తమ యొక్క యధార్ధ గమ్యానికి చేరుకున్నారు అని వారిని చూసి ప్రియుడు కూడా సంతోషిస్తున్నారు. సర్వప్రాప్తులను చేయించే ఇటువంటి సత్యమైన ప్రియుడు మరెవ్వరూ దొరకరు. ఆత్మిక ప్రియుడు తన ప్రేయసిలను కలుసుకునేటందుకు ఎక్కడికి వస్తారు? ప్రియుడు

Created by Universal Document Converter

చూపించారు. విశేషసేవకు నిమిత్తమైన పిల్లలందరు వచ్చారు. బాప్‌దాదా కూడా “ ఓహో పిల్లలు” ఓహో అనే పాట పాడుతున్నారు. అందరు మంచిగా చేసారు. కొందరు చేసారు, కొందరు చేయలేదు అనేది లేదు. చిన్న స్థానం అయినా, పెద్ద స్థానం అయినా అందరూ మంచిగా సేవ చేసారు. కానీ చిన్న స్థానం వారు కూడా తక్కువగా చేయలేదు. సర్వుల శ్రేష్టభావనలు మరియు శ్రేష్టకామనల ద్వారా కార్యం మంచిగా జరిగింది మరియు సదా మంచిగా జరుగుతుంది. సమయాన్ని కూడా ఎక్కువగా ఉపయోగించారు మరియు సంకల్పాన్ని కూడా ఎక్కువగా ఉపయోగించారు. ప్లాన్ తయారుచేసారంటే సంకల్పం చేసారు కదా! శారీరకశక్తిని కూడా ఉపయోగించారు, ధనశక్తిని కూడా ఉపయోగించారు మరియు సంఘటనాశక్తిని కూడా ఉపయోగించారు. సర్వశక్తుల ఆహుతితో సేవాయజ్ఞం రెండు వైపుల (దేశ,విదేశాలలో) సఫలం అయ్యింది. చాలా మంచి కార్యం. మంచిగా చేసారా, చేయలేదా అనే ప్రశ్నే లేదు. సదా మంచిగా ఉంది మరియు సదా మంచిగానే ఉంటుంది. మల్టీమిలియన్ పీస్ కార్యక్రమం చేశారు మరియు గోల్డెన్‌జూబ్లీ కార్యక్రమం చేశారు రెండు కార్యాలు చాలా సుందరంగా ఉన్నాయి. ఏ విధితో చేసారో ఆ విధి కూడా బావుంది. అక్కడక్కడ వస్తువు యొక్క విలువను పెంచటానికి ఆ వస్తువుని పరదాలో ఉంచుతారు. పరదా దాని విలువని మరింత పెంచుతుంది. అది ఏమిటో చూడాలి, పరదా లోపల ఏదో ఉంది అనే జిజ్ఞాస వస్తుంది. కానీ ఈ పరదాయే ప్రత్యక్షతా పరదా అవుతుంది. ఇప్పుడు భూమిని తయారుచేసారు. భూమిలో బీజాన్ని నాటేటప్పుడు లోపల పెట్టి పాతుతారు. బీజాన్ని బయటికి ఉంచరు, లోపల పెట్టి పాతుతారు. ఆ గుప్త బీజానికి ప్రత్యక్ష స్వరూపంగా వృక్షం మరియు ఫలాలు వస్తాయి. కనుక ఇప్పుడు బీజం వేసారు కనుక వృక్షం అనేది బయట వేదికపైకి స్వతహాగానే వస్తుంది. సంతోషంలో నాట్యం చేస్తున్నారు కదా? ఓహో బాబా! అని అంటున్నారు కానీ ఓహో సేవ! అని కూడా అంటున్నారు. మంచిది. బాప్‌దాదా అయితే సమాచారం అంతా చెప్పారు.

**పవిత్రత యొక్క వరదానీ ఆత్మలకి, సదా ఏకీరసంగా మరియు నిరంతరం యోగీజీవితాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకి, సదా ప్రతి సంకల్పం, ప్రతి సమయం సత్యమైన సేవాధారి అయ్యే శ్రేష్టాత్మలకి విశ్వస్నేహి, విశ్వసేవాధారి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యమైన ఆత్మిక ప్రేయసిల గుర్తులు .... 18-3-87

**సదా ప్రాప్తులతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క అవినాశి ప్రేయసిలతో అన్నారు**

ఈరోజు ఆత్మిక ప్రియుడు తన యొక్క ఆత్మిక ప్రేయసి ఆత్మలను కలుసుకునేటందుకు వచ్చారు. కల్పమంతటిలో ఈ సమయంలో ఆత్మిక ప్రేయసి ప్రియుల మిలనం జరుగుతుంది. బాప్‌దాదా తన యొక్క ప్రతి ప్రేయసి ఆత్మను చూసి హర్షిస్తున్నారు – ఆత్మిక ఆకర్షణకి ఆకర్షితమై తమ యొక్క సత్యమైన ప్రియుడిని గుర్తించారు మరియు పొందారు. విడిపోయిన ప్రేయసిలు తిరిగి తమ యొక్క యథార్ధ గమ్యానికి చేరుకున్నారు అని వారిని చూసి ప్రియుడు కూడా సంతోషిస్తున్నారు. సర్వప్రాప్తులను చేయించే ఇటువంటి సత్యమైన ప్రియుడు మరెవ్వరూ దొరకరు. ఆత్మిక ప్రియుడు తన ప్రేయసిలను కలుసుకునేటందుకు ఎప్పుడు ఎక్కడికి వస్తారు? ప్రియుడు

Created by Universal Document Converter

మరియు ప్రేయసిలు ఎలా అయితే శ్రేష్ఠమైనవారో అలాగే కలుసుకునేది కూడా శ్రేష్ఠ స్థానంలోనే. కలుసుకునే ఈ స్థానం ఎటువంటిది? ఈ స్థానాన్ని ఎలాగైనా అనవచ్చు, అన్ని పేర్లను ఈ స్థానానికి ఇవ్వవచ్చు. మామూలుగా అయితే కలుసుకునేటందుకు ఏ స్థానం ప్రియంగా అనిపిస్తుంది? పూలతోటలో కలుసుకుంటారు లేదా సముద్రం ఒడ్డున కలుసుకుంటారు. దానినే మీరు బీచ్ అని అంటారు. అయితే ఇప్పుడు అందరూ ఎక్కడ కూర్చున్నారు? జ్ఞాన సాగరం యొక్క ఒడ్డున, ఆత్మిక కలయిక స్థానంలో కూర్చున్నారు. ఆత్మిక లేదా ఈశ్వరీయ పూలతోట ఇది. ఇతర అనేక రకాలైన పూలతోటలు చూసి ఉంటారు, కానీ ఇది ఎటువంటి తోట అంటే ఇక్కడ ఒకటికంటే ఒకటి బాగా వికసించిన పుష్పాలు ఉంటాయి, ఒకొక్కటి తమ శ్రేష్ఠ సుందరత ద్వారా సువాసన ఇస్తూంటాయి; ఇది అటువంటి పూలతోట. ఈ పూలతోట మధ్యలో బాప్‌దాదా లేదా ప్రియుడు కలుసుకునేటందుకు వస్తారు. అలాగే అనేక రకాల బీచ్‌లు కూడా చూసి ఉంటారు కానీ ఇది ఎటువంటి బీచ్ అంటే ఇక్కడ జ్ఞాన సాగరుని యొక్క స్నేహ అలలు, శక్తి అలలు భిన్న భిన్న అలలు వస్తూ మిమ్మల్ని సదాకాలికంగా తాజా చేస్తాయి; ఇటువంటి బీచ్‌ని ఎప్పుడైనా చూశారా? ఈ స్థానం మీకు ఇష్టమే కదా? ఈ స్థానం స్వచ్ఛంగా కూడా ఉంటుంది మరియు రమణీయంగా కూడా ఉంటుంది, అందంగా కూడా ఉంటుంది. ఇన్ని ప్రాప్తులు ఉన్నాయి. ఇటువంటి మనోరంజనమైన విశేష స్థానాన్ని ప్రేయసిలైన మీ కోసం విశేషంగా ప్రియుడు తయారుచేయించారు. ఆ స్థానానికి రాగానే ప్రేమ అనే గీత లోపలికి రాగానే అనేక రకాల శ్రమల నుండి విడిపించబడతారు. బాబా యొక్క స్మృతి సహజంగా ఉండాలి అని చాలా శ్రమ చేస్తారు కానీ ఇక్కడ దానిని సహజంగా అనుభవం చేసుకుంటారు. ఇంకా ఏ శ్రమ నుండి విడిపిస్తున్నారు? లౌకిక ఉద్యోగం నుండి కూడా విడిపించబడతారు, భోజనం తయారుచేసుకునే శ్రమ నుండి కూడా విడిపించబడతారు, అన్నీ తయారైనవి దొరుకుతాయి కదా! స్మృతి కూడా స్వతహాగా ఉండే అనుభవం అవుతుంది. జ్ఞాన రత్నాలతో జోలె కూడా నిండుతూ ఉంటుంది. ఇటువంటి స్థానంలో శ్రమ నుండి విడిపించబడి ప్రేమలో లీనం అయిపోతున్నారు.

మామూలుగా కూడా స్నేహానికి విశేషంగా ఏమి గుర్తు చెప్తారంటే ఇద్దరు ఇద్దరు వలె ఉండకూడదు, ఇద్దరూ కలిసి ఒకటి అయిపోవాలి. దీనినే లీనమైపోవటం అని అంటారు. స్నేహంలో ఈ స్థితినే భక్తులు ఐక్యం అయిపోవటం లేదా కలిసిపోవటం అని అన్నారు. లీనం అవ్వటం అంటే అర్థం ఏమిటో వారికి తెలియదు. ప్రేమలో లీనం అయిపోవాలి - ఇది స్థితి. దీనిని వారు స్థితిగా చెప్పడానికి బదులు ఆత్మ యొక్క అస్తిత్వాన్ని సదాకాలికంగా సమాప్తి చేసుకోవటంగా బావించేశారు. లీనమైపోవటం అంటే సమానంగా అయిపోవటం. ఎప్పుడైతే బాబా యొక్క లేదా ఆత్మిక ప్రియుని యొక్క మిలనంలో నిమగ్నం అయిపోతారో అప్పుడు బాబా సమానంగా అంటే లీనమైపోయిన అనుభూతి చేసుకుంటారు. ఈ స్థితినే భక్తులు లీనమైపోవటం అని అన్నారు. లీనం అయిపోతున్నారు, కలిసిపోతున్నారు కానీ ఇది ప్రేమ మిలనం యొక్క స్థితి యొక్క అనుభూతి. అర్థమైందా! బాప్‌దాదా తన ప్రేయసిలను చూస్తున్నారు.

సత్యమైన ప్రేయసి అంటే సదా మరియు స్వతహా ప్రేయసి. సత్యమైన ప్రేయసి యొక్క విశేషతలు మీకు తెలుసు కూడా! అయినా కానీ వారి యొక్క ముఖ్య విశేషతలు ఏమిటంటే 1. ఒకే ప్రియుని ద్వారా సమయానుసారంగా సర్వసంబంధాలను అనుభవం చేసుకోవటం. ప్రియుడు

Created by Universal Document Converter

ఒక్కరే కానీ ఒకనితో సర్వ సంబంధాలు. ఏ సమయంలో ఏ సంబంధం అవసరమో ఆ సమయంలో ఆ సంబంధం రూపంలో ప్రీతి యొక్క రీతి ద్వారా అనుభవం చేసుకోగలరు. మొదటి గుర్తు ఏమిటంటే సర్వ సంబంధాల అనుభూతి. సర్వ అనే మాటను అండర్‌లైన్ చేసుకోవాలి. కేవలం సంబంధం కాదు, సర్వసంబంధాలు. కొంతమంది తుంటరి ప్రేయసిలు కూడా ఉన్నారు - సంబంధం జోడించబడిపోయింది కదా అని అనుకుంటారు కానీ సర్వ సంబంధాలు జోడించబడ్డాయా?

2. సమయానుసారం సంబంధం యొక్క అనుభూతి అవుతుందా? జ్ఞానం ఆధారంగా సంబంధం ఉందా లేక మానసిక అనుభూతి ఆధారంగా సంబంధం ఉందా? సత్యమైన మనస్సుకే బాప్‌దాదా రాజీ అవుతారు. తీవ్రమైన బుద్ధి గల వారికి రాజీ అవ్వరు, మనోభిరాముడు మనస్సుకే రాజీ అవుతారు. మనస్సు యొక్క అనుభవం మీ మనస్సుకి తెలుస్తుంది మరియు మనోభిరామునికి తెలుస్తుంది. లీనం చేసుకునే స్థానం మనస్సు కానీ బుద్ధి కాదు. జ్ఞానాన్ని ఇముడ్చుకోవలసిన స్థానం - బుద్ధి, కానీ ప్రియుడిని నింపుకోవలసిన స్థానం - మనస్సు. ప్రియుడు, ప్రేయసిల మాటలే చెప్తారు కదా! కొంతమంది ప్రేయసిలు బుద్ధిని ఎక్కువగా ఉపయోగిస్తారు కానీ మనస్సు ద్వారా బుద్ధి యొక్క శ్రమ సగం తక్కువ అయిపోతుంది. ఎవరైతే మనస్సుతో సేవ చేస్తారో లేదా స్మృతి చేస్తారో వారికి శ్రమ తక్కువ మరియు సంతుష్టత ఎక్కువ ఉంటుంది.

ఎవరైతే మనస్సు యొక్క స్నేహంతో కాకుండా కేవలం జ్ఞానం ఆధారంగా, బుద్ధి ఆధారంగా స్మృతి చేస్తారో లేదా సేవ చేస్తారో వారికి శ్రమ ఎక్కువ చేయవలసి ఉంటుంది, సంతుష్టత తక్కువ ఉంటుంది. సఫలత లభించినా కానీ మనస్సు యొక్క సంతుష్టత తక్కువగా ఉంటుంది. మంచిగానే జరిగింది కానీ, కానీ... ఇలా అంటూనే ఉంటారు. కానీ మనస్సుతో చేసేవారు సదా సంతుష్టత యొక్క పాటలు పాడుతూ ఉంటారు. మనస్సు యొక్క సంతుష్టత యొక్క పాటలు పాడుతూ ఉంటారు కానీ నోటి యొక్క సంతుష్టత యొక్క పాటలు కాదు. సత్యమైన ప్రేయసి సమయానుసారం మనస్సుతో సర్వ సంబంధాల యొక్క అనుభూతి చేసుకుంటుంది.

**రెండవ గుర్తు** - సత్యమైన ప్రేయసి ప్రతి పరిస్థితిలో, ప్రతి కర్మలో సదా ప్రాప్తి యొక్క సంతోషంలో ఉంటారు. ఒకటి - అనుభూతి, రెండు - ప్రాప్తి. కొంతమంది నా తండ్రి, ప్రియుడు మరియు బిడ్డ కూడా అని అనుభూతి చేసుకుంటారు కానీ దాని ద్వారా ఎంత ప్రాప్తిని కావాలనుకుంటున్నారో అంత పొందలేరు. తండ్రియే కానీ వారసత్వం యొక్క ప్రాప్తి యొక్క సంతోషం వారికి ఉండదు. కనుక అనుభూతితో పాటు సర్వ సంబంధాల ద్వారా ప్రాప్తి యొక్క అనుభవం కూడా ఉండాలి. తండ్రి యొక్క సంబంధం ద్వారా సదా వారసత్వం యొక్క ప్రాప్తి యొక్క అనుభూతి అవ్వాలి, నిండుదనం ఉండాలి. సద్గురువు ద్వారా వరదానాలతో సంపన్న స్థితి యొక్క లేదా సదా సంపన్న స్వరూపం యొక్క అనుభూతి ఉండాలి. ఇలా ప్రాప్తి యొక్క అనుభూతి కూడా అవసరం. అది సర్వ సంబంధాల యొక్క అనుభవం, ఇది ప్రాప్తుల యొక్క అనుభవం. కొంతమందికి సర్వ ప్రాప్తుల యొక్క అనుభవం అవ్వదు. మాస్టర్ సర్వశక్తివంతులు కానీ సమయానికి శక్తుల యొక్క ప్రాప్తి ఉండదు. ప్రాప్తి యొక్క అనుభూతి అవ్వటం లేదు అంటే ప్రాప్తిలోనే లోపం ఉంది. కనుక అనుభూతితో పాటు ప్రాప్తి స్వరూపం కూడా ఉండాలి - సత్యమైన ప్రేయసికి గుర్తు ఇదే.

Created by Universal Document Converter

**మూడవ గుర్తు** – ఏ ప్రేయసికి అయితే అనుభూతి మరియు ప్రాప్తి ఉంటుందో ఆ ప్రేయసి తృప్తిగా ఉంటుంది. ఏ విషయంలోను అప్రాప్తి ఆత్మగా అనిపించరు. ప్రేయసి యొక్క విశేషత – తృప్తి. ఎక్కడ ప్రాప్తి ఉంటుందో అక్కడ తృప్తి తప్పక ఉంటుంది. తృప్తి లేదు అంటే తప్పక ప్రాప్తిలో లోటు ఉన్నట్లు లేదంటే సర్వ సంబంధాల అనుభూతిలో లోపం ఉన్నట్లు. అయితే గుర్తులు ఏమిటంటే – అనుభూతి, ప్రాప్తి మరియు తృప్తి. సదా తృప్తి ఆత్మగా ఉంటారు. ఎటువంటి సమయం అయినా, ఎటువంటి వాయుమండలం అయినా, సేవాసాధనాలు ఏవిధంగా ఉన్నా, సంఘటనలో ఎటువంటి సేవాసహయోగులు అయినా కానీ ప్రతి పరిస్థితిలో, ప్రతి నడవడికలో తృప్తిగా ఉంటారు. ఇటువంటి సత్యమైన ప్రేయసిలు కదా! తృప్తి ఆత్మకి హద్దు యొక్క కోరిక ఏదీ ఉండదు. మామూలుగా కూడా తృప్తి ఆత్మలు చాలా తక్కువమంది ఉంటారు. పేరు విషయంలోనో, గౌరవం విషయంలోనో ఏదొక ఆకలి ఉంటుంది, ఆకలిగా ఉన్నవారు ఎప్పుడూ తృప్తిగా ఉండరు. కడుపునిండుగా ఉన్నవారు తృప్తిగా ఉంటారు. శారీరకంగా భోజనం కోసం ఎలాగైతే ఆకలి ఉంటుందో అలాగే మనస్సుకి ఆకలి – పేరు, గౌరవం, సాధనాలు, సౌకర్యాలు. ఇవి మనస్సు యొక్క ఆకలి. శారీరకంగా తృప్తిగా ఉన్నవారు సదా సంతుష్టంగా ఉంటారు అలాగే మానసికంగా తృప్తిగా ఉన్నవారు సదా సంతుష్టంగా ఉంటారు. సంతుష్టత అనేది తృప్తికి గుర్తు. తృప్తి ఆత్మగా లేకపోతే శారీరకంగా లేదా మానసికంగా ఆకలిగా ఉన్నవారికి ఎంత లభించినా కానీ, వారికి ఎక్కువగానే లభిస్తుంది కూడా అయినా కానీ తృప్తి ఆత్మలు కాని కారణంగా వారు సదా అసంతృప్తిగానే ఉంటారు, వారికి అసంతుష్టతయే ఉంటుంది. రాయల్‌గా ఉండేవారు కొంచెంలోనే తృప్తి అయిపోతారు. రాయల్ ఆత్మలకు గుర్తు – సదా నిండుగా ఉంటారు. ఒక రొట్టె లభించినా కానీ, 36 రకాల భోజనం లభించినా కానీ తృప్తిగా ఉంటారు. ఎవరైతే అసంతృప్తిగా ఉంటారో వారికి 36 రకాల భోజనం లభించినా కానీ తృప్తిగా ఉండరు ఎందుకంటే వారికి మానసికంగా ఆకలి ఉంటుంది. సత్యమైన ప్రేయసికి గుర్తు – సదా తృప్తి ఆత్మగా ఉంటారు. కనుక ఈ మూడు గుర్తులను పరిశీలించుకోండి. నేను ఎవరికి ప్రేయసిని! అనేది సదా ఆలోచించండి. సదా సంపన్నుడు అయిన ప్రియునికి ప్రేయసిలు మీరు. కనుక సంతుష్టతను ఎప్పుడూ వదలకండి. సేవను వదిలేయండి కానీ సంతుష్టతను వదలకండి. ఏ సేవ అయితే మిమ్మల్ని అసంతుష్టం చేస్తుందో అది సేవ కాదు. సేవ అంటే ఫలాన్ని ఇచ్చేదే సేవ అని అర్థం. సత్యమైన ప్రేయసి సర్వ హద్దులోని కోరికలకు అతీతంగా, సదా సంపన్నంగా మరియు సమానంగా ఉంటుంది.

ఈరోజు ప్రేయసిల కథలను వినిపిస్తున్నాను. చాలా వయ్యారం, తుంటరితనం చూపిస్తున్నారు. వాటిని చూసి ప్రియుడు కూడా నవ్వుకుంటున్నారు. వయ్యారంగా, తుంటరిగా ఉండండి కానీ ప్రియుడిని ప్రియునిగా భావించి అవన్నీ ప్రియుని ముందే చేయండి కానీ ఇతరుల ముందు కాదు. భిన్న భిన్న స్వభావ, సంస్కారాల వయ్యారాన్ని చూపిస్తున్నారు. నా స్వభావం, నా సంస్కారం అనే మాట వచ్చిన చోటే వయ్యారం, తుంటరితనం వస్తుంది. బాబా స్వభావమే నా స్వభావం, నా స్వభావం బాబా స్వభావానికి భిన్నంగా ఉండదు అని అనుకోవాలి. అవి మాయా స్వభావాలు, పరాయి స్వభావాలు. వాటిని నావి అని ఎలా అంటున్నారు? మాయ పరాయిది, మీది కాదు; బాబా మీవారు. కనుక నా స్వభావం అంటే బాబా స్వభావమే. మాయా స్వభావాన్ని నా స్వభావం అని అనటం కూడా తప్పే. నాది అనే మాట పరాయింటిలోకి తీసుకువస్తుంది. ప్రేయసిలు

Created by Universal Document Converter

ప్రియుని ఎదుట ఇటువంటి వయ్యారం కూడా చూపిస్తున్నారు. బాబాది ఏదైతే ఉందో అదే నాది అనుకోవాలి. భక్తిలో కూడా ప్రతి విషయంలో అంటూంటారు – నీదే నాది, నాదంటూ ఏదీ లేదు అని. బాబా సంకల్పమే మీ సంకల్పం. సేవా పాత్రను అభినయించే బాబా యొక్క స్వభావ సంస్కారాలే నావి. దీని ద్వారా ఏమౌతుంది? హద్దులోని నాది అనేది నీది అయిపోతుంది. నీదే నాది అంతే, నాదంటూ వేరుగా ఏమీ లేదు. బాబాకి భిన్నమైనది నాది కానే కాదు, అది మాయా జాలం. అందువలన ఈ హద్దులోని తుంటరితనాన్ని తొలగించుకుని నేను నీ దానిని, నీవు నావాడవు అని అనుకోండి. భిన్న భిన్న సంబంధాల అనుభూతి యొక్క తుంటరితనాన్ని చూపించండి కానీ ఇటువంటి తుంటరితనం చేయకండి. సంబంధం జోడించటంలో కూడా ఆత్మిక తుంటరితనం చేయవచ్చు. ప్రేమపూర్వక తుంటరితనం బావుంటుంది. సఖుని సంబంధంతో ప్రేమపూర్వక తుంటరితనాన్ని అనుభవం చేస్కోండి అది తుంటరితనంగా అనిపించదు, అతీతంగా అనిపిస్తుంది. స్నేహ పూర్వక తుంటరితనం ప్రియమనిపిస్తుంది. చిన్న పిల్లలు చాలా స్నేహి మరియు పవిత్రంగా ఉంటారు కనుక వారి తుంటరి పనులు అందరికీ ఇష్టమనిపిస్తాయి. పిల్లలలో శుద్ధత మరియు పవిత్రత ఉంటుంది. పెద్దవారు ఎవరైనా తుంటరి పనులు చేస్తుంటే దానిని చెడుగా భావిస్తారు. అదేవిధంగా మీరు తుంటరిగా ఉండాలనుకుంటే బాబాతో కూడా భిన్న భిన్న సంబంధాల యొక్క, స్నేహ పూర్వక, ప్రేమ పూర్వక, పవిత్రతా పూర్వక తుంటరితనం చేయండి.

సదా చేతిలో చేయి మరియు తోడు – సత్యమైన ప్రేయసీ ప్రియుల గుర్తు ఇదే. తోడుని మరియు చేయిని వదలరు. అదేవిధంగా సదా బుద్ధి ద్వారా తోడుగా ఉండాలి మరియు బాబా యొక్క ప్రతి కార్యంలో సమయోగం అనే చేయి ఉండాలి. ఒకరికొకరు సహయోగి అనేదానికి గుర్తుగానే చేతిలో చేయిని చూపిస్తారు. సదా బాబాకి సహయోగిగా అవ్వాలి – ఇదే సదా చేతిలో చేయి వేసి ఉంచటం. సదా బుద్ధితో బాబా తోడుగా ఉండాలి. మనస్సు యొక్క సంలగ్నత మరియు బుద్ధి యొక్క తోడు. ఈ స్థితిలో ఉండటం అంటే సత్యమైన ప్రేయసి ప్రియుల ఫోజ్‌లో ఉండటం. అర్ధమైందా? సదా వెంటే వుంటాను – ప్రతిజ్ఞ ఇదే కదా! అప్పుడప్పుడు తోడు పెట్టుకుంటాను అనే ప్రతిజ్ఞ కాదు కదా! మనస్సు యొక్క తగుల్పాటు అప్పుడప్పుడు ప్రియునితో ఉండటం, అప్పుడప్పుడు లేకపోవటం ఇలా ఉంటే సదా తోడుగా ఉన్నట్లు కాదు కదా! అందువలన సదా సత్యమైన ప్రేయసి యొక్క స్థితిలో ఉండండి. దృష్టిలో కూడా ప్రియుడే, వృత్తిలో కూడా ప్రియుడే, సృష్టి అంతా ప్రియుడే.

ఇది ప్రేయసీప్రియుల సభ. ఇది పూలతోట కూడా మరియు సముద్రం ఒడ్డు కూడా. ఇది ఎంత అద్భుతమైన వ్యక్తిగత బీచ్ అంటే వేలమంది మధ్యలో కూడా వ్యక్తిగతంగా ఉండవచ్చు. ప్రియునికి నాతో వ్యక్తిగతమైన ప్రేమ ఉంది అని ప్రతి ఒక్కరు అనుభవం చేసుకుంటారు. ప్రతి ఒక్కరికి వ్యక్తిగత ప్రేమ యొక్క అనుభూతి జరగడమే ఈ ప్రేయసీ ప్రియుల అద్భుతం. ప్రియుడు ఒక్కడే కానీ అందరివాడు. అందరికీ అందరికంటే ఎక్కువ అధికారం ఉంది. ప్రతి ఒక్కరికీ అధికారం ఉంది. అధికారంలో నెంబరు లేదు. అధికారాన్ని ప్రాప్తింప చేసుకోవటంలో నెంబరువారీ అయిపోతున్నారు. ఈశ్వరీయ పూలతోటలో బాబా చేతిలో చేయి వేసి తోడుగా నడుస్తున్నాను లేదా కూర్చున్నాను అని సదా స్మృతిలో ఉంచుకోండి. ఆత్మిక బీచ్‌లో చేయి మరియు తోడు యొక్క ఆనందాన్ని పొందుతూ ఉన్నాను అని అనుకోండి. అప్పుడు సదా మనోరంజనంలో ఉంటారు

Created by Universal Document Converter

సదా సంతోషంగా ఉంటారు, సదా సంపన్నంగా ఉంటారు. మంచిది. ఈ డబల్ విదేశీయులు డబల్ అదృష్టవంతులు. ఇక్కడికి వచ్చారు ఇంతవరకు మంచిది, ఇక ముందు ఎలా పరివర్తన అవుతారో అది డ్రామా, కానీ సమయానికి చేరుకున్నారు కనుక మీరు డబల్ అదృష్టవంతులు.

సదా అవినాశి ప్రేయసిగా అయ్యి ఆత్మిక ప్రియునితో ప్రీతి యొక్క రీతిని నిలుపుకునేవారికి, సదా స్వయాన్ని సర్వ ప్రాప్తులతో సంపన్నంగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి స్థితి మరియు పరిస్థితిలో తృప్తిగా ఉండేవారికి, సదా సంతుష్టత యొక్క ఖజానా ద్వారా నిండుగా ఉంటూ, ఇతరులను కూడా నిండుగా చేసేవారికి, సదా తోడు మరియు చేతిలో చేతిని కలిపి ఉంచే సత్యమైన ప్రేయసికి ఆత్మిక ప్రియుని యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్నేహం మరియు సత్యతా అధికారం యొక్క (బేలన్స్) సమానత .... 20-3-87

జ్ఞానం యొక్క అధికారిగా, సత్యం యొక్క అధికారిగా చేసేటువంటి విశ్వరచయిత శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు తన యొక్క సత్యత యొక్క శక్తిశాలి సత్యమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. అన్నిటికంటే పెద్దశక్తి లేదా అధికారం - సత్యతా శక్తియే. సత్యానికి రెండు అర్థాలు ఉన్నాయి. 1. సత్యం అంటే నిజం 2. సత్యం అంటే అవినాశి. రెండు అర్థాల ద్వారా సత్యతా శక్తి చాలా అన్నింటికంటే ఉన్నతమైనది. బాబాని సత్యమైన తండ్రి అంటారు. తండ్రులు చాలామంది ఉంటారు కానీ సత్యమైన తండ్రి ఒక్కరే. సత్యశిక్షకుడు, సద్గురువు ఒక్కరే. సత్యాన్నే పరమాత్మ అంటారు అంటే పరమాత్మ యొక్క విశేషత సత్యత. మీ యొక్క పాట కూడా ఉంది - సత్యమే శివం... ప్రపంచంలో వారు కూడా సత్యం, శివం, సుందరం అని అంటారు. వెనువెంట పరమాత్మనే సత్ చిత్ ఆనందస్వరూపుడు అంటారు. "సత్యం అనే మాటకి చాలా మహిమ ఉంది. మరియు ఎప్పుడైనా ఎవరైనా ఏదైనా కార్యంలో అధికారంతో మాట్లాడితే నేను సత్యమైన వాడిని అందువలనే అధికారంతో మాట్లాడాను అని అంటారు. సత్యానికే మహిమ ఉంది. సత్యమైన నావ ఊగుతుంది కానీ మునగదు. మీరు కూడా అంటారు, సత్యత ఉన్నవారు నాట్యం చేస్తారు అని. సత్యతశక్తి ఉన్నవారు సదా నాట్యం చేస్తూ ఉంటారు, ఎప్పుడూ వాడిపోరు, అలజడి అవ్వరు, భయపడరు, బలహీనం అవ్వరు. సత్యతాశక్తి ఉన్నవారు సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. శక్తిశాలిగా ఉంటారు మరియు ఎదుర్కొనేశక్తి ఉంటుంది అందువలన భయపడరు. సత్యం బంగారంతో సమానం మరియు అసత్యం మట్టితో సమానం. భక్తిలో కూడా ఎవరైతే పరమాత్మతో సంలగ్నత జోడిస్తారో వారిని సత్సంగి అంటారు అంటే సత్యమైన సాంగత్యం చేసేవారు. మరియు అంతిమంలో ఆత్మ శరీరం వదిలేటప్పుడు కూడా సత్యమైన భగవంతుని నామాన్ని జపించమని చెప్తారు. సత్యం అంటే అవినాశి మరియు సత్యం అంటే నిజం. సత్యతా శక్తి గొప్పశక్తి. వర్తమాన సమయంలో చాలా మంది ఆత్మలు మమ్మల్ని

Created by Universal Document Converter

సదా సంతోషంగా ఉంటారు, సదా సంపన్నంగా ఉంటారు. మంచిది. ఈ డబల్ విదేశీయులు డబల్ అదృష్టవంతులు. ఇక్కడికి వచ్చారు ఇంతవరకు మంచిది, ఇక ముందు ఎలా పరివర్తన అవుతారో అది డ్రామా, కానీ సమయానికి చేరుకున్నారు కనుక మీరు డబల్ అదృష్టవంతులు.

సదా అవినాశి ప్రేయసిగా అయ్యి ఆత్మిక ప్రియునితో ప్రీతి యొక్క రీతిని నిలుపుకునేవారికి, సదా స్వయాన్ని సర్వ ప్రాప్తులతో సంపన్నంగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి స్థితి మరియు పరిస్థితిలో తృప్తిగా ఉండేవారికి, సదా సంతుష్టత యొక్క ఖజానా ద్వారా నిండుగా ఉంటూ, ఇతరులను కూడా నిండుగా చేసేవారికి, సదా తోడు మరియు చేతిలో చేతిని కలిపి ఉంచే సత్యమైన ప్రేయసికి ఆత్మిక ప్రియుని యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్నేహం మరియు సత్యతా అధికారం యొక్క (బేలన్స్) సమానత .... 20-3-87

జ్ఞానం యొక్క అధికారిగా, సత్యం యొక్క అధికారిగా చేసేటువంటి విశ్వరచయిత శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు తన యొక్క సత్యత యొక్క శక్తిశాలి సత్యమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. అన్నిటికంటే పెద్దశక్తి లేదా అధికారం - సత్యతా శక్తియే. సత్యానికి రెండు అర్థాలు ఉన్నాయి. 1. సత్యం అంటే నిజం 2. సత్యం అంటే అవినాశి. రెండు అర్థాల ద్వారా సత్యతా శక్తి చాలా అన్నింటికంటే ఉన్నతమైనది.బాబాని సత్యమైన తండ్రి అంటారు.తండ్రులు చాలామంది ఉంటారు కానీ సత్యమైన తండ్రి ఒక్కరే. సత్యశిక్షకుడు, సద్గురువు ఒక్కరే. సత్యాన్నే పరమాత్మ అంటారు అంటే పరమాత్మ యొక్క విశేషత సత్యత. మీ యొక్క పాట కూడా ఉంది - సత్యమే శివం... ప్రపంచంలో వారు కూడా సత్యం, శివం, సుందరం అని అంటారు. వెనువెంట పరమాత్మనే సత్ చిత్ ఆనందస్వరూపుడు అంటారు. “సత్యం అనే మాటకి చాలా మహిమ ఉంది. మరియు ఎప్పుడైనా ఎవరైనా ఏదైనా కార్యంలో అధికారంతో మాట్లాడితే నేను సత్యమైన వాడిని అందువలనే అధికారంతో మాట్లాడాను అని అంటారు. సత్యానికే మహిమ ఉంది. సత్యమైన నావ ఊగుతుంది కానీ మునగదు. మీరు కూడా అంటారు, సత్యత ఉన్నవారు నాట్యం చేస్తారు అని. సత్యతశక్తి ఉన్నవారు సదా నాట్యం చేస్తూ ఉంటారు, ఎప్పుడూ వాడిపోరు, అలజడి అవ్వరు, భయపడరు, బలహీనం అవ్వరు. సత్యతాశక్తి ఉన్నవారు సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. శక్తిశాలిగా ఉంటారు మరియు ఎదుర్కొనేశక్తి ఉంటుంది అందువలన భయపడరు. సత్యం బంగారంతో సమానం మరియు అసత్యం మట్టితో సమానం. భక్తిలో కూడా ఎవరైతే పరమాత్మతో సంలగ్నత జోడిస్తారో వారిని సత్సంగి అంటారు అంటే సత్యమైన సాంగత్యం చేసేవారు. మరియు అంతిమంలో ఆత్మ శరీరం వదిలేటప్పుడు కూడా సత్యమైన భగవంతుని నామాన్ని జపించమని చెప్తారు. సత్యం అంటే అవినాశి మరియు సత్యం అంటే నిజం. సత్యతా శక్తి గొప్పశక్తి. వర్తమాన సమయంలో చాలా మంది ఆత్మలు మిమ్మల్ని

Created by Universal Document Converter

చూసి వీరిలో సత్యత ఉంది కనుకనే ఇంత సమయం వృద్ధి చేస్తూ నడుస్తున్నారు అంటారు. సత్యం ఎప్పుడూ చలించదు, అచంచలంగా ఉంటుంది. వృద్ధిని పొందే విధి – సత్యత. సత్యతాశక్తి ద్వారా సత్యయుగాన్ని తయారుచేస్తున్నారు. స్వయం కూడా సత్యమైన లక్ష్మీ,నారాయణులుగా అవుతున్నారు. ఈ సత్యజ్ఞానం సత్య తండ్రి యొక్క జ్ఞానం. అందువలనే ఇది ప్రపంచానికి అతీతమైనది మరియు ప్రియమైనది.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూస్తున్నారు – సత్య జ్ఞానం యొక్క సత్యతా అధికారాన్ని ఎంత ధారణ చేసారు? అని. సత్యత అనేది ప్రతి ఆత్మని ఆకర్షితం చేస్తుంది. ఈ ప్రపంచం అసత్యఖండం, దీనిలో అన్నీ అసత్యమే, అన్నింటిలో అసత్యం కలిసి ఉంది. అయినప్పటికీ సత్యతా శక్తి ఉన్నవారు విజయీగా అవుతారు. సత్యతకి ప్రాప్తి – సంతోషం మరియు నిర్భయత. సత్యం మాట్లాడేవారు సదా నిర్భయంగా ఉంటారు, వారికి ఎప్పుడూ భయం ఉండదు. ఎవరైతే సత్యంగా ఉండరో వారికి భయం తప్పకుండా ఉంటుంది. కనుక మీరందరూ సత్యత యొక్క శక్తిశాలి శ్రేష్టాత్మలు. సత్యమైన జ్ఞానం, సత్యమైన తండ్రి, సత్యమైన ప్రాప్తి, సత్యమైన స్మృతి, సత్యమైన గుణాలు, సత్యమైన శక్తులు అన్నీ లభించాయి. ఈ అధికారం యొక్క నషా ఉంటుందా? అధికారం అంటే అభిమానం కాదు. ఎవరికి ఎంత అధికారం ఉంటుందో అంతగా వారి వృత్తిలో ఆత్మిక ఆత్మిక అధికారం ఉంటుంది. మాటలో స్నేహంమరియు నమ్రత ఉంటుంది – ఇదే అధికారానికి గుర్తు. మీరు వృక్షం యొక్క ఉదాహరణ చెప్తారు కదా! ఎప్పుడైతే వృక్షానికి సంపూర్ణఫలం యొక్క అధికారం వస్తుందో అప్పుడు వృక్షం ఒంగుతుంది అంటే నిర్మాణంగా అయ్యి సేవ చేస్తుంది. అలాగే ఆత్మిక అధికారి పిల్లలు ఎంత ఉన్నతమైన అధికారమో అంత నిర్మాణంగా మరియు సర్వులకి స్నేహిగా ఉంటారు. అల్పకాలిక దేహాభిమానం యొక్క అధికారం ఉన్నవారికి అహంకారం ఉంటుంది. కానీ సత్యతా శక్తి యొక్క అధికారం ఉన్నవారు నిరహంకారిగా ఉంటారు. అధికారిగా కూడా ఉంటారు, నషా కూడా ఉంటుంది మరియు నిరంహకారి కూడా ఉంటారు. దీనినే సత్యజ్ఞానం యొక్క ప్రత్యక్షస్వరూపం అంటారు.

ఏవిధంగా అయితే ఈ అసత్య ఖండంలో బ్రహ్మాబాబా యొక్క సత్యత అధికారాన్ని ప్రత్యక్షరూపంలో చూసారు కదా! బ్రహ్మాబాబా యొక్క అధికారం యొక్క మాటల్లో ఎప్పుడు కూడా అహంకారంగా మాట్లాడలేదు. మురళి చెప్పేటప్పుడు కూడా ఎంత అధికారంతో మాట్లాడేవారు! కానీ అభిమానంతో మాట్లాడేవారు కాదు. అధికారం యొక్క మాటలలో స్నేహం నిండి ఉండేది, నిర్మాణత, నిరహంకారిగా ఉండేవి అందువలన అధికారం యొక్క మాటలు కూడా ప్రియంగా అనిపించేవి. కేవలం ప్రియంగానే కాదు, ప్రభావశాలిగా ఉండేవి. తండ్రిని అనుసరిస్తున్నారు కదా! సేవలో మరియు కర్మలో బ్రహ్మాబాబాని అనుసరించాలి ఎందుకంటే సాకార ప్రపంచంలో సాకార ఉదాహరణ బ్రహ్మాబాబా. ఏవిధంగా అయితే బ్రహ్మాబాబాను కర్మలో, సేవలో, ముఖం ద్వారా, ప్రతి నడవడిక ద్వారా నడుస్తూ, తిరుగుతూ అధికారి స్వరూపంలో చూసారో అదేవిధంగా బ్రహ్మాబాబాని అనుసరించే వారిలో కూడా స్నేహము మరియు అధికారం, నిర్మాణత మరియు మహానత – రెండూ వెనువెంట కనిపించాలి. స్నేహం కనిపించి అధికారం మాయమైపోకూడదు, అధికారం కనిపించి స్నేహం మాయమైపోకూడదు.బ్రహ్మాబాబాను చూసారు కదా, ఆయన ఇప్పుడు కూడా మురళి వింటున్నారు, ఇది ప్రత్యక్ష రుజువు కదా! బ్రహ్మాబాబా మురళి చెప్పేటప్పుడు

Created by Universal Document Converter

పిల్లలూ, పిల్లలూ అని కూడా అనేవారు కానీ అధికారం కూడా చూపించేవారు. స్నేహంలో పిల్లలు అని కూడా అనేవారు మరియు అధికారంతో శిక్షణ కూడా ఇచ్చేవారు. సత్యజ్ఞానాన్ని ప్రత్యక్షం కూడా చేసేవారు మరియు పిల్లలూ, పిల్లలూ అంటూ మొత్తం క్రొత్తజ్ఞానాన్ని స్పష్టం చేసేవారు. దీనినే సత్యత యొక్క అధికారం మరియు స్నేహం యొక్క సమానత అని అంటారు. కనుక వర్తమాన సమయంలో సేవలో ఈ సమానతను అండర్‌లైన్ చేసుకోండి.

భూమిని తయారుచేసేటందుకు స్థాపన నుండి ఇప్పటి వరకు 50 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఇప్పుడు విదేశంలో కూడా ఎక్కువ భూమి తయారయ్యింది. భలే మీకు 50 సంవత్సరాలు అవ్వలేదు కానీ సాధనాలన్నీ తయారైయిన సమయంలో వచ్చారు. కనుక ఆది యొక్క 50 సంవత్సరాలు ఇప్పుడు 5 సంవత్సరాలతో సమానం. డబల్ విదేశీయులు అందరూ అంటున్నారు – మేము (లాస్ట్ సో ఫాస్ట్) అంతిమంలో వచ్చి ముందుకి వెళ్తాము అని.నిర్భయత యొక్క అధికారాన్ని తప్పకుండా ఉంచుకోండి. ఒకే బాబా యొక్క క్రొత్తజ్ఞానం, సత్యజ్ఞానం మరియు క్రొత్తజ్ఞానం ద్వారా కొత్త ప్రపంచం స్థాపన అవుతుంది అనే ఈ అధికారం మరియు నషా స్వరూపంలో ప్రత్యక్షంగా ఉండాలి. 50 సంవత్సరాలు గుప్తంగా ఉంచారు. అలా అని ఇప్పుడు ఎవరైనా వస్తే వారికి మొదటే క్రొత్తజ్ఞానం యొక్క క్రొత్త విషయాలు చెప్పి అయోమయం చేయమని కాదు.దీని అర్థం ఇది కాదు. ఈ భావం కూడా కాదు. స్థానం, నాడి, సమయం చూసి జ్ఞానం చెప్పాలి, ఇది (నాలెడ్జ్‌ఫుల్) జ్ఞానస్వరూప ఆత్మకి గుర్తు. ఆత్మ యొక్క కోరిక చూడండి, నాడి చూడండి, స్థానం తయారు చేయండి కానీ లోపల సత్యత యొక్క నిర్భయతాశక్తిని తప్పకుండా ఉంచుకోండి ప్రజలేమంటారు అనే భయం ఉండ కూడదు.నిర్భయంగా అయ్యి భూమిని తయారుచేయండి. ఇది క్రొత్తజ్ఞానం, కొంతమంది అర్థమే చేసుకోలేరు అని కొంతమంది పిల్లలు అనుకుంటారు కానీ తెలివితక్కువ వారికే చెప్పాలి. ఎలాంటి వ్యక్తియో అటువంటి రూపురేఖ తయారుచేయాల్సి ఉంటుంది ఇదైతే తప్పనిసరి కానీ వ్యక్తి యొక్క ప్రభావంలోకి రాకండి. మీ సత్యజ్ఞానం యొక్క అధికారంతో వ్యక్తిని పరివర్తన చేయాల్సిందే – ఈ లక్ష్యాన్ని మర్చిపోకండి.

ఇప్పటివరకు ఏదైతే చేసారో అది మంచిగా చేసారు. తప్పనిసరిగా చేయాలి ఎందుకంటే భూమిని తయారుచేయాలి. కానీ భూమిని ఎప్పటి వరకు తయారుచేస్తారు? మరియు ఎంత సమయం కావాలి? మందు ఇచ్చేటప్పుడు కూడా మొదట ఎక్కువ మోతాదు ఉన్న మందు ఇవ్వరు మొదట తక్కువ మోతాదు మందు ఇస్తారు. అలా అని బలమైన మందు ఇవ్వకుండా, తేలికైన మందు ద్వారానే నడిపించేయటం కూడా చేయకండి. బలహీనంగా ఉన్నవారికి ఎక్కువ మోతాదు ఉన్న మందు ఇవ్వటం కూడా తప్పు. పరిశీలించే శక్తి ఉండాలి. కానీ మీ యొక్క సత్యమైన జ్ఞానం యొక్క అధికారం తప్పకుండా ఉండాలి. మీ సూక్ష్మ అధికారం యొక్క వృత్తియే వారి వృత్తులను పరివర్తన చేస్తుంది. అదే భూమిగా తయారవుతుంది మరియు విశేషంగా సేవ చేసి మధువనం వరకు తీసుకువెళ్ళినప్పుడు వారు తక్కువలో తక్కువ ఇది తప్పని సరిగా తెలుసుకోవాలి అప్పుడు మధువనం యొక్క భూమిలో వారికి కూడా భూమి తయారవుతుంది.ఎంత పర్వత భూమి అయినా అంటే ఏ ధర్మం వారైనా, ఎటువంటి పదవిలో ఉన్నవారైనా కానీ ఈ భూమికి రాగానే వారు కూడా మెత్తబడిపోతారు మరియు మెత్తని భూమిలో ఏ బీజం వేసినా దానికి ఫలం సహజంగానే వస్తుంది. మీరు భయపడకండి, నిర్భయంగా ఉండండి. యుక్తితో చెప్పండి. నేను ఆ భూమికి వెళ్ళాను కానీ

Created by Universal Document Converter

పరమాత్మ జ్ఞానం అంటే ఏమిటి? అనేది నాకు తెలియలేదు అని మిమ్మల్ని నిందించకూడదు. పరమాత్మ భూమిలోకి వచ్చి పరమాత్మ ప్రత్యక్షత యొక్క సందేశం తప్పని సరిగా తీసుకువెళ్ళాలి. ఇలా అధికారం యొక్క లక్ష్యం ఉండాలి.

ఈరోజుల్లో ప్రాపంచిక లెక్కలలో కూడా నవీనతకే గొప్పతనం ఉంది. ఏదైనా క్రొత్త ఫ్యాషన్ వస్తే దానిని అనుకరిస్తారు. మొదట్లో చిత్రకళ ఎంత గొప్పగా ఉండేది! వాటి ముందు ఈనాటి చిత్రకళ గీతల్లా అనిపిస్తుంది. కానీ ఆధునిక కళనే ఇష్టపడుతున్నారు. మానవునికి ప్రతి విషయంలో నవీనత ఇష్టమనిపిస్తుంది మరియు నవీనత స్వతహాగానే ఆకర్షిస్తుంది. అందువలన నవీనత, సత్యత మరియు మహానత - వీటి సంతోషం తప్పకుండా ఉంచుకోండి. మరలా సమయం మరియు వ్యక్తిని చూసి సేవ చేయండి.దానితో పాటు క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్త జ్ఞానాన్ని ప్రత్యక్షం చేయాలనే లక్ష్యం తప్పకుండా ఉంచుకోండి. ఇప్పుడు స్నేహం మరియు శాంతి ప్రత్యక్షం అయ్యాయి. బాబా యొక్క ప్రేమ సాగరస్వరూపాన్ని మరియు శాంతి సాగరస్వరూపాన్ని ప్రత్యక్షం చేసారు కానీ జ్ఞానస్వరూప ఆత్మ మరియు జ్ఞానసాగరుడైన బాబా యొక్క ఈ క్రొత్త జ్ఞానాన్ని ఏ పద్ధతి ద్వారా ఇవ్వాలి అనే ఈ ప్లాన్స్ ఇప్పుడు తక్కువగా తయారుచేసారు. అందరి నోటి నుండి ఇది క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్తజ్ఞానం అనే మాట వచ్చే సమయం కూడా రానున్నది. ఇప్పుడు కేవలం మంచిది అంటున్నారు కానీ క్రొత్తది అని అనటంలేదు. స్మృతి విషయాన్ని బాగా ప్రత్యక్షం చేసారు అందువలన భూమి మంచిగా తయారయ్యింది. భూమిని తయారుచేయటమనేది మొదటి కార్యం ఇది తప్పని సరిగా చేయాలి.ఏది చేసారో అది చాలా బాగా చేసారు మరియు చాలా చేసారు. తనువు, మనస్సు, ధనం ఉపయోగించి చేసారు.దీనికి బహుమతి కూడా ఇస్తున్నారు.

మొదట్లో విదేశాల్లో త్రిమూర్తి చిత్రం గురించి చెప్పటం చాలా కష్టంగా ఉండేది! ఇప్పుడైతే ఆ త్రిమూర్తి చిత్రానికే అందరూ ఆకర్షితం అవుతున్నారు.మెట్లవరస చిత్రాన్ని అయితే భారతదేశం యొక్క కథ అని అనుకుంటున్నారు కానీ ఈ చిత్రానికి ఆకర్షితం అవుతున్నారు. ఈ క్రొత్త విషయాన్ని ఏ విధితో చెప్పాలి అని ప్లాన్ తయారుచేసారు కదా అలాగే ఇప్పుడు కూడా ఆవిష్కరణ చేయండి. బాప్‌దాదా యొక్క లక్ష్యమేమిటంటే నవీనత యొక్క మహానతా శక్తిని ధారణ చేయండి. దీనిని మర్చిపోకండి. ప్రపంచం వారికి వివరించాలే కానీ ప్రపంచ విషయాలకి భయపడకూడదు. మీ పద్ధతిని మీరు కనుగొనండి ఎందుకంటే మీరే ఆవిష్కరణకర్త. సేవా ప్లాన్స్ పిల్లలే తయారుచేస్తారు. ఎటువంటి లక్ష్యం పెట్టుకుంటారో అంత మంచి మంచి ప్లాన్స్ తయారైపోతాయి, ఇక సఫలత అనేది మీ జన్మసిద్ధ అధికారం. అందువలన నవీనతను ప్రత్యక్షం చేయండి. జ్ఞానం యొక్క గుహ్యవిషయాలు ఏవైతే ఉన్నాయో వాటిని స్పష్టం చేసే విధి మీ దగ్గర చాలా మంచిగా మరియు స్పష్టంగా ఉంది. శాస్త్రం అనుసారంగా ఒకొక్క పాయింట్‌ని స్పష్టం చేయగలరు.ఇవి మీ అధికారం యొక్క విషయాలు, కల్పిత విషయాలు కాదు. యదార్ధమైనవి, అనుభవంతో కూడినవి. అనుభవం యొక్క అధికారం, జ్ఞానం యొక్క అధికారం, సత్యత యొక్క అధికారం.... ఇలా మీకు ఎన్ని అధికారాలు ఉన్నాయి! అధికారం మరియు సత్యత రెండు వెనువెంట కార్యంలో ఉపయోగించండి.

బాప్‌దాదా సంతోషిస్తున్నారు - శ్రమతో సేవ చేస్తూ ఇంత వృద్ధిని పొందారు మరియు చేస్తూనే ఉంటారు. దేశంలోనైనా , విదేశంలోనైనా వ్యక్తిని మరియు నాడిని చూసి సేవ చేయటంలోనే సఫలత ఉంటుంది. విదేశాలలో కూడా ఈ విధి ద్వారా సఫలత వస్తుంది. మొదట సంపర్కంలోకి
Created by Universal Document Converter

తీసుకువస్తున్నారు అంటే దీని ద్వారా భూమి తయారవుతుంది. సంపర్కంలోకి తీసుకువచ్చిన తర్వాత సంబంధంలోకి తీసుకురండి కేవలం సంపర్కం వరకు తీసుకువచ్చి వదిలేయకండి. సంబంధంలోకి తీసుకువచ్చి బుద్ధి ద్వారా సమర్పితం అయ్యేలా తయారుచేయండి - ఇది అంతిమ స్థితి. సంపర్కంలోకి తీసుకురావటం కూడా అవసరమే మరలా సంబంధంలోకి తీసుకురావాలి. సంబంధంలోకి వస్తూ ఏదైతే బాబా చెప్పారో అది సత్యం అని బుద్ధితో సమర్పణ అయిపోవాలి. మరలా ప్రశ్నలు రావు. బాబా చెప్పినదే సరైనది అని ఎప్పుడైతే అనుభవం అవుతుందో ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. దీనినే బుద్ధితో సమర్పణ అవ్వటం అంటారు దీనిలో అన్నీ స్పష్టంగా అనుభవం అవుతాయి. బుద్ధితో సమర్పణ అయ్యేంత వరకు తీసుకురావాలి అనే లక్ష్యం పెట్టుకోండి. అప్పుడే మైక్ తయారయ్యింది అని అంటారు. మైక్ ఏమి ధ్వని చేస్తుంది? కేవలం వీరిది మంచి జ్ఞానం అనే కాదు ఇది క్రొత్తజ్ఞానం, ఇదే క్రొత్తప్రపంచాన్ని తీసుకువస్తుంది అనే ధ్వనిని వ్యాపింపచేస్తుంది అప్పుడే కుంభకర్ణులు మేల్కొంటారు కదా! లేకపోతే కేవలం కళ్ళు తెరిచి చాలా మంచిది, చాలా మంచిది అని అంటున్నారు మరలా నిద్ర వచ్చేస్తుంది. అందువలన స్వయం బాలకుల నుండి యజమాని ఎలాగైతే అయ్యారో ఆవిధంగా వారిని తయారుచేయండి. దీనులను కేవలం సాధారణ ప్రజలుగా తయారుచేయకండి కానీ రాజ్యాధికారిగా చేయండి. దాని కోసం ప్లాన్ తయారుచేయండి. ఏ విధి ద్వారా తయారుచేయాలి అంటే దాని ద్వారా వారు అయోమయం అవ్వకూడదు, బుద్ధితో సమర్పణ అవ్వాలి దీని కొరకు ప్లాన్ తయారుచేయండి. నవీనతగా అనిపించాలి, అలజడి అనుభవం చేసుకోకూడదు. స్నేహం మరియు నవీనత యొక్క అధికారం కనిపించాలి.

ఇప్పటివరకు ఏదైతే ఫలితం ఉందో, సేవ యొక్క విధి, మరియు బ్రాహ్మణుల యొక్క వృద్ధి చాలా మంచిగా ఉంది. ఎందుకంటే మొదట బీజాన్ని గుప్తంగా ఉంచారు ఇది కూడా అవసరమే. బీజాన్ని గుప్తంగానే ఉంచాలి, బయట ఉంచటం ద్వారా ఫలం ఇవ్వదు. భూమి లోపల బీజాన్ని నాటుతారు కానీ అది భూమిలోనే ఉండిపోదు. బయటికి ప్రత్యక్షం అవ్వటం, ఫలస్వరూపంగా అవ్వటం - ఇది ఇక ముందు యొక్క స్థితి. అర్థమైందా? క్రొత్తది చేయాలి అనే లక్ష్యం పెట్టుకోండి. అంటే ఈ సంవత్సరమే అయిపోతుంది అని కాదు. కానీ లక్ష్యం అనేది బీజాన్ని కూడా బాహ్యంగా ప్రత్యక్షం చేస్తుంది. అలా అని డైరెక్ట్‌గా ఉపన్యాసం చెప్పటం ప్రారంభించమని కాదు. మొదట సత్యతాశక్తి యొక్క అనుభూతిని చేయించే ఉపన్యాసం చెప్పవలసి ఉంటుంది. ఆఖరుకి ఆ రోజు వచ్చింది అనే మాట అందరి నోటి నుండి రావాలి. ఏవిధంగా అయితే డ్రామాలో అన్ని ధర్మాల వారు కలిసి మేమంతా ఒకటే, ఒకడి వాడిమే అంటున్నట్లుగా చూపిస్తారు కదా! ఇది డ్రామాగా చూపిస్తున్నారు కానీ ప్రత్యక్షంగా వేదికపై అన్ని ధర్మాల వారు కలిసి ఒకే వేదికపై ఒకే మాట మాట్లాడతారు. ఒకే బాబా, ఒకే జ్ఞానం, ఒకే లక్ష్యం, ఒకే ఇల్లు - ఇప్పుడు ఈ మాట రావాలి. ఈ విధమైన దృశ్యం ఎప్పుడైతే బేహద్ వేదికపై వస్తుందో అప్పుడు ప్రత్యక్షతా జెండా ఎగరవేస్తారు మరియు ఆ జెండా క్రింద అందరు ఇదే పాట పాడతారు మరియు అందరి నోటి నుండి ఒకే మాట వస్తుంది - " మా బాబా" అని అప్పుడే ప్రత్యక్షరూపంలో శివరాత్రి జరుపుకున్నట్లు. అప్పుడే అంధకారం సమాప్తి అయ్యి (గోల్డెన్ మార్నింగ్) స్వర్ణిమ ఉదయం యొక్క దృశ్యాలు కనిపిస్తాయి. దీనినే ఈరోజు మరియు రేపటి ఆట అని అంటారు. ఈరోజు అంధకారం రేపు స్వర్ణిమ ఉదయం.

Created by Universal Document Converter

ఇదే అంతిమ తెర. అర్థమైందా? ఏదైతే ప్లాన్ తయారుచేసారో అది బావుంది. ప్రతి స్థానం యొక్క భూమిననుసరించి ప్లాన్ తయారుచేసుకోవాల్సి ఉంటుంది. భూమిననుసరించి విధిలో ఏదైనా తేడా చేయాల్సి వచ్చినా ఏమీ పర్వాలేదు. చివరికి అందరినీ తయారుచేసి మధువనం యొక్క భూమిలో ముద్ర తప్పకుండా వేయించాలి. రకరకాలైన వర్గాల వారిని తయారుచేసి ముద్ర తప్పకుండా వేయించాలి. విదేశాలకు వెళ్ళాలంటే కూడా పాస్‌పోర్ట్‌పై ముద్ర వేయకుండా వెళ్ళనివ్వరు కదా! ఈ స్టాంప్ ఇక్కడ మధువనంలోనే వేస్తారు. మంచిది. వీరందరూ సమర్పణ అయినవారే. సమర్పణ అవ్వకుండా సేవకి ఎలా నిమిత్తం అవుతారు! సమర్పణ అయ్యారు కనుకనే బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీగా అయ్యి సేవకి నిమిత్తం అయ్యారు. దేశంలో, లేదా విదేశంలో ఎవరూ క్రైస్తవ కుమారీ లేదా బౌద్ధకుమారీ అయ్యి సేవ చేయటం లేదు కదా? బ్రహ్మాకుమారీగా అయ్యే సేవ చేస్తున్నారు కదా! సమర్పణ అయిన బ్రాహ్మణుల జాబితాలో అందరూ ఉన్నారు. ఇప్పుడు ఇతరులని కూడా సమర్పణ చేయాలి. మరజీవాగా అయిపోయారు, బ్రాహ్మణులుగా అయిపోయారు. పిల్లలు నా బాబా అంటున్నారు మరియు బాబా నా వారు అంటున్నారు అంటే సమర్పణ అయినట్లే కదా! ప్రవృత్తిలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా కానీ ఎవరైతే మనస్సుతో నా బాబా అంటారో వారిని బాబా తన వారిగా చేసుకున్నారు. ఇది మనస్సుతో చేసే వ్యాపారం. నోటితో చేసే స్థూల వ్యాపారం కాదు. సమర్పణ అవ్వటం అంటే శ్రీమతం యొక్క ఆధీనంలో ఉండటం. ఈ సభలో అందరూ సమర్పణ అయ్యారు కదా! అందువలనే ఫోటో కూడా తీసారు కదా! ఇప్పుడు చిత్రంలోకి వచ్చేస్తే ఇక మారరు. పరమాత్మ ఇంటిలో చిత్రంగా అవ్వటం కూడా తక్కువైన భాగ్యమేమీ కాదు.

**సత్యత యొక్క అధికారం కలిగిన శ్రేష్టాత్మలకి, నవీనత మరియు మహానతని ప్రత్యక్షం చేసే సత్యమైన సేవాధారి పిల్లలకు, స్నేహము మరియు అధికారం యొక్క సమానత ఉంచుకొనేవారికి, ప్రతి అడుగులో బాబా ద్వారా ఆశీర్వాదాలు తీసుకునే అధికారి శ్రేష్టాత్మలకు, సత్యం అంటే అవినాశి రత్నాలకు, అవినాశి పాత్ర అభినయించేవారికి, అవినాశి ఖజానాలకు బాలకుల నుండి యజమానులుగా అయ్యేవారికి, విశ్వరచయిత సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆధ్యాత్మిక సాధుసమ్మేళనం తర్వాత బాప్‌దాదా యొక్క రాక ... 1-10-87

సర్వసేవాధారి పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు ఇస్తూ స్నేహసాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు స్నేహసాగరుడైన బాబా తన స్నేహి పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాబా మరియు పిల్లల యొక్క స్నేహం విశ్వాన్ని స్నేహసూత్రంలో బంధిస్తుంది. ఎప్పుడైతే స్నేహసాగరుని మరియు స్నేహ సంపన్న నదుల కలయిక జరుగుతుందో అప్పుడు స్నేహంతో నిండిన నది కూడా బాబా సమానంగా మాస్టర్ స్నేహసాగరంగా అయిపోతుంది. అందువలనే విశ్వంలో ఆత్మలు స్నేహం యొక్క అనుభూతి ఆధారంగా స్వతహాగానే సమీపంగా వస్తున్నారు. పవిత్ర ప్రేమ లేదా ఈశ్వరీయ పరివారం యొక్క ప్రేమ ద్వారా, ఎంత అజ్ఞానీ ఆత్మలైనా, చాలా సమయం నుండి పరివారం యొక్క ప్రేమ నుండి వంచితులై రాయిలా అయిపోయిన ఆత్మ అయినా కానీ అలాంటి

Created by Universal Document Converter

ఇదే అంతిమ తెర. అర్థమైందా? ఏదైతే ప్లాన్ తయారుచేసారో అది బావుంది. ప్రతి స్థానం యొక్క భూమిననుసరించి ప్లాన్ తయారుచేసుకోవాల్సి ఉంటుంది. భూమిననుసరించి విధిలో ఏదైనా తేడా చేయాల్సి వచ్చినా ఏమీ పర్వాలేదు. చివరికి అందరినీ తయారుచేసి మధువనం యొక్క భూమిలో ముద్ర తప్పకుండా వేయించాలి. రకరకాలైన వర్గాల వారిని తయారుచేసి ముద్ర తప్పకుండా వేయించాలి. విదేశాలకు వెళ్ళాలంటే కూడా పాస్‌పోర్ట్‌పై ముద్ర వేయకుండా వెళ్ళనివ్వరు కదా! ఈ స్టాంప్ ఇక్కడ మధువనంలోనే వేస్తారు. మంచిది. వీరందరూ సమర్పణ అయినవారే. సమర్పణ అవ్వకుండా సేవకి ఎలా నిమిత్తం అవుతారు! సమర్పణ అయ్యారు కనుకనే బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీగా అయ్యి సేవకి నిమిత్తం అయ్యారు. దేశంలో, లేదా విదేశంలో ఎవరూ క్రైస్తవ కుమారీ లేదా బౌద్ధకుమారీ అయ్యి సేవ చేయటం లేదు కదా? బ్రహ్మాకుమారీగా అయ్యే సేవ చేస్తున్నారు కదా! సమర్పణ అయిన బ్రాహ్మణుల జాబితాలో అందరూ ఉన్నారు. ఇప్పుడు ఇతరులని కూడా సమర్పణ చేయాలి. మరజీవాగా అయిపోయారు, బ్రాహ్మణులుగా అయిపోయారు. పిల్లలు నా బాబా అంటున్నారు మరియు బాబా నా వారు అంటున్నారు అంటే సమర్పణ అయినట్లే కదా! ప్రవృత్తిలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా కానీ ఎవరైతే మనస్సుతో నా బాబా అంటారో వారిని బాబా తన వారిగా చేసుకున్నారు. ఇది మనస్సుతో చేసే వ్యాపారం. నోటితో చేసే స్థూల వ్యాపారం కాదు. సమర్పణ అవ్వటం అంటే శ్రీమతం యొక్క ఆధీనంలో ఉండటం. ఈ సభలో అందరూ సమర్పణ అయ్యారు కదా! అందువలనే ఫోటో కూడా తీసారు కదా! ఇప్పుడు చిత్రంలోకి వచ్చేస్తే ఇక మారరు. పరమాత్మ ఇంటిలో చిత్రంగా అవ్వటం కూడా తక్కువైన భాగ్యమేమీ కాదు.

**సత్యత యొక్క అధికారం కలిగిన శ్రేష్టాత్మలకి, నవీనత మరియు మహానతని ప్రత్యక్షం చేసే సత్యమైన సేవాధారి పిల్లలకు, స్నేహము మరియు అధికారం యొక్క సమానత ఉంచుకొనేవారికి, ప్రతి అడుగులో బాబా ద్వారా ఆశీర్వాదాలు తీసుకునే అధికారి శ్రేష్టాత్మలకు, సత్యం అంటే అవినాశి రత్నాలకు, అవినాశి పాత్ర అభినయించేవారికి, అవినాశి ఖజానాలకు బాలకుల నుండి యజమానులుగా అయ్యేవారికి, విశ్వరచయిత సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆధ్యాత్మిక సాధుసమ్మేళనం తర్వాత బాప్‌దాదా యొక్క రాక ... 1-10-87

సర్వసేవాధారి పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు ఇస్తూ స్నేహసాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు స్నేహసాగరుడైన బాబా తన స్నేహి పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాబా మరియు పిల్లల యొక్క స్నేహం విశ్వాన్ని స్నేహసూత్రంలో బంధిస్తుంది. ఎప్పుడైతే స్నేహసాగరుని మరియు స్నేహ సంపన్న నదుల కలయిక జరుగుతుందో అప్పుడు స్నేహంతో నిండిన నది కూడా బాబా సమానంగా మాస్టర్ స్నేహసాగరంగా అయిపోతుంది. అందువలనే విశ్వంలో ఆత్మలు స్నేహం యొక్క అనుభూతి ఆధారంగా స్వతహాగానే సమీపంగా వస్తున్నారు. పవిత్ర ప్రేమ లేదా ఈశ్వరీయ పరివారం యొక్క ప్రేమ ద్వారా, ఎంత అజ్ఞానీ ఆత్మలైనా, చాలా సమయం నుండి పరివారం యొక్క ప్రేమ నుండి వంచితులై రాయిలా అయిపోయిన ఆత్మ అయినా కానీ అలాంటి

Created by Universal Document Converter

ఆత్మలు కూడా కరిగిపోయి నీరు అయిపోతారు. ఇదే ఈశ్వరీయ పరివారం యొక్క ప్రేమ యొక్క అద్భుతం. ఈ ప్రేమ నుండి ఎంత స్వయాన్ని తొలగించుకుందామన్నా ఈశ్వరీయప్రేమ అనేది అయస్కాంతంలా ఆకర్షించి స్వతహాగా సమీపంగా తీసుకువస్తుంది. దీనినే ఈశ్వరీయ స్నేహం యొక్క ప్రత్యక్షఫలం అంటారు! స్వయాన్ని వేరే మార్గం వారిగా భావించినా కానీ ఈ ఈశ్వరీయస్నేహం అనేది సహయోగిగా చేసి పరస్పరం మనమందరం ఒకటే అని ముందుకు వెళ్ళే సూత్రంలో బంధిస్తుంది. ఇలా అనుభవం చేసుకున్నారు కదా!

స్నేహమనేది మొదట సహయోగిగా చేస్తుంది. సహయోగి అవుతూ ఉంటే స్వతహాగానే సమయానికి సర్వులను సహజయోగిగా కూడా చేస్తుంది. సహయోగి అయినదానికి గుర్తు – ఈ రోజు సహయోగి అవుతారు మరియు రేపు సహజయోగిగా అయిపోతారు. ఈశ్వరీయ స్నేహమనేది పరివర్తనకు ఆధారం మరియు జీవిత పరివర్తనకు బీజస్వరూపం. ఏ ఆత్మలలో అయితే ఈశ్వరీయ స్నేహం యొక్క అనుభూతి అనే బీజం పడుతుందో సమయానికి ఆ బీజం సహయోగి అయ్యే వృక్షాన్ని ఇస్తుంది మరియు సమయప్రమాణంగా సహజయోగి అయ్యే ఫలం కనిపిస్తుంది. ఎందుకంటే పరివర్తన యొక్క . తప్పకుండా ఫలాన్ని ఇస్తుంది. కొన్ని ఫలాలు తొందరగా వస్తాయి మరియు కొన్ని ఫలాలు సమయానికి వస్తాయి. నలువైపుల. మాస్టర్ స్నేహసాగరులు, విశ్వసేవాధారి పిల్లలైన మీరు ఏ కార్యం చేస్తున్నారు? విశ్వంలో ఈశ్వరీయ పరివారం యొక్క స్నేహమనే బీజాన్ని నాటుతున్నారు. ఎక్కడికి వెళ్ళినా – నాస్తికులైనా లేదా ఆస్తికులైనా, బాబాని తెలుసుకోలేకపోయినా అంగీకరించకపోయినా కానీ ఇది తప్పకుండా అనుభవం చేసుకుంటారు – శివవంశీ బ్రహ్మాకుమారీ , బ్రహ్మాకుమారుల ద్వారా లభించే ఈ ఈశ్వరీయ పరివారం యొక్క ప్రేమ ఇక ఎక్కడ లభించదు మరియు ఈ స్నేహం లేదా ప్రేమ సాధారణ ప్రేమ కాదు, ఇది అలౌకిక ప్రేమ లేక ఈశ్వరీయ స్నేహం అని కూడా అంగీకరిస్తారు. అంటే పరోక్షంగా నాస్తికుల నుండి ఆస్తికులు అయిపోయారు కదా! ఈ ఈశ్వరీయ ప్రేమ ఎక్కడినుండి వచ్చింది? కిరణాలు స్వతహాగానే సూర్యుని సిద్ధి చేస్తాయి. ఈశ్వరీయ ప్రేమ, అలౌకిక స్నేహం, నిస్వార్ధస్నేహం స్వతహాగానే దాత అయిన బాబాని ప్రత్యక్షం చేస్తుంది. పరోక్షంగా ఈశ్వరీయ స్నేహం యొక్క ప్రేమ ద్వారా స్నేహసాగరుడైన బాబాతో సంబంధం జోడించబడుతుంది కానీ తెలుసుకోవటం లేదు. ఎందుకంటే మొదట బీజం గుప్తంగా ఉంటుంది, వృక్షం స్పష్టంగా కనిపిస్తుంది. కనుక ఈ ఈశ్వరీయ స్నేహం యొక్క బీజం సర్వులను సహయోగి నుండి సహజయోగిగా చేస్తుంది. సమయ ప్రమాణంగా ప్రత్యక్షరూపంలో ప్రత్యక్షం చేస్తున్నారు మరియు చేస్తూ ఉంటారు. అందరూ ఈశ్వరీయ స్నేహమనే బీజం వేసే సేవ చేసారు. సహయోగిగా అయ్యే శుభభావన మరియు శుభకామన యొక్క విశేషమైన రెండు ఆకులను కూడా ప్రత్యక్షంగా చూసారు. ఇప్పుడు ఈ కాండం వృద్ధిని పొందుతూ ప్రత్యక్షఫలాన్ని చూపిస్తుంది.

బాప్‌దాదా పిల్లలందరి రకరకాల సేవలను చూసి సంతోషిస్తున్నారు. ఉపన్యాసం చెప్పే పిల్లలైనా, స్థూల సేవ చేసే పిల్లలైనా సర్వుల సహయోగం యొక్క సేవ ద్వారా సఫలత యొక్క ఫలం లభిస్తుంది. కాపలా కాసేవారైనా, పాత్రలు సంభాళించేవారైనా కానీ ఏవిధంగా అయితే అయిదు వేళ్ళు సహాయం ద్వారా ఎంత శ్రేష్టకార్యమైనా ,పెద్ద కార్యమైనా సహజం అయిపోతుంది అదేవిధంగా ప్రతి ఒక్క బ్రాహ్మణ పిల్లల సహయోగం ద్వారా ఎలా ఆలోచిస్తారో అలా జరుగుతుంది, ఆలోచించిన దాని కంటే వేలరెట్లు ఎక్కువగా కార్యం సఫలం అవుతుంది. ఇది ఎవరి అద్భుతం?

Created by Universal Document Converter

అందరిదీ. ఏ కార్యంలో సహయోగి అయినా శుభ్రంగా ఉంచటంలో అయినా, బల్లలు శుభ్రం చేసినా కానీ సర్వుల సహయోగం ద్వారానే ఫలం వస్తుంది. సంఘటనా శక్తి చాలా గొప్పది. బాప్‌దాదా చూస్తున్నారు కేవలం మధువనానికి వచ్చిన పిల్లలనే కాదు కానీ ఎవరైతే సాకారంలో లేరో, మరియు నలువైపుల ఉన్న బ్రాహ్మణ పిల్లల యొక్క దేశీయులైనా. విదేశీయులైనా – అందరి మనస్సు యొక్క శుభభావన, శుభకామన యొక్క సహయోగం ఉంది. సర్వాత్మల శుభభావన, శుభకామన యొక్క కోట ఆత్మలని పరివర్తన చేస్తుంది. నిమిత్తంగా శక్తులు ఉన్నా, పాండవులు ఉన్నా విశేష కార్యానికి నిమిత్తసేవాధారి నిమిత్తం అవుతారు కానీ వాయుమండలం యొక్క కోట అనేది సర్వుల సహయోగం ద్వారానే తయారవుతుంది. నిమిత్తంగా అయిన పిల్లలకు కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ పిల్లలందరికీ ఎక్కువగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబాకి పిల్లలు ఏమి శుభాకాంక్షలు ఇస్తారు! ఎందుకంటే బాబా అయితే అవ్యక్తం అయిపోయారు.వ్యక్తంలో పిల్లలను నిమిత్తంగా చేసారు. అందువలనే సదా బాప్‌దాదా పిల్లల యొక్క పాటలు పాడతారు. మీరు బాబా పాటలు పాడండి, బాబా మీ పాటలు పాడతారు.

ఏది చేసారో అది చాలా బాగా చేసారు! ఉపన్యాసం చేప్పేవారు, ఉపన్యాసం బాగా చెప్పారు, వేదికను అలంకరించినవారు బాగా అలంకరించారు, విశేషంగా యోగయుక్తంగా భోజనం తయారు చేసినవారు, పెట్టేవారు, కూరలు తరిగినవారు అందరూ ఉన్నారు. భోజనం తయారుచేసేటప్పుడు మొదట కూరగాయలు తరుగుతారు. కూరగాయలు తరగకపోతే భోజనం ఏమి తయారవుతుంది? అన్ని విభాగాలవారు అన్ని రకాలుగా సేవకి నిమిత్తం అయ్యారు.చెప్పాను కదా – శుభ్రం చేసేవారు శుభ్రం చేయకపోయినా ప్రభావం ఉండదు. ప్రతి ఒక్కరి ముఖం ఈశ్వరీయ స్నేహ సంపన్నంగా లేకపోతే సేవా సఫలత ఎలా వస్తుంది! అందరూ ఏ కార్యం అయితే చేసారో స్నేహంతో చేసారు. అందువలనే వారిలో కూడా స్నేహమనే బీజం పడింది. ఉత్సాహ, ఉల్లాసాలతో చేసారు అందువలన వారికి కూడా ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి. అనేకతలో ఉన్నప్పటికీ కూడా స్నేహ సూత్రంలో ఉన్న కారణంగా ఏకతగానే మాట్లాడుకుంటున్నారు. ఈ వాయుమండలం యొక్క ఛత్రఛాయికి విశేషత ఉంది. వాయుమండలం అనేది ఛత్రఛాయగా అవుతుంది. కనుక ఛత్రఛాయలో ఉంటే ఎటువంటి సంస్కారం కలిగిన ఆత్మ అయినా కానీ స్నేహ ప్రభావంలో ఇమిడిపోతుంది. అర్ధమైందా? అందరికీ పెద్ద భాధ్యత ఉంది! అందరూ సేవ చేసారు. వారు ఏదైనా మాట్లాడదామనుకున్నా కానీ వాయుమండలం కారణంగా మాట్లాడలేరు, మనస్సులో ఏదైనా ఆలోచన ఉన్నా కానీ నోటి ద్వారా రాదు ఎందుకంటే ప్రత్యక్షంగా మీ అందరి జీవిత పరివర్తన చూసి వారిలో కూడా పరివర్తన యొక్క ప్రేరణ స్వతహాగా వస్తూ ఉంటుంది. ప్రత్యక్షరుజువు చూసారు కదా! శాస్త్రాల రుజువు కంటే కూడా ఇది గొప్ప ప్రత్యక్షరుజువు. ప్రత్యక్షరుజువులో అన్ని రుజువులు ఉంటాయి. ఇదే సేవ యొక్క ఫలితం. ఇప్పుడు కూడా ఆ స్నేహం యొక్క, సహయోగం యొక్క విశేషత ద్వారా మరింత సమీపంగా తీసుకువస్తూ ఉంటే మరింత సహయోగంలో ముందుకు వెళ్తూ ఉంటారు.

ఎప్పుడైతే అన్ని శక్తుల యొక్క సహయోగం ఉంటుందో అప్పుడే ప్రత్యక్షతా ధ్వని ప్రతిధ్వనిస్తుంది మరియు అప్పుడే విశ్వం ముందు ప్రత్యక్షతా పరదా తెరుచుకుంటుంది. వర్తమాన సమయంలో సేవా ప్లాన్స్ ఏవైతే తయారు చేసారో అవి అందుకోసమే తయారు చేసారు కదా! అన్ని వర్గాల వారు అంటే అన్ని శక్తులవారు సంపర్కంలోకి, సహయోగంలోకి, స్నేహంలోకి

Created by Universal Document Converter

రావాలి తర్వాత సంబంధంలోకి వచ్చి సహజయోగి అయిపోతారు. ఒకవేళ ఒక శక్తి అయినా సహయోగిగా కాకపోతే సర్వుల సహయోగకార్యం ఏవిధంగా సఫలం అవుతుంది?

ఇప్పుడు విశేషమైన శక్తికి పునాది పడింది. ధర్మశక్తి అంటే అన్నిటికంటే గొప్ప శక్తి కదా! ఆ విశేషశక్తి ద్వారా పునాది ప్రారంభం అయ్యింది. స్నేహం యొక్క ప్రభావాన్ని అయితే చూశారు కదా! వీరు అందరినీ కలిపి ఎలా పిలుస్తున్నారు? అని ప్రజలు అంటున్నారు. వారు కూడా ఆలోచిస్తున్నారు కదా! కానీ ఈశ్వరీయ స్నేహం యొక్క సూత్రం ఒక్కటే అందువలనే అనేక ఆలోచనలు ఉన్నప్పటికీ కూడా సహయోగి అయ్యే ఆలోచన ఒకటే ఉంటుంది.ఇలా ఇప్పుడు సర్వశక్తుల వారిని సహయోగిగా చేయండి. సహయోగిగా అవుతున్నారు కానీ ఇప్పుడు మరింత సమీపంగా మరియు సహయోగిగా తయారుచేయండి.. ఎందుకంటే ఇప్పుడు స్వర్ణజయంతి పూర్తయిపోయింది. ఇప్పటినుండి ప్రత్యక్షం సమయం మరింత దగ్గరకి వచ్చింది. వజ్రజయంతి అంటే ప్రత్యక్షతా నినాదాన్ని ప్రతిధ్వనింపచేయాలి. కనుక ఈ సంవత్సరం నుండి ప్రత్యక్షతా పరదా తెరుచుకోవటం ప్రారంభం అయ్యింది.ఒక వైపు విదేశం ద్వారా భారతదేశంలో ప్రత్యక్షత జరిగింది, రెండవవైపు నిమిత్త మహామండలేశ్వరుల ద్వారా శ్రేష్టకార్యం యొక్క సఫలత కూడా వచ్చింది. విదేశాల్లో ఐక్యరాజ్యసమితి వారు నిమిత్తం అయ్యారు, వారు కూడా విశేషంగా ప్రసిద్ధమైనవారు మరియు భారతదేశంలో కూడా ప్రసిద్ధమైన ధర్మశక్తి వారు నిమిత్తమయ్యారు. ధర్మశక్తి వారి ద్వారా ధర్మాత్మల యొక్క ప్రత్యక్షత జరుగుతుంది ఇదే ప్రత్యక్షతా పరదా తెరుచుకోవటం ప్రారంభమవ్వటం. ఇప్పుడు కొద్దిగా తెరుచుకోవటం ప్రారంభమయ్యింది. పూర్తి తెరుచుకోలేదు, ప్రారంభం అయ్యింది. విదేశీపిల్లలు ఏ కార్యానికి నిమిత్తమయ్యారో అది విశేషకార్యం ప్రత్యక్షత యొక్క విశేషకార్యానికి ఈ కార్యం కారణంగా నిమిత్తంగా అయ్యారు. కనుక బాప్‌దాదా విదేశీపిల్లలకు ఈ అంతిమ ప్రత్యక్షత యొక్క హీరోపాత్రలో నిమిత్తంగా అయిన విశేషసేవకి కూడా విశేష శుభాకాంక్షలు ఇస్తున్నారు. భారతదేశంలో అయితే అలజడి జరిగింది కదా! ధ్వని అయితే అందరి చెవుల వరకు చేరుకుంది.విదేశం యొక్క ప్రతిధ్వని యొక్క మాట అయితే భారతదేశపు కుంభకర్ణులని మేల్కొల్పడానికి నిమిత్తంగా అయితే అయ్యింది.కానీ ఇప్పుడు కేవలం మాట వెళ్ళింది ఇప్పుడు వారిని మేల్కొల్పాలి, లేపాలి. ఇప్పుడు కేవలం చెవుల వరకు చేరుకుంది.నిద్రపోయే వారి చెవులకి ఏమైనా మాటలు వెళ్తే కొద్దిగా చలిస్తారు కదా, అలజడి చేస్తారు. కదా! కనుక అలజడి ప్రారంభమయ్యింది. ఆ అలజడులకు కొద్దిగా మేల్కొన్నారు. మరలా ఇది కూడా కొంచెమే అనుకుంటున్నారు కానీ ఎప్పుడైతే పెద్దగా ధ్వని చేస్తారో అప్పుడు పూర్తిగా మేల్కొంటారు. ఇప్పుడు మొదటి నుండి కొద్ది ధ్వనితోనే జరిగింది. ఎప్పుడైతే అన్ని శక్తుల వారు కలిసి ఒకే వేదికపై స్నేహ మిలనం చేసుకుంటారో అప్పుడే అద్భుతం జరుగుతుంది. సర్వశక్తుల ఆత్మల ద్వారా ఈశ్వరీయ కార్యం యొక్క ప్రత్యక్షత ప్రారంభం అవ్వాలి అప్పుడే ప్రత్యక్షత యొక్క పరదా పూర్తిగా తెరుచుకుంటుంది. అందువలన ఇప్పుడు ఏ ప్రోగ్రామ్ తయారు చేస్తున్నారో దానిలో అన్ని శక్తుల ఆత్మల స్నేహ కలయిక జరగాలనే లక్ష్యం పెట్టుకోండి. అన్ని వర్గాల వారి స్నేహ మిలనం (కలయిక) అయితే జరుగుతుంది. సాధారణ సాధువులని పిలవటమనేది పెద్ద గొప్ప విషయం కాదు కానీ మహామండలేశ్వరులను పిలిచారు కదా! అదేవిధంగా అలాగే ఈ సంఘటనలో శంకరాచార్యులు వారు కూడా ఉంటే శోభగా ఉంటుంది కానీ ఇప్పుడు అయిన భాగ్యం కూడా తెరుచుకుంటుంది.

Created by Universal Document Converter

లోలోపల అయితే సహయోగిగానే ఉన్నారు. పిల్లలు శ్రమ కూడా చాలా బాగా చేసారు. కానీ లోక మర్యాదలను కూడా చూడాలి కదా! అన్ని శక్తుల వారు కలిసి శ్రేష్టశక్తి, ఈశ్వరీయ శక్తి, ఆధ్యాత్మిక శక్తి ఒక్క పరమాత్మశక్తియే అనే రోజు కూడా వస్తుంది. అందువలన ఎక్కువ సమయం యొక్క ప్లాన్ తయారుచేసారు కదా! అందరినీ స్నేహసూత్రంలో బంధించి సమీపంగా తీసుకురావడానికే ఇంత సమయం లభించింది. ఈ స్నేహమనేది అయస్కాంతంగా అవుతుంది దాని ద్వారా అందరూ ఒకేసారి సంఘటనా రూపంలో బాబా యొక్క వేదికపైకి వచ్చేస్తారు. ఈవిధమైన ప్లాన్ తయారుచేసారు కదా? మంచిది.

సదా ఈశ్వరీయ స్నేహంలో లీనమై ఉండేవారికి, సదా ప్రతి సెకను సర్వులకు సహయోగి అయ్యేవారికి, సదా ప్రత్యక్షత యొక్క పరదా తొలగించి బాబాని విశ్వం ముందు ప్రత్యక్షం చేసేవారికి, సదా సర్వాత్మలకు ప్రత్యక్షప్రమాణంగా అయ్యి ఆకర్షితం చేసే వారికి, సదా బాబా యొక్క మరియు సర్వుల ప్రతి కార్యంలో సహయోగి అయ్యి ఒకని పేరునే ప్రఖ్యాతి చేసేవారికి, ఈవిధంగా విశ్వానికి ఇష్టమైన పిల్లలకు, విశ్వం యొక్క విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క అతిస్నేహ సంపన్న ప్రియస్మృతులు! వెనువెంట దేశ. విదేశం యొక్క పిల్లలు స్నేహంతో బాబా ఎదురుగా చేరుకునే సమీప పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు వెనువెంట బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు స్వీకరించండి.

## బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం - సంతుష్టత లేదా ప్రసన్నత ..... 5-10-87

సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క ఖజానాను ఇచ్చేవారు, విధాత, వరదాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క అతి గారాభమైన, ప్రియమైన బ్రాహ్మణపిల్లలలో విశేషంగా బ్రాహ్మణజీవితం యొక్క విశేషతతో సంపన్నులైన పిల్లలను చూస్తున్నారు. ఈరోజు అమృతవేళ బాప్‌దాదా సర్వబ్రాహ్మణ కుల పిల్లలలో ఎవరు సదా సంతుష్టత ద్వారా స్వయం కూడా సదా సంతుష్టంగా మరియు తమ వృత్తి, దృష్టి, కృతి ద్వారా ఇతరులకు కూడా సంతుష్టత యొక్క అనుభూతిని చేయించే పిల్లలను వెతుకుతున్నారు. ఈరోజు ఇటువంటి సంతుష్టమణుల యొక్క మాలను త్రిప్పుతున్నారు. సంకల్పం, మాట మరియు సంఘటన యొక్క సంబంధ, సంపర్కాలలో, కర్మలో సంతుష్టత యొక్క స్వర్ణిమపుష్పాలు బాప్‌దాదా ద్వారా తమపై వర్షిస్తున్నట్లు మరియు సర్వుల సంతుష్టత అనే స్వర్ణిమపుష్పాల వర్షం సదా పడుతూ ఉండే అటువంటి సంతుష్టమణులు నలువైపుల అతి కొద్దిమంది కనిపించారు. వీరి మాల పెద్దది కాదు. చిన్న మాలే తయారయ్యింది. బాప్‌దాదా మాటిమాటికి సంతుష్టమణుల యొక్క మాలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క సంతుష్టమణిని అతి స్నేహంతో దగ్గరికి తీసుకుంటున్నారు. ఎందుకంటే సంతుష్టమణులే బాప్‌దాదా యొక్క కంఠహారంగా అవుతారు. రాజ్యాధికారిగా అవుతారు. మరియు భక్తులు స్మరణ చేసే మాలగా అవుతారు. బాప్‌దాదా మరోవిధమైన పిల్లలను కూడా చూస్తున్నారు. ఒక్కొక్కసారి సంతుష్టత మరియు ఒక్కొక్కసారి సంకల్పమాత్రంగా అసంతుష్టత యొక్క ఛాయలోకి

Created by Universal Document Converter

లోలోపల అయితే సహయోగిగానే ఉన్నారు. పిల్లలు శ్రమ కూడా చాలా బాగా చేసారు. కానీ లోక మర్యాదలను కూడా చూడాలి కదా! అన్ని శక్తుల వారు కలిసి శ్రేష్ఠశక్తి, ఈశ్వరీయ శక్తి, ఆధ్యాత్మిక శక్తి ఒక్క పరమాత్మశక్తియే అనే రోజు కూడా వస్తుంది. అందువలన ఎక్కువ సమయం యొక్క ప్లాన్ తయారుచేసారు కదా! అందరినీ స్నేహసూత్రంలో బంధించి సమీపంగా తీసుకురావడానికే ఇంత సమయం లభించింది. ఈ స్నేహమనేది అయస్కాంతంగా అవుతుంది దాని ద్వారా అందరూ ఒకేసారి సంఘటనా రూపంలో బాబా యొక్క వేదికపైకి వచ్చేస్తారు. ఈవిధమైన ప్లాన్ తయారుచేసారు కదా? మంచిది.

సదా ఈశ్వరీయ స్నేహంలో లీనమై ఉండేవారికి, సదా ప్రతి సెకను సర్వులకు సహయోగి అయ్యేవారికి, సదా ప్రత్యక్షత యొక్క పరదా తొలగించి బాబాని విశ్వం ముందు ప్రత్యక్షం చేసేవారికి, సదా సర్వాత్మలకు ప్రత్యక్షప్రమాణంగా అయ్యి ఆకర్షితం చేసే వారికి, సదా బాబా యొక్క మరియు సర్వుల ప్రతి కార్యంలో సహయోగి అయ్యి ఒకని పేరునే ప్రఖ్యాతి చేసేవారికి, ఈవిధంగా విశ్వానికి ఇష్టమైన పిల్లలకు, విశ్వం యొక్క విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క అతిస్నేహ సంపన్న ప్రియస్మృతులు! వెనువెంట దేశ. విదేశం యొక్క పిల్లలు స్నేహంతో బాబా ఎదురుగా చేరుకునే సమీప పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు వెనువెంట బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు స్వీకరించండి.

## బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం - సంతుష్టత లేదా ప్రసన్నత ..... 5-10-87

సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క ఖజానాను ఇచ్చేవారు, విధాత, వరదాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క అతి గారాభమైన, ప్రియమైన బ్రాహ్మణపిల్లలలో విశేషంగా బ్రాహ్మణజీవితం యొక్క విశేషతతో సంపన్నులైన పిల్లలను చూస్తున్నారు. ఈరోజు అమృతవేళ బాప్‌దాదా సర్వబ్రాహ్మణ కుల పిల్లలలో ఎవరు సదా సంతుష్టత ద్వారా స్వయం కూడా సదా సంతుష్టంగా మరియు తమ వృత్తి, దృష్టి, కృతి ద్వారా ఇతరులకు కూడా సంతుష్టత యొక్క అనుభూతిని చేయించే పిల్లలను వెతుకుతున్నారు. ఈరోజు ఇటువంటి సంతుష్టమణుల యొక్క మాలను త్రిప్పుతున్నారు. సంకల్పం, మాట మరియు సంఘటన యొక్క సంబంధ, సంపర్కాలలో, కర్మలో సంతుష్టత యొక్క స్వర్ణిమపుష్పాలు బాప్‌దాదా ద్వారా తమపై వర్షిస్తున్నట్లు మరియు సర్వుల సంతుష్టత అనే స్వర్ణిమపుష్పాల వర్షం సదా పడుతూ ఉండే అటువంటి సంతుష్టమణులు నలువైపుల అతి కొద్దిమంది కనిపించారు. వీరి మాల పెద్దది కాదు. చిన్న మాలే తయారయ్యింది. బాప్‌దాదా మాటిమాటికి సంతుష్టమణుల యొక్క మాలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క సంతుష్టమణిని అతి స్నేహంతో దగ్గరికి తీసుకుంటున్నారు. ఎందుకంటే సంతుష్టమణులే బాప్‌దాదా యొక్క కంఠహారంగా అవుతారు. రాజ్యాధికారిగా అవుతారు. మరియు భక్తులు స్మరణ చేసే మాలగా అవుతారు. బాప్‌దాదా మరోవిధమైన పిల్లలను కూడా చూస్తున్నారు. ఒక్కొక్కసారి సంతుష్టత మరియు ఒక్కొక్కసారి సంకల్పమాత్రంగా అసంతుష్టత యొక్క ఛాయలోకి

Created by Universal Document Converter

వస్తున్నారు, మరలా దాని నుండి తొలగిపోతున్నారు మరలా చిక్కుకుంటున్నారు.మూడవరకం పిల్లలు ఒక్కొక్కసారి సంకల్పం ద్వారా అసంతుష్టత, ఒక్కొక్కసారి మాట యొక్క అసంతుష్టత, ఒక్కొక్కసారి సంబంధ, సంపర్కాల ద్వారా, ఒక్కొక్కసారి కర్మ ద్వారా, ఒక్కొక్కసారి స్వయంతో స్వయమే అసంతుష్టత, ఒక్కొక్కసారి పరిస్థితుల ద్వారా అసంతుష్టత, ఒక్కొక్కసారి ప్రకృతి యొక్క అలజడుల ద్వారా అసంతుష్టత మరియు ఒక్కొక్కసారి చిన్న చిన్న విషయాలతో అసంతుష్టత ఇలా ఈ చక్రంలో తిరుగుతూ తిరుగుతూ మరలా చిక్కుకుంటూ ఉంటున్నారు అటువంటి మాలను కూడా చూసారు. మూడు మాలలు తయారయ్యాయి.అందరూ మణులే కానీ సంతుష్టమణుల యొక్క మెరుపు మరియు మిగిలిన రెండు రకాల మణుల యొక్క మెరుపు ఎలా ఉంటుందో మీకు కూడా తెలుస్తుంది. బ్రహ్మాబాబా మాటిమాటికి ఈ మూడు మాలలను చూసి హర్షిస్తున్నారు వెనువెంట రెండవనెంబర్ మాలలోని మణులు మొదటి నెంబర్‌లోకి వచ్చేవిధంగా ప్రయత్నిస్తున్నారు. బాప్‌దాదాల ఇద్దరికీ ఆత్మికసంభాషణ నడుస్తుంది ఎందుకంటే రెండవ మాలలోని కొన్నికొన్ని మణులు చాలా కొద్ది అసంతుష్టత యొక్క ఛాయ కారణంగా మొదటి మాల నుండి వంచితం అయిపోయారు. దీనిని పరివర్తన చేసి ఎలాగైనా కానీ మొదటి మాలలోకి తీసుకురావాలని అనుకుంటారు. ఒక్కొక్కరి గుణం, విశేషత,సేవలను అందరి ఎదురుగా తీసుకువచ్చి వీరిని మొదటి మాలలో పెట్టండి అని మాటిమాటికి అంటున్నారు.ఇటువంటి మణులు సుమారు 25-30 మంది ఉంటారు. వారి గురించి బ్రహ్మాబాబా ఆత్మికంగా సంభాషిస్తున్నారు.బ్రహ్మాబాబా అన్నారు - ఈ మణులను కూడా మొదటి నెంబర్ మాలలో వేయాలి అని కానీ మరలా స్వయమే నవ్వుతూ అంటున్నారు, బాబా వీరిని తప్పక మొదటి మాలలోకి తీసుకువచ్చే తీరతారు అని.అటువంటి విశేష మణులు కూడా ఉన్నారు.

ఇలా ఆత్మికసంభాషణ జరుగుతూ ఒక విషయం వచ్చింది - అసలు అసంతుష్టతకు కారణం ఏమిటి? సంగమయుగం యొక్క విశేష వరదానం, సంతుష్టత అయినా కానీ వరదాత ద్వారా వరదానం ప్రాప్తించినా వరదానీ ఆత్మలైనా కానీ రెండవనెంబర్ మాలలోకి ఎందుకు వస్తున్నారు? సంతుష్టతకు బీజం, సర్వప్రాప్తులు. అసంతుష్టతకు బీజం స్థూల లేదా సూక్ష్మ అప్రాప్తి. బ్రాహ్మణుల ఖజానాలో లేదా జీవితంలో అప్రాప్తి వస్తువు ఏది లేదని బ్రాహ్మణుల గురిచి మహిమ ఉంది. అయినా కాని అసంతుష్టత ఎందుకు. వరదాత వరదానం ఇవ్వడంలో తేడా చూపించారా? లేక తీసుకునే వారు తేడా చేసారా? ఏమయ్యింది? దాత, వరదాత యొక్క భండారా నిండుగా ఉంటుంది, ఎంత నిండుగా ఉంటుంది అంటే మీ యొక్క అనగా శ్రేష్ట నిమిత్త ఆత్మలు అనగా చాలా కాలంగా బ్రహ్మాకుమారీ, కుమారులుగా అయ్యారో వారి యొక్క 21 జన్మల వంశావళి మరియు వారి భక్తులు, వారి భక్తుల వంశావళి అందరూ కూడా ఆ ప్రాప్తుల ఆధారంగా నడవవచ్చు. అంత నిండుగా ఉంటుంది, ప్రాప్తి ఇంత పెద్దది అయినా కానీ అసంతుష్టత ఎందుకు? తరగని ఖజానా అందరికీ లభించింది, ఒకని ద్వారా, ఒకేవిధంగా, ఒకే సమయంలో, ఒకే విధి ద్వారా లభించింది కానీ ప్రాప్తించిన ఖజానాని ప్రతి సమయం కార్యంలో ఉపయోగించడం లేదు అంటే స్మృతిలో ఉంచుకోవటం లేదు. నోటితో సంతోషం అవుతున్నారు కానీ మనస్సుతో సంతోషం అవ్వటవ లేదు అంటే బుద్ధిపూర్వక సంతోషం ఉంది కానీ హృదయపూర్వక సంతోషం లేదు. కారణం ఏమిటి? స్మృతి స్వరూపులై ప్రాప్తుల యొక్క ఖజానాను కార్యంలో ఉపయోగించటం లేదు. స్మృతి ఉంటుంది కానీ స్మృతి స్వరూపంలో ఉండటం లేదు. ప్రాప్తి ఉన్నది కానీ దాని

Created by Universal Document Converter

అక్కడక్కడ హద్దులో ప్రాప్తిగా పరివర్తన చేసేసుకుంటున్నారు. దీని కారణంగా హద్దు అనగా అల్పకాలిక ప్రాప్తి యొక్క కోరిక అనేది బేహద్ ప్రాప్తి యొక్క ఫల స్వరూపంగా సదా సంతుష్టత యొక్క అనుభూతి ఏదైతే అవ్వాలో దాని నుండి వంచితం చేసేస్తుంది. హద్దులోని ప్రాప్తి హృదయంలో కూడా హద్దుని తీసుకువస్తుంది, అందువలనే అసంతుష్టం యొక్క అనుభూతి అవుతుంది. సేవలో హద్దు పెట్టుకుంటున్నారు ఎందుకంటే హద్దులోని కోరిక అనగా మనస్సు కోరుకున్న ఫలం లభించటం లేదు, హద్దులోని కోరికల యొక్క ఫలం అల్పకాలికంగానే పూర్తి అవుతుంది అందువలన ఇప్పుడిప్పుడే సంతుష్టత, ఇప్పుడిప్పుడే అసంతుష్టం అయిపోతున్నారు. హద్దు అనేది బేహద్ నషాని అనుభవం చేయించదు. అందువలన విశేషంగా పరిశీలించుకోండి - మనస్సు యొక్క అనగా స్వయం యొక్క సంతుష్టత మరియు సర్వుల సంతుష్టత అనుభవం అవుతుందా? అని.

సంతుష్టతకి గుర్తు - వారు మనస్సుతో, హృదయంతో, బాబాతో, డ్రామాతో సంతుష్టంగా ఉంటారు, వారి మనస్సు మరియు తనువులో సదా ప్రసన్నత యొక్క అల కనిపిస్తుంది. ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ, కర్మలఖాతాను పూర్తి చేసేవిధంగా ఏ ఆత్మ ఎదుర్కొన్నా కానీ, శరీరంయొక్క కర్మభోగాన్ని ఎదుర్కోవలసి వచ్చినా కానీ హద్దు యొక్క కోరిక నుండి ముక్తిగా ఉన్న ఆత్మ సంతుష్టత కారణంగా సదా ప్రసన్నత యొక్క మెరుపుతో మెరిసే నక్షత్రంగా కనిపిస్తుంది. ప్రసన్నచిత్తులు ఎప్పుడూ ఏ విషయంలోనూ ప్రశ్నచిత్‌లుగా ఉండరు. ప్రశ్నలుంటే ప్రసన్నంగా ఉండలేరు. ప్రసన్నచిత్‌ల గుర్తు ఏమిటంటే వారు సదా నిస్వార్ధంగా మరియు సదా సర్వులను నిర్దోషిగా అనుభవం చేసుకుంటారు. ఇతరులు ఎవరిపైనా దోషం పెట్టరు. నా భాగ్యాన్ని ఇలా తయారుచేశాడు అని భాగ్యవిధాత పై దోషం పెట్టరు; డ్రామాలో నా పాత్ర ఇంతే అని డ్రామాపై దోషం పెట్టరు; వీరి స్వభావ సంస్కారం ఈ విధంగా ఉంది అని వ్యక్తిపైనా దోషం పెట్టరు; వాయుమండలం ఈ విధంగా ఉంది అని ప్రకృతిపై కూడా దోషం పెట్టరు; నా శరీరమే అలాంటిది అని శరీరంపై దోషం పెట్టరు. ప్రసన్నచిత్ అనగా సదా నిస్వార్థి మరియు నిర్దోషి దృష్టి, వృత్తి కలిగిన వారు. సంగమయుగం యొక్క విశేషత - సంతుష్టత. మరియు సంతుష్టతకు గుర్తు - ప్రసన్నత. ఇది బ్రాహ్మణ జీవితం యొక్క విశేష ప్రాప్తి. సంతుష్టత మరియు ప్రసన్నత లేకపోతే బ్రాహ్మణులు అయ్యిండి లాభం పొందలేనట్లు. బ్రాహ్మణ జీవితం యొక్క సుఖమే సంతుష్టత మరియు ప్రసన్నత. బ్రాహ్మణ జీవితం తయారైంది కానీ దాని ద్వారా సుఖం పొందలేదు అంటే నామధారి బ్రాహ్మణులు అయ్యారా లేక ప్రాప్తి స్వరూపులు అయ్యారా? బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరికీ ఇదే స్మృతిని ఇప్పిస్తున్నారు - బ్రాహ్మణులుగా అయ్యారు అంటే ఓహో మీ భాగ్యం! కానీ బ్రాహ్మణ జీవితం యొక్క వారసత్వం లేదా ఆస్తి - సంతుష్టత మరియు బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వం - ప్రసన్నత. ఈ అనుభవం నుండి ఎప్పుడూ వంచితంగా ఉండకూడదు. అధికారులు మీరు, దాత, విధాత విశాల హృదయంతో ప్రాప్తుల యొక్క ఖజానా ఇస్తున్నారు, అలా ఇచ్చినప్పుడు మీ ఆస్తి మరియు వ్యక్తిత్వాన్ని బాగా అనుభవంలోకి తీసుకురండి మరియు ఇతరులను కూడా అనుభవీగా తయారు చేయండి. అర్ధమైందా! ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏ నెంబరు మాలలో ఉన్నాను? అని. మాలలో అయితే ఉన్నారు కానీ ఏ నెంబరులో ఉన్నారో పరిశీలించుకోండి.

**నలువైపుల ఉన్న సర్వ బాప్‌దాదా యొక్క విశేష సంతుష్టమణులకు బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు, వెనువెంట సర్వ భాగ్యశాలి బ్రాహ్మణ జీవితాన్ని ప్రాప్తింప చేసుకునే కోట్లలో**

Created by Universal Document Converter

కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన గారాభ ఆత్మలకు బాప్‌దాదా యొక్క శుభ సంకల్పాన్ని సంపన్నం చేసే ఆత్మలకు, సంగమయుగీ బ్రాహ్మణ జీవితం యొక్క ఆస్తిపై సంపూర్ణ అధికారాన్ని ప్రాప్తింప చేసుకునే ఆత్మలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క చాలా చాలా ప్రియస్మృతులు స్వీకరించండి.

## అలౌకిక రాజ్యసభ యొక్క సమాచారం ..... 9-10-87

సర్వ ప్రాప్తుల భండారా, ఉన్నతోన్నత తండ్రి తన యొక్క సర్వ ప్రాప్తి భవ! యొక్క వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. సంగమయుగీ ఈ అతీత, శ్రేష్ట గౌరవ అలౌకిక సభ కల్పమంతటిలో అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ రాజ్య సభ యొక్క ఆత్మిక కాంతి, ఆత్మిక కమలాసనం, ఆత్మిక తిలకం మరియు కిరీటం, ముఖంలోని మెరుపు స్థితి యొక్క శ్రేష్ట స్మృతి యొక్క వాయుమండలంలో అలౌకిక సువాసన అతి రమణీయమైనది మరియు అతి ఆకర్షణీయమైనది. ఇటువంటి సభలోని ప్రతి ఒక్క రాజ్యాధికారి ఆత్మను చూసి హర్షిస్తున్నారు.ఇది ఎంత గొప్ప సభ! ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ స్వరాజ్యాధికారి. మరయితే బ్రాహ్మణ పిల్లలు ఎంతమంది ఉన్నారు! బ్రాహ్మణుల సభనంతటినీ ప్రోగు చేయండి, ఎంత పెద్ద రాజ్య సభ అవుతుంది? ఇంత పెద్ద రాజ్య సభ ఏ యుగంలోనూ ఉండదు. సంగమయుగం యొక్క విశేషత ఇదే - ఉన్నతోన్నత బాబా యొక్క పిల్లలందరూ స్వరాజ్యాధికారిగా అవుతారు. మామూలుగా కూడా అలౌకికంలో ప్రతి తండ్రి తన పిల్లల గురించి నా ఈ బిడ్డ, రాజా బిడ్డ అని అనుకుంటారు లేదా నా యొక్క ప్రతి బిడ్డ రాజు అవ్వాలని ఆశ పెట్టుకుంటారు. కానీ పిల్లలందరూ రాజుగా కాలేరు.ఈ నానుడి పరమాత్మ తండ్రి నుండి అనుసరించినది. ఈ సమయంలో బాప్‌దాదా యొక్క పిల్లలందరూ రాజయోగులు అంటే స్వయానికి రాజులు. దీనిలో నెంబరువారీగా ఉంటారు కానీ అందరూ రాజుయోగులే, ప్రజా యోగులు ఎవరూ లేరు.బాప్‌దాదా ఈ విధమైన బేహద్ రాజ్యసభను చూస్తున్నారు. అందరూ స్వయాన్ని స్వరాజ్యాధికారిగా భావిస్తున్నారు కదా? క్రొత్తగా వచ్చిన పిల్లలు రాజ్యాధికారిగా అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా? క్రొత్త క్రొత్త పిల్లలు కలుసుకోవటం ఇంకా నేర్చుకుంటున్నారా! అవ్యక్త తండ్రి యొక్క అవ్యక్త విషయాలు అర్థం చేసుకునే అలవాటు కూడా అయిపోతుంది. అయినా కానీ ఈ భాగ్యాన్ని మున్ముందు ఎక్కువగా అర్థం చేసుకుంటారు మేమందరం ఎంత భాగ్యవంతులం అని!

బాప్‌దాదా అలౌకిక రాజ్య సభ యొక్క సమాచారాన్ని వినిపిస్తున్నారు - పిల్లలందరి యొక్క కిరీటం మరియు ముఖంలోని మెరుపుపై అందరి ధ్యాస వద్దనుకున్నా వెళ్తుంది. కిరీటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రతను సూచిస్తుంది. ముఖంలో మెరుపు అనగా ఆత్మిక స్థితిలో స్థితులయ్యే ఆత్మీయత యొక్క మెరుపు. సాధారణ రీతిలో కూడా ఏ వ్యక్తిని చూసినా కానీ అన్నింటికంటే మొదట ముఖం వైపుకే దృష్టి వెళ్తుంది. ముఖమే వృత్తి మరియు స్థితికి దర్పణం. అయితే బాప్‌దాదా చూస్తున్నారు - మెరుపు అయితే అందరిలో ఉంది కానీ ఒకరు - సదా ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులై ఉంటారు అంటే స్వభావిక మరియు సహజ స్థితి

Created by Universal Document Converter

కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన గారాభ ఆత్మలకు బాప్‌దాదా యొక్క శుభ సంకల్పాన్ని సంపన్నం చేసే ఆత్మలకు, సంగమయుగీ బ్రాహ్మణ జీవితం యొక్క ఆస్తిపై సంపూర్ణ అధికారాన్ని ప్రాప్తింప చేసుకునే ఆత్మలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క చాలా చాలా ప్రియస్మృతులు స్వీకరించండి.

## అలౌకిక రాజ్యసభ యొక్క సమాచారం ..... 9-10-87

సర్వ ప్రాప్తుల భండారా, ఉన్నతోన్నత తండ్రి తన యొక్క సర్వ ప్రాప్తి భవ! యొక్క వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. సంగమయుగీ ఈ అతీత, శ్రేష్ట గౌరవ అలౌకిక సభ కల్పమంతటిలో అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ రాజ్య సభ యొక్క ఆత్మిక కాంతి, ఆత్మిక కమలాసనం, ఆత్మిక తిలకం మరియు కిరీటం, ముఖంలోని మెరుపు స్థితి యొక్క శ్రేష్ట స్మృతి యొక్క వాయుమండలంలో అలౌకిక సువాసన అతి రమణీయమైనది మరియు అతి ఆకర్షణీయమైనది. ఇటువంటి సభలోని ప్రతి ఒక్క రాజ్యాధికారి ఆత్మను చూసి హర్షిస్తున్నారు.ఇది ఎంత గొప్ప సభ! ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ స్వరాజ్యాధికారి. మరయితే బ్రాహ్మణ పిల్లలు ఎంతమంది ఉన్నారు! బ్రాహ్మణుల సభనంతటినీ ప్రోగు చేయండి, ఎంత పెద్ద రాజ్య సభ అవుతుంది? ఇంత పెద్ద రాజ్య సభ ఏ యుగంలోనూ ఉండదు. సంగమయుగం యొక్క విశేషత ఇదే - ఉన్నతోన్నత బాబా యొక్క పిల్లలందరూ స్వరాజ్యాధికారిగా అవుతారు. మామూలుగా కూడా అలౌకికంలో ప్రతి తండ్రి తన పిల్లల గురించి నా ఈ బిడ్డ, రాజా బిడ్డ అని అనుకుంటారు లేదా నా యొక్క ప్రతి  బిడ్డ రాజు అవ్వాలని ఆశ పెట్టుకుంటారు. కానీ పిల్లలందరూ రాజుగా కాలేరు.ఈ నానుడి పరమాత్మ తండ్రి నుండి అనుసరించినది. ఈ సమయంలో బాప్‌దాదా యొక్క పిల్లలందరూ రాజయోగులు అంటే స్వయానికి రాజులు. దీనిలో నెంబరువారీగా ఉంటారు కానీ అందరూ రాజుయోగులే, ప్రజా యోగులు ఎవరూ లేరు.బాప్‌దాదా ఈ విధమైన బేహద్ రాజ్యసభను చూస్తున్నారు. అందరూ స్వయాన్ని స్వరాజ్యాధికారిగా భావిస్తున్నారు కదా? క్రొత్తగా వచ్చిన పిల్లలు రాజ్యాధికారిగా అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా? క్రొత్త క్రొత్త పిల్లలు కలుసుకోవటం ఇంకా నేర్చుకుంటున్నారా! అవ్యక్త తండ్రి యొక్క అవ్యక్త విషయాలు అర్థం చేసుకునే అలవాటు కూడా అయిపోతుంది. అయినా కానీ ఈ భాగ్యాన్ని ముమ్ముందు ఎక్కువగా అర్థం చేసుకుంటారు మేమందరం ఎంత భాగ్యవంతులం అని!

బాప్‌దాదా అలౌకిక రాజ్య సభ యొక్క సమాచారాన్ని వినిపిస్తున్నారు - పిల్లలందరి యొక్క కిరీటం మరియు ముఖంలోని మెరుపుపై అందరి ధ్యాస వద్దనుకున్నా వెళ్తుంది. కిరీటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రతను సూచిస్తుంది. ముఖంలో మెరుపు అనగా ఆత్మిక స్థితిలో స్థితులయ్యే ఆత్మీయత యొక్క మెరుపు. సాధారణ రీతిలో కూడా ఏ వ్యక్తిని చూసినా కానీ అన్నింటికంటే మొదట ముఖం వైపుకే దృష్టి వెళ్తుంది. ముఖమే  వృత్తి మరియు స్థితికి దర్పణం. అయితే బాప్‌దాదా చూస్తున్నారు - మెరుపు అయితే అందరిలో ఉంది కానీ ఒకరు - సదా ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులై ఉంటారు అంటే స్వభావం మరియు సహజ స్థితి

Created by Universal Document Converter

కలిగిన వారు; రెండవ వారు - అభ్యాసం ద్వారా సదా ఆత్మిక స్థితిలో స్థితులై ఉండేవారు 1. సహజ స్థితి కలిగినవారు 2. ప్రయత్నించి స్థితిలో ఉండేవారు అంటే ఒకరు సహజయోగి, మరొకరు పురుషార్థం ద్వారా యోగి. ఇద్దరి మెరుపులో తేడా ఉంది. మొదటివారిది సహజ సౌదర్యం, రెండవ వారిది - పురుషార్థం ద్వారా వచ్చిన సౌందర్యం. ఈరోజుల్లో మేకప్ వేసుకుని సుందరంగా కనిపిస్తారు కదా. సహజ సౌందర్యం యొక్క మెరుపు సదా ఏకీరసంగా ఉంటుంది, మేకప్ చేసుకున్నవారి సౌదర్యం ఒకొక్కసారి చాలా బాగా ఉంటుంది, ఒకొక్కసారి కొంచెం శాతం ఉంటుంది, ఎప్పుడూ ఏకీరసంగా అనగా ఒకేవిధంగా ఉండదు. అంటే సదా సహజ యోగి, స్వతహా యోగి స్థితిని నెంబర్‌వన్ స్వరాజ్యాధికారులే తయారుచేసుకుంటారు. పిల్లలందరి ప్రతిజ్ఞ - బ్రాహ్మణ జీవితం అంటే ఒక్క బాబాయే ప్రపంచం, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అని. ఒక్క బాబాయే ప్రపంచం అయినప్పుడు స్వతహా మరియు సహజ యోగి స్థితి సదా ఉంటుంది కదా లేక శ్రమించవలసి ఉంటుందా? బుద్ధి అక్కడికి, ఇక్కడికి వెళ్ళడానికి మరొకటి ఏదైనా ఉంటేనే కదా వెళ్తుంది. ఒక్క బాబాయే సర్వస్వం అయితే ఇక బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? బుద్ధి ఎక్కడికీ వెళ్ళనప్పుడు ఇక ఏమి అభ్యాసం చేస్తారు? అభ్యాసంలో కూడా తేడా ఉంటుంది. 1. స్వతహా అభ్యాసం. 2. శ్రమతో చేసే అభ్యాసం. స్వరాజ్యాకారి పిల్లలు సహజ అభ్యాసిగా ఉంటారు; సహజ యోగి, స్వతహా యోగికి గుర్తు ఇదే. వారి ముఖం యొక్క మెరుపు అలౌకికంగా ఉంటుంది. ఆ ముఖాన్ని చూస్తూనే వీరు శ్రేష్ట ప్రాప్తి స్వరూప సహజ యోగి అని ఇతరులు అనుభవం చేసుకుంటారు. ఏవిధంగా స్థూల ధనం లేదా స్థూల పదవి ప్రాప్తిస్తే వారి ముఖంలోని మెరుపు ద్వారా వీరు ధనవంతులు అని లేదా వీరు ఉన్నత పదవిలో ఉన్నవారు అని ఎలా అయితే తెలుస్తుందో అదేవిధంగా ఈ శ్రేష్ట ప్రాప్తి, శ్రేష్ట రాజ్యాధికారం అంటే శ్రేష్ట పదవి యొక్క ప్రాప్తి యొక్క నషా లేదా మెరుపు ముఖం ద్వారా కనిపిస్తుంది. వీరు ఏదో పొందారు, ప్రాప్తి స్వరూప ఆత్మలు అని దూరం నుండే అనుభవం అయిపోతుంది. రాజ్యాధికారి పిల్లలందరి యొక్క ముఖం మెరుస్తూ ఈ విధంగా కనిపించాలి. శ్రమ యొక్క గుర్తులు కనిపించకూడదు. ప్రాప్తి యొక్క గుర్తులు కనిపించాలి. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లల యొక్క ముఖం చూసి వీరు ఏదో పొందారు అని అనుకుంటారు మరియు మరికొందరి ముఖం చూసి ఉన్నత గమ్యమే కానీ త్యాగం కూడా చాలా ఉన్నతంగా చేశారు లేదా చాలా బాగా శ్రమిస్తున్నారు అని కూడా అంటారు. అంటే ముఖం ద్వారా త్యాగం కనిపిస్తుంది కానీ భాగ్యం కనిపించటం లేదు.

బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క ముఖం ద్వారా సహజయోగి యొక్క మెరుపు కనిపించాలి, శ్రేష్ట ప్రాప్తి యొక్క నషా యొక్క మెరుపు కనిపించాలి అని కోరుకుంటున్నారు. ఎందుకంటే ప్రాప్తుల భండారా యొక్క సంతానం మీరు. సంగమయుగీ ప్రాప్తుల యొక్క వరదాని సమయం యొక్క అధికారులు. నిరంతరం యోగం ఎలా జోడించాలి? నిరంతరం అనుభవం చేసుకుని భండారా యొక్క అనుభూతి ఏవిధంగా చేసుకోవాలి? ఇప్పటి వరకు ఇదే శ్రమలో సమయాన్ని పోగొట్టుకోకండి. ప్రాప్తి స్వరూపం యొక్క భాగ్యాన్ని సహజంగా అనుభవం చేస్కోండి. సమాప్తి సమయం సమీపంగా వస్తూ ఉంది. ఇప్పటి వరకూ కూడా ఏదొక విషయం యొక్క శ్రమలోనే ఉంటే ప్రాప్తి సమయం సమాప్తి అయిపోతుంది. అప్పుడు ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవాన్ని ఎప్పుడు చేసుకుంటారు? సంగమయుగానికి మరియు బ్రాహ్మణాత్మలకు ఉన్నటువంటి వరదానం,
Created by Universal Document Converter

సర్వ ప్రాప్తి భవ! సదా పురుషార్థి భవ అనే వరదానం కాదు, ప్రాప్తి భవ అనే వరదానం. ప్రాప్తి భవ అనే వరదాని ఆత్మ ఎప్పుడూ కూడా సోమరితనంలోకి రాలేదు. అందువలన వారికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. ఏవిధంగా అవ్వాలో అర్థమైందా?

రాజ్యసభలో రాజ్యాధికారిగా అయ్యేటందుకు ఏ విశేషత కావాలో అర్థమైందా? రాజ్యధికారులే కదా? లేక అవునా, కాదా అని ఇప్పుడు ఆలోచిస్తున్నారా? విధాత మరియు వరదాతకి పిల్లలుగా అయ్యారు. రాజు అనగా విధాత, ఇచ్చేవారు. లోటు అనేదే లేనప్పుడు ఇక తీసుకునేది ఏమి ఉంటుంది? అయితే అర్థమైందా, క్రొత్త క్రొత్త పిల్లలు ఈ అనుభవంలోనే ఉండాలి, యుద్ధంలో సమయం పోగొట్టుకోకూడదు. యుద్ధంలోనే సమయం పోగొట్టుకుంటే అంతిమంలో కూడా యుద్ధంలోనే ఉంటారు. అప్పుడు ఏవిధంగా అవ్వవలసి ఉంటుంది? చంద్రవంశంలోకి వెళ్తారా లేక సూర్యవంశంలోనికా? నడుస్తున్నాము, చేస్తున్నాము, అయిపోతాము, చేరిపోతాము ఇప్పటి వరకు ఇటువంటి లక్ష్యాన్ని పెట్టుకోకండి. ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. తయారవ్వవలసింది ఇప్పుడే మరియు పొందేది కూడా ఇప్పుడే ఇటువంటి ఉత్సాహ ఉల్లాసాలు కలిగిన వారే సమయానికి తమ సంపూర్ణ గమ్యానికి చేరుకోగలరు. త్రేతాయుగంలో సీతారాములుగా అవ్వడానికి ఎవరూ తయారుగా లేరు. సత్యయుగంలోకి అంటే సూర్యవంశంలోకి రావాలంటే సూర్యవంశీయులు అంటే సదా మాస్టర్ విదాత మరియు వరదాత. తీసుకోవాలనే కోరిక కలవారు కాదు. సహాయం లభిస్తే, ఇది జరిగితే చాలా మంచిది, పురుషార్థంలో మంచి నెంబరు తీసుకుంటాం అనకూడదు. సహాయం లభిస్తుంది మరియు అన్నీ జరుగుతున్నాయి అనేవారే స్వరాజ్యధికారి పిల్లలు. ముందుకి వెళ్ళాలా లేక వెనక్కివస్తే వెనకే ఉండిపోవాలా? ముందుకి వెళ్ళేటందుకు సహజ మార్గం – సహజ యోగి మరియు స్వతహా యోగిగా అవ్వండి, ఇది చాలా సహజం. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేనప్పుడు బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ప్రాప్తియే ప్రాప్తి అయినప్పుడు శ్రమ అని ఎందుకు అనిపిస్తుంది? ప్రాప్తి సమయం యొక్క లాభం పొందండి. సర్వ ప్రాప్తి స్వరూపంగా అవ్వండి. అర్థమైందా? ఒకొక్క పిల్లవాడు చివర్లో వచ్చినా కానీ, స్థాపన ఆదిలో వచ్చినా కానీ ప్రతి ఒక్కరూ మొదటి నెంబర్ అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. రాజుగా అవ్వాలి కానీ ప్రజలుగా కాదు. మంచిది.

**నలువైపుల ఉన్న ప్రాప్తి స్వరూప ఆత్మలందరికీ, శ్రేష్ఠాత్మలకు, అలౌకిక రాజ్య సభ యొక్క అధికారి మహానాత్మలందరికీ, సదా ఆత్మీయత యొక్క మెరుపుని ధారణ చేసే విశేషాత్మలకు, సదా స్వతహా యోగి, సహజ యోగి, ఉన్నతోన్నత ఆత్మలకు ఉన్నతోన్నత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బ్రాహ్మణ జీవితం - బాబాతో సర్వ సంబంధాలను అనుభవం చేసుకునే జీవితం .... 14-10-87

మానసికంగా బలహీనంగా ఉన్నవారి మనస్సుని సంతోషంగా తయారుచేసే, సర్వ సంబంధాల యొక్క అనుభవం చేయించే ప్రియ బాప్‌దాదా అన్నారు -

ఈరోజు బాప్‌దాదా అనేక సార్లు కలయిక జరుపుకున్నవారు, అనేక కల్పాలుగా కలుసుకుంటున్న తన పిల్లలను మరలా కలుసుకునేటందుకు వచ్చారు. ఈ అలౌకిక, అవ్యక్త కలయిక భవిష్య స్వర్ణయుగంలో కూడా ఉండదు. కేవలం ఈ సమయానికి మరియు ఈ యుగానికి మాత్రమే ఉన్న వరదానం ఏమిటంటే తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక. అందువలన ఈ యుగం యొక్క పేరే సంగమయుగం అనగా కలుసుకునే యుగం. ఇటువంటి యుగంలో ఇటువంటి శ్రేష్ట కలయికను జరుపుకునే విశేష పాత్రధారి ఆత్మలు మీరు. బాప్‌దాదా కూడా కోట్లలో కొద్దిమంది అయిన శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలను చూసి హర్షిస్తున్నారు మరియు స్మృతి ఇప్పిస్తున్నారు. ఆది నుండి అంతిమం వరకు ఎన్ని స్మృతులను ఇప్పించారు? గుర్తు చేసుకుంటే చాలా పెద్ద జాబితా వస్తుంది. ఎన్ని స్మృతులు ఇప్పించారంటే వాటి ద్వారా మీరందరు స్మృతి స్వరూపులు అయిపోయారు. స్మృతి స్వరూప ఆత్మలైన మీకు స్మృతిచిహ్న రూపంగా భక్తిలో భక్తులు కూడా ప్రతి సమయం మిమ్మల్ని స్మరిస్తూ ఉంటారు. స్మృతి స్వరూప ఆత్మలైన మీ యొక్క ప్రతి కర్మ యొక్క విశేషతను స్మరణ చేస్తూ ఉంటారు. భక్తి యొక్క విశేషతయే స్మరణ అంటే కీర్తించటం.స్మరణ చేస్తూ చేస్తూ ఆనందంలో ఎంతగా పరవశించిపోతారు! వారికి కూడా అల్పకాలికంగా మరే ఇతర ధ్యాస ఉండదు. స్మరణ చేస్తూ చేస్తూ దానిలో మునిగిపోతారు అంటే లవలీనం అయిపోతారు.ఆ అల్పకాలిక అనుభవం కూడా ఆ ఆత్మలకు ఎంతో అతీతంగా మరియు అతి ప్రియంగా ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుంది? వారు ఎవరినైతే స్మరణ చేస్తున్నారో ఆ ఆత్మలు స్వయం కూడా బాబా యొక్క స్నేహంలో సదా లవలీనంగా ఉన్నారు; బాబా నుండి లభించే సర్వ ప్రాప్తులలో సదా లీనమై ఉన్నారు. అందువలనే అటువంటి ఆత్మను స్మరించగానే ఆ భక్తులకి అల్పకాలికంగా వరదాని ఆత్మలైన మీ ద్వారా ఆ అనుభూతి ప్రాపిస్తుంది. మరి అయితే ఆలోచించండి! స్మరణ చేసే భక్తి ఆత్మలకే ఇంత అలౌకిక అనుభవం అవుతుంది అంటే స్మృతి స్వరూప, వరదాత, విదాత అయిన ఆత్మలకు ప్రత్యక్ష జీవితంలో ఎంత అనుభవం ప్రాప్తిస్తుంది! ఈ అనుభూతులతో సదా ముందుకి వెళ్తూ ఉండండి.

ప్రతి అడుగులో భిన్న భిన్న స్మృతి స్వరూపాన్ని అనుభవం చేస్కోండి. ఎటువంటి సమయం మరియు కర్మయో అటువంటి స్వరూపం యొక్క స్మృతిని ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకోండి. అమృతవేళ రోజుని ప్రారంభిస్తూ బాబాని కలుసుకుంటూ మాష్టర్ వరదాత అయ్యి వరదాత నుండి వరదానాన్ని తీసుకునే శ్రేష్ట ఆత్మను; స్వయంగా భాగ్యవిధాత ద్వారా భాగ్యాన్ని పొందే పదమాపద భాగ్యశాలి ఆత్మను అనే శ్రేష్ట స్వమానాలను స్మృతిలోకి తెచ్చుకోండి. సమయం వరదాని మరియు వరదాత, విధాత మీ వెంట ఉన్నారు. కనుక మాస్టర్ వరదానియై స్వయం కూడా సంపన్నంగా అవుతున్నాను మరియు ఇతరాత్మలకు కూడా వరదానాన్ని ఇచ్చే వరదాత ఆత్మను అనే స్మృతి స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. నేను ఉన్నదే అలా అని అనుకోకండి. భిన్న భిన్న

Created by Universal Document Converter

స్మృతి స్వరూపాలను సమయానుసారంగా అనుభవం చేసుకుంటే చాలా విచిత్ర సంతోషం. విచిత్ర ప్రాప్తుల యొక్క భండారాగా అయిపోతారు మరియు సదా పొందవలసినది ఏదో అది పొందాను అనే ప్రాప్తి గీతాన్ని స్వతహాగానే అనంతంగా పాడుతూ ఉంటారు. అదేవిధంగా భిన్న భిన్న సమయం మరియు కర్మ అనుసారంగా స్మృతి స్వరూపం యొక్క అనుభవం చేసుకుంటూ ఉండండి. మురళీ వింటే ఎంత నషా ఉంటుంది! సాధారణ రీతిగా, నియమానుసారం చెప్పేవారు చెప్తున్నారు మరియు వినేవారు వింటున్నారంటే అంత నషా అనుభవం అవ్వదు. నేను భగవంతుని విద్యార్థిని అనే స్మృతిని స్వరూపంలోకి తీసుకువచ్చి వినండి అప్పుడు అలౌకిక నషా అనుభవం అవుతుంది. అర్థమైందా!

భిన్న భిన్న సమయాలలో భిన్న భిన్న స్మృతి స్వరూపం యొక్క అనుభవంలో ఎంత నషా ఉంటుందో కదా! అదేవిధంగా రోజంతటి ప్రతి కర్మలో బాబా తోడు ఉన్నారు అనే స్మృతి స్వరూపమై నడవండి. ఒకొక్కసారి భగవంతుడిని సఖుడు లేదా సఖి రూపంలో, ఒకొక్కసారి జీవిత సహచరి రూపంలో, ఒకొక్కసారి భగవంతుని నా గారాభ బిడ్డ అనగా మొట్టమొదటి హక్కుదారుడు, వారసుడు అనే రూపంలో అనుభవం చేస్కోండి. ఎవరికైనా ఇటువంటి అందమైన మరియు చాలా యోగ్యమైన పిల్లవాడు ఉంటే ఆ తల్లితండ్రులకు ఎంత నషా ఉంటుంది! నా పిల్లవాడు కులదీపం, కులం పేరుని ప్రసిద్ధి చేసేవాడు అని అనుకుంటారు. అదేవిధంగా ఎవరికైతే భగవంతుడే బిడ్డగా అవుతాడో వారి పేరు ఎంత ప్రసిద్ధమవుతుంది! వారి కులానికి ఎంత కళ్యాణం జరుగుతుంది! ఎప్పుడైనా కానీ ప్రాపంచిక వాతావరణంతో లేదా భిన్న భిన్న సమస్యలతో స్వయానికి ఏ మాత్రం ఒంటరితనం లేదా ఉదాశీనత అనుభవం అయితే బాబాని ఇలా సుందరమైన బిడ్డగా చేసుకుని ఆడుకోండి లేదా సఖుడిగా చేసుకుని ఆడుకోండి. ఎప్పుడైనా అలసిపోతే తల్లి రూపంలో బాబా యొక్క ఒడిలో నిద్రపోండి, ఒడిలో ఇమిడిపోండి. ఎప్పుడైనా మానసికంగా బలహీనం అయితే సర్వశక్తివంతుని స్వరూపంతో మాస్టర్ సర్వశక్తివంతుడిని అనే స్మృతి రూపాన్ని అనుభవం చేసుకోండి. అప్పుడు మానసికంగా బలహీనంగా ఉన్న మీ మనస్సు సంతోషం అయిపోతుంది. ఈ విధంగా భిన్న భిన్న సమయాలలో భిన్న భిన్న సంబందాలతో భిన్న భిన్న స్వరూపాల స్మృతి ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకోండి. అప్పుడు బాబా తోడు సదా స్వతహాగానే అనుభవం అవుతుంది మరియు ఈ సంగమయుగం యొక్క బ్రాహ్మణ జీవితం సదా అమూల్యంగా అనుభవం అవుతుంది.

మరో విషయం ఏమిటంటే సర్వ సంబందాలను నిలుపుకోవటంలో ఇంతగా బిజీ అయిపోతే అప్పుడిక మాయకు వచ్చే అవకాశం కూడా ఉండదు. లౌకికంగా కూడా పెద్ద కుటుంబం ఉన్నవారు ఆ కుటుంబాన్ని సంభాళించటంలో ఎంత బిజీగా ఉంటారంటే వారికి ఇక ఏ విషయాలు గుర్తు ఉండవు. ఎందుకంటే వారి కుటుంబం చాలా పెద్దది కనుక. అదేవిధంగా బ్రాహ్మణాత్మలైన మీకు బాబాతో ప్రీతిని నిలుపుకునే ప్రభు కుటుంబం ఎంత పెద్దది! ప్రభు ప్రీతి అనే ఈ కుటుంబం నిద్రపోతున్నా కానీ నడిపించవలసి ఉంటుంది. మీది నిద్ర కాదు, యోగనిద్ర కదా! ఈ విధంగా యోగనిద్రలో ఉంటే నిద్రలో కూడా బాబాని కలుసుకోగలరు. యోగం అంటే కలయిక అని అర్థం. యోగనిద్ర అనగా అశరీరీ స్థితి యొక్క అనుభూతి. అంటే ఇది కూడా ప్రభు యొక్క ప్రీతి కదా! మీకు ఉన్నంత పెద్ద కుటుంబం మరెవ్వరికీ ఉండదు. ఒక్క సెకను కూడా మీకు ఖాళీ ఉండదు. ఎందుకంటే భక్తిలో భక్తుల రూపంలో కూడా పాటలు పాడుతూ ఉండేవారు. బాల్యలీలల తర్వాత ప్రభు సేవ

Created by Universal Document Converter

లభించావు కనుక బాగా లెక్కించి లెక్క మొత్తం తీసుకుంటాం.ఒకొక్క సెకను యొక్క లెక్కను తీసుకునేవాళ్ళం. అంటే కల్పమంతటి లెక్కతో చూస్తే ఈ చిన్న ఒక్క జన్మలో లెక్కను పూర్తి చేస్తున్నారు.5000 సం॥ల లెక్కతో ఈ చిన్న జన్మ కొన్ని రోజుల కిందే లెక్క కదా! ఇంత కొన్ని రోజుల్లో ఇంత పెద్ద సమయం యొక్క లెక్కను పూర్తి చేయాలి. అందువలనే శ్వాస శ్వాసలో స్మరణ చేయండి అని అంటారు. భక్తులు స్మరణ చేస్తారు, మీరు స్మృతి స్వరూపులు అవుతారు అయితే మీకు సెకను అయినా తీరిక ఉందా? మీది ఎంత పెద్ద కుటుంబం! ఇంత పెద్ద కుటుంబం ముందు చిన్న లౌకిక కుటుంబం ఆకర్షించదు మరియు సహజంగా, స్వతహాగానే దేహ సహితంగా దేహ సంబంధాలు, దేహ పదార్థాలు లేదా ప్రాప్తులతో నష్టోమోహ, స్మృతి స్వరూపంగా అయిపోతారు. ఈ అంతిమ పేపరే మాలలోని నెంబర్‌వారీ మణిగా తయారు చేస్తుంది.

ఎప్పుడైతే అమృతవేళ నుండి యోగనిద్ర వరకు భిన్న భిన్న స్మృతి స్వరూపాల యొక్క అనుభవీగా అవుతారో ఆ చాలాకాలపు స్మృతి స్వరూపం యొక్క అనుభవం అంతిమంలో స్మృతి స్వరూపం అనే ప్రశ్నలో పాస్‌విత్‌ఆనర్‌గా తయారుచేస్తుంది. చాలా రమణీయ జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే జీవితంలో ప్రతి ఒక్క మానవుడు భిన్నతను కోరుకుంటాడు. కనుక ఇలా రోజంతటిలో భిన్న భిన్న సంబంధాలు, భిన్న భిన్న స్వరూపాల యొక్క విభిన్న అనుభవాలు చేసుకోండి. మామూలుగా ప్రపంచంలో కూడా - తండ్రి కావాలి కానీ తండ్రితో పాటు జీవిత సహచరి లేకపోతే పరిపూర్ణ జీవితంగా భావించరు. అదేవిధంగా సంతానం లేకపోయినా కానీ పరిపూర్ణ జీవితం అని అనరు. ప్రతి సంబంధం ఉంటేనే సంపన్న జీవితం అని భావిస్తారు. అదేవిధంగా ఈ బ్రాహ్మణ జీవితం భగవంతునితో సర్వ సంబంధాలను అనుభవం చేయించే సంపన్న జీవితం. ఏ ఒక్క సంబంధాన్ని లోటు చేసుకోకూడదు. భగవంతునితో ఒక్క సంబంధం అయినా తక్కువగా ఉంటే ఆ సంబంధంతో ఏదొక ఆత్మ తన వైపుకి ఆకర్షిస్తుంది. కొంతమంది పిల్లలు అప్పుడప్పుడు అంటున్నారు - బాబా అయితే తండ్రి రూపంలో ఉండనే ఉన్నారు కానీ సఖి, సఖుడు లేదా మిత్రుడు అనే సంబంధం కోసం ఆత్మలు కావాలి ఎందుకంటే బాబా పెద్దవారు కదా అని. కానీ పరమాత్మ సంబంధం మధ్యలో ఏ చిన్నపాటి ఆత్మ యొక్క సంబంధం కలిసినా కానీ సర్వ అనే మాట సమాప్తి అయిపోతుంది. మరియు శక్తిననుసరించి నిలుపుకున్నవారి వరుసలోకి వచ్చేస్తారు. బ్రాహ్మణుల భాషలో ప్రతి మాట ముందు సర్వ అనే మాటవస్తుంది. ఎక్కడ సర్వ అనే మాట ఉంటుందో అక్కడ సంపన్నత ఉంటుంది. ఒకవేళ రెండు కళలు తక్కువ అయినా కానీ వేరే మాలలో మణిగా అయిపోతారు. అందువలన సర్వ సంబంధాల యొక్క సర్వ స్మృతి స్వరూపులుగా అవ్వండి. అర్థమైందా? స్వయంగా భగవంతుడే సర్వ సంబంధాల యొక్క అవకాశాన్ని ఇస్తుంటే ఆ అవకాశాన్ని తీసుకోవాలి కదా! ఇటువంటి స్వర్ణిమ అవకాశాన్ని భగవంతుడు తప్ప, ఈ సమయంలో తప్ప మరెవ్వరూ ఏ సమయంలోను ఇవ్వలేరు. ఒకరే తండ్రిగా అవ్వాలి మరియు బిడ్డగా అవ్వాలి; ఇది అసలు జరుగుతుందా? కనుక ఇది బాబా ఒక్కరి మహిమ మరియు ఒకని మహానత. అందువలన సర్వ సంబంధాల యొక్క స్మృతి స్వరూపులుగా అవ్వాలి. దీనిలో ఆనందం ఉంది కదా! బ్రాహ్మణ జీవితం దేని కొరకు? ఆనందంలో లేదా సంతోషంలో ఉండేటందుకు. కనుక ఈ అలౌకిక ఆనందంలో ఉండండి. ఆనందకర జీవితాన్ని అనుభవం చేస్కోండి.

Created by Universal Document Converter

# బ్రాహ్మణ జీవితం యొక్క అలంకరణ "పవిత్రత"..... 17-10-87

పూజ్యనీయంగా చేసేటువంటి పరమపూజ్య శివబాబా; కాబోయే పూజ్యులైన తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో నలువైపుల ఉన్న తన యొక్క కాబోయే పూజ్య పిల్లలను చూస్తున్నారు. మొత్తం విశ్వంలో చాలా కొద్దిమంది అమూల్య రత్నాలుగా పూజ్యనీయంగా అయ్యారు! పూజ్యనీయ ఆత్మలే విశ్వమంతటికీ వెలుగు అవుతారు. శరీరంలో నయనాలు లేకపోతే ప్రపంచమే లేదు అదేవిధంగా విశ్వంలో పూజ్యనీయులు, ప్రపంచానికి వెలుగు, శ్రేష్ఠ ఆత్మలైన మీరు లేకపోతే విశ్వానికి కూడా గొప్పతనం లేదు. స్వర్ణిమయుగం లేదా ఆది యుగం లేదా సత్వప్రధాన యుగం, కొత్త ప్రపంచం విశేషాత్మలైన మీ ద్వారానే ప్రారంభమవుతుంది. మీరు క్రొత్త విశ్వానికి ఆధారమూర్తులు, పూజ్యనీయ ఆత్మలు. పూజ్యాత్మలైన మీకు ఎంత గొప్పతనం ఉంది! పూజ్యాత్మలైన మీరు ప్రపంచానికి కొత్త వెలుగు. మీ ఎగిరేకళ విశ్వాన్ని శ్రేష్ఠకళలోకి తీసుకువెళ్ళడానికి నిమిత్తం అవుతుంది. మీరు దిగిపోయే కళలోకి వస్తే ప్రపంచం కూడా దిగిపోయే కళలోకి వచ్చేస్తుంది. మీరు పరివర్తన అయితే విశ్వం కూడా పరివర్తన అవుతుంది. ఇంత గొప్పతనం గల గొప్ప ఆత్మలు మీరు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూస్తున్నారు. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే పూజ్యులుగా అవ్వటం. ఎందుకంటే బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతున్నారు మరియు దేవతలు అంటే పూజ్యనీయులు. దేవతలు అందరూ పూజ్యనీయులే కానీ నెంబర్‌వారీగా తప్పకుండా ఉంటారు. కొంతమంది దేవతల పూజ విధిపూర్వకంగా,నియమితరూపంలో జరుగుతుంది. కొంతమంది దేవతలపూజ నియమితరూపంలో, విధిపూర్వంగా జరుగదు.కొందరికి ప్రతి కర్మకి పూజ ఉంటుంది.కొందరికి ప్రతి కర్మకి పూజ ఉండదు. కొందరికి విధి పూర్వకంగా ప్రతి రోజు అలంకరణ చేస్తారు మరియు కొందరికి రోజూ అలంకరణ చేయరు. పైపైకి కొద్దిగా అలంకరిస్తారు కానీ విధిపూర్వకంగా ఉండదు. కొందరికి మొత్తం రోజంతా కీర్తన చేస్తూ ఉంటారు మరియు కొందరి కి అప్పుడప్పుడు కీర్తన ఉంటు ంది.వీటన్నింటికీ కారణం ఏమిటి? బ్రాహ్మణులు అని అందరినీ అంటున్నారు జ్ఞాన, యోగాల చదువు కూడా అందరు చదువుకుంటున్నారు. అయినప్పటికీ ఇంత తేడా ఎందుకు వచ్చింది? ధారణ చేయడంలో తేడా ఉంది. విశేషంగా ఏ ధారణల ఆధారంగా నెంబర్‌వన్ అవుతారో తెలుసా?

పూజ్యనీయంగా అవ్వడానికి విశేష ఆధారం పవిత్రత. ఎంతగా అన్ని రకాలైన పవిత్రతని ధారణ చేస్తారో అంతగానే అన్ని రకాలుగా పూజ్యనీయంగా అవుతారు మరియు ఎవరైతే నిరంతరం, విధి పూర్వకంగా అది, అనాది యొక్క విశేష గుణం గా పవిత్రతను సహజంగా ధారణ చేస్తారో వారే విధిపూర్వక పూజ్యనీయంగా అవుతారు.అన్నిరకాలైన పవిత్రత అంటే ఏమిటి? ఏ ఆత్మలైతే సహజంగా, స్వతహాగా ప్రతి సంకల్పంలో, మాటలో, కర్మలో సర్వుల అంటే జ్ఞాని మరియు అజ్ఞానీ ఆత్మలందరి సంపర్కంలో సదా పవిత్ర వృత్తి, దృష్టి మరియు తరంగాల ద్వారా యదార్థ సంబంధ సంపర్కాలను నిలుపుకుంటారు దీనినే అన్ని రకాల పవిత్రత అని అంటారు. స్వప్నంలో కూడా స్వయం పట్ల లేదా ఇతరాత్మల పట్ల అన్ని రకాలైన పవిత్రతలో లోపం ఉండకూడదు.

Created by Universal Document Converter

స్వప్నంలో అయినా బ్రహ్మచర్యం ఖండితం అవుతుంది లేదా ఏ ఆత్మపట్ల అయినా ఈర్ష్య, ఆవేశతకి వశం అయ్యి కర్మ జరుగుతుంది లేదా మాటలు వస్తున్నాయి అంటే ఇలా క్రోధం అనేది అంశరూపంలో అయినా వ్యవహారంలోకి వస్తే పవిత్రత ఖండితం అయినట్లే. ఆలోచించండి, స్వప్నం యొక్క ప్రభావమే ఇంతగా పడితే ఇక సాకారంగా చేసిన కర్మకి ఎంత ఎక్కువ ప్రభావం పడుతుంది! అందువలనే ఖండితమూర్తులు ఎప్పుడూ పూజ్యనీయంగా ఉండవు. ఖండిత మూర్తులను మందిరాలలో పెట్టరు. మ్యూజియమ్‌లో పెడతారు. అక్కడికి భక్తులు రారు. చాలా పురాతన మూర్తులు అనే మహిమ జరుగుతుంది అంతే! వారు కేవలం స్థూల అవయవాల యొక్క ఖండితాన్ని ఖండితం అన్నారు వాస్తవానికి ఏ రకంగా అయినా పవిత్రతలో ఖండితం అయితే పూజ్యపదవిలో కూడా ఖండితం అయిపోతారు. ఇలా నాలుగు రకాలుగా పవిత్రత విధిపూర్వకంగా ఉంటే పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది.

మనసా, వాచా, కర్మణా (కర్మ అంటే దానిలో సంబంధ, సంపర్కాలు కూడా వస్తాయి) మరియు స్వప్నంలో కూడా పవిత్రత ఉండడాన్నే సంపూర్ణపవిత్రత అని అంటారు. కొంతమంది పిల్లలు నిర్లక్ష్యంగా పెద్దవారి నుండి అయినా, చిన్నవారి నుండి అయినా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు – నా భావం చాలా మంచిది కానీ మాట అలా వచ్చేసింది లేదా నా లక్ష్యం అది కాదు కానీ అయిపోయింది అంటున్నారు లేదా వేళాకోళంగా అన్నాను లేదా చేశాను అంటున్నారు. ఇదే తప్పించుకోవటం. అందువలనే పూజ కూడా తప్పించుకోవడానికి చేసినట్లు చేస్తారు. ఈ నిర్లక్ష్యం సంపూర్ణ పూజ్యస్థితిని నెంబర్‌వారీలోకి తీసుకువచ్చేస్తుంది. ఇది కూడా అపవిత్రత యొక్క ఖాతాలో జమ అయిపోతుంది. చెప్పాను కదా, పూజ్య పవిత్ర ఆత్మల యొక్క గుర్తు ఇదే – వారికి నాలుగు రకాలైన పవిత్రత స్వాభావికంగా, సహజంగా మరియు సదా ఉంటుంది. వారికి ఆలోచించవలసిన అవసరం ఉండదు కానీ పవిత్రత యొక్క ధారణ స్వతహాగానే యదార్థమైన సంకల్పం, మాట, కర్మ మరియు స్వప్నాన్ని తీసుకువస్తుంది. యదార్థం అంటే 1. యుక్తీయుక్తస్థితి 2.యదార్థం అంటే ప్రతి సంకల్పం అర్థ సహితంగా ఉంటుంది, అర్థ రహితంగా ఉండదు. అలా మాట్లాడేసాను, వచ్చేసాయి, చేసేసాను, అయిపోయింది ఇలా అనరు. ఈ విధమైన పవిత్ర ఆత్మ సదా ప్రతి కర్మలో అంటే దినచర్య యొక్క ప్రతి కర్మలో యదార్థంగా, యుక్తీయుక్తంగా ఉంటుంది. అందువలనే వారికి ప్రతి కర్మకి పూజ జరుగుతుంది అంటే పూర్తి దినచర్యకి పూజ జరుగుతుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు రకరకాల కర్మల యొక్క దర్శనం ఉంటుంది.

ఈనాటి బ్రాహ్మణ జీవితం యొక్క దినచర్యను అనుసరించి ఏ కర్మ అయినా యదార్థంగా లేదా నిరంతరం చేయకపోతే పూజలో కూడా తేడా వస్తుంది. ఉదాహరణకి అమృతవేళ మేల్కొనే దినచర్యలో విధిపూర్వకంగా నడవకపోతే వారికి జరిగే పూజలో వారి పూజారి కూడా సమయానికి లేచి పూజ చేయకుండా కొంచెం అటుఇటుగా వస్తారు. ఎప్పుడు వస్తే అప్పుడే పూజ చేస్తారు. అమృతవేళ జాగృత స్థితిలో కూర్చోకుండా బలవంతంగా లేదా అప్పుడప్పుడు బద్దకంగా, అప్పుడప్పుడు జాగృతస్థితిలో కూర్చుంటే పూజారి కూడా బలవంతంగా లేదా బద్దకంగా పూజ చేస్తాడు కానీ విధిపూర్వకంగా చేయడు. ఇలా దినచర్యలోని ప్రతి కర్మ యొక్క ప్రభావం పూజ్యనీయంగా అవ్వటంపై పడుతుంది. విధిపూర్వకంగా నడవకపోవటం, దినచర్యలో ఏ కర్మ విషయంలోనైనా అటుఇటుగా అవ్వటం కూడా అపవిత్రత యొక్క అంశంలోకి లెక్కించబడుతుంది.

Created by Universal Document Converter

ఎందుకంటే సోమరితనం మరియు నిర్లక్ష్యం కూడా వికారాలు. ఏదైతే యదార్ధకర్మ అవ్వదో అది వికారం. కనుక అపవిత్రత యొక్క అంశం అయ్యింది కదా! దీని కారణంగానే పూజ్య పదవిలో కూడా నెంబర్‌వారీగా అయిపోతున్నారు కనుక పునాది ఏమిటి? పవిత్రత.

పవిత్రతను ధారణ చేయుటం అనేది చాలా లోతైన విషయం. పవిత్రత ఆధారంగానే కర్మ యొక్క విధి మరియు గతి ఆధారపడి ఉంది. పవిత్రత అనేది కేవలం స్థూలమైన విషయం కాదు. బ్రహ్మచారిగా ఉన్నాము మరియు నిర్మోహిగా అయిపోయాము అంటే కేవలం దీనినే పవిత్రత అని అనరు. పవిత్రత అనేది బ్రాహ్మణ జీవితం యొక్క శృంగారం. పవిత్రత యొక్క అలంకరణ యొక్క అనుభూతి అనేది ప్రతి సమయం ముఖం ద్వారా, నడవడిక ద్వారా ఇతరులకి కనిపించాలి. దృష్టి ద్వారా, ముఖం ద్వారా, చేతుల ద్వారా, పాదాల ద్వారా సదా పవిత్రత యొక్క అలంకరణ కనిపించాలి. ఎవరైనా ముఖం చూడగానే ముఖ కవళికల ద్వారా పవిత్రత అనుభవం అవ్వాలి. ముఖకవళికలు గురించి అనేక రకాలుగా వర్ణన చేస్తారు కదా అలాగే మిమ్మల్ని చూడగానే వీరి ముఖకవళికల ద్వారా పవిత్రత కనిపిస్తుంది అని వర్ణన చేయాలి. నయనాలలో పవిత్రత యొక్క మెరుపు ముఖంలో పవిత్రత యొక్క చిరునవ్వు ఉండాలి. ఇక ఏ విషయం వారికి కనిపించకూడదు. వీరినే పవిత్రత యొక్క అలంకరణతో అలంకరించబడిన మూర్తి అంటారు. అర్ధమైందా? పవిత్రత యొక్క గుహ్యత ఇంకా చాలా ఉంది అది మరలా చెప్తూ ఉంటాను. ఎలా అయితే కర్మలగుహ్యగతి లోతైనదో అదేవిధంగా పవిత్రత యొక్క గుహ్యత కూడా చాలా లోతైనది మరియు పవిత్రతయే పునాది.

నలువైపుల ఉన్న పరమపూజ్య శ్రేష్టాత్మలకు, సంపూర్ణ పవిత్రత యొక్క లక్ష్యం వరకు చేరుకునే తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా ప్రతి కర్మలో విధిపూర్వక కర్మ చేసే సిద్ధి స్వరూప ఆత్మలకి, సదా ప్రతి సమయం పవిత్రత యొక్క అలంకరణలో అలంకరించబడి ఉన్న విశేషాత్మలకు, బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు స్వీకరించండి.

## దీపరాజు మరియు దీపరాణుల యొక్క కథ .... 21-10-87

అందరి జ్యోతిని వెలిగించేటువంటి, ఎగిరేకళ యొక్క ఆట నేర్పించేటటువంటి అలౌకిక గారడీ చేసే శివబాబా మాట్లాడుతున్నారు.

ఈరోజు చైతన్యమైన అవినాశి దీపాలకు యజమాని అయిన దీపరాజు తన యొక్క దీపరాణులను కలుసుకోవడానికి వచ్చారు. ఎందుకంటే మీరందరూ సంగమయుగం యొక్క రాణులు, ఒకే దీపరాజుతో ప్రేమని జోడించేవారు. దీపం యొక్క విశేషత దీపం యొక్క వెలుగుపై ఆధారపడి ఉంటుంది. దీపరాణులైన మీరందరూ దీపాలకు రాజు అయిన బాబాతో సంలగ్నత జోడించే శ్రేష్టాత్మలు మరియు సత్యమైన సీతలు అంటే రాముడైన ఒకే బాబాతో సదా వెంట ఉండేవారు. అందువలనే దీపాలకు యజమాని అయిన దీపరాజుతో పాటు దీపాలైన మీకు కూడా మాల రూపంలో మహిమ ఉంది కానీ దీపాల వరుసలో ముఖ్యమైన దీపాలని ఒకే వద్ద

Created by Universal Document Converter

ఎందుకంటే సోమరితనం మరియు నిర్లక్ష్యం కూడా వికారాలు. ఏదైతే యదార్ధకర్మ అవ్వదో అది వికారం. కనుక అపవిత్రత యొక్క అంశం అయ్యింది కదా! దీని కారణంగానే పూజ్య పదవిలో కూడా నెంబర్‌వారీగా అయిపోతున్నారు కనుక పునాది ఏమిటి? పవిత్రత.

పవిత్రతను ధారణ చేయుటం అనేది చాలా లోతైన విషయం. పవిత్రత ఆధారంగానే కర్మ యొక్క విధి మరియు గతి ఆధారపడి ఉంది. పవిత్రత అనేది కేవలం స్థూలమైన విషయం కాదు. బ్రహ్మచారిగా ఉన్నాము మరియు నిర్మోహిగా అయిపోయాము అంటే కేవలం దీనినే పవిత్రత అని అనరు. పవిత్రత అనేది బ్రాహ్మణ జీవితం యొక్క శృంగారం. పవిత్రత యొక్క అలంకరణ యొక్క అనుభూతి అనేది ప్రతి సమయం ముఖం ద్వారా, నడవడిక ద్వారా ఇతరులకి కనిపించాలి. దృష్టి ద్వారా, ముఖం ద్వారా, చేతుల ద్వారా, పాదాల ద్వారా సదా పవిత్రత యొక్క అలంకరణ కనిపించాలి. ఎవరైనా ముఖం చూడగానే ముఖ కవళికల ద్వారా పవిత్రత అనుభవం అవ్వాలి. ముఖకవళికలు గురించి అనేక రకాలుగా వర్ణన చేస్తారు కదా అలాగే మిమ్మల్ని చూడగానే వీరి ముఖకవళికల ద్వారా పవిత్రత కనిపిస్తుంది అని వర్ణన చేయాలి. నయనాలలో పవిత్రత యొక్క మెరుపు ముఖంలో పవిత్రత యొక్క చిరునవ్వు ఉండాలి. ఇక ఏ విషయం వారికి కనిపించకూడదు. వీరినే పవిత్రత యొక్క అలంకరణతో అలంకరించబడిన మూర్తి అంటారు. అర్ధమైందా? పవిత్రత యొక్క గుహ్యత ఇంకా చాలా ఉంది అది మరలా చెప్తూ ఉంటాను. ఎలా అయితే కర్మలగుహ్యగతి లోతైనదో అదేవిధంగా పవిత్రత యొక్క గుహ్యత కూడా చాలా లోతైనది మరియు పవిత్రతయే పునాది.

**నలువైపుల ఉన్న పరమపూజ్య శ్రేష్టాత్మలకు, సంపూర్ణ పవిత్రత యొక్క లక్ష్యం వరకు చేరుకునే తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా ప్రతి కర్మలో విధిపూర్వక కర్మ చేసే సిద్ధి స్వరూప ఆత్మలకి, సదా ప్రతి సమయం పవిత్రత యొక్క అలంకరణలో అలంకరించబడి ఉన్న విశేషాత్మలకు, బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు స్వీకరించండి.**

## దీపరాజు మరియు దీపరాణుల యొక్క కథ .... 21-10-87

**అందరి జ్యోతిని వెలిగించేటువంటి, ఎగిరేకళ యొక్క ఆట నేర్పించేటటువంటి అలౌకిక గారడీ చేసే శివబాబా మాట్లాడుతున్నారు.**

ఈరోజు చైతన్యమైన అవినాశి దీపాలకు యజమాని అయిన దీపరాజు తన యొక్క దీపరాణులను కలుసుకోవడానికి వచ్చారు. ఎందుకంటే మీరందరూ సంగమయుగం యొక్క రాణులు, ఒకే దీపరాజుతో ప్రేమని జోడించేవారు. దీపం యొక్క విశేషత దీపం యొక్క వెలుగుపై ఆధారపడి ఉంటుంది. దీపరాణులైన మీరందరూ దీపాలకు రాజు అయిన బాబాతో సంలగ్నత జోడించే శ్రేష్టాత్మలు మరియు సత్యమైన సీతలు అంటే రాముడైన ఒకే బాబాతో సదా వెంట ఉండేవారు. అందువలనే దీపాలకు యజమాని అయిన దీపరాజుతో పాటు దీపాలైన మీకు కూడా మాల రూపంలో మహిమ ఉంది కానీ దీపాల వరుసలో [illegible] దీపాలను ఒకే వద్ద

Created by Universal Document Converter

దీపం రూపంలో వెలిగిస్తారు తర్వాత ఆ ఒక దీపం ద్వారా అనేక దీపాలు వెలిగిస్తున్నారు. మీ అందరి స్మృతిచిహ్నం ఈరోజు వరకు కూడా జరుపుకుంటున్నారు.

దీపాల వరుసను చూసి మనస్సులో ఏమి వస్తుంది? ఇది దీపమైన నా స్మృతిచిహ్నమే అనే ఉత్సాహం వస్తుందా? కేవలం ఆ మెరుపుని చూసి సంతోషిస్తున్నారా లేదా మీ స్మృతి చిహ్నంగా భావించి సంతోషిస్తున్నారా? మిమ్మల్ని దానిలో చూసుకుంటున్నారా? దీపమైన నేను ఈ మాలలో ఉన్నాను అని అనుకుంటున్నారా? ఈ దీపావళిని దీపాల వరుస రూపంలో ఎందుకు చూపిస్తారో తెలుసా? దీపంరోజు అని అనరు, దీపావళి అని అంటారు. ఎందుకంటే ఇది విశేషాత్మలైన మీ సంఘటనకి స్మృతిచిహ్నం. అన్ని దీపాలు సంఘటనగా ఉన్నప్పుడే మాల అలంకరణగా ఉంటుంది. ఒక దీపాన్ని లేదా రెండు దీపాలను వెలిగిస్తే దానిని మాల అనరు. దీపావళి అంటే వెలిగి ఉన్న అవినాశి దీపాలకు స్మృతిచిహ్నం. మీ రోజుని మీరు జరుపుకుంటున్నారు. ఒకవైపు చైతన్య దీపాల రూపంలో మెరుస్తూ విశ్వానికి దివ్యమైన వెలుగుని ఇస్తున్నారు మరియు రెండవవైపు మీ స్మృతిచిహ్నాన్ని కూడా చూసుకుంటున్నారు. మీ స్మృతిచిహ్నాన్ని చూసుకుని సంతోషిస్తున్నారు కదా? దీపాలరూపంలో ఎందుకు చూపించారు? ఎందుకంటే మెరుస్తున్న ఆత్మలైన మీరు దీపం యొక్క వెలుగు వలె కనిపిస్తున్నారు అందువలనే మెరుస్తున్న ఆత్మలకు మరియు దివ్యజ్యోతులైన మీకు స్మృతిచిహ్నంగా స్థూలదీపం యొక్క జ్యోతులుగా చూపించారు. ఒకటి, నిరాకారి ఆత్మ రూపానికి స్మృతిచిహ్నం మరియు రెండు, భవిష్యత్తులో సాకార దివ్య స్వరూపమైన లక్ష్మీ రూపానికి స్మృతి చిహ్నం. ఈ దీపావళియే దేవతాపదవిని ప్రాప్తింపచేస్తుంది. అందువలనే, నిరాకారి మరియు సాకారి రెండు రూపాల యొక్క స్మృతిచిహ్నం.

రెండు రూపాలకు స్మృతిచిహ్నమే దీపావళి. లక్ష్మి యొక్క స్మృతిచిహ్నానికి రెండు రూపాలు. 1. ధనదేవి అంటే దాత రూపం, ఇది సంగమయుగి స్మృతిచిహ్నం. ఎవరైతే సదా ధనం ఇస్తూ ఉంటారో వారికి ఈ సంగమయుగంలో అవినాశి ధనదేవి రూపంలో చిత్రాన్ని చూపిస్తారు. సత్యయుగంలో తీసుకునేవారే లేకపోతే ఇక ఇచ్చేది ఎవరికి?ఇది సంగమయుగం యొక్క శ్రేష్ఠ కర్తవ్యానికి గుర్తు మరియు 2. పట్టాభిషేకం రూపంలో చూపిస్తారు, ఇది భవిష్యత్తుకి గుర్తు, ధనదేవి రూపం సంగమయుగీ దాతరూపానికి గుర్తు. రెండు యుగాల స్మృతిచిహ్నాలను కలిపేసారు. సంగమయుగం అనేది చిన్నయుగం కానీ ఎంత చిన్నదో అంత గొప్పది. మహాన్ కర్తవ్యం, మహాన్ స్థితి, మహాన్ ప్రాప్తి, మహాన్ అనుభవం ఈ చిన్నయుగంలోనే ఉంటుంది. చాలా ప్రాప్తులు, చాలా అనుభవాలు అవుతాయి మరియు సంగమయుగం తర్వాత సత్యయుగం తొందరగా వచ్చేస్తుంది అందువలనే సంగమయుగం మరియు సత్యయుగం యొక్క చరిత్ర మరియు చిత్రాలను కలిపేసారు. చిత్రం సత్యయుగానిది మరియు చరిత్ర సంగమయుగానిది పెట్టేస్తారు.అలాగే ఈ దీపావళి కూడా మీ యొక్క రెండు రూపాలకు మరియు రెండు సమయాలకు స్మృతిచిహ్నం. దీపావళికి విధి ఉంటుంది ఆ విధులన్నింటినీ కూడా కలిపేసారు. దీపావళి రోజున ఒకటి, తమ పాతఖాతాని సమాప్తి చేసుకుని క్రొత్తది తయారుచేసుకుంటారు మరియు రెండు, కొత్తబట్టలను కూడా ధరిస్తారు. పాతఖాతాను సమాప్తి చేసుకోవటం మరియు క్రొత్తఖాతాను ప్రారంభించటం – ఇది సంగమయుగం యొక్క స్మృతిచిహ్నం. పాత వాటన్నింటినీ మర్చిపోతున్నారు, క్రొత్తజన్మ, క్రొత్తసంబంధం, క్రొత్తకర్మ అంటే అన్నింటినీ పరివర్తన చేసుకుంటున్నారు. క్రొత్తవస్త్రాలు అంటే

Created by Universal Document Converter

క్రొత్తశరీరం, ఇది సత్యయుగానికి స్మృతిచిహ్నం.సంగమయుగంలో క్రొత్తశరీరం లభించదు, పాత వస్త్రంలోనే ఉంటున్నారు. ఇలా రెండు యుగాల విధులను కలిపేసారు. స్వర్ణిమవస్త్రం అంటే సత్త్వప్రధాన శరీరం దీనిని భవిష్యత్తులో ధరిస్తారు. ఇప్పుడైతే చిల్లులు (రంధ్రం) పడిన శరీరం. ఆపరేషన్‌లో శరీరానికి కుట్లు వేస్తారు కదా! పెద్ద ఆపరేషన్‌ల్లో అయితే ఒకచోట మాంసాన్ని తీసి వేరేచోట అతికిస్తారు అంటే శరీరానికి పడిన రంధ్రాన్ని కుట్టినట్లే కదా! మరియు భవిష్యత్తులో అయితే స్వర్ణిమమైన క్రొత్త వస్త్రం లభిస్తుంది. కనుక కొత్త వస్త్రాన్ని ధారణ చేసిన దానికి స్మృతిచిహ్నం తయారయ్యింది.దేవాత్మగా అయ్యి క్రొత్తవస్త్రం అంటే క్రొత్త శరీరం, స్వర్ణిమమైన అంటే బంగారంతో సమానమైన శరీరం ధారణ చేస్తున్నారు. ప్రపంచంలోని వారు ఆ విధంగా అవ్వటంలేదు అందువలనే స్మృతిచిహ్నరూపంలో స్థూలంగా కొత్త వస్త్రాలను ధరించి సంతోషిస్తున్నారు. వారైతే ఒక రోజు లేదా మూడు రోజులు సంతోషంగా జరుపుకుంటారు కానీ మీరైతే అవినాశిగా జరుపుకుంటున్నారు కదా! సంగమయుగంలో జరుపుకోవటం అంటే అనేక జన్మలు జరుపుకుంటూ ఉంటారు. దీపాలు వెలిగించినప్పుడు సదా ఆ దీపాలు వెలుగుతూనే ఉండాలి, ఆరిపోకూడదు అని నూనె వేస్తూ ఉంటారు ఇప్పుడైతే దీపాలకు బదులు బల్బ్‌లు వెలిగిస్తున్నారు. దీపాలను వెలిగించే దీపావళి జరుపుకోవటం లేదు, మనోరంజనం అయిపోయింది. ఆహ్వానం చేసే విధి మరియు ఆ సాధనాలు అన్నీ సమాప్తి అయిపోయాయి. స్నేహం సమాప్తి అయిపోయి ఇప్పుడు కేవలం స్వార్ధం మిగిలింది. ధనం పెరగాలి అనే స్వార్ధంతో చేస్తున్నారు. భావనతో కాదు, కోరికతో చేస్తున్నారు. మొదట్లో భావన ఉండేది ఆ భావన ఇప్పుడు కోరిక రూపంలో మారిపోయింది. రహస్యం సమాప్తి అయిపోయింది మరియు ఆచారాలు మిగిలిపోయాయి. అందువలనే యదార్ధరూపంలో లక్ష్మి ఎవరి దగ్గరికి రావటంలేదు. ధనం ఉన్నా కూడా అది నల్లధనం. దైవీధనం రావటంలేదు, ఆసురీధనం వస్తుంది కానీ మీరందరు యదార్ధవిధి ద్వారా మీ దైవీపదవిని అహ్వానం చేస్తూ స్వయం దేవతా లేదా దేవీగా అవుతున్నారు. దీపావళి జరుపుకునేటందుకు వచ్చారు కదా!

దీపావళి కూడా ధనదేవికి స్మృతిచిహ్నం కదా! జరుపుకోవటం అని దేనిని అంటారు, ఏమి చేస్తారు? కేవలం క్రొవ్వొత్తులు వెలిగిస్తారు, కేక్ కట్ చేస్తారు, డ్యాన్స్ (నృత్యం) చేస్తారు, పాటలు పాడతారు అంతేనా? సదా నాట్యం చేయటం, పాడటం, జ్యోతి ద్వారా జ్యోతి వెలిగించటం ఇది బ్రాహ్మణ జీవితం యొక్క అధికారం. కానీ సంగమయుగంలో జరుపుకోవటం అంటే బాబా సమానంగా అవ్వటం. అప్పుడే మాలలో సమీపంగా వస్తారు కదా! ఇది కూడా సంగమయుగం యొక్క మనోరంజనం. బాగా జరుపుకోండి కానీ బాబాతో కలయిక జరుపుకుంటూ వేడుక జరుపుకోండి. కేవలం మనోరంజనంగా కాదు కానీ మన్మనాభవ అయ్యి మనోరంజనం జరుపుకోండి. ఎందుకంటే మీరు అలౌకికమైనవారు కదా? కనుక అలౌకిక విధి ద్వారా జరుపుకునే అలౌకికత యొక్క మనోరంజనం అవినాశిగా అవుతుంది. సంగమయుగంలో దీపావళి యొక్క విధి - పాత ఖాతాను సమాప్తి చేయటం మరియు ప్రతి సంకల్పం, ప్రతి ఘడియ, ప్రతి కర్మ, ప్రతి మాట క్రొత్తగా అంటే అలౌకికంగా ఉండాలి. ఈ విధిని పొందారు కదా? కొద్దిగా కూడా పాతఖాతా మిగిలి ఉండకూడదు. అప్పుడప్పుడు ఎప్పుడైనా బలహీనత వస్తే ఏమంటున్నారు? పాత సంస్కారాలు, స్వభావాలు లేదా అలవాట్లు నెమ్మది నెమ్మదిగా సమాప్తి అయిపోతాయి అంటున్నారు కదా? ఇక పాత ఖాతా ఎక్కడినుంచి వచ్చింది? ఇప్పటివరకు జాగ్రత్త చేసి ఉంచారా? కట్టి కట్టి

Created by Universal Document Converter

ఉంచితే దొంగలు పడతారు. పాతఖాతా అంటేనే రావణుని ఖాతా. క్రొత్త ఖాతా అంటే బ్రహ్మాబాబా లేదా బ్రాహ్మణుల ఖాతా. కొద్దిగా అయినా పాత ఖాతా ఉంటే అవి రావణుని వస్తువులు. తన వస్తువులని అధికారంతో తీసుకుంటాడు. అందువలన మాయా రావణుడు చుట్టూ తిరుగుతున్నాడు. అతని వస్తువులు మన దగ్గర లేకపోతే రావణుడు రాడు.

ఎవరికైనా అప్పు ఉంటే వారు ఏం చేస్తారు? మాటిమాటికి మన చుట్టూ తిరుగుతూ ఉంటారు, వదలరు కదా! ఎంత తప్పించుకోవడానికి ప్రయత్నించినా కానీ అప్పు ఇచ్చిన వ్యక్తి తప్పక తన అప్పుని వసూలు చేసుకుంటాడు. అలాగే పాత ఖాతాలో పాత సంస్కారాలు ఏమైనా సమాప్తి చేసుకోకపోతే అది రావణునికి అప్పు ఉన్నట్లు. అప్పుని రోగం అని అంటారు. అప్పులాంటి రోగం మరేదీ ఉండదు అని అంటూంటారు. అదేవిధంగా పాత సంకల్పాలు, స్వభావ సంస్కారాలు, పాత నడవడికి ఇవన్నీ రావణుని అప్పు, ఈ రోగం బలహీనం చేసేస్తుంది. ఇవి పాతవి మరియు పరాయివి అనే ధృడసంకల్పంతో ఒక్క సెకండులో సమాప్తి చేయండి, వీటిని అంటించండి. బాణాసంచా కాలుస్తారు కదా! ఈరోజుల్లో బాణాసంచాతో బాంబులు తయారు చేస్తున్నారు కదా! అలాగే మీరు ధృడసంకల్పం అనే అగ్గిపుల్లతో ఆత్మిక బాంబ్ యొక్క బాణాసంచా కాల్చండి దీని ద్వారా పాతఖాతాలన్నీ సమాప్తి అయిపోవాలి.వారు ఆ బాణాసంచా కాల్చి ధనాన్ని పోగొట్టుకుంటారు మరియు మీరు సంపాదించుకుంటారు.వారు బాణాసంచా కాల్చి డబ్బులు పోగొట్టుకుంటారు, మీరు బాణాసంచా ద్వారా సంపాదించుకుంటారు. సంపాదించుకునే ఆట ఆడటం వస్తుంది కదా? వారిది బాణాసంచా యొక్క ఆట మరియు మీది ఎగిరేకళ యొక్క ఆట. డబల్‌లాభం ఉంది. కాల్చండి మరియు సంపాదించుకోండి. ఈవిధిని మీదిగా చేసుకోండి. అర్ధమైందా?

విధి ద్వారా సిద్ధి లభిస్తుంది కదా! ఇది ఒక విధి మరియు రెండవవిధి - దీపావళి రోజున నలుమూలల శుభ్రం చేస్తారు. రెండు లేదా మూడు మూలల కాదు. ఎందుకంటే స్వచ్ఛతయే మహానత.దేవతాపదవిని ఆహ్వానించేటందుకు నాలుగు మూలల స్వచ్ఛత ఏమి ఉండాలి? వారు నలుమూలల శుభ్రం చేస్తారు, మీ స్వచ్ఛత ఏమిటి? పవిత్రత.నాలుగు రకాలైన స్వచ్ఛత (పవిత్రత) ఉండాలి.నాలుగు రకాలైన పవిత్రత గురించి ఆ రోజు చెప్పాను కదా! ఈ విధి ద్వారానే దైవీపదవిని పొందుతారు. ఒకవేళ ఒక రకమైన స్వచ్ఛత లేకపోయినా కానీ శ్రేష్ట దైవీపదవి పొందలేరు అంటే ఉన్నతోన్నతంగా అయ్యే కోరిక ఏదైతే పెట్టుకున్నారో అది పూర్తవ్వదు. నాలుగు రకాలైన స్వచ్ఛత ఉండాలి ఇదే రెండవ విధి. ఈ విధిని పొందారా? చెప్పాను కదా - జరుపుకోవటం అంటే బాబా సమానంగా అవ్వటం. బ్రహ్మాబాబాని చూసారు కదా, పాత ఖాతా సమాప్తి చేసుకున్నారు కదా! ప్రతి కర్మలో నాలుగు రకాలైన స్వచ్ఛతను చూసారు కదా! బ్రహ్మా రుజువుగా అయ్యి చూపించారు అందువలనే నెంబర్‌వన్ సుపుత్రుడు అయ్యి నెంబర్‌వన్ పదవి పొందారు. కనుక బ్రహ్మాబాబాని అనుసరించేవారు కదా! బ్రహ్మాబాబా సెకనులో సంకల్పం చేయగానే పాతఖాతాని సమాప్తి అయిపోయింది. అందుకే దీపావళి రోజున ఈ విధి పెట్టారు. దీపావళి రోజున పాతఖాతాను సమాప్తి చేసారు, సమర్పణ అయ్యారు, పాత వాటినన్నింటినీ స్వాహా చేసారా? ధృడసంకల్పం అనే అగ్గిపుల్లతో ఏ బాణాసంచా కాల్చారు? ఎగిరేకళ అనే తారాజువ్వ వేశారా? అందువలనే ఈరోజు బాణాసంచా కాల్చటం స్మృతిచిహ్నంగా నడుస్తూ వస్తుంది. ఈ విధిని ఆచరించటమే దీపావళి జరుపుకోవటం.

Created by Universal Document Converter

దీపావళి జరుపుకున్నారా లేదా జరుపుకునే వారిని చూసి సంతోషిస్తున్నారా? జరుపుకోవటం అంటే తయారవ్వటం. బ్రహ్మాబాబా సమానంగా అవ్వటమే ఇదే దీపావళి జరుపుకోవటం. ఒక వైపు మందులు కాల్చడం, రెండవవైపు దీపాలను వెలిగించడం, మూడవవైపు జరుపుకోవటం, మిఠాయి తినటం, కొత్తవస్త్రాలు ధరించడం మరియు నలువైపుల శుభ్రం చేసుకోవటం. కాల్చాలి కూడా, జరుపుకోవాలి కూడా మరియు శుభ్రం కూడా చేయాలి. నాలుగు రకాలుగా చేయాలి. చేయటం అంటే కర్మలో చేయటం.4 రకాలైన దీపావళి అయ్యిందికదా! చేయటం వస్తుంది, జరుపుకోవటం వస్తుంది కానీ అంటించటం, శుభ్రం చేయటం రావటంలేదు అనకూడదు.నాలుగు విషయాలలో కూడా బాబా సమానంగా అవ్వాలి. అర్ధమైందా! దీపావళి యొక్క అర్ధం ఏమిటి? దీపావళి అంటే దీపరాణులు మరియు దీపరాజు యొక్క కథ. సంగమయుగంలో కూడా రాణీ అయిపోయారు కదా? రాజులకి రాజు అయిన బేహద్ రాజుకి రాణీలు. సత్యయుగంలో అయితే దేవరాణీలు అవుతారు కానీ ఇప్పుడు పరమాత్మకి రాణీలు. అందువలనే పట్టపురాణీలను చూపిస్తారు. చిన్నపిల్లవాడైన కృష్ణుడికే రాణీలను చూపించారు కృష్ణుడిని చిన్నపిల్లవాని గా చూపిస్తారు మరలా రాణీలను కూడా చూపిస్తారు. అన్నీ కలిపేసారు. రాజులకి రాజుగా తయారుచేసే బాబాకి మీరు రాణీలు. మీరు రాణీలు కూడా మరియు సీతలు కూడా; ఇదే గారడి. ఇప్పుడిప్పుడే అందరూ సోదరులు అని అంటారు, మరలా అందరూ సీతలు; రాముడు అనేవారు ఎవరూ లేరు అంటారు. ఇదే అద్భుతం. దీనిలోనే మజా ఉంది. ఇప్పుడిప్పుడే సోదరి, సోదరులుగా అయిపోండి, ఇప్పుడిప్పుడే సీతగా అయిపోండి మరియు ఇప్పుడిప్పుడే ఫరిస్తాగా అయిపోండి. ఈ ఆత్మికమైన గారడీ చాలా రమణీయకరమైనది. ఈ గారడీ చూసి భయపడటంలేదు కదా! స్వయమే గారడీ చేసేవారిగా అయిపోయారు.

దీపావళి లేదా దీపమాల యొక్క అవినాశి శుభాకాంక్షలు. వారైతే ఒక రోజు కోసం - హ్యాపి (సంతోషకరమైన) దీపావళి అని చెప్పుకుంటారు మరియు బాప్‌దాదా చెప్తున్నారు - అవినాశి పవిత్రత, సంతోషం, ఆరోగ్యంతో నిండిన దీపావళి అని. ఇవన్నీ కావాలి కదా! సదా వెలిగి ఉన్న దీపాలు. అలాగే నోరు సదా మధురంగా ఉంటుంది. సదా మధురంగా ఉండే పెద్ద మిఠాయి లభిస్తుంది అది ఏ మిఠాయి? బాబా అనే మాటయే దిల్‌ఖుష్ (మనస్సుని సంతోషం చేసే)మిఠాయి. ఈ మిఠాయి అయితే సదా తింటూ ఉంటారు, సహజమైన మిఠాయి, తయారు చేయటంలో కూడా కష్టం ఉండదు.మిఠాయి కూడా తిన్నారు, మరియు కలయిక కూడా జరుపుకున్నారు. దేశ,విదేశపిల్లలు ఈ రోజు ఆకారిఫరిస్తా రూపంలో మధువనానికి చేరుకున్నారు. అందరి మనస్సు ఇక్కడ ఉంది మరియు తనువు సేవలో ఉంది. బాప్‌దాదా కేవలం ఈ సభనే చూడటం లేదు. నలువైపుల ఉన్న ఫరిస్తారూపధారి పిల్లలను కలుసుకుంటున్నారు. అందరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో బాగా జరుపుకుంటున్నారు. అందరి మనస్సులో ఒకే స్మృతి నిండి ఉంది. అందరి నోటిలో ఇదే అవినాశి మిఠాయి ఉంది.దీపాల వరస ఎంత పెద్దది! నలువైపుల వెలుగుతున్న దీపాలు మాల రూపంలో బాబా ఎదురుగా ఉన్నాయి మరియు ప్రతి ఒక్క దీపాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. అర్ధమైందా?

**నలువైపుల ఉన్న దీపరాణులకు, నలువైపుల మెరుస్తూ విశ్వంలో అవినాశి వెలుగు ఇచ్చే విశేషాత్మలకు, బాప్‌దాదా సమానంగా అయ్యే అంటే దీపావళి జరుపుకునే మహాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు చాలా - చాలా - చాలా శుభాకాంక్షలు.**

Created by Universal Document Converter

# నాలుగు విషయాల నుండి అతీతులు అవ్వండి ...25-10-87

**మాయాజీత్, ప్రకృతిజీత్‌గా తయారు చేసే బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు బాప్‌దాదా తన యొక్క కమలాసనధారి శ్రేష్ట పిల్లలందరినీ చూస్తున్నారు. కమలాసనం బ్రాహ్మణుల శ్రేష్ట స్థితికి గుర్తు. ఆసనం అనేది స్థితికి మరియు కూర్చోవడానికి సాధనం. బ్రాహ్మణాత్మలు కమలస్థితిలో స్థితులై ఉంటారు అందువలనే కమలాసనధారిగా పిలవబడతారు. బ్రాహ్మణులు నుండి దేవతలుగా ఏవిధంగా అయితే అవుతున్నారో అదేవిధంగా ఆసనధారి నుండి సింహాసనాధికారిగా అవుతారు. చాలాకాలం లేదా తక్కువ కాలం ఎంత కాలం అయితే కమలాసనధారి అవుతారో అంతగానే చాలాకాలం లేదా తక్కువ కాలం రాజ్య సింహాసనాధికారిగా అవుతారు. కమలాసనం అనేది విశేషంగా బ్రహ్మాబాబా సమానంగా అతీతం మరియు అతి ప్రియ స్థితికి గుర్తు. బ్రాహ్మణాత్మలైన మీరు తండ్రిని అనుసరించేవారు అందువలన తండ్రి సమానంగా కమలాసనధారులు. అతీతం అయిన దానికి గుర్తు – వారు బాబా మరియు పరివారం అందరికీ అతి ప్రియంగా అవుతారు. అతీతం అంటే నాలుగు వైపుల నుండి అతీతం.

1. మీ దేహాభిమానంతో అతీతం. ప్రాపంచిక సాధారణ ఆత్మలకు నడుస్తూ, తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ స్వతహాగా మరియు సదా దేహాభిమానమే ఉంటుంది; నేను దేహాన్ని అని వారు శ్రమ చేయరు, అనుకోకుండానే సహజంగానే దేహ స్మృతి ఉంటుంది. ఎలా అయితే అజ్ఞాని ఆత్మలు ఆత్మాభిమాని స్థితి నుండి అతీతంగా ఉంటారో అదేవిధంగా కమలాసనధారి బ్రాహ్మణాత్మలు కూడా దేహాభిమానంతో స్వతహాగానే అతీతంగా ఉంటారు. ఉండేదే ఆత్మాభిమానిగా; శరీరం యొక్క అభిమానం తనవైపుకి ఆకర్షించకూడదు. బ్రహ్మాబాబాని చూశారు కదా – నడుస్తూ తిరుగుతూ ఫరిస్తా రూపం లేదా దేవతా రూపం స్వతహాగా స్మృతిలో ఉండేది, ఇటువంటి సహజ దేహీ అభిమాని స్థితి సదా ఉండాలి; దేహాభిమానం నుండి అతీతం అని దీనినే అంటారు. దేహాభిమానంతో అతీతులే పరమాత్మకి ప్రియంగా అవుతారు.

2. దేహం యొక్క సర్వ సంబంధాలు అంటే దృష్టి, వృత్తి, కృతి అన్నింటితో అతీతం. దేహ సంబంధాలను చూస్తూ కూడా స్వతహాగానే ఆత్మిక లేదా దేహి సంబంధం యొక్క స్మృతిలో ఉండాలి. అందువలనే దీపావళి తర్వాత అన్నాచెల్లెళ్ళ పండుగ వస్తుంది. అంటే మీరు మెరిసే సితార లేదా అవినాశి జాగృతి దీపంగా అవుతారో అప్పుడు సోదరుల సంబంధం అవుతుంది. ఆత్మ సంబంధంతో అయితే సోదరులు అనే సంబంధం, సాకార బ్రహ్మావంశీ బ్రాహ్మణుల రూపంలో అయితే సోదరీ సోదరుల శ్రేష్ట శుద్ద సంబంధం స్వతహాగానే స్మృతిలో ఉంటుంది. అతీతం అంటే దేహం మరియు దేహ సంబంధాలతో అతీతం.

3. దేహం యొక్క వినాశి పదార్ధాలతో కూడా అతీతస్థితి. ఏ పదార్ధం అయినా ఏ కర్మేంద్రియాన్ని అయినా విచలితం చేస్తుంది అంటే ఆసక్తి భావం ఉత్పన్నం అవుతుందంటే అది అతీతస్థితి కాదు. సంబంధాలతో అతీతంగా సహజంగానే అయిపోతారు కానీ సర్వ పదార్ధాల ఆసక్తితో అతీతంగా, అనాసక్తంగా అవ్వటంలో సూక్ష్మరూపంలో ఆసక్తి ఉండిపోతుంది. చెప్పాను కదా – ఆసక్తి యొక్క స్పష్ట రూపం – కోరిక. కోరిక యొక్క సూక్ష్మ, మహీన రూపం – బాగుంది అని అనిపించటం. కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అంటారు ఈ మహీన రూపం కోరిక

Created by Universal Document Converter

రూపంలోకి కూడా మారవచ్చు. అందువలన దీనిని మంచిగా పరిశీలించుకోండి - ఈ పదార్ధాలు అనగా అల్పకాలిక సుఖ సాధనాలు ఆకర్షితం చేయటం లేదు కదా? సమయానికి ఏ సాధనం అయినా ప్రాప్తించకపోతే సహజ సాధన అనగా సహజయోగ స్థితి అలజడి అవ్వటం లేదు కదా? ఏ సాధనానికి అయినా వశమై అలవాటు కారణంగా బలహీనం అవ్వటం లేదు కదా? ఎందుకంటే ఈ సర్వ పదార్ధాలు అనగా సాధనాలు ప్రకృతి యొక్క సాధనాలు. కానీ మీరు ప్రకృతిజీత్ అనగా ప్రకృతి యొక్క ఆధారంతో అతీతులు, కమలాసనధారి బ్రాహ్మణులు. మాయాజీత్‌తో పాటు ప్రకృతిజీత్‌గా కూడా అవుతున్నారు. మాయాజీత్‌గా అవుతున్నప్పుడు మాయ మాటిమాటికి, భిన్న భిన్న రూపాలలో నా సహయోగులు మాయాజీత్‌గా అవుతున్నారా? అని ప్రయత్నిస్తూనే ఉంటుంది. అందువలన రకరకాల పరీక్షలు పెడ్తుంది. సహజంగా వదలదు. అదేవిధంగా ప్రకృతిజీత్‌గా అవుతున్నప్పుడు ప్రకృతి కూడా పరీక్ష పెడ్తుంది. ప్రకృతి ఏవిధంగా పరిక్ష పెడ్తుంది అంటే సాధనాల ద్వారా మిమ్మలందరినీ అలజడిలోకి తీసుకువస్తుంది. ఉదాహరణకి నీరు, ఇప్పటి వరకు నీటి ద్వారా పెద్ద పరీక్ష ఏదీ రాలేదు. నీటి ద్వారా తయారయ్యే సాధనాలు, అగ్ని ద్వారా తయారయ్యే సాధనాలు ఇలా ప్రకృతి యొక్క ప్రతి తత్వం ద్వారా తయారైన సాధనాలు మానవాత్మల జీవితంలో అల్పకాలిక సుఖానికి ఆధారం. ఈ తత్వాలన్నీ పరీక్ష పెడతాయి. ఇప్పుడైతే కేవలం నీటి యొక్క కొరత మాత్రమే వచ్చింది కానీ ఆ నీటి ద్వారా తయారయ్యే పదార్ధాలు మీకు లభించనప్పుడు ఆ సమయంలోనే మీకు అసలైన పరీక్ష. ఇలా సమయానుసారంగా ప్రకృతి ద్వారా కూడా పరీక్షలు రానున్నవి.

అందువలన దేహ పదార్ధాలపై ఆసక్తి లేదా ఆధారం నుండి కూడా నిరాధారంగా అంటే అనాసక్తంగా అవ్వాలి. ఇప్పుడైతే సాధనాలన్నీ మంచిగా ప్రాప్తించాయి, ఏ లోటు లేదు, కానీ సాధనాలు ఉన్నా, సాధనాలను ఉపయోగిస్తూ కూడా యోగస్థితి అలజడి అవ్వకూడదు. యోగియై ఉపయోగించుకోవడాన్నే అతీతం అని అంటారు. ఏమీ లేకపోవడాన్ని అతీతం అని అనరు. ఉన్నా కానీ నిమిత్తమాత్రంగా, అనాసక్త రూపంలో ఉపయోగించుకోవాలి. కోరికతో లేదా మంచిగా ఉన్నాయని ఉపయోగించుకోకూడదు. దీని యొక్క పరిశీలన తప్పక చేస్కోండి. ఎక్కడైతే కోరిక ఉంటుందో అక్కడ ఎంత ప్రయత్నించినా కానీ ఆ కోరిక మిమ్మల్ని మంచిగా అవ్వనివ్వదు. పరీక్ష సమయంలో శ్రమ చేయటంలోనే సమయం గడిచిపోతుంది. మీరు సాధనలో ఉండడానికి ప్రయత్నిస్తారు కానీ సాధనాలు తమ వైపుకి ఆకర్షించుకుంటాయి. మీరు యుద్ధం చేసి, శ్రమ చేసి సాధనాల యొక్క ఆకర్షణను తొలగించుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు ఆ యుద్ధం యొక్క పెనుగులాటలోనే పరీక్ష సమయం అంతా గడిచిపోతుంది. అప్పుడు ఫలితం ఏమయ్యింది? ఉపయోగించుకునే సాధనాలు సహజ యోగస్థితిని అలజడి చేశాయి కదా! ప్రకృతి ద్వారా పరీక్షలు అయితే ఇప్పుడు మరింత వేగంగా రానున్నాయి. అందువలన ముందు నుండే పదార్ధాల యొక్క విశేష ఆధారం - తినటం, త్రాగటం, ధరించటం, నడవటం మరియు సంపర్కంలోకి రావటం వీటన్నింటినీ పరిశీలించుకోండి. ఏ విషయం కూడా మహీన రూపంలో విఘ్నరూపంగా అవ్వటం లేదు కదా? దీనిని ఇప్పటి నుండే ప్రయత్నించండి. పరీక్ష వచ్చిన సమయంలో ప్రయత్నించటం కాదు, ముందు నుండే ప్రయత్నించకపోతే ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. యోగస్థితి అనగా ఉపయోగించుకుంటూ కూడా అతీత స్థితిలో ఉండటం. సహజ యోగము యొక్క సాధన, సాధనాలపై

Created by Universal Document Converter

అంటే ప్రకృతిపై విజయం పొందాలి. అవి లేకుండా నడవలేము, ఉండలేము, అందువలనే స్థితి అలజడి అయ్యింది అనేవిధంగా ఉండకూడదు. దీనిని అతీత జీవితం అని అనరు. మీరు ఎటువంటి సిద్ధిని పొందాలంటే మీ సిద్ధి ద్వారా అప్రాప్తి కూడా ప్రాప్తి యొక్క అనుభవం చేయించాలి. స్థాపన యొక్క ఆరంభంలో ఆసక్తి ఉందా, లేదా అనేది తెలుసుకోవడానికి మధ్యమధ్యలో తెలియకుండా కార్యక్రమాన్ని పెట్టేవారు. అంటే 15 రోజులు కేవలం ఎండిపోయిన రొట్టెలు, మజ్జిగ ఇచ్చేవారు, గోధుమలు ఉన్నా కానీ ఇలా చేసి చూసేవారు. ఎటువంటి వ్యాధితో ఉన్నవారు అయినా కానీ ఆ 15రోజులు అదే భోజనం తినాలి. కానీ ఎవరూ అనారోగ్యం పాలవ్వలేదు. ఆస్మా ఉన్నవారికి కూడా బాగు అయిపోయింది కదా! ఈ కార్యక్రమం బాప్‌దాదా పెట్టారు అనే నషా ఉండేది కదా! విషం కూడా అమృతం అయిపోయింది (మీరా కథ) అని భక్తిలో చెప్తారు కదా! కానీ ఇక్కడైతే విషం కాదు, కేవలం ఎండిన రొట్టెలు మాత్రమే. నిశ్చయం మరియు నషా ప్రతి పరిస్థితిలో విజయిగా చేస్తుంది. ఇలా ఎండిపోయిన రొట్టెలు కూడా తినవలసిన పరిస్థితులు వస్తాయి. ఇప్పుడైతే సాధనాలు ఉన్నాయి. అందువలన పళ్ళతో కొరకలేకపోతున్నాము లేద జీర్ణం అవ్వవు అని అంటున్నారు. కానీ ఆ సమయంలో ఏం చేస్తారు? నిశ్చయం, నషా, యోగసిద్ధి యొక్క శక్తి ఉంటే ఎండిన రొట్టెలు కూడా మెత్తని రొట్టెల వలె పనిచేస్తాయి, నష్టం చేయవు. మీరు సిద్ధి స్వరూపం యొక్క నషాలో ఉంటే ఏదీ నష్టం చేయదు. హఠయోగుల ముందు పులి కూడా పిల్లి అయిపోతుంది, పాము కూడా బొమ్మ అయిపోతుంది కదా! కానీ సహజ రాజయోగి, సిద్ధి స్వరూప ఆత్మలైన మీ కొరకు ఇవేమీ గొప్ప విషయాలు కాదు. ఉన్నాయి కనుక విశ్రాంతిగా వాడుకోండి కానీ అవి సమయానికి మోసగించకూడదు; ఇది పరిశీలించుకోండి. పరిస్థితి స్థితిని క్రిందకి తీసుకురాకూడదు. దేహ సంబంధంతో అతీతం అవ్వటం సహజం కానీ దేహ పదార్ధాలతో అతీతం అవ్వటంలో చాలా మంచి ధ్యాస అవసరం.

4. పాత స్వభావ సంస్కారాలతో అతీతం అవ్వాలి. దేహం యొక్క పాత స్వభావ సంస్కారాలు కూడా చాలా కఠినంగా ఉంటాయి. మాయాజీత్‌గా అవ్వటంలో ఇవి కూడా చాలా పెద్ద విఘ్నరూపంగా అవుతాయి. కొన్నిసార్లు బాప్‌దాదా చూస్తారు - పాత స్వభావ సంస్కారాలనే పాము సమాప్తి అయిపోతుంది కానీ రేఖ మాత్రంగా ఉండిపోతున్నాయి అవి సమయం వచ్చేసరికి మాటిమాటికీ మోసగిస్తున్నాయి. ఈ కఠిన స్వభావ సంస్కారాలు కొన్నిసార్లు మాయకి ఎంతగా వశీభూతం చేసేస్తాయంటే తప్పుని కూడా తప్పుగా భావించరు. అనుభూతి శక్తి సమాప్తి అయిపోతుంది. దీని నుండి కూడా అతీతమవ్వాలి. దీని యొక్క పరిశీలన కూడా బాగా చేసుకోవాలి. అనుభూతి శక్తి సమాప్తి అయిపోయినప్పుడు తమ విషయాన్ని రుజువు చేసుకునేటందుకు ఒక అసత్యానికి వేయి అసత్యాలు చెప్పవలసి వస్తుంది. అంతగా పరవశం అయిపోతారు. స్వయాన్ని సత్యంగా రుజువు చేసుకోవటం కూడా పాత సంస్కారానికి వశీభూతం అయిన దానికి గుర్తు. 1. యదార్ధ విషయాన్ని స్పష్టం చేయటం 2. మొండిగా తమని తాము రుజువు చేసుకోవటం. ఇలా మొండిగా రుజువు చేసుకునేవారు ఎప్పుడూ కూడా సిద్ధి స్వరూపంగా కాలేరు. ఏ పాత స్వభావ సంస్కారం కూడా అంశమాత్రంగా కూడా దాగి ఉన్న రూపంలో మిగిలిపోలేదు కదా? అని పరిశీలించుకోండి. అర్ధమైందా? ఈ నాలుగు విషయాల నుండి అతీతం అయిన వారే బాబాకి ప్రియం మరియు పరివారానికి ప్రియం అని అంటారు. ఈవిధమైన కమలాసనధారిగా అయ్యారా? [illegible]

Created by Universal Document Converter

అనుసరించటం అని దీనినే అంటారు. బ్రహ్మాబాబా కమలాసనధారిగా అయ్యారు అందువలనే నెంబర్‌వన్‌గా, బాబాకి ప్రియంగా అయ్యారు మరియు బ్రాహ్మణులకి ప్రియంగా అయ్యారు. వ్యక్త రూపంలో కావచ్చు లేదా ఇప్పుడు అవ్యక్త రూపంలోనైనా కావచ్చు. ఇప్పుడు కూడా ప్రతి ఒక్క బ్రాహ్మణుల మనస్సు నుండి ఏ మాట వస్తుంది? మా బ్రహ్మాబాబా! మేము సాకారంలో బాబాని చూడలేదు అని అనుభవం చేసుకోరు. నయనాలతో చూడకపోయినా కానీ మనస్సుతో చూశారు, బుద్ధి యొక్క దివ్యనేత్రాల ద్వారా చూశారు, అనుభవం చేసుకున్నారు. అందువలనే ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సుతో నా బ్రహ్మాబాబా అని అంటారు. ఇది ప్రియమైన స్థితికి గుర్తు. నాలుగు రకాలైన అతీతస్థితి విశ్వానికి ప్రియంగా చేసింది. ఇదేవిధంగా నాలుగు రకాలుగా అతీతంగా మరియు సర్వులకి ప్రియంగా అవ్వండి.

**నలువైపుల ఉన్న కమలాసనధారులకి, అతీతం మరియు బాబాకి ప్రియమైన పిల్లలకు, సదా మాయాజీత్, ప్రకృతి జీత్ విశేషాత్మలకు, సదా తండ్రిని అనుసరించేవారికి, నమ్మకధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం యొక్క శక్తి..... 29-10-87

**సదా ఆరోగ్య భవ! అనే వరదానాన్ని ఇచ్చేవారు, సర్వశక్తివంతుడు అయిన శివబాబా తన పిల్లలతో అన్నారు –**

ఈరోజు సర్వశక్తివంతుడు అయిన బాబా తన యొక్క శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ శక్తిశాలి అయ్యారు కానీ నెంబరువారీ. సర్వశక్తులు అనేవి తండ్రి యొక్క వారసత్వం లేదా వరదాత యొక్క వరదానం. తండ్రి మరియు వరదాత రెండు సంబంధాల ద్వారా ప్రతి ఒక్క బిడ్డకి ఈ శ్రేష్ఠ ప్రాప్తి జన్మతోనే లభిస్తుంది. జన్మతోనే బాబా సర్వశక్తులకు అధికారిగా అనగా జన్మసిద్ధ అధికారానికి అధికారిగా తయారు చేస్తారు కానీ పిల్లల నుండి సర్వశక్తుల యొక్క యజమానిగా తయారు చేస్తారు. వెనువెంట వరదాత అనే సంబంధం ద్వారా సర్వశక్తిభవ! అనే వరదానాన్ని ఇస్తున్నారు. పిల్లలందరికీ ఒకని ద్వారా ఒకే విధంగా డబల్ అధికారం లభిస్తుంది కానీ ధారణ చేసే శక్తి నెంబరువారీగా తయారు చేస్తుంది. బాబా అందరినీ మరియు సదా శక్తిశాలిగా తయారుచేస్తున్నారు కానీ పిల్లలే శక్తిననుసరించి తయారవుతున్నారు. లౌకిక జీవితంలో లేదా అలౌకిక జీవితంలో సఫలతకు ఆధారం – శక్తులే. ఎంతగా శక్తులు ఉంటాయో అంతగా సఫలత ఉంటుంది. ముఖ్య శక్తులు – తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం. నాలుగు అవసరమే. ఒకవేళ నాల్గింటిలో ఏ శక్తి తక్కువగా ఉన్న కానీ జీవితంలో సదా మరియు సర్వసఫలతలు లభించవు. అలౌకిక జీవితంలో కూడా నాలుగు శక్తులు అవసరం. ఈ అలౌకిక జీవితంలో ఆత్మ మరియు ప్రకృతి రెండింటి ఆరోగ్యం అవసరం. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మలఖాతా లేదా రోగం శూలం నుండి ముల్లుగా అయిపోతుంది. మరియు

Created by Universal Document Converter

అనుసరించటం అని దీనినే అంటారు. బ్రహ్మాబాబా కమలాసనధారిగా అయ్యారు అందువలనే నెంబర్‌వన్‌గా, బాబాకి ప్రియంగా అయ్యారు మరియు బ్రాహ్మణులకి ప్రియంగా అయ్యారు. వ్యక్త రూపంలో కావచ్చు లేదా ఇప్పుడు అవ్యక్త రూపంలోనైనా కావచ్చు. ఇప్పుడు కూడా ప్రతి ఒక్క బ్రాహ్మణుల మనస్సు నుండి ఏ మాట వస్తుంది? మా బ్రహ్మాబాబా! మేము సాకారంలో బాబాని చూడలేదు అని అనుభవం చేసుకోరు. నయనాలతో చూడకపోయినా కానీ మనస్సుతో చూశారు, బుద్ధి యొక్క దివ్యనేత్రాల ద్వారా చూశారు, అనుభవం చేసుకున్నారు. అందువలనే ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సుతో నా బ్రహ్మాబాబా అని అంటారు. ఇది ప్రియమైన స్థితికి గుర్తు. నాలుగు రకాలైన అతీతస్థితి విశ్వానికి ప్రియంగా చేసింది. ఇదేవిధంగా నాలుగు రకాలుగా అతీతంగా మరియు సర్వులకి ప్రియంగా అవ్వండి.

**నలువైపుల ఉన్న కమలాసనధారులకి, అతీతం మరియు బాబాకి ప్రియమైన పిల్లలకు, సదా మాయాజీత్, ప్రకృతి జీత్ విశేషాత్మలకు, సదా తండ్రిని అనుసరించేవారికి, నమ్మకధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం యొక్క శక్తి..... 29-10-87

**సదా ఆరోగ్య భవ! అనే వరదానాన్ని ఇచ్చేవారు, సర్వశక్తివంతుడు అయిన శివబాబా తన పిల్లలతో అన్నారు –**

ఈరోజు సర్వశక్తివంతుడు అయిన బాబా తన యొక్క శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ శక్తిశాలి అయ్యారు కానీ నెంబరువారీ. సర్వశక్తులు అనేవి తండ్రి యొక్క వారసత్వం లేదా వరదాత యొక్క వరదానం. తండ్రి మరియు వరదాత రెండు సంబంధాల ద్వారా ప్రతి ఒక్క బిడ్డకి ఈ శ్రేష్ఠ ప్రాప్తి జన్మతోనే లభిస్తుంది. జన్మతోనే బాబా సర్వశక్తులకు అధికారిగా అనగా జన్మసిద్ధ అధికారానికి అధికారిగా తయారు చేస్తారు కానీ పిల్లల నుండి సర్వశక్తుల యొక్క యజమానిగా తయారు చేస్తారు. వెనువెంట వరదాత అనే సంబంధం ద్వారా సర్వశక్తిభవ! అనే వరదానాన్ని ఇస్తున్నారు. పిల్లలందరికీ ఒకని ద్వారా ఒకే విధంగా డబల్ అధికారం లభిస్తుంది కానీ ధారణ చేసే శక్తి నెంబరువారీగా తయారు చేస్తుంది. బాబా అందరినీ మరియు సదా శక్తిశాలిగా తయారుచేస్తున్నారు కానీ పిల్లలే శక్తిననుసరించి తయారవుతున్నారు. లౌకిక జీవితంలో లేదా అలౌకిక జీవితంలో సఫలతకు ఆధారం – శక్తులే. ఎంతగా శక్తులు ఉంటాయో అంతగా సఫలత ఉంటుంది. ముఖ్య శక్తులు – తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం. నాలుగు అవసరమే. ఒకవేళ నాల్గింటిలో ఏ శక్తి తక్కువగా ఉన్న కానీ జీవితంలో సదా మరియు సర్వసఫలతలు లభించవు. అలౌకిక జీవితంలో కూడా నాలుగు శక్తులు అవసరం. ఈ అలౌకిక జీవితంలో ఆత్మ మరియు ప్రకృతి రెండింటి ఆరోగ్యం అవసరం. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మలఖాతా లేదా రోగం శూలం నుండి ముల్లుగా అయిపోతుంది. మరియు

Created by Universal Document Converter

స్వస్థితి ద్వారా స్వస్థతను అనుభవం చేసుకుంటారు. వారి ముఖంలో మరియు ముఖకవళికల్లో రోగం యొక్క కష్టం యొక్క గుర్తులు కూడా కనిపించవు. నోటి ద్వారా ఏప్పుడూ రోగాన్ని వర్ణించదు. కర్మభోగం యొక్క వర్ణనకు బదులు కర్మయోగి స్థితిని వర్ణిస్తారు. ఎందుకంటే రోగం యొక్క వర్ణన కూడా రోగం యొక్క వృద్ధికి కారణమవుతుంది. వారు ఎప్పుడూ కూడా రోగం యొక్క కష్టాన్ని అనుభవం చేసుకోరు మరియు ఇతరులకు తమ కష్టాన్ని వినిపించి కష్టం యొక్క అలను వ్యాపింపచేయరు. పరివర్తనా శక్తి ద్వారా కష్టాన్ని సంతుష్టతలోకి పరివర్తన చేసుకుని సంతుష్టంగా ఇతరులకు కూడా సంతుష్టత యొక్క అలను వ్యాపింపచేస్తారు. అంటే మాస్టర్ సర్వశక్తివంతులై శక్తుల యొక్క వరదానంతో సమయానుసారంగా సహనశక్తి మరియు ఇముడ్చుకునే శక్తిని ప్రయోగిస్తారు. మరియు సమయానుసారంగా శక్తుల యొక్క వరదానాన్ని లేదా వారసత్వాన్ని కార్యంలోనికి తీసుకువస్తారు. ఇదే వారికి వరదానం, లేదా ఆశీర్వాదం. ఇదే వారికి మందువలె పనిచేస్తుంది. ఎందుకంటే సర్వశక్తి వంతుడైన బాబా ద్వారా ఏవైతే సర్వ శక్తులు ప్రాప్తించాయో, అవి ఎటువంటి పరిస్థితి మరియు ఎటువంటి సమయమో, మరియు ఏ విధి ద్వారా కార్యంలోనికి వినియోగించాలో, ఆ విధమైన రూపం ద్వారానే మీకు ఆ శక్తులు సహయోగి అవుతాయి. ఈ శక్తులను లేదా, ప్రభువు యొక్క వరదానాన్ని ఏ రూపంలోనికి కావాలంటే ఆ రూపంలోనికి దానం చేయగలరు. ఇప్పుడిప్పుడే శీతలత యొక్క రూపంలో మరియు ఇప్పుడిప్పుడే కాల్చే రూపంలో, అనగా నీటి యొక్క చల్లదనాన్ని అనుభవం చేయిస్తాయి. మరియు అగ్ని వలె కాల్చే గుణాన్ని అనుభవం చేయిస్తాయి, మరియు మందువలె కూడా పనిచేస్తాయి. శక్తి శాలీగా తయారుచేసే లేహ్యంవలె పనిచేస్తాయి. కానీ వీటిని సమయానుసారంగా కార్యంలో ఉపయోగింగల అధికారిగా అవ్వండి, అంతే. మాస్టర్ సర్వ శక్తి వంతులైన మీకు ఈ సర్వ శక్తులు సేవాధారులు. ఎప్పుడు దేనిని ఆజ్ఞాపిస్తే అది చిత్తం ప్రభూ! అంటూ సహయోగి అవుతుంది. కానీ వాటి ద్వారా సేవలను పొందేవారు కూడా నేర్పరితనం కలిగి ఉండాలి. ఈ విధంగా ఆత్మిక శక్తి ద్వారా తనువు యొక్క శక్తిని కూడా అనుభవం చేసుకోగలరు. అంటే ఆరోగ్యంగా ఉన్నట్లు అనుభవం చేసుకోగలరు.

ఈ అలౌకిక బ్రాహ్మణ జీవితమే సదా ఆరోగ్యవంత జీవితం. వరదాత నుండి సదా ఆరోగ్యభవ అనే వరదానం లభించింది. బాప్‌దాదా చూస్తున్నారు. కొంత మంది పిల్లలు ప్రాప్తించిన వరదానాలను సమయానికి కార్యంలో ఉపయోగించి లాభం పొందడం లేదు. లేదా శక్తులు అనగా సేవా ధారులతో విశాలత లేదా విశాల బుద్ధి ద్వారా సేవ చేయించుకోలేకపోతున్నారని అనవచ్చు. మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి అనేది తక్కువ ఏమీ కాదు. ఇది శ్రేష్ఠ స్థితి మరియు స్వయంగా పరమాత్మ ద్వారా లభించిన ఉన్నత బిరుదు. ఆ బిరుదు యొక్క నషాను ఎంత ఉంచుకుంటున్నారు. బిరుదు అనేది ఎన్ని కార్యాలను సఫలం చేయగలదు! ఇది పరమాత్మ ఇచ్చిన బిరుదు, కనుక దీనిలో ఎంత శక్తి సంతోషం నిండి ఉంటుంది ! కేవలం ఈ ఒక్క బిరుదు యొక్క స్థితిలో స్థితులై సర్వ శక్తులు సేవ కొరకు సదా హాజరుగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. మీ ఆజ్ఞ కొరకు వేచి చూస్తాయి. కనుక వరదానాన్ని వారసత్వాన్ని కార్య రూపంలో వినియోగించండి. మాస్టర్ సర్వశక్తివాన్ అనే స్వమానంలో ఉండే స్థితిలో లేకపోతే శక్తులను ఆదుపుచేయడానికి బదులు, బాబా ఈ శక్తులను ఇవ్వు, ఈ కార్యం చేయి బాబా, ఇలా అవ్వాలి, అలా అవ్వాలని కోర్కెలు కోరుతుంటారు. ఇలా కోర్కెలు కోరే వారు ఎప్పుడు రాజా అవ్వలేరు. ఎందుకంటే ఒక విషయం

Created by Universal Document Converter

పూర్తి అయితే ఇంకో విషయం ప్రారంభం అవుతుంది. అందువలనే యజమాని అయి, యోగ యుక్తులై, యుక్తా యుక్తి సేవను సేవాధారుల నుండి తీసుకుంటే, సదా ఆరోగ్యాన్ని స్వతహాగానే అనుభవం చేసుకుంటారు. దీనినే తనువు యొక్క శక్తి యొక్క ప్రాప్తి అని అంటారు.

అదే విధంగా మనసు యొక్క శక్తి అనగా శ్రేష్ఠ సంకల్పాల శక్తి, మాస్టర్ సర్వశక్తి వంతుల ప్రతి సంకల్పంలో ఎంత శక్తి ఉంటుంది. అంటే ఏ సమయంలో ఏది కావాలో అది చేయగలరు. మరియు చేయించగలరు. ఎందుకంటే వారి సంకల్పం సదా శుభంగా, శ్రేషంగా మరియు కళ్యాణకారిగా ఉంటుంది. శ్రేష్ఠ కళ్యాణి కారి సంకల్పం తప్పక సిద్ధిస్తుంది. మరియు మాస్టర్ సర్వ శక్తి వంతులు అయిన కారణంగా మనసు ఎప్పుడు యజమానిని మోసగించలేదు. దు:ఖాన్ని అనుభవం చేయించలేదు. మనసు ఏకాగ్రంగా అనగా ఒకే గమ్యంలో స్థితి అవుతుంది. భ్రమించదు. ఎక్కడ కావాలంటే అక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు, మనసును స్థిరం చేయగలరు. మనసు ఎప్పుడు ఉదాసీనం అవదు. ఎందుకంటే సేవాధారిగా, దాశిగా అవుతుంది. ఈ విధంగా మనసు యొక్క శక్తి ఈ అలౌకిక జీవితంలో వారసత్వం లేదా వరదాన రూపంలో ప్రాప్తించింది.

ఇదేవిధంగా మూడవది, ధనం యొక్క శక్తి అంటే జ్ఞాన ధన శక్తి, జ్ఞాన ధనం, స్థూల ధనం యొక్క ప్రాప్తిని స్వతహాగా చేయిస్తుంది. ఎక్కడ జ్ఞాన ధనం ఉంటుందో, అక్కడ ప్రకృతి స్వతహాగా దాసీ అవుతుంది. స్థూల ధనం అనేది ప్రకృతి యొక్క సాధనాల కొరకే కదా! జ్ఞాన ధనం ద్వారా ప్రకృతి యొక్క సర్వ సాధనాల స్వతహాగానే ప్రాప్తిస్తాయి. అందువలన జ్ఞాన ధనం అన్ని ధనాలకు రాజు. ఎక్కడ రాజు ఉంటారో, అక్కడ సర్వపదార్థాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. శ్రమించాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఏ అలౌకిక పదార్థాన్నైనా ప్రాప్తింప చేసుకోవడంలో శ్రమించ వలసి వస్తుంది అంటే, దానికి కారణం జ్ఞాన ధనం యొక్క లోటు. వాస్తవానికి జ్ఞాన ధనం కోటాను కోట్ల అధిపతిగా చేసేది. పరమార్థం వ్యవహారంలో స్వతహాగానే సిద్ధిని కలిగిస్తుంది. పరమాత్ముని ధనం కలిగిన వారే పరమార్థిగా అవుతారు. సంకల్పం చేయాల్సిన అవసరం కూడా ఉండదు. సర్వ అవసరాలు స్వతహాగానే పూర్తి అవుతూ ఉంటాయి. ధన శక్తి ఎంత గొప్పదంటే ఈ జ్ఞాన ధనం అనేక జన్మలకు రాజులకు రాజుగా చేస్తుంది. ఈవిధంగా ధన శక్తి సహజంగా ప్రాపిస్తుంది.

ఇదేవిధంగా సంబంధం యొక్క శక్తి ప్రాప్తించాలనే శుభ కోరిక ఎందుకు ఉంటుందంటే సంబంధం ద్వారా స్నేహం మరియు సహయోగం ప్రాప్తిస్తాయి. ఈ అలౌకిక జీవితంలో సంబంధం యొక్క శక్తి డబల్ రూపంలో ప్రాప్తిస్తుంది. సంబంధం యొక్క శక్తి డబల్‌గా ఎలా ప్రాప్తిస్తుందో తెలుసా! 1. బాబా ద్వారా సర్వ సంబంధాలు. 2 దైవీ పరివారం యొక్క సంబంధం. అంటే డబల్ సంబంధాలు అయ్యాయి కదా! బాబాతో కూడా మరియు పరస్పరంలో కూడా సంబంధం ద్వారా సదా నిస్వార్థస్నేహం, అవినాశీ స్నేహం, మరియు అవినాశీ సహయోగం సదా ప్రాప్తిస్తూ ఉంటాయి. ఇలా సంబంధం యొక్క శక్తి కూడా ఉంటుంది కదా. మామూలుగా కూడా తండ్రి పిల్లలను, లేదా పిల్లలు తండ్రిని ఎందుకు కావాలనుకుంటారు? సహయోగం కొరకు కావాలనుకుంటారు. సమయానికి సహయోగం లభించాలని కోరుకుంటారు. ఈ విధంగా ఈ అలౌకిక జీవితంలో నాలుగు శక్తుల యొక్క ప్రాప్తి వరదాన రూపంలో లేదా వారసత్వ రూపంలో ప్రాప్తించాయి. నాలుగు శక్తులు ప్రాప్తించిన వారి స్థితి ప్రతి సమయంలో ఏ విధంగా ఉంటుంది. సదా మాస్టర్

Created by Universal Document Converter

సర్వశక్తి వంతులుగా ఉంటారు. ఈ స్థితి అనే ఆశనంపై సదా స్థితులై ఉన్నారా? దీనిని మరో విధంగా స్వరాజ్య అధికారి, లేదా రాజయోగి అంటారు. రాజుల యొక్క భండారం సదా నిండుగా ఉంటుంది. కనుక రాజయోగి అనగా సదా శక్తుల యొక్క భండారం నిండుగా ఉంటుంది. దీనినే శ్రేష్ట బ్రాహ్మణ అలౌకీ జీవితం అంటారు. సదా యజమాని అయి సర్వ శక్తులను కార్యంలోనికి ఉపయోగించండి. శక్తిని అనుసరించి అవడానికి బదులు, సదా శక్తిశాలిగా అవ్వండి. కోరికలు కోరే వారిగా కాదు. సదా రాజీగా ఉండేవారిగా అవ్వండి మంచిది.

మధువనం వచ్చే అవకాశం అందరికీ లభిస్తుంది కదా! ప్రాప్తించిన ఈ భాగ్యాన్ని సదా వెంట ఉంచుకోండి భాగ్య విధాతను తోడు పెట్టుకోవడం అంటే భాగ్యాన్ని తోడుపెట్టుకోవడం. మూడు జోన్ల నుండి వచ్చారు. వేర్వేరు స్థానాల నుండి వచ్చిన మూడు నదులు ఇక్కడ కలుసుకున్నాయి. దీనినే త్రివేణి సంగమం అంటారు. బాప్‌దాదా అయితే వరదాతగా అందరికి వరదానం ఇస్తున్నారు. కానీ ఆ వరదానాలను కార్యంలోనికి తీసుకురావడం అనేది ప్రతి ఒక్కరిపై ఉంది. మంచిది.

**నలువైపుల ఉన్న వారసత్వానికి, మరియు వరదానాలకు అధికారిగా అయ్యే ఆత్మలకు, మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యే ఆత్మలకు, సంతుష్టత యొక్క అలను వ్యాపించే సంతుష్ట ఆత్మలకు, సదా పరమార్థం ద్వారా వ్యవహారంలో సిద్ధిని ప్రాప్తింప చేసుకునే మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ మరియు శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వ పరివర్తనకి ఆధారం - సత్యమైన మనస్సు యొక్క అనుభూతి ... 2-11-87

**కల్పవృక్షం యొక్క ప్రతి ఆకుని సంభాళించేవారు, దయాహృదయుడు అయిన బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు విశ్వపరివర్తకుడు, విశ్వకళ్యాణకారి అయిన బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి, విశ్వపరివర్తక పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సేవలో నిమగ్నమై ఉన్నారు. అందరి మనస్సులో ఈ విశ్వాన్ని పరివర్తన చేయవలసిందే అనే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. మరియు పరివర్తన కానున్నదే అనే నిశ్చయం కూడా ఉంది లేదా పరివర్తన అయ్యే ఉంది అని అంటున్నారు. కనుక కేవలం నిమిత్తంగా అయ్యి బాప్‌దాదా యొక్క సహయోగి, సహజయోగియై వర్తమానం మరియు భవిష్యత్తుని శ్రేష్టంగా తయారుచేసుకుంటున్నారు.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల నిమిత్తమై ఉన్న విశ్వపరివర్తక పిల్లలను చూస్తూ విశేషంగా ఒక విషయాన్ని చూస్తున్నారు - అందరూ ఒకే కార్యానికి నిమిత్తులు, స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన అని అందరి లక్ష్యం ఒక్కటే ఇలా స్వపరివర్తనకి, విశ్వ పరివర్తనకి నిమిత్తం అయినా కానీ నెంబరువారీగా ఎందుకు ఉంటున్నారు? కొంతమంది పిల్లలు స్వ పరివర్తన చాలా సహజంగా మరియు వేగంగా చేసుకుంటున్నారు కానీ మరికొంతమంది ఇప్పుడిప్పుడే పరివర్తనా సంకల్పం

Created by Universal Document Converter

సర్వశక్తి వంతులుగా ఉంటారు. ఈ స్థితి అనే ఆశనంపై సదా స్థితులై ఉన్నారా? దీనిని మరో విధంగా స్వరాజ్య అధికారి, లేదా రాజయోగి అంటారు. రాజుల యొక్క భండారం సదా నిండుగా ఉంటుంది. కనుక రాజయోగి అనగా సదా శక్తుల యొక్క భండారం నిండుగా ఉంటుంది. దీనినే శ్రేష్ఠ బ్రాహ్మణ అలౌకీ జీవితం అంటారు. సదా యజమాని అయి సర్వ శక్తులను కార్యంలోనికి ఉపయోగించండి. శక్తిని అనుసరించి అవడానికి బదులు, సదా శక్తిశాలిగా అవ్వండి. కోరికలు కోరే వారిగా కాదు. సదా రాజీగా ఉండేవారిగా అవ్వండి మంచిది.

మధువనం వచ్చే అవకాశం అందరికీ లభిస్తుంది కదా! ప్రాప్తించిన ఈ భాగ్యాన్ని సదా వెంట ఉంచుకోండి భాగ్య విధాతను తోడు పెట్టుకోవడం అంటే భాగ్యాన్ని తోడుపెట్టుకోవడం. మూడు జోన్లు నుండి వచ్చారు. వేర్వేరు స్థానాల నుండి వచ్చిన మూడు నదులు ఇక్కడ కలుసుకున్నాయి. దీనినే త్రివేణి సంగమం అంటారు. బాప్‌దాదా అయితే వరదాతగా అందరికి వరదానం ఇస్తున్నారు. కానీ ఆ వరదానాలను కార్యంలోనికి తీసుకురావడం అనేది ప్రతి ఒక్కరిపై ఉంది. మంచిది.

**నలువైపుల ఉన్న వారసత్వానికి, మరియు వరదానాలకు అధికారిగా అయ్యే ఆత్మలకు, మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యే ఆత్మలకు, సంతుష్టత యొక్క అలను వ్యాపించే సంతుష్ట ఆత్మలకు, సదా పరమార్థం ద్వారా వ్యవహారంలో సిద్ధిని ప్రాప్తింప చేసుకునే మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ మరియు శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వ పరివర్తనకి ఆధారం - సత్యమైన మనస్సు యొక్క అనుభూతి ... 2-11-87

**కల్పవృక్షం యొక్క ప్రతి ఆకుని సంభాళించేవారు, దయాహృదయుడు అయిన బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు విశ్వపరివర్తకుడు, విశ్వకళ్యాణకారి అయిన బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి, విశ్వపరివర్తక పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సేవలో నిమగ్నమై ఉన్నారు. అందరి మనస్సులో ఈ విశ్వాన్ని పరివర్తన చేయవలసిందే అనే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. మరియు పరివర్తన కానున్నదే అనే నిశ్చయం కూడా ఉంది లేదా పరివర్తన అయ్యే ఉంది అని అంటున్నారు. కనుక కేవలం నిమిత్తంగా అయ్యి బాప్‌దాదా యొక్క సహయోగి, సహజయోగియై వర్తమానం మరియు భవిష్యత్తుని శ్రేష్ఠంగా తయారుచేసుకుంటున్నారు.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల నిమిత్తమై ఉన్న విశ్వపరివర్తక పిల్లలను చూస్తూ విశేషంగా ఒక విషయాన్ని చూస్తున్నారు - అందరూ ఒకే కార్యానికి నిమిత్తులు, స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన అని అందరి లక్ష్యం ఒక్కటే ఇలా స్వపరివర్తనకి, విశ్వ పరివర్తనకి నిమిత్తం అయినా కానీ నెంబరువారీగా ఎందుకు ఉంటున్నారు? కొంతమంది పిల్లలు స్వ పరివర్తన చాలా సహజంగా మరియు వేగంగా చేసుకుంటున్నారు కానీ మరికొంతమంది ఇప్పుడిప్పుడే పరివర్తనా సంకల్పం

Created by Universal Document Converter

చేస్తారు కానీ స్వయం యొక్క సంస్కారాలు లేదా మాయ మరియు ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులు లేదా బ్రాహ్మణ పరివారం ద్వారా పూర్తి అయ్యే కర్మలఖాతా శ్రేష్ట పరివర్తన యొక్క ఉత్సాహ ఉల్లాసాలను బలహీనం చేసేస్తున్నాయి. మరికొంతమంది పిల్లలు పరివర్తన అయ్యే ధైర్యంలో బలహీనులు. ఎక్కడ ధైర్యం ఉండదో అక్కడ ఉత్సాహ ఉల్లాసాలు ఉండవు. స్వ పరివర్తన లేకుండా విశ్వ పరివర్తనలో మనస్సు కోరుకున్న సఫలత లభించదు. ఎందుకంటే ఈ అలౌకిక ఈశ్వరీయ సేవలో ఒకే సమయంలో మూడు రకాలుగా సేవ చేస్తేనే సిద్ధి లభిస్తుంది. వెనువెంట ఉండవలసిన ఆ మూడు రకాల సేవలు ఏవి? 1. వృత్తి 2. వైబ్రేషన్ 3. వాణి. మూడు శక్తిశాలిగా ఉండాలి మరియు నిమిత్తంగా, నిర్మానంగా మరియు నిస్వార్ధంగా ఉండాలి. దీని ఆధారంగానే మనస్సుకి ప్రియమైన సఫలత వస్తుంది. లేకపోతే సేవ జరుగుతుంది, ఆ సేవలో వచ్చే సఫలత ఆధారంగా స్వయాన్ని లేదా ఇతరులను కొద్ది సమయం కొరకు సంతోషం చేసేసుకుంటున్నారు కానీ మనస్సు కోరుకున్న సఫలత లేదా బాప్‌దాదా చెప్పినటువంటి సఫలత రాదు. పిల్లల సంతోషంలో బాప్‌దాదా కూడా సంతోషం అవుతారు కానీ మనోభిరాముని మనస్సులో శక్తిననుసరించి వచ్చిన ఫలితం తప్పక నమోదు అవుతుంది. శభాష్! శభాష్ అని తప్పక అంటారు, ఎందుకంటే బాబాకి ప్రతి ఒక్క బిడ్డపై సదా వరదాని దృష్టి మరియు వృత్తి ఉంటాయి – ఈ బిడ్డ ఈరోజు కాకపోతే రేపు సిద్ధి స్వరూపంగా అవ్వవలసిందే అని అనుకుంటారు. కానీ బాబా వరదాతతో పాటు శిక్షకుడు కూడా అందువలన ఇక ముందు కొరకు ధ్యాసను కూడా ఇప్పిస్తారు. అయితే, ఈరోజు బాప్‌దాదా విశ్వ పరివర్తనా కార్యంలో విశ్వ పరివర్తకులు అయిన పిల్లల ఫలితాన్ని చూస్తున్నారు. వృద్ధి జరుగుతుంది, ప్రత్యక్షతా పరదా తెరుచుకోవటం కూడా ప్రారంభమైంది. దగ్గరకి వెళ్ళి చూడాలి అని నలువైపుల ఉన్న ఆత్మలలో కోరిక ఉత్పన్నం అవుతూ ఉంది. వినినటువంటి విషయాల ఆధారంగా చూడాలనే పరివర్తనలోకి మారుతున్నారు. ఇవన్నీ పరివర్తన అవుతున్నాయి. అయినా కానీ డ్రామానుసారంగా ఇప్పటి వరకు కూడా బాబా మరియు నిమిత్తమైన కొద్దిమంది శ్రేష్టాత్మల శక్తిశాలి ప్రభావం యొక్క పరిణామం కనిపిస్తూ ఉంది. కానీ ఎక్కువమంది ఈ విధి ద్వారా సిద్ధిని పొందితే చాలా త్వరగా బ్రాహ్మణులందరు సిద్ధి స్వరూపులుగా ప్రత్యక్షమవుతారు. బాప్‌దాదా చూస్తున్నారు – మనస్సుకి ప్రియమైనవారిగా, లోకానికి ప్రియమైనవారిగా, బాబాకి ప్రియమైన వారిగా అయ్యేటందుకు, సఫలతకు ఆధారం అయిన స్వ పరివర్తనలో ఇప్పుడు లోపం ఉంది. స్వ పరివర్తనలో లోపం ఎందుకు? దీనికి ముఖ్య ఆధారం – విశేషంగా ఒక శక్తి యొక్క లోపం. ఆ విశేష శక్తి – అనుభూతి శక్తి.

ఏ పరివర్తనకి అయినా సహజ ఆధారం – అనుభూతి శక్తి. ఎప్పటి వరకు అనుభూతి శక్తి రాదో అప్పటి వరకు అనుభూతి అవ్వదు. ఎప్పటి వరకు అనుభూతి అవ్వదో అప్పటి వరకు బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత యొక్క పునాది గట్టిగా ఉండదు. ఆది నుండి ఉన్న మీ బ్రాహ్మణ జీవితాన్ని ఎదురుగా తీసుకురండి.

మొదటి పరివర్తన – నేను ఆత్మను, బాబా నావాడు; ఈ పరివర్తన దేని ఆధారంగా వచ్చింది? అవును, నేను ఆత్మను, ఈయనే నా తండ్రి అని అనుభవం చేసుకుంటారు. అనుభూతియే అనుభవం చేయిస్తుంది, అప్పుడే పరివర్తన అవుతారు. అనుభూతి పొందనంతవరకు సాధారణరీతిగానే నడుస్తారు. కానీ ఏ ఘడియలో అయితే అనుభూతి శక్తి అనుభవంగా

Created by Universal Document Converter

తయారుచేస్తుందో అప్పుడు తీవ్రపురుషార్థి అయిపోతారు. ఇదేవిధంగా రచయిత విషయంలోనైనా, రచన విషయంలోనైనా అవును, ఇది అదే సమయం, అదే యోగం, నేను కూడా అలాంటి శ్రేష్టాత్మనే అని అనుభూతి చేసుకోనంతవరకు ఉత్సాహ ఉల్లాసాలతో నడవలేరు. కొందరు వాయుమండలం యొక్క ప్రభావం ద్వారా కొద్ది సమయం కొరకు పరివర్తన అవుతారు కానీ అది సదాకాలికంగా ఉండదు. అనుభూతి శక్తి సదాకాలికంగా మరియు సహజంగా పరివర్తన చేస్తుంది.

ఇదేవిధంగా స్వ పరివర్తనలో కూడా ఎప్పటి వరకు అనుభూతి శక్తి ఉండదో అప్పటి వరకు సదాకాలిక శ్రేష్ట పరివర్తన కాలేరు. ఈ విషయంలో విశేషంగా రెండు విషయాల యొక్క అనుభూతి అవసరం. 1. స్వయంలో ఉన్న బలహీనత యొక్క అనుభూతి 2. ఏ పరిస్థితి లేదా వ్యక్తి నిమిత్తమవుతారో వారి కోరిక మరియు వారి మనస్సులోని భావన లేదా వ్యక్తి యొక్క బలహీనత లేదా పరవశ స్థితి యొక్క అనుభూతి. అంటే పరిస్థితి లేదా పరీక్షకి కారణం తెలుసుకుని స్వయం పాస్ అయ్యేటందుకు స్వయం యొక్క శ్రేష్ట స్వరూపం అనుభూతిలోకి రావాలి అనగా నేను శ్రేష్టం, నా స్థితి శ్రేష్టం, పరిస్థితి అనేది పరీక్ష అని అనుకోవాలి. ఈ అనుభూతి సహజంగా పరివర్తన చేసేస్తుంది మరియు ఆ పరీక్ష దాటేస్తారు. ఇతరుల కోరిక లేదా ఇతరుల యొక్క స్వ ఉన్నతి యొక్క అనుభూతి మీ ఉన్నతికి ఆధారం. కనుక అనుభూతి శక్తి లేకుండా స్వ పరివర్తన కాలేరు. దీనిలో కూడా 1. సత్యమైన మనస్సు యొక్క అనుభూతి 2. చతురతతో కూడిన అనుభూతి. ఎందుకంటే చాలా జ్ఞానసాగరులుగా అయిపోయారు. అందువలన సమయాన్ని చూసి తమ పనిని చక్కబెట్టుకునేటందుకు, తమ పేరుని ప్రఖ్యాతి చేసుకునేటందుకు ఆ సమయంలో తమ లోపాన్ని అనుభూతి చేసుకున్నా కానీ స్వయంలో పరివర్తన తీసుకువచ్చేటంత శక్తి ఆ అనుభూతిలో ఉండదు. కనుక మనస్సు యొక్క అనుభూతి మనోభిరాముని ఆశీర్వాదాలను ప్రాప్తింప చేస్తుంది మరియు చతురతతో కూడిన అనుభూతి కొద్ది సమయానికి ఇతరులను సంతోషపరుస్తారు మరియు స్వయాన్ని కూడా సంతోషం చేసుకుంటారు.

మూడవ రకమైన అనుభూతి - ఇది సరైనది కాదు అని మనస్సు భావిస్తుంది, ఇది యదార్థం కాదు అని వివేకం చెప్తూ ఉంటుంది కానీ బాహ్య రూపంగా తమని తాము మహారథిగా రుజువు చేసుకునేటందుకు, పరివారంలో తమ పేరుని ఏ రకంగాను బలహీనం లేదా తక్కువ చేసుకోకుండా ఉండేటందుకు ఆ వివేకాన్ని హత్య చేసేస్తారు. ఇలా వివేకాన్ని హత్య చేయటం కూడా పాపం. ఎలాగైతే ఆత్మహత్య అనేది మహాపాపమో అదేవిధంగా ఇది కూడా పాపఖాతాలోకి జమ అవుతుంది. అందువలన బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు మరియు వారి మనస్సు యొక్క మాటలు కూడా వింటూంటారు. వారి మాటలు చాలా సుందరంగా ఉంటాయి. అటువంటి అనుభూతి ఉన్నవారు ముఖ్యంగా ఏమంటూ ఉంటారంటే ఎవరికేమి తెలుసు, అందరూ ఈవిధంగానే ఉన్నారు.... అని అంటారు. కానీ బాబాకి అయితే ప్రతి ఆకు గురించి తెలుసు కదా! మీరు నోటితో చెప్తేనే ఆయనకి తెలుస్తుంది అని అనుకోకండి. బాబాకి అన్నీ తెలుసు అయినా కానీ భోళానాథుని రూపంతో ఏమీ తెలియనట్లుగా భోళాతనంతో పిల్లలను నడిపిస్తున్నారు. తెలిసి ఉన్నా కానీ భోళాగా ఎందుకు అవుతున్నారు? ఎందుకంటే బాబా దయాహృదయుడు, మీకు పాపం మీద పాపం పెరగనివ్వకుండా దయ చూపిస్తారు. అర్థమైందా? ఇటువంటి పిల్లలు చాలా చతురమైనవారు. ఇటువంటి వారు బాబా ముందుకి లేదా నిమిత్తమైన వారి ముందుకి చాలా

Created by Universal Document Converter

చతురులుగా వస్తారు. అందువలన బాబా దయాహృదయునిగా, భోళానాథునిగా అయిపోతారు. ప్రతి బిడ్డ యొక్క ప్రతి కర్మ యొక్క, మనస్సులోని సంకల్పాల యొక్క ఖాతా ప్రతి సమయం బాప్‌దాదా దగ్గర స్పష్టంగా ఉంటుంది. అందరి మనస్సులను తెలుసుకోవలసిన అవసరం లేదు కానీ ప్రతి ఒక్కరి యొక్క మనస్సు యొక్క ప్రతీ స్పందన స్పష్టంగా ఉండనే ఉంటుంది. అందువలనే నేను ప్రతి ఒక్కరి మనస్సు గురించి తెలుసుకోను అని చెప్తాను ఎందుకంటే తెలుసుకోవలసిన అవసరమే లేదు, స్పష్టంగా ఉండనే ఉంటుంది. ప్రతి ఘడియ యొక్క హృదయ స్పందన లేదా మనస్సు యొక్క సంకల్పాల చార్ట్ బాప్‌దాదా ఎదురుగా ఉంటుంది. కావాలంటే చెప్పగలరు కూడా, బాబా చెప్పలేరు అని అనుకోకండి. తారీఖు, స్థానం, సమయం మరియు ఏమేమి చేశారో అన్నీ చెప్పగలరు. అన్నీ తెలిసినా కానీ అమాయకంగా ఉంటున్నారు. ఈరోజు చార్ట్ అంతా చూశాను.

స్వ పరివర్తన తీవ్రవేగంగా జరగకపోవడానికి కారణం - సత్యమైన మనస్సు యొక్క అనుభూతి లోపం. అనుభూతి శక్తి చాలా మధుర అనుభవాలు చేయిస్తుంది. ఒకొక్కసారి స్వయాన్ని బాబా యొక్క కంటిరత్నాలుగా అంటే నయనాలలో ఇమిడి ఉన్న శ్రేష్ఠ బిందువుగా అనుభవం చేస్కోండి. నయనాలలో బిందువే ఇమడగలదు, శరీరం అయితే ఇమడలేదు కదా! ఒకొక్కసారి స్వయాన్ని బాబా మస్తకంపై మెరిసే మస్తకమణిగా అనుభవం చేస్కోండి. మెరిసే సితారగా అనుభవం చేస్కోండి. ఒకొక్కసారి స్వయాన్ని బ్రహ్మాబాబాకి సహయోగిగా, కుడిభుజంగా, సాకార బ్రాహ్మణ రూపంలో బ్రహ్మ యొక్క భుజాలను అనుభవం చేస్కోండి, ఒకొక్కసారి అవ్యక్త ఫరిస్తా స్వరూపాన్ని అనుభవం చేస్కోండి. ఇలా అనుభూతి శక్తితో చాలా అమూల్య అలౌకిక అనుభవం చేస్కోండి. కేవలం జ్ఞానంగా వర్ణించటం కాదు, అనుభవం చేస్కోండి. ఈ అనుభూతి శక్తిని పెంచుకోండి. అప్పుడు మరోవైపు యొక్క బలహీనత స్వతహాగానే స్పష్టమవుతుంది. శక్తిశాలి దర్పణం మధ్యలో చిన్న మచ్చ కూడా స్పష్టంగా కనిపిస్తుంది మరియు పరివర్తన చేసుకుంటారు. కనుక స్వ పరివర్తనకి ఆధారం అనుభూతి శక్తి అని అర్ధమైందా! శక్తిని కార్యంలో ఉపయోగించండి, ఇది ఒక శక్తి, అది ఒక శక్తి అని కేవలం లెక్కించి సంతోషపడకండి. వాటిని స్వయం కొరకు, సర్వుల కొరకు, సేవ కొరకు సదా ప్రతి కార్యంలో ఉపయోగించండి. అర్ధమైందా? బాబా ఇదే పని చేస్తూ ఉంటారా! అని కొంతమంది పిల్లలు అంటున్నారు. కానీ బాబా ఏమి చేస్తారు, మిమ్మల్ని వెంట తీసుకువెళ్ళాలి కదా! వెంట తీసుకువెళ్ళాలంటే వెళ్ళేవారు కూడా ఆవిధంగానే ఉండాలి కదా! అందువలన సహయెగులందరు సమానం అయిపోవాలని చూస్తూ ఉంటారు మరియు సమాచారం చెప్తూ ఉంటారు. వెనుక వచ్చేవారి విషయం అయితే లేనేలేదు. వారు చాలా గుంపుగా ఉంటారు. కానీ సహయోగులు మాత్రం సమానమైనవారు ఉండాలి కదా! మీరు వెంట వచ్చేవారా లేక గుంపులో వచ్చేవారా? గుంపు అయితే చాలా పెద్దది ఉంటుంది, అందువలనే శివుని పెళ్ళి ఊరేగింపు ప్రసిద్ధి. ఇలా ఊరేగింపుగా గుంపులో వచ్చేవారు రకరకాలుగా ఉంటారు కానీ వెంట వచ్చేవారు సమానమైనవారు కావాలి కదా! మంచిది.

బాబా ఇల్లు అంటే మీ ఇల్లు. విశ్రాంతిగా అందరూ వచ్చారు. మనస్సు యొక్క విశ్రాంతి స్థూల విశ్రాంతిని కూడా ఇస్తుంది. మనస్సు విశ్రాంతిగా లేకపోతే విశ్రాంతి సాధనాలు ఉన్నా కానీ అవిశ్రాంతిగా ఉంటారు. మనస్సు యొక్క విశ్రాంతి అనగా మనస్సులో సదా రామునితో పాటు

Created by Universal Document Converter

ఉండటం, అందువలనే ఏ పరిస్థితిలోనైనా విశ్రాంతిని అనుభవం చేసుకుంటున్నారు. విశ్రాంతిగా ఉన్నారు కదా లేక అప్పుడప్పుడు అవిశ్రాంతిగా కూడా ఉంటున్నారా? అయినా కానీ మధురమైన డ్రామాగా భావించండి. మేళా అయితే జరుపుకుంటున్నారు, బాబాని కలుసుకోవటం, పరివారాన్ని కలుసుకోవటం ఇలా మేళా జరుపుకునే నిర్ణయం మధురమైనది. మంచిది.

సర్వ శక్తిశాలి శ్రేష్టాత్మలకు, సమయానికి ప్రతి శక్తిని కార్యంలోకి తీసుకవచ్చే తీవ్ర పురుషార్ధి పిల్లకు, సదా స్వ పరివర్తన ద్వారా సేవలో మనస్సుకి ప్రియమైన సఫలత పొందే మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు, సదా మనోభిరాముడైన బాబా ముందు సత్యమైన మనస్సుతో స్వయాన్ని స్పష్టం చేసుకున సఫలతా స్వరూప శ్రేష్టాత్మలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిరంతర సేవాధారిగా అవ్వడానికి సాధనం - నాలుగు రకాలైన సేవలు. 6-11-87

**ఆశీర్వాదాలతో జోలెను నింపేటువంటి, విధాత, వరదాత బాప్‌దాదా తన సేవాధారి పిల్లల సేవా చార్ట్‌ను చూస్తూ మాట్లాడుతున్నారు!**

ఈరోజు విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారి బాబా తన యొక్క విశ్వసేవాధారి, సహయోగి పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు నిరంతర సహజయోగితో పాటు వెనువెంట నిరంతర సేవాధారిగా ఎంత వరకు అయ్యారు? అని. ఎందుకంటే స్మృతి మరియు సేవ - రెండింటి (బేలన్స్) సమానత సదా బ్రాహ్మణ జీవితంలో బాప్‌దాదా మరియు సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఆశీర్వాదాలకు పాత్రులుగా చేస్తుంది. ఈ సంగమయుగంలోనే బ్రాహ్మణ జీవితంలో పరమాత్మని ఆశీర్వాదాలు మరియు బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. అందువలనే ఈ చిన్న జీవితంలో సర్వప్రాప్తులు మరియు సదాకాలిక మైన ప్రాప్తులు సహజంగా ప్రాప్తిస్తాయి. ఈ సంగమయుగాన్ని విశేషంగా ఆశీర్వాదాల యుగం అని అంటారు. అందువలనే ఈ యుగాన్నే మహాన్ (గొప్ప) యుగం అని అంటారు. స్వయం బాబా ప్రతి శ్రేష్టకర్మ, ప్రతి శ్రేష్ట సంకల్పం ఆధారంగా ప్రతి బ్రాహ్మణ పిల్లలకు ప్రతి సమయం మనస్సు నుండి ఆశీర్వాదాలు ఇస్తూ ఉంటారు. ఈ బ్రాహ్మణ జీవితం పరమాత్మ ఆశీర్వాదాల పాలన ద్వారా వృద్ధి పొందే జీవితం. భోళానాధుడైన తండ్రి ఆశీర్వాదాలతో జోలెను నింపి విశాలహృదయంతో పిల్లలకి ఇస్తున్నారు. కానీ ఆ ఆశీర్వాదాలు తీసుకోవడానికి ఆధారం - స్మృతి మరియు సేవ యొక్క సమానత. నిరంతరయోగిగా అవ్వటంతో పాటు వెనువెంట నిరంతర సేవాధారి అవ్వాలి. సేవ యొక్క గొప్పతనం సదా బుద్ధిలో ఉంటుందా?

కొంతమంది పిల్లలు సేవకి అవకాశం లభించినప్పుడు లేదా సాధనాలు మరియు సమయం లభించినప్పుడు సేవ చేస్తాము అంటున్నారు కానీ ఎలా అయితే స్మృతి అనేది నిరంతరం మరియు సహజంగా అనుభవం అవుతుందో అలాగే సేవ కూడా నిరంతరం మరియు సహజంగా

Created by Universal Document Converter

ఉండటం, అందువలనే ఏ పరిస్థితిలోనైనా విశ్రాంతిని అనుభవం చేసుకుంటున్నారు. విశ్రాంతిగా ఉన్నారు కదా లేక అప్పుడప్పుడు అవిశ్రాంతిగా కూడా ఉంటున్నారా? అయినా కానీ మధురమైన డ్రామాగా భావించండి. మేళా అయితే జరుపుకుంటున్నారు, బాబాని కలుసుకోవటం, పరివారాన్ని కలుసుకోవటం ఇలా మేళా జరుపుకునే నిర్ణయం మధురమైనది. మంచిది.

సర్వ శక్తిశాలి శ్రేష్టాత్మలకు, సమయానికి ప్రతి శక్తిని కార్యంలోకి తీసుకవచ్చే తీవ్ర పురుషార్ధి పిల్లకు, సదా స్వ పరివర్తన ద్వారా సేవలో మనస్సుకి ప్రియమైన సఫలత పొందే మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు, సదా మనోభిరాముడైన బాబా ముందు సత్యమైన మనస్సుతో స్వయాన్ని స్పష్టం చేసుకున సఫలతా స్వరూప శ్రేష్టాత్మలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిరంతర సేవాధారిగా అవ్వడానికి సాధనం - నాలుగు రకాలైన సేవలు. 6-11-87

**ఆశీర్వాదాలతో జోలెను నింపేటువంటి, విధాత, వరదాత బాప్‌దాదా తన సేవాధారి పిల్లల సేవా చార్ట్‌ను చూస్తూ మాట్లాడుతున్నారు!**

ఈరోజు విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారి బాబా తన యొక్క విశ్వసేవాధారి, సహయోగి పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు నిరంతర సహజయోగితో పాటు వెనువెంట నిరంతర సేవాధారిగా ఎంత వరకు అయ్యారు? అని. ఎందుకంటే స్మృతి మరియు సేవ – రెండింటి (బేలన్స్) సమానత సదా బ్రాహ్మణ జీవితంలో బాప్‌దాదా మరియు సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఆశీర్వాదాలకు పాత్రులుగా చేస్తుంది. ఈ సంగమయుగంలోనే బ్రాహ్మణ జీవితంలో పరమాత్ముని ఆశీర్వాదాలు మరియు బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. అందువలనే ఈ చిన్న జీవితంలో సర్వప్రాప్తులు మరియు సదాకాలిక మైన ప్రాప్తులు సహజంగా ప్రాప్తిస్తాయి. ఈ సంగమయుగాన్ని విశేషంగా ఆశీర్వాదాల యుగం అని అంటారు. అందువలనే ఈ యుగాన్నే మహాన్ (గొప్ప) యుగం అని అంటారు. స్వయం బాబా ప్రతి శ్రేష్టకర్మ, ప్రతి శ్రేష్ట సంకల్పం ఆధారంగా ప్రతి బ్రాహ్మణ పిల్లలకు ప్రతి సమయం మనస్సు నుండి ఆశీర్వాదాలు ఇస్తూ ఉంటారు. ఈ బ్రాహ్మణ జీవితం పరమాత్మ ఆశీర్వాదాల పాలన ద్వారా వృద్ధి పొందే జీవితం. భోళానాధుడైన తండ్రి ఆశీర్వాదాలతో జోలెను నింపి విశాలహృదయంతో పిల్లలకి ఇస్తున్నారు. కానీ ఆ ఆశీర్వాదాలు తీసుకోవడానికి ఆధారం – స్మృతి మరియు సేవ యొక్క సమానత. నిరంతరయోగిగా అవ్వటంతో పాటు వెనువెంట నిరంతర సేవాధారి అవ్వాలి. సేవ యొక్క గొప్పతనం సదా బుద్ధిలో ఉంటుందా?

కొంతమంది పిల్లలు సేవకి అవకాశం లభించినప్పుడు లేదా సాధనాలు మరియు సమయం లభించినప్పుడు సేవ చేస్తాము అంటున్నారు కానీ ఎలా అయితే స్మృతి అనేది నిరంతరం మరియు సహజంగా అనుభవం అవుతుందో అలాగే సేవ కూడా నిరంతరం మరియు సహజంగా

Created by Universal Document Converter

అనిపించాలి. ఈరోజు బాప్‌దాదా సేవాధారి పిల్లల సేవాచార్ట్‌ను చూస్తున్నారు. ఎప్పటి వరకు నిరంతరసేవాధారిగా అవ్వరో అప్పటివరకు సదా ఆశీర్వాదాల అనుభవీగా అవ్వలేరు. సమయప్రమాణంగా, సేవ యొక్క అవకాశం ప్రమాణంగా, ప్రోగ్రామ్ ప్రమాణంగా సేవ చేస్తున్నారు కనుక ఆసమయంలో ఆ సేవకు ఫలస్వరూపంగా బాబా నుండి మరియు పరివారం నుండి ఆశీర్వాదాలు లేదా సఫలత పొందుతున్నారు కానీ సదాకాలికంగా పొందటంలేదు. అందువలన అప్పుడప్పుడు ఆశీర్వాదాల కారణంగా సహజంగా స్వయంలో మరియు సేవలో ఉన్నతిని అనుభవం చేసుకుంటున్నారు మరియు అప్పుడప్పుడు శ్రమ చేసిన తర్వాత సఫలతను అనుభవం చేసుకుంటున్నారు ఎందుకంటే నిరంతరం స్మృతి మరియు సేవ యొక్క (బేలన్స్) సమానత లేదు. నిరంతర సేవాధారి ఏవిధంగా అవుతారు అనే సేవ యొక్క గొప్పతనాన్ని ఈరోజు చెప్తున్నాను. మొత్తం రోజంతటిలో రకరకాలుగా సేవ చేస్తున్నారు. దీనిలో 1. స్వసేవ అంటే స్వయంపై సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే ధ్యాస పెట్టుకోవటం. చదువులో ఏవైతే ముఖ్య సబ్జక్టులు ఉన్నాయో వాటన్నింటిలో పాస్‌విత్‌ఆనర్ అవ్వాలి. జ్ఞానస్వరూపం, స్మృతిస్వరూపం, ధారణాస్వరూపం ఇలా అన్నింటిలో సంపన్నంగా అవ్వాలి. ఈ స్వసేవ సదా బుద్ధిలో ఉండాలి. స్వసేవ అంటే మీ సంపన్నస్వరూపం స్వతహాగానే సేవ చేస్తూ ఉంటుంది. కానీ దీనికి విధి - అటెంక్షన్ (ధ్యాస) మరియు చెకింగ్ (పరిశీలన). స్వయాన్ని పరిశీలన చేసుకోవాలి కానీ ఇతరులని పరిశీలించటం కాదు. 2. విశ్వసేవ - భిన్న భిన్న సాధనాల ద్వారా, భిన్న భిన్న విధుల ద్వారా, మరియు సంబంధ, సంపర్కాల ద్వారా చేస్తున్నారు. దీని గురించి అందరికీ బాగా తెలుసు. 3. యజ్ఞసేవ - తనువు మరియు ధనం ద్వారా చేస్తున్నారు. 4. మనసాసేవ - మీ శుభభావన, శ్రేష్ఠకామన, శ్రేష్ఠవృత్తి, శ్రేష్ఠ తరంగాల ద్వారా ఏ స్థానంలో ఉంటున్నా అనేకాత్మలకు సేవ చేస్తున్నారు. దీనికి విధి - లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ అవ్వాలి. లైట్‌హౌస్ ఒకే స్థానంలో ఉంటూ దూరదూరాలకు సేవ చేస్తుంది. అదేవిధంగా మీరందరు ఒకే స్థానంలో ఉంటూ అనేకుల సేవకు నిమిత్తం అవుతున్నారు. ఇంతగా శక్తుల ఖజానా జమ అయ్యి ఉంటే సహజంగా సేవ చేయగలరు. దీనిలో స్థూలసాధనాలు లేదా అవకాశం లేదా సమయం యొక్క సమస్య ఉండదు. కేవలం లైట్ - మైట్ (జ్ఞానం, శక్తి) ద్వారా సంపన్నంగా అవ్వాలి. సదా మనస్సు, బుద్ధి వ్యర్థం ఆలోచించటం నుండి ముక్తి అయ్యి ఉండాలి. మన్మనాభవ యొక్క మంత్రం సహజ స్వరూపంలో ఉండాలి. ఇలా ఈ నాలుగు రకాలైన సేవ నిరంతసేవాధారిగా తయారుచేయదా? ఈ నాలుగు రకాలైన సేవలలో ప్రతి సమయం ఏదోక సేవ చేస్తూ ఉంటే సహజంగా నిరంతరసేవాధారిగా అయిపోతారు మరియు నిరంతరం సేవలలో ఉపస్థితులై ఉన్న కారణంగా మరియు సదా బిజీగా ఉన్న కారణంగా సహజంగా మాయాజీత్‌గా అయిపోతారు. నాలుగు రకాలైన సేవలలో ఏ సమయంలో ఏ సేవ చేయాలో ఆ సేవ చేయండి కానీ సేవతో ఒక సెకను కూడా వంచితంగా ఉండకండి. 24 గం॥లు సేవాధారిగా అవ్వాలి. 8 గంటలు యోగిగా మరియు 8 గంటలు సేవాధారిగా అవ్వటం కాదు, నిరంతర సేవాధారిగా అవ్వాలి. సహజమే కదా? ఏ సేవ లేకపోయినా స్వసేవ కూడా మంచిదే. ఏ సమయంలో ఏ అవకాశం లభిస్తే ఆ సేవ చేయండి.

కొంతమంది పిల్లలు శరీరం కారణంగా లేదా సమయం లభించని కారణంగా మేము సేవ చేయటంలేదు అని అంటున్నారు. కానీ ఒకవేళ నాలుగు రకాలైన సేవలలో ఏ సేవలో

Created by Universal Document Converter

అయినా విధిపూర్వకంగా బిజీగా ఉంటే సేవయొక్క సబ్జెక్టులో మార్కులు జమ అవుతూ ఉంటాయి మరియు ఈ లభించిన నెంబర్ అంతిమ ఫలితంలో కూడా జమ అయిపోతుంది. ఎలా అయితే వాణీ ద్వారా సేవ చేసేవారికి మార్కులు జమ అవుతాయో అదేవిధంగా యజ్ఞసేవ, స్వసేవ, మనసాసేవ వీటికి కూడా అంతగానే గొప్పతనం ఉంది. వీటికి కూడా అన్ని మార్కులు జమ అవుతాయి ప్రతి సేవకి నెంబర్ ఉంటుంది కానీ ఎవరైతే నాలుగు రకాలైన సేవలు చేస్తారో వారికి మొదటి నెంబర్ లభిస్తుంది మరియు ఎవరైతే ఒక సేవ లేదా రెండు సేవలు చేస్తారో వారికి నెంబర్ కూడా దాని ప్రకారమే లభిస్తుంది. ఒకవేళ నాలుగు రకాలుగా సేవ చేయలేకపోయినా రెండు రకాలుగా సేవ చేసినా కూడా నిరంతరసేవాధారియే. నిరంతరం సేవ చేయటం వలన నెంబర్ పెరుగుతుంది. అందువలనే బ్రాహ్మణజీవితం అంటే నిరంతరసేవాధారి మరియు నిరంతర సహజయోగి అవ్వాలి.

స్మృతి యొక్క ధ్యాస పెట్టుకుంటున్నారు కదా, సదా స్మృతి యొక్క సంబంధం జోడించబడే ఉండాలి అని అదేవిధంగా సేవలో కూడా సదా సంబంధం జోడింపబడి ఉండాలి. ఎలా అయితే స్మృతిలో రకరకాలైన స్థితుల యొక్క అనుభవం చేసుకుంటున్నారు అంటే అప్పుడప్పుడు బీజరూపస్థితి, ఫరిస్తాస్థితి, మననస్థితి, అప్పుడప్పుడు ఆత్మిక సంభాషణ చేయటం ఇలా స్థితులనేవి రకరకాలుగా ఉంటున్నప్పటికీ కూడా వాటిని స్మృతి యొక్క సబ్జెక్టులో, నిరంతర స్మృతిలో లెక్కిస్తున్నారు. అదేవిధంగా సేవలో కూడా రకారకాలైన రూపాలు ఉన్నాయి కానీ సేవ లేకుండా జీవితం ఉండకూడదు. శ్వాస శ్వాసలో స్మృతి మరియు శ్వాస శ్వాసలో సేవ ఉండాలి దీనినే సమానత అంటారు. అప్పుడే ప్రతి సమయం ఆశీర్వాదాల ప్రాప్తిని సదా అనుభవం చేసుకుంటూ ఉంటారు మరియు మనస్సు నుండి స్వతహాగానే ఈ మాట వస్తుంది –మేము ఆశీర్వాదాలతోనే పాలింపబడుతున్నాము మరియు ఎగిరేకళ యొక్క అనుభవంతో ఎగురుతున్నాము అని. శ్రమ నుండి, యుద్ధం నుండి విడిపించబడతారు. “ ఏమిటి ” “ ఎందుకు ” “ ఏవిధంగా ” – ఈ ప్రశ్నల నుండి ముక్తి అయ్యి సదా ప్రసన్నంగా ఉంటారు. సఫలతను సదా జన్మసిద్ధ అధికార రూపంలో అనుభవం చేసుకుంటారు. ఏమౌతుందో తెలియదు, సఫలత లభిస్తుందో, లభించదో తెలియదు, మేము ఇక ముందు నడవగలమో, నడవలేమో తెలియదు ఇలా తెలియదు అనే సంకల్పాన్ని పరివర్తన చేసుకుని మాస్టర్ త్రికాలదర్శి స్థితిని అనుభవం చేసుకుంటారు. విజయం లభించే ఉంది అనే నిశ్చయం మరియు నషా సదా అనుభవం అవుతుంది. ఇవే ఆశీర్వాదాలు పొందిన దానికి గుర్తులు. అర్థమైందా?

బ్రాహ్మణ జీవితంలో, మహాన్ యుగంలో బాప్‌దాదా యొక్క అధికారి పిల్లలుగా అయినప్పటికీ శ్రమ చేయాల్సి వస్తుంది, సదా యుద్ధస్థితిలో జీవితం గడపటం ఇలా పిల్లల శ్రమ యొక్క జీవితం బాప్‌దాదా చూడలేకపోతున్నారు అందువలనే నిరంతర యోగి మరియు నిరంతరసేవాధారిగా అవ్వండి. అర్థమైందా? మంచిది.

**నిరంతరయోగీ ఆత్మలకు, నిరంతర సేవాధారి శ్రేష్ఠాత్మలకు, సదా త్రికాలదర్శి అయ్యి సఫలత యొక్క అధికారాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా ప్రసన్నచిత్తులుగా ఉండే వారికి, సంతుష్టంగా ఉండే శ్రేష్ఠాత్మలకు, ప్రతి సెకను ఆశీర్వాదాలను అనుభవం చేసుకునే పిల్లలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# శుభచింతక మణిగా అయ్యి విశ్వాన్ని చింతల నుండి ముక్తిచేయండి....10-11-87

ఆత్మికవ్యక్తిత్వంతో సంపన్నంగా ఉండే తన యొక్క శుభచింతకులైన మణులకు సేవా ప్రోగ్రామ్ యొక్క సఫలతకి పునాదిని చెప్తూ సాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు.

ఈరోజు సాగరుడైన తండ్రి నలువైపుల ఉన్న తన యొక్క విశేషమైన శుభచింతకులైన మణులను చూస్తున్నారు. సాగరుడైన బాబా యొక్క మణులు విశ్వంలో తమ యొక్క శుభచింతక కిరణాలతో ప్రకాశిస్తున్నాయి. ఎందుకంటే ఈ రోజుల్లో విశ్వంలో సర్వాత్మలు కృత్రిమమైన మెరుపు కలిగిన చింతామణులు. ఇలా అల్పకాలికంగా మెరిసే చింతామణులను శుభచింతక మణులైన మీరు మీ శుభచింతన యొక్క శక్తి ద్వారా పరివర్తన చేసున్నారు. ఎలా అయితే సూర్యుని కిరణాలు దూరదూరంలో ఉన్న అంధకారాన్ని కూడా తొలగిస్తాయో అదేవిధంగా శుభచింతక మణులైన మీ యొక్క శుభసంకల్ప రూపీ మెరుపు లేదా కిరణాలు విశ్వం నలువైపుల వ్యాపిస్తున్నాయి ఈ రోజుల్లో కొంతమంది ఆత్మలు అర్ధం చేసుకుంటున్నారు. ఏదో ఆత్మికలైట్ గుప్తరూపంలో పని చేస్తుంది అని, కానీ ఆ లైట్ ఎక్కడినుండి ఆ పని చేస్తుంది అనేది తెలుసుకోలేకపోతున్నారు. ఏదో ఉంది అనేంత వరకు ప్రేరణ రావటం ప్రారంభం అయ్యింది. చివరికి తిరుగుతూ, తిరుగుతూ అసలైన స్ధానానికి చేరిపోతారు. ఈ ప్రేరణ అనేది కూడా శుభచింతకమణులైన మీ శ్రేష్టసంకల్పం యొక్క మెరుపే. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకం ద్వారా మణి యొక్క మెరుపుని చూస్తున్నారు. ఎందుకంటే నెంబర్‌వారీగా మెరుస్తున్నారు. అందరూ శుభచింతక మణులే కానీ మెరుపు అనేది నెంబర్‌వారీగా ఉంది.

శుభచింతకులుగా అవ్వటం, ఇదే సహజరూపం యొక్క మనసాసేవ. ప్రతి బ్రాహ్మణాత్మకు లేదా అజ్ఞాని ఆత్మ గురించి అయినా కానీ నడుస్తూ తిరుగుతూ కూడా ఈ సేవ చేయవచ్చు. శుభచింతకులుగా అయ్యే మీ అందరి తరంగాలు వాయుమండలాన్ని మరియు చింతామణులైన వారి వృత్తిని చాలా సహజంగా పరివర్తన చేస్తాయి. ఈరోజుల్లో మనుష్యాత్మల జీవితంలో నలువైపుల అంటే వ్యక్తుల ద్వారా వైభవాల ద్వారా, వ్యక్తులలో కూడా స్వార్ధభావం కారణంగా, వైభవాల ద్వారా అల్పకాలిక ప్రాప్తి లభిస్తున్న కారణంగా, కొద్ది సమయం శ్రేష్ట ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది కానీ మరలా ఆ అల్పకాలిక సంతోషం కొద్ది సమయంలో చింతగా మారిపోతుంది. అంటే వ్యక్తి, వైభవాలు అనేవి చింతలను తొలగించేవికావు, కానీ చింతలను ఉత్పన్నం చేయడానికి నిమిత్తం అవుతాయి. ఇలా ఏదో చింతలో అలజడి అయ్యే ఆత్మలకు శుభచింతకులైన ఆత్మలు చాలా కొద్దిగానే కనిపిస్తారు. శుభచింతకులైన ఆత్మల దగ్గర కొద్ది సమయం ఉన్నా కానీ అనేక చింతలను తొలగించడానికి ఆధారం అవుతుంది. కనుక ఈరోజుల్లో విశ్వానికి శుభచింతకులైన ఆత్మలు అవసరం. అందువలనే శుభచింతక మణులు లేదా ఆత్మలైన మీరు విశ్వానికి అతి ప్రియమైనవారు. కనుక ఎప్పుడైతే మీ సంపర్కంలోకి వస్తారో అప్పుడు ఇటువంటి శుభచింతకులు ప్రపంచంలో ఎవరూ కనిపించటం లేదు అని అనుభవం చేసుకుంటారు.

సదా శుభచింతకులుగా ఉండటానికి విశేష ఆధారం - శుభచింతన, ఎవరికైతే సదా శుభచింతన ఉంటుందో వారు తప్పకుండా శుభచింతకులుగా ఉంటారు. ఒకవేళ అప్పుడప్పుడు

Created by Universal Document Converter

వ్యర్థచింతన లేదా పరచింతన ఉంటే సదా శుభచింతకులుగా కూడా ఉండలేరు. శుభచింతకులైన వారు ఇతరుల వ్యర్థచింతన, పరచింతన కూడా సమాప్తి చేసేవారిగా ఉంటారు. ప్రతి ఒక్క శ్రేష్టసేవాధారి అంటే శుభచింతక మణులకు శుభచింతన యొక్క శక్తిశాలి ఖజానా సదా నిండుగా ఉంటుంది. నిండుగా ఉన్న కారణంగానే ఇతరులపట్ల శుభచింతకులుగా అవుతారు. శుభచింతకులు అంటే సర్వ జ్ఞానరత్నాలతో నిండుగా ఉండే వారు. ఇలా జ్ఞాన సంపన్నదాత అయ్యి ఇతరుల పట్ల సదా శుభచింతకులుగా అవుతారు. కనుక పరిశీలన చేసుకోండి - మొత్తం రోజంతటిలో ఎక్కువ సమయం శుభచింతన ఉంటుందా లేదా పరచింతన ఉంటుందా? శుభచింతనతో ఉండే ఆత్మలు సదా తమ యొక్క సంపన్నత యొక్క నషాలో ఉంటారు. అందువలన శుభచింతక స్వరూపం ద్వారా ఇతరులకి ఇస్తూ ఉంటారు మరియు నిండుతూ ఉంటుంది. పరచింతన మరియు వ్యర్థచింతనతో ఉండే ఆత్మలు సదా ఖాళీగా ఉన్న కారణంగా తమని తాము బలహీనంగా అనుభవం చేసుకుంటారు. అందువలన సదా శుభచింతకులుగా అయ్యి ఇతరులకి ఇచ్చే పాత్రులుగా కాలేకపోతున్నారు. వర్తమాన సమయంలో సర్వుల చింతలను తొలగించటానికి నిమిత్తంగా అయ్యే శుభచింతకులైన మణులు మీ అవసరం ఉంది. చింతకు బదులు శుభచింతన యొక్క అనుభవీగా తయారుచేయాలి. ఎక్కడ శుభచింతన ఉంటుందో అక్కడ చింత స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. కనుక సదా శుభచింతకులుగా అయ్యి గుప్తసేవ చేస్తున్నారు కదా?

రాజ్యాధికారి అంటారా? మీరందరూ ప్రతిజ్ఞ చేస్తున్నారు - మేము ఒకే రాజ్యం, ఒకే ధర్మం, ఒకే మతాన్ని స్థాపన చేసేవారము అని. ఈ ప్రతిజ్ఞ బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమారులు అందరూ చేస్తున్నారు కదా! అది ఎప్పుడు స్థాపన అవుతుంది? భవిష్యత్తులో స్థాపన అవుతుందా? స్థాపనకి నిమిత్తులు ఎవరు? బ్రహ్మయా లేదా విష్ణువా? బ్రహ్మ ద్వారా స్థాపన అవుతుంది కదా! ఎక్కడ బ్రహ్మ ఉంటారో అక్కడ బ్రహ్మణులు కూడా వెంటే ఉంటారు. బ్రహ్మ ద్వారా అంటే బ్రాహ్మణుల ద్వారా స్థాపన. అది ఎప్పుడు అవుతుంది? సంగమయుగంలోనా లేదా సత్యయుగంలోనా? సత్యయుగంలో అయితే పాలన ఉంటుంది కదా! బ్రహ్మ మరియు బ్రాహ్మణుల ద్వారా స్థాపన అనేది ఇప్పుడే జరుగుతుంది.కనుక మొదట స్వరాజ్యంలో చూసుకోండి - ఒకే రాజ్యం, ఒకే ధర్మం (ధారణ) ఒకే మతం ఉందా? అని. ఒకవేళ ఒక కర్మేంద్రియం అయినా మాయ యొక్క మతంపై నడిస్తే ఒకే రాజ్యం, ఒకే మతం అనరు. కనుక మొదట పరిశీలించుకోండి - ఒకే రాజ్యం, ఒకే ధర్మం అనేది స్వరాజ్యంలో స్థాపన చేసుకున్నామా లేదా అప్పుడప్పుడు సింహాసనంపై మాయ కూర్చోవటం, అప్పుడప్పుడు మీరు కూర్చోవటం ఇలా జరుగుతుందా? ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకు వచ్చానా లేక లేదా - అని పరిశీలించుకోండి. అనాది సంస్కారాలకు బదులు మధ్య సంస్కారాలు ప్రత్యక్షం అయితే ఇది అధికారం కాదు కదా!

రాజఋషి అంటే అన్నింటికీ రాజ్యాధికారి. రాజ్యాధికారిగా సదా మరియు సహజంగా ఎప్పుడు అవుతారంటే ఎప్పుడైతే ఋషి అంటే బేహద్ వైరాగ్యవృత్తి యొక్క అభ్యాసిగా ఉంటారో అప్పుడే అవుతారు. వైరాగ్యం అంటే తగుల్పాటు ఉండకూడదు. సదా బాబాకి ప్రియంగా ఉండాలి. ఈ ప్రియమైన స్థితియే అతీతంగా చేస్తుంది.బాబాకి ప్రియంగా అయ్యి, అతీతంగా అయ్యి కార్యంలోకి రావాలి వీరినే బేహద్ వైరాగి అంటారు. బాబాకి ప్రియంగా కాకపోతే అతీతంగా కూడా కాలేరు తగుల్పాటులోకి వచ్చేస్తారు. బాబాపై ప్రేమ ఉంటే ఇక ఏ వ్యక్తి, వైభవంపై ప్రేమ ఉండదు. వారు సదా ఆకర్షణలకి అతీతంగా ఉంటారు.దీనినే నిర్లిప్తస్థితి అంటారు. ఏ హద్దు యొక్క ఆకర్షణలోకి రారు. రచన లేదా సాధనాలతో నిర్లిప్తంగా అయ్యి కార్యంలోకి తీసుకువస్తారు. ఇలా బేహద్ బేహద్వైరాగి, సత్యమైన రాజఋషిగా అయ్యారా? ఒకటి లేదా రెండు బలహీనతలు ఉన్నాయి లేదా కేవలం ఒక సూక్ష్మశక్తి లేదా కర్మేంద్రియం తక్కువగా అదుపులో ఉంది, మిగిలినవన్నీ బావున్నాయి అనుకోకండి. కానీ ఒక బలహీనత ఉన్నా అది మాయకి ద్వారం. చిన్న ద్వారమైనా, పెద్ద ద్వారమైనా ద్వారం ద్వారమే కదా! ఒక వేళ ఆ ద్వారం తెరిచి ఉంటే మాయజీత్‌గా జగత్‌జీత్‌గా ఎలా అవుతారు?

ఒకవైపు ఒకే రాజ్యం, ఒకే ధర్మం యొక్క బంగారు ప్రపంచాన్ని ఆహ్వానిస్తున్నారు మరియు వెనువెంట మరలా బలహీనత అంటే మాయని కూడా ఆహ్వానిస్తున్నారు ఇలా మాయను కూడా ఆహ్వానిస్తే ఫలితం ఏమి ఉంటుంది? చింతలో ఉండిపోతారు. అందువలన ఇది చిన్న విషయంగా భావించకండి. ఇంకా సమయం ఉంది, చేస్తాము, ఇతరులలో కూడా చాలా లోపాలు ఉన్నాయి నాలో కేవలం ఒకటే ఉంది అని. ఇలా ఇతరులని చూస్తూ, స్వయం ఉండిపోకండి. బ్రహ్మాబాబాని చూడండి అని చెప్పారు. సర్వులకి సహయోగిగా మరియు స్నేహిగా తప్పకుండా అవ్వండి.గుణగ్రాహకులుగా అవ్వండి కానీ తండ్రిని అనుసరించండి. బ్రహ్మాబాబా యొక్క అంతిమస్థితి రాజఋషి స్థితి. పిల్లలపై ప్రేమ ఉన్నా, పిల్లలను చూస్తూ కూడా అతీతంగానే

Created by Universal Document Converter

ఉండేవారు కదా! బ్రహ్మాబాబాలో బేహద్ వైరాగ్యస్థితి అనేది ప్రత్యక్షంగా చూసారు. కర్మభోగం ఉన్నప్పటికీ కూడా కర్మేంద్రియాలపై అధికారి అయ్యి అంటే రాజఋషి అయ్యి సంపూర్ణస్థితి యొక్క అనుభవం చేయించారు. అందువలనే తండ్రిని అనుసరించండి అని చెప్తున్నారు. మీ రాజ్య అధికారులను, రాజ్య వ్యవహారకర్తలను సదా చూసుకుంటూ ఉండాలి. ఏ రాజ్య కార్యవ్యవహారి ఎక్కడా మోసం చేయకూడదు. మంచిది.

**నలువైపుల ఉన్న సదా రాజఋషి ఆత్మలకు, సదా స్వయం పై రాజ్యం చేసేవారికి, సదా విజయీ అయ్యి నిర్విఘ్న రాజ్యవ్యవహారాన్ని నడిపించే అధికారి ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తిలో ఉండే ఋషి కుమారీ, కుమారీలకు, సదా బాబాకి ప్రియంగా అయ్యి అతీతంగా అయ్యి కర్మ చేసే పిల్లలకు సదా బ్రహ్మాబాబాని అనుసరించే నమ్మకదారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సిద్ధికి ఆధారం - శ్రేష్ఠవృత్తి...... 6-12-87

**స్వపరివర్తనలో " మొదటి నేను " మరియు సేవలో " మొదటి మీరు " అనే హోలీ హంసలైన బ్రాహ్మణాత్మలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క హోలీహంసల (పవిత్ర హంసల) సభ చూస్తున్నారు. ప్రతి ఒక్క హోలిహంస తన శ్రేష్టస్థితి యొక్క ఆసనంపై విరాజమానమై ఉంది. ఆసనధారి హోలిహంసల సభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అతీతమైనది. ప్రతి ఒక్క హోలీహంస విశేషతలతో అతి సుందరంగా అలంకరిచబడి ఉంది. విశేషతలే శ్రేష్ఠఅలంకరణ. .అలంకరించబడిన హోలీహంస ఎంత ప్రియంగా అనిపిస్తుంది? బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషతల యొక్క అలంకరణ చూసి సంతోషిస్తున్నారు. అందరూ అలంకరించబడి ఉన్నారు. ఎందుకంటే బాప్‌దాదా బ్రాహ్మణ జన్మ ఇస్తూనే చిన్నతనం నుండే " విశేషాత్మ భవ " అనే వరదానాన్ని ఇచ్చారు. నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ కూడా చివరి నెంబర్ కూడా విశేషాత్మ. బ్రాహ్మణ జీవితంలోకి రావటం అంటే విశేషాత్మలలోకి వచ్చేసారు. బ్రాహ్మణ పరివారంలో చివరి నెంబర్ అయినా కానీ విశ్వం యొక్క అనేక ఆత్మలలో విశేషమైనది. అందువలనే కొట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అనే మహిమ ఉంది. కనుక బ్రాహ్మణుల సభ అంటే విశేషాత్మల యొక్క సభ.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు, విశేషతల అలంకరణ అయితే బాబా అందరికీ ఒకే విధంగా చేసారు కానీ కొందరు ఆ అలంకరణను ధారణ చేసి సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. మరియు కొందరు ధారణ చేయటంలేదు. కొందరు సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించటం లేదు. ఏవిధంగా అయితే ఈ రోజుల్లో రాయల్ ఫ్యామిలీ వారు (ఉన్నతమైన కుటుంబం) సమయానుసారంగా అలంకరణ చేసుకుంటారు కదా ఎంత బావుంటారు! ఎటువంటి సమయమో ఆవిధమైన అలంకరణ చేసుకోవాలి వారినే జ్ఞానస్వరూపులు అని అంటారు. ఈ రోజుల్లో అలంకరణకు వేర్వేరు సెట్స్ ఉట్టుకుంటున్నారు కదా! మీ దగ్గర

Created by Universal Document Converter

ఉండేవారు కదా! బ్రహ్మాబాబాలో బేహద్ వైరాగ్యస్థితి అనేది ప్రత్యక్షంగా చూసారు. కర్మభోగం ఉన్నప్పటికీ కూడా కర్మేంద్రియాలపై అధికారి అయ్యి అంటే రాజఋషి అయ్యి సంపూర్ణస్థితి యొక్క అనుభవం చేయించారు. అందువలనే తండ్రిని అనుసరించండి అని చెప్తున్నారు. మీ రాజ్య అధికారులను, రాజ్య వ్యవహారకర్తలను సదా చూసుకుంటూ ఉండాలి. ఏ రాజ్య కార్యవ్యవహారి ఎక్కడా మోసం చేయకూడదు. మంచిది.

**నలువైపుల ఉన్న సదా రాజఋషి ఆత్మలకు, సదా స్వయం పై రాజ్యం చేసేవారికి, సదా విజయీ అయ్యి నిర్విఘ్న రాజ్యవ్యవహారాన్ని నడిపించే అధికారి ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తిలో ఉండే ఋషి కుమారీ, కుమారీలకు, సదా బాబాకి ప్రియంగా అయ్యి అతీతంగా అయ్యి కర్మ చేసే పిల్లలకు సదా బ్రహ్మాబాబాని అనుసరించే నమ్మకదారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సిద్ధికి ఆధారం - శ్రేష్ఠవృత్తి...... 6-12-87

**స్వపరివర్తనలో " మొదటి నేను " మరియు సేవలో " మొదటి మీరు " అనే హోలీ హంసలైన బ్రాహ్మణాత్మలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క హోలీహంసల (పవిత్ర హంసల) సభ చూస్తున్నారు. ప్రతి ఒక్క హోలిహంస తన శ్రేష్టస్థితి యొక్క ఆసనంపై విరాజమానమై ఉంది. ఆసనధారి హోలిహంసల సభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అతీతమైనది. ప్రతి ఒక్క హోలీహంస విశేషతలతో అతి సుందరంగా అలంకరిచబడి ఉంది. విశేషతలే శ్రేష్టఅలంకరణ. .అలంకరించబడిన హోలీహంస ఎంత ప్రియంగా అనిపిస్తుంది? బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషతల యొక్క అలంకరణ చూసి సంతోషిస్తున్నారు. అందరూ అలంకరించబడి ఉన్నారు. ఎందుకంటే బాప్‌దాదా బ్రాహ్మణ జన్మ ఇస్తూనే చిన్నతనం నుండే " విశేషాత్మ భవ " అనే వరదానాన్ని ఇచ్చారు. నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ కూడా చివరి నెంబర్ కూడా విశేషాత్మ. బ్రాహ్మణ జీవితంలోకి రావటం అంటే విశేషాత్మలలోకి వచ్చేసారు. బ్రాహ్మణ పరివారంలో చివరి నెంబర్ అయినా కానీ విశ్వం యొక్క అనేక ఆత్మలలో విశేషమైనది. అందువలనే కొట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అనే మహిమ ఉంది. కనుక బ్రాహ్మణుల సభ అంటే విశేషాత్మల యొక్క సభ.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు, విశేషతల అలంకరణ అయితే బాబా అందరికీ ఒకే విధంగా చేసారు కానీ కొందరు ఆ అలంకరణను ధారణ చేసి సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. మరియు కొందరు ధారణ చేయటంలేదు. కొందరు సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించటం లేదు. ఏవిధంగా అయితే ఈ రోజుల్లో రాయల్ ఫ్యామిలీ వారు (ఉన్నతమైన కుటుంబం) సమయానుసారంగా అలంకరణ చేసుకుంటారు కదా ఎంత బావుంటారు! ఎటువంటి సమయమో ఆవిధమైన అలంకరణ చేసుకోవాలి వారినే జ్ఞానస్వరూపులు అని అంటారు. ఈ రోజుల్లో అలంకరణకు వేర్వేరు సెట్స్ పెట్టుకుంటున్నారు కదా! మరి బాప్‌దాదా

Created by Universal Document Converter

కూడా విశేషతల యొక్క మరియు శ్రేష్టగుణాల ఎన్ని రకాలైన సెట్స్ ఇచ్చారు! ఎంత విలువైన అలంకారాలు ఉన్నా కానీ సమయానుసారంగా అలంకరించుకోకపోతే ఎలా ఉంటుంది? ఇలా విశేషతల యొక్క, గుణాల యొక్క, శక్తుల యొక్క మరియు జ్ఞానరత్నాల అలంకారాలు బాబా అందరికీ ఇచ్చారు. కానీ సమయానికి ఉపయోగించడంలో నెంబర్‌వారీగా అవుతున్నారు. ఈ అలంకరణలన్నీ ఉన్నాయి కానీ ప్రతి ఒక్క విశేషత లేదా గుణం యొక్క గొప్పతనం సమయం అనుసరించి ఉంటుంది. అవి ఉన్నప్పటికీ సమయానికి కార్యంలో ఉపయోగించకపోతే విలువైనవి అయినప్పటికీ విలువ ఉండదు. ఏ సమయంలో ఏ విశేషత ధారణ చేయాలో అది ధారణ చేసినప్పుడే ఆ విశేషతకే విలువ ఉంటుంది.ఏ విధంగా అయితే హంస రాళ్ళు మరియు రత్నాలు రెండింటిని పరిశీలించి వేర్వేరుగా ధారణ చేస్తుంది. రాళ్ళను వదిలేస్తుంది. రత్నాలను మరియు ముత్యాలను ధారణ చేస్తుంది. హోలీహంస అంటే సమయప్రమాణంగా విశేషత లేదా గుణాలని పరిశీలించి ఆ సమయంలోనే ఉపయోగించాలి.వారినే పరిశీలించే శక్తి మరియు నిర్ణయశక్తి కలిగిన హోలీహంస అని అంటారు.కనుక పరిశీలించటం మరియు నిర్ణయం చేయటం, ఈ రెండు శక్తులు నెంబర్‌ని ముందుకు తీసుకువెళ్తాయి. ఎప్పుడైతే ఈ రెండు శక్తులు ధారణ అవుతాయో అప్పుడు సమయప్రమాణంగా ఆ విశేషత ద్వారా కార్యం చేస్తారు. కనుక ప్రతి ఒక్క హోలీహంస మీ యొక్క ఈ రెండు శక్తులను పరిశీలించుకోండి. ఈ రెండు శక్తులు సమయానికి మోసం చేయటం లేదు కదా?ఒకవేళ సమయం గడిచిపోయిన తర్వాత పరిశీలించుకున్నారు మరియు నిర్ణయించుకున్నా కానీ సమయం అయితే గడిచిపోయింది కదా! ఎవరైతే నెంబర్‌వన్ హోలీహంసగా ఉంటారో వారికి ఈ రెండు శక్తులు సమయప్రమాణంగా పని చేస్తాయి.ఒకవేళ సమయం గడిచిపోయిన తర్వాత ఈ రెండు శక్తులు పనిచేస్తే రెండవ నెంబర్‌లోకి వచ్చేస్తారు. మూడవ నెంబర్ విషయం వదిలేయండి. ఎవరి బుద్ధి అయితే సదా పవిత్రంగా ఉంటుందో వారే సమయానికి హంస వలె కార్యం చేయగలరు.

హోలీ యొక్క అర్ధం విన్నారు కదా! ఒకటి హోలీ అంటే పవిత్రత మరియు హిందీలో హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అర్ధం. కనుక ఎవరి బుద్ధి అయితే హోలీ అంటే స్వచ్ఛంగా ఉంటుందో మరియు సదా ఏ సెకను లేదా ఏ పరిస్థితి జరిగిపోయిందో అది జరిగిపోయింది అనే ఈ అభ్యాసంలో ఉండేవారు సదా హోలీ అంటే ఆత్మిక రంగులో రంగరించబడి ఉంటారు. సదా బాబా సాంగత్యం యొక్క రంగులో రంగరించబడి ఉంటారు. ఒక హోలీ అనే మాట 3 రూపాల ద్వారా ఉపయోగపడుతుంది. ఎవరిలో ఈ 3 విశేషతలు అంటే ఏ హంసలో అయితే ఈ విధి వస్తుందో వారు ప్రతి సమయం సిద్ధిని పొందుతారు. కనుక ఈ రోజు బాప్‌దాదా హోలిహంసల సభలో హోలిహంసలందరిలో ఈ విశేషత చూస్తున్నారు. స్థూలకార్యంలోనైనా లేదా ఆత్మిక కార్యంలోనైనా కానీ రెండింటిలో సఫలతకి ఆధారం పరిశీలించేశక్తి మరియు నిర్ణయశక్తి, ఎవరు సంపర్కంలోకి వచ్చినా ఎప్పటివరకు అయితే వారి భావం మరియు భావనని పరిశీలించరో మరియు పరిశీలించిన తరువాత యదార్ధ నిర్ణయం చేయరో అప్పటివరకు వ్యక్తులలో లేదా పరిస్థితులలో సఫలత రాదు. ఎందుకంటే వ్యక్తుల సంబంధంలోకి రావల్సి ఉంటుంది మరియు పరిస్థితులను కూడా దాటాల్సి వస్తుంది. జీవితంలో ఈ రెండు విషయాలు వస్తాయి. కనుక నెంబర్‌వన్ హోలిహంస అంటే రెండు విశేషతలలో సదా స్థితి ఉండాలి. ఇటువంటి ఈ సభ

Created by Universal Document Converter

యొక్క సమాచారం. ఈ సభ కేవలం ఎదురుగా కూర్చున్న వారికే కాదు. బాప్‌దాదా ఎదురుగా మీతో పాటు నలువైపుల పిల్లలు కూడా ప్రత్యక్షం అవుతారు. బేహద్ పరివారం మధ్యలో బాబా కలుసుకుంటున్నారు లేదా ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బ్రాహ్మణాత్మలందరూ తమ స్మృతిశక్తితో మధువనంలో హాజరౌతారు. మరియు బాప్‌దాదా ఒక విశేష విషయం కూడా చూస్తున్నారు - ప్రతి ఒక్క బిడ్డ యొక్క విధి యొక్క లైన్ మరియు సిద్ధి యొక్క లైన్ ఈ రెండు రేఖలు ఎంత స్పష్టంగా ఉన్నాయి, ఆది నుంచి ఇప్పటివరకు విధి ఎలా ఉంది మరియు విధి యొక్క ఫలస్వరూపంగా సిద్ధి ఎంత లభించింది, రెండు రేఖలు ఎంత స్పష్టంగా మరియు ఎంత పెద్దగా అంటే విధి మరియు సిద్ధి యొక్క ఖాతా యదార్ధ రూపం ద్వారా ఎంత జమ చేసుకున్నారు? విధికి ఆధారం - శ్రేష్టవృత్తి. ఒకవేళ శ్రేష్టవృత్తి ఉంటే విధి కూడా యదార్ధంగా ఉంటుంది మరియు యదార్ధమైన విధి ఉంటే సిద్ధి కూడా శ్రేష్టంగానే ఉంటుంది.కనుక విధి మరియు సిద్ధికి బీజం - వృత్తి. సదా సోదరులం అనే శ్రేష్టవృత్తి, ఆత్మిక వృత్తి ఇది ముఖ్య విషయమే కానీ వెనువెంట సంపర్కంలోకి వస్తూ ప్రతి ఆత్మపట్ల కళ్యాణం యొక్క , స్నేహం యొక్క , సహయోగం, యొక్క నిస్వార్ధస్థితి యొక్క నిర్వికల్పస్థితి యొక్క వృత్తి ఉండాలి. వ్యర్ధసంకల్పాల వృత్తి ఉండకూడదు. ఎప్పుడైనా ఏ ఆత్మ పట్ల అయినా వ్యర్ధసంకల్పం లేదా వికల్పం యొక్క వృత్తి ఉంటే ఎటువంటి వృత్తియో అటువంటి దృష్టి మరియు అదేవిధంగా ఆ ఆత్మ యొక్క కర్తవ్యం అంటే కర్మ యొక్క సృష్టి కనిపిస్తుంది.అప్పుడప్పుడు పిల్లల విషయాలు వింటున్నారు కూడా మరియు చూస్తున్నారు కూడా. వృత్తి కారణంగా వర్ణన కూడా చేస్తున్నారు.వారు ఎంత మంచి కార్యం చేసినా కానీ వృత్తి వ్యర్ధంగా ఉన్న కారణంగా సదా ఆ ఆత్మపట్ల వీరు అలానే ఉంటారు.ఇది అలానే జరుగుతుంది అని మాట్లాడతారు. ఈ వృత్తి వారి కర్మరూపి సృష్టిని కూడా ఆవిధంగానే అనుభవం చేయిస్తుంది.ఎలాఅయితే మీరు ఈ ప్రపంచంలో కళ్ళజోడు యొక్క ఉదాహరణ చెప్తారు కదా! ఏ రంగు కళ్ళజోడు పెట్టుకుంటే అదే రంగు కనిపిస్తుంది అని.ఎటువంటి వృత్తియో అటువంటి దృష్టి ఉంటుంది, దృష్టి సృష్టిని మారుస్తుంది. ఒకవేళ వృత్తి యొక్క బీజం సదా శ్రేష్టంగా ఉంటే విధి మరియు సిద్ధి సఫలతాపూర్వకంగా ఉంటాయి. కనుక మొదటి వృత్తి యొక్క ఆధారాన్ని పరిశీలించుకోండి. దీనినే శ్రేష్టవృత్తి అంటారు. సబంధ,సంపర్కాలో ఒకవేళ శ్రేష్టవృత్తికి బదులు ఏదైనా కల్తీ కలిస్తే ఎంత విధిపూర్వకంగా కార్యం చేసినా కానీ దానికి సిద్ధి లభించదు ఎందుకంటే బీజం - వృత్తి మరియు విధి అంటే వృక్షం మరియు సిద్ధి అంటే ఫలం. ఒకవేళ బీజం బలహీనంగా ఉంటే ఎన్ని ఫలాలు వచ్చినా కానీ సిద్ధిస్వరూప ఫలాలుగా ఉండవు. ఈ వృత్తి మరియు విధిపై బాప్‌దాదా పిల్లల గురించి ఒక విశేషమైన ఆత్మిక సంభాషణ చేస్తున్నారు.

స్వఉన్నతి గురించి మరియు సేవాసఫలత గురించి ఒక రమణీయమైన స్లోగన్ (సూక్తి) ఆత్మిక సంభాషణలో చెప్తున్నారు. మీరందరూ కూడా ఈ స్లోగన్ ఒకరికొకరు చెప్పుకుంటారు. ప్రతి కార్యంలో “మొదట మీరు” ఈ సూక్తి స్మృతి ఉంది కదా? 1.“మొదట మీరు” 2.“మొదట నేను” ఈ రెండూ అవసరమే. కానీ బాప్‌దాదా ఆత్మిక సంభాషణ చేస్తూ నవ్వుతున్నారు. ఎక్కడ “మొదట నేను” అనాలో అక్కడ “మొదట మీరు” అంటున్నారు మరియు ఎక్కడ “మొదట మీరు” అనాలో అక్కడ “మొదట నేను” అంటున్నారు. ఇలా మార్చేస్తున్నారు. ఏదైనా స్వపరివర్తన విషయం వస్తే “మొదట మీరు ” అంటున్నారు, వీరు మారితే నేను మారుతాను అంటారు. కనుక దీనిలో

Created by Universal Document Converter

“ మొదట మీరు ” అయ్యింది కదా! ఎప్పుడైనా ఏదైనా సేవ లేదా ఏదైనా పరిస్థితి ఎదుర్కోవలసి వస్తే “ నేను మొదట ” ఉండాలి, నాకు కూడా ఏదోకటి కావాలి అని ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ “ మొదట మీరు ” అనాలో అక్కడ “ నేను ” అంటున్నారు. సదా స్వమానంలో స్థితులై ఇతరులకి గౌరవం ఇవ్వటం అంటే “ మొదట మీరు ” అనటం. కేవలం నోటితో మొదట మీరు అని మరలా కర్మలో తేడాగా ఉండకూడదు. స్వమానంలో స్థితులై స్వమానం ఇవ్వాలి. స్వమానం ఇచ్చేవారి లేదా స్వమానంలో స్థితులైన వారి గుర్తు ఏమిటి?దానిలో సదా 2 విషయాలు సదా పరిశీలించుకోండి.

1. అభిమానం యొక్క వృత్తి 2. అవమానం యొక్క వృత్తి. ఎవరైతే స్వమానంలో స్థితులవుతారో మరియు ఇతరులకి స్వమానం ఇస్తారో వారిలో ఈ అభిమానం యొక్క వృత్తి, అవమానం యొక్క వృత్తి రెండూ ఉండవు.వీరు ఇలాగే చేస్తారు, అది అలాగే జరుగుతుంది, ఇలా అనటం కూడా రాయల్‌రూపంతో ఆ ఆత్మలను అవమానపరిచినట్లు. స్వమానంలో స్థితులై స్వమానం ఇవ్వటాన్నే “ మొదట మీరు ” అనటం అని అంటారు. అర్థమైందా? మరియు స్వ ఉన్నతి విషయంలో సదా “ మొదటి నేను అనే స్లోగన్ స్మృతి ఉంటే ఫలితం ఏమి వస్తుంది? మొదట నేను అంటే నెంబర్‌వన్ అర్జునిడిగా అవ్వటం. అర్జునుడు అంటే విశేషాత్మ, అతీతాత్మ, అలౌకిక ఆత్మ, అలౌకిక విశేషాత్మ. ఎలా అయితే బ్రహ్మాబాబా సదా మొదట నేను అనే సూక్తి ద్వారా నెంబర్‌వన్ అర్జునిడిగా అయ్యారు. నెంబర్‌వన్ అంటే నెంబర్‌వన్ డివిజన్. నెంబర్‌వన్ అయితే ఒక్కరే ఉంటారు. ఈ రెండు సూక్తులు తప్పకుండా అవసరం కానీ నెంబర్ దేని ఆధారంగా తయారవుతుందో చెప్పాను కదా! సమయానుసారంగా విశేషతను కార్యంలో ఉపయోగించకపోతే నెంబర్ ముందు,వెనుక అవుతుంది.ఎవరైతే సమయానికి కార్యంలో ఉపయోగిస్తారో వారు విజయం పొందుతారు అంటే వన్‌గా అవుతారు.కనుక ఇది పరిశీలన చేసుకోండి. ఎందుకంటే ఈ సంవత్సరం స్వ పరిశీలన విషయాలు చెప్తున్నాను. రకరకాల విషయాలు చెప్పాను కదా? కనుక ఈ రోజు ఈ విషయాలు పరిశీలించుకోండి – “ మీరు ” అనడానికి బదులు “ నేను ”, “ నేను ” అనడానికి బదులు “మీరు” అనటం లేదు కదా? దీనినే యదార్ధవిధి అంటారు. ఎక్కడ యదార్ధ విధి ఉంటుందో అక్కడ సిద్ధి తప్పకుండా లభిస్తుంది. ఈ వృత్తి యొక్క విధి చెప్పాను కదా! రెండు విషయాలు పరిశీలించుకోవాలి – అభిమానం యొక్క వృత్తి ఉండకూడదు, అవమానం యొక్క వృత్తి ఉండకూడదు. ఎక్కడ ఈ రెండూ అప్రాప్తిగా ఉంటాయో అక్కడ స్వమానం యొక్క ప్రాప్తి లభిస్తుంది. మీరు చెప్పినా, చెప్పకపోయినా, ఆలోచించినా,ఆలోచించకపోయినా కానీ వ్యక్తి, మరియు ప్రకృతి ఇద్దరు స్వతహాగానే సన్మానాన్ని ఇస్తూ ఉంటారు. సంకల్పంలో అయినా సన్మానం పొందాలనే కోరిక ఉంటే స్వమానం లభించదు నిర్మాణంగా అవ్వటం అంటే “మొదట మీరు” అనాలి. నిర్మాణ స్థితి స్వతహాగానే సన్మానాన్ని ఇస్తుంది. స్వమానం యొక్క విషయంలో “మొదట మీరు” అనటం అంటే బాబా సమానంగా అవ్వటం. ఎలా అయితే బ్రహ్మాబాబా సదా స్వమానం ఇవ్వటంలో మొదట జగదంబ సరస్వతి తల్లిని ముందు పెట్టేవారు బ్రహ్మాబాబా వెనుక ఉండేవారు.బ్రహ్మా తల్లి అయినా కానీ స్వమానం ఇవ్వటంలో జగదాంబ తల్లిని ముందు పెట్టారు. ప్రతి కార్యంలో పిల్లలని ముందు ఉంచారు మరియు పురుషార్థం యొక్క స్థితిలో “మొదట నేను” అని ఇంజన్ రూపంలో ఉండేవారు. ఇంజన్ ముందే ఉంటుంది కదా! సదా ఈ సాకారబాబా జీవితంలో చూడండి – ఏది నేను చేస్తానో నన్ను చూసి అందరూ చేస్తారు అనుకునేవారు. విధిలో మరియు స్వఉన్నతిలో అలా

Created by Universal Document Converter

తీవ్రపురుషార్థి యొక్క వరసలో సదా మొదట నేను అనేవారు. ఈరోజు విధి మరియు సిద్ధి యొక్క రేఖలను చూస్తున్నారు అర్థమైందా? వీటిని మార్చేయకండి. వీటిని మార్చేయటం అంటే భాగ్యాన్ని మార్చుకోవటం. సదా హోలిహంస అయ్యి నిర్ణయ శక్తి, పరిశీలించే శక్తిని సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించే విశాలబుద్ధి అవ్వండి మరియు సదా వృత్తి రూపి బీజాన్ని శ్రేష్టంగా చేసుకుని విధి మరియు సిద్ధిని శ్రేష్టంగా అనుభవం చేసుకుంటూ ముందుకి వెళ్ళండి.

మొదటే చెప్పాను కదా! బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం ఉంది. స్నేహానికి గుర్తు ఏమిటి? స్నేహితులు స్నేహితుల లోపాన్ని చూడరు. సదా స్వయాన్ని మరియు స్నేహి ఆత్మను సంపన్నంగా మరియు సమానంగా చూడాలనుకుంటారు. .అర్థమైందా? మాటిమాటికి ధ్యాస ఇప్పించటం, పరిశీలన చేయించటం - ఇదే సంపన్నంగా తయారుచేసే సత్యమైన స్నేహం.

ఇప్పుడు అన్ని వైపుల నుండి పాత పిల్లలు ఎక్కువమంది వచ్చారు. పాతవారు అని ఎవరిని అంటారు, అర్థం తెలుసా? బాప్‌దాదా అయితే అన్ని విషయాలలో పక్కాగా ఉండేవారిని పాతవారు అని అంటారు. పాతవారు అంటే పక్కాగా ఉండేవారు. అనుభవం కూడా పక్కాగా తయారుచేస్తుంది. మిలనం యొక్క అవకాశం తీసుకోవటంలో కూడా అందరు మొదట నేను, మొదట నేను అంటారు. దీనిలో మొదట మీరు అనమంటే ఒప్పుకుంటారా? మిలనం కోసం మొదట నేను అనుకున్నా పర్వాలేదు కానీ ప్రతి కార్యానికి నియమం ఉంటుంది మరియు ఆ నియమం ద్వారా లాభం కూడా ఉంటుంది. మొదట నేను అని అంటూ వెయ్యిమంది వచ్చేయమని అర్థం కాదు. సాకార సృష్టిలో నియమం కూడా ఉంటుంది మరియు దానిలో ఉండటం ద్వారా లాభం కూడా ఉంటుంది. అవ్యక్త వతనంలో అయితే నియమం యొక్క విషయమే ఉండదు. అవ్యక్తంగా కలుసుకోవటం కష్టం అనిపిస్తుంది కానీ సాకార కలయిక సహజంగా అనిపిస్తుంది. అందువలనే పరుగుపరుగున వస్తున్నారు. కానీ సమయానుసారం ఎంత నియమం ఉంటుందో అంత లాభం ఉంటుంది. బాప్‌దాదా సైగ చేస్తున్నా కానీ ఇప్పుడు ఏమౌతుందో తెలియదు అని అనుకుంటున్నారు. ఒకవేళ ఏదైనా జరిగేది ఉంటే చెప్పి జరగదు. సాకారబాబా అవ్యక్తం అయినప్పుడు చెప్పి అయ్యారా?_అకస్మాత్తుగా జరిగేది అలౌకికంగా, ప్రియంగా ఉంటుంది. అందువలనే బాప్‌దాదా సదా ఎవరెడీగా ఉండండి అని చెప్తున్నారు. ఏది జరుగుతుందో అది మంచిగానే జరుగుతుంది. అర్థమైందా? మంచిది.

హోలీహంసలకు, విశాల బుద్ధి మరియు శ్రేష్ట స్వచ్ఛబుద్ధి ధారణ చేసే బుద్ధిమంతులైన పిల్లలకు, సర్వశక్తులను సర్వ విశేషతలను సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించే జ్ఞానీ ఆత్మలకు, యోగీ ఆత్మలకు, సదా బాబా సమానంగా సంపన్నంగా అయ్యే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే సంపన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం ద్వారా శ్రేష్ఠ వ్యాపారం ..... 10-12-87

లెక్కలేనన్ని సర్వఖజానాల భండారా, సర్వశక్తుల దాత, సాగరుడైన బాబా తన యొక్క పరమాత్మ వ్యాపారధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ రోజు సర్వఖజానాల సాగరుడైన బాబా తన పిల్లలని చూసి నవ్వుకుంటున్నారు, - సర్వఖజానాల సాగరుడైన బాబా తో వ్యాపారం చేసే వ్యాపారస్తులను అంటే వ్యాపారం చేసేవారు ఎవరు మరియు ఎవరితో వ్యాపారం చేసారు? అని. పరమాత్మతో వ్యాపారం చేసే వారి ముఖాలు చూస్తే ఎంత అమాయకంగా ఉన్నాయి కానీ ఎంత వ్యాపారం చేస్తున్నారు! వీరు ఇంత పెద్దవ్యాపారం చేసే వ్యాపారస్తులు అని ప్రపంచంవారికి అర్థమవ్వదు. ప్రపంచంలో వారు ఏ ఆత్మలనైతే నిరాశావాదులుగా, అతి పేదవారిగా భావించి, అసంభవం అని తొలగించేసారో, ఈ కన్యలు,మాతలు పరమాత్మ ప్రాప్తికి అధికారులు అవుతారా? అని తొలగించేసారో వారిని బాబా అంటే మొదట కన్యలను, మాతలను ఇంత పెద్ద వ్యాపారం చేసే శ్రేష్టవ్యాపారస్తులుగా చేసారు. జ్ఞానకలశాన్ని బాబా మొదట కన్యలపై మరియు మాతలపైనే పెట్టారు.యజ్ఞమాతగా బీదకన్య అయిన జగదాంబ సరస్వతిని నిమిత్తం చేసారు. మాతల దగ్గర అయితే ఎంతో కొంత దాచుకున్న సంపద అయినా ఉంటుంది కానీ కన్యలు మాతల కంటే బీదవారిగా ఉంటారు. బాబా బాగా బీదవారిగా ఉన్నవారినే మొదట వ్యాపారస్తులుగా చేసారు మరియు ఈ వ్యాపారం ఎంత పెద్దది! బీద కన్య అయిన జగదాంబను ధనదేవి లక్ష్మిగా తయారుచేసారు. ఈరోజు వరకు ఎంత కోటీశ్వరులైనా కానీ లక్ష్మీదేవిని ధనాన్ని అడుగుతారు మరియు తప్పకుండా పూజిస్తారు. సాగరుడైన బాబా తన వ్యాపారస్తులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ ఒక్క జన్మ వ్యాపారం చేయడం ద్వారా అనేక జన్మలు సంపన్నంగా మరియు నిండుగా అయిపోతున్నారు. ఎంత పెద్ద వ్యాపారస్థుడైనా కానీ ధనం యొక్క వ్యాపారం లేదా వస్తువుల యొక్క వ్యాపారం చేస్తారు కానీ బేహద్‌బాబా ఒక్కరే ధనం యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు, మనస్సు యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు, తనువు యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు మరియు సదా శ్రేష్ట సంబంధం యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు. ఇటువంటి దాతను ఎవరైనా చూసారా? నాలుగు రకాలుగా వ్యాపారం చేసారు కదా? తనువు సదా ఆరోగ్యవంతంగా ఉంటుంది, మనస్సు సదా సంతోషంగా ఉంటుంది, ధనం యొక్క భండారా సదా నిండుగా ఉంటుంది మరియు సంబంధంలో నిస్వార్ధ స్నేహం ఉంటుంది. గ్యారంటీగా ఉంటాయి. ఈ రోజుల్లో ఏదైనా విలువైన వస్తువు ఉంటే దానికి గ్యారంటీ ఇస్తున్నారు 5 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాలు గ్యారంటి ఇస్తారు మరియు ఇంకేమి చేస్తారు? కానీ సాగరుడైన బాబా ఎంత సమయం యొక్క గ్యారంటీ ఇస్తున్నారు? అనేక జన్మలకు గ్యారంటీ ఇస్తున్నారు. నాల్గింటిలో దేనిలో కూడా లోపం ఉండదు. ప్రజలకు ప్రజలుగా అయ్యేవారికి కూడా చివరి జన్మ వరకు అంటే త్రేతాయుగం చివరివరకు ఈ నాలుగు విషయాలు ప్రాప్తిసాయి. ఇటువంటి వ్యాపారం ఎప్పుడైనా చేసారా? ఇప్పుడైతే చేసారు కదా? పక్కాగా చేసారా లేదా కచ్చాగా ఉన్నారా? పరమాత్మతో ఎంత చౌకైన వ్యాపారం చేసారు. మీరేమైనా పనికొచ్చే వస్తువు ఇచ్చారా? విదేశీయులు సదా బాప్‌దాదా దగ్గరకి హృదయం తయారుచేసి పంపిస్తారు. ఉత్తరం కూడా హృదయం ఆకారంలో

Created by Universal Document Converter

ఉన్న చిత్రంలోనే వ్రాస్తారు, బహుమతి కూడా హృదయం ఆకారం ఉన్నదే పంపిస్తారు. అంటే హృదయాన్ని ఇచ్చేసారు కదా! ఎటువంటి హృదయాన్ని ఇచ్చారు? ఒక్క హృదయం ఎన్ని ముక్కలు అయ్యింది? తల్లి, తండ్రి, సోదరుడు, మేనమామ ఇలా ఎంత పెద్ద జాబితా ఉంటుంది? ఈ కలియుగంలో సంబంధాల జాబితా కనుక తీస్తే ఎంత పెద్ద జాబితా ఉంటుంది! 1. సంబంధాలకు హృదయాన్ని ఇచ్చేసారు 2. వస్తువులకు ఇచ్చేసారు.... హృదయం జోడించబడి ఉన్న వస్తువులు, వ్యక్తులు ఎంతమంది ఉంటారు? అన్నింటిపై హృదయాన్ని పెట్టి ముక్కలు ముక్కలుగా చేసేసుకున్నారు. బాబా అనేక ముక్కలుగా అయిపోయిన హృదయాన్ని ఒకేచోటుకి జోడింపచేసారు. మరి మీరు ఇచ్చినదేమీటి మరియు తీసుకున్నది ఏమిటి? మరియు వ్యాపారం చేసే విధి కూడా ఎంత సహజం! సెకను యొక్క వ్యాపారం కదా! బాబా అనే మాటయే విధి.ఒక మాట యొక్క విధి. దీనిలో ఎంత సమయం పడుతుంది? కేవలం మనస్సుతో బాబా అంటే చాలు సెకనులో వ్యాపారం అయిపోతుంది. ఎంత సహజమైన విధి. ఇంత చౌకైన వ్యాపారం ఈ సంగమయుగంలో తప్ప ఇక ఏ యుగంలో చేయలేరు.కనుక బాప్‌దాదా వ్యాపారస్థుల యొక్క ముఖకవళికలను చూస్తున్నారు. ప్రపంచంలో వారి ముందు ఎంత అమాయకులు ఉన్నారు కానీ ఈ అమాయకమైనవారే అద్భుతం చేసారు. వ్యాపారం చేయటంలో తెలివైన వారు కదా! ఈరోజుల్లో పెద్ద పెద్ద ప్రసిద్ధమైన ధనవంతులు ధనం సంపాదించడానికి బదులు ఆ ధనాన్ని సంభాళించే అలజడిలో ఉన్నారు. ఆ అలజడిలో బాబాను గ్రహించడానికి కూడా ఖాళీ లేదు. తమని తాము రక్షించుకోవడంలో మరియు ధనాన్ని రక్షించుకోవడంలోనే సమయాన్ని గడిపేస్తున్నారు. చక్రవర్తులే కానీ చింతతో ఉండే చక్రవర్తులు ఎందుకంటే అది కూడా నల్లధనం కదా! అందువలననే చింతతో ఉండే చక్రవర్తులు. మరియు మీరు బయటికి గుడ్డిగవ్వ కూడా లేనట్లుగా కన్పిస్తారు కానీ నిశ్చింతాచక్రవర్తులు. బీదవారిగా ఉంటూ కూడా చక్రవర్తులు. ఆదిలో సంతకం ఎలా చేసేవారు? బెగ్గర్ టూ ప్రిన్స్ అంటే బీదవారి నుండి రాజులుగా అవుతున్నాము అని చేసేవారు. ఇప్పుడు కూడా చక్రవర్తులుగా ఉన్నారు మరియు భవిష్యత్తులో కూడా చక్రవర్తులుగా అవుతున్నారు. ఈ రోజుల్లో నెంబర్‌వన్ ధనవంతులైనా కానీ వారి ముందు మీ త్రేతాయుగం యొక్క అంతిమ ప్రజలు కూడా చాలా ధనవంతులుగా ఉంటారు. ఈ రోజుల్లో ఉన్న జనసంఖ్య యొక్క లెక్కతో చూస్తే, ధనం అదే ఉంటుంది, ఇంకా దాచి ఉన్న ధనం కూడా ఉంటుంది కానీ ఎంత సంఖ్య ఉంటే అంతమందికీ ఆ ధనం పంచాల్సి ఉంటుంది కదా! మరియు సత్యయుగంలో ఎంతమంది సంఖ్య ఉంటారు? ఆ లెక్కతో చూస్తే ఎంత ధనం ఉంటుంది! ప్రజలకు కూడా అ ప్రాప్తి వస్తువు అనేది ఉండదు. కనుక చక్రవర్తులు అయ్యారు కదా! చక్రవర్తి అంటే సింహాసనంపై కూర్చోవడం కాదు. చక్రవర్తి అంటే నిండుగా ఉంటారు, ఏ అప్రాప్తి ఉండదు,లోటు ఉండదు. ఇటువంటి వ్యాపారం చేసారా? లేదా చేస్తున్నారా? లేదా ఇప్పుడింకా ఆలోచిస్తున్నారా? ఎప్పుడైనా ఏదైనా గొప్ప వస్తువు సహజంగా మరియు చౌకగా దొరుకుతుంటే ఇది మంచిదో, కాదో అని అయోమయం అయిపోతారు కదా! ఇలా అలజడిలోకి రావడం లేదు కదా? ఎందుకంటే భక్తి మార్గం వారు సహజమైన విషయాన్ని కష్టంగా చేసేసి మరియు చిత్రాన్ని కూడా అలా తయారుచేసేసారు అందువలనే ఈరోజు వరకు కూడా బాబాని ఆ రూపంతోనే వెతుకుతూ ఉన్నారు.చిన్న విషయాన్ని పెద్దదిగా చేసేసారు అందువలననే అలజడిలో పడిపోతున్నారు. ఉన్నతోన్నతమైన భగవంతుడిని కలుసుకునే విధులు కూడా చాలా సూక్ష్మంగా,సిద్ధంగా చెప్పేసారు.

Created by Universal Document Converter

అందువలనే భక్తి ఆత్మలు కూడా ఆ చిత్రాన్ని చూస్తూ ఆలోచిస్తూ ఉన్నారు. భగవంతుడు భక్తి యొక్క ఫలితాన్ని ఇవ్వడానికే వచ్చారు కానీ భక్తి ఆత్మలు అలజడితో ఉన్న కారణంగా ఆకుఆకుకి నీరు పోయడంలోనే నిమగ్నమై ఉన్నారు. ఎంతగా మీరు సందేశం ఇచ్చినా ఏమంటారు? ఇంత ఉన్నతమైన భగవంతుడు ఇంత సహజంగా రావటమనేది జరగదు అని అంటారు. ఈ రోజుల్లో ప్రసిద్ధమైన భక్తులు, ప్రసిద్ధమైన ధనవంతులు, ఇలా ఏ పదవిలో ఉన్నవారైనా కానీ ఎవరి కార్యంలో వారు నిమగ్నం అయ్యి ఉన్నారు. అది చూసి బాబా నవ్వుకుంటున్నారు. కానీ సాధారణాత్మలైన మీరు బాబాతో వ్యాపారం చేసారు. పాండవులు పక్కాగా వ్యాపారం చేసారు కదా? డబల్ విదేశీయులు వ్యాపారం చేయడంలో చాలా తెలివైనవారు. వ్యాపారమైతే అందరూ చేసారు కానీ అన్ని విషయాలలో నెంబర్‌వారీగా ఉంటారు. బాబా సాగరుడు కనుక అందరికి ఒకేవిధంగా సర్వ ఖజానాలను ఇచ్చారు. బాబాకి ఇవ్వడంలో అయితే నెంబర్‌వారీగా ఇవ్వాల్సిన అవసరంలేదు.

ఈరోజుల్లో వినాశకారీ ఆత్మలు వినాశనం యొక్క సామాగ్రిని ఎంతగా తయారుచేసారంటే వాటి ద్వారా ఇలాంటివి కొన్ని ప్రపంచాలు వినాశనం అవుతాయి అని అంటున్నారు. బాబా కూడా నా దగ్గర ఎంత ఖజానా ఉందంటే మొత్తం విశ్వంలో ఆత్మలందరూ మీ వలె తెలివైనవారిగా అయ్యి వ్యాపారం చేసినా కూడా లెక్కలేనంతగా ఉంది అంటున్నారు. ఇప్పుడు మీ బ్రాహ్మణాత్మల సంఖ్య ఎంత ఉందో దాని కంటే కోటానుకోట్ల రెట్లు ఎక్కువ వచ్చినా కానీ తీసుకోవచ్చు. అంతగా లెక్క లేనంత ఖజానా ఉంది. కానీ తీసుకునేవారిలో నెంబర్ వస్తుంది. విశాలహృదయంతో వ్యాపారం చేసే ధైర్యవంతులు కొద్దిమందే ఉన్నారు. అందువలనే రెండు రకాలైన మాలలు పూజింపబడుతున్నాయి. ఎక్కడ అష్ట రత్నాలు మరియు ఎక్కడ 16108 లో చివరి పూస ఎంత తేడా వచ్చేసింది. వ్యాపారం చేయడంలో అందరూ ఒకేవిధంగా ఉన్నారు. చివరి నెంబర్ ఆత్మ కూడా బాబా అంటుంది. మరియు మొదటి నెంబర్ ఆత్మ కూడా బాబా అంటుంది. మాటలో తేడా లేదు. వ్యాపారం చేసే విధి కూడా ఒక్కటే మరియు ఇచ్చేటువంటి దాత కూడా ఒకే విధంగా ఇస్తున్నారు. జ్ఞానఖజానా, శక్తుల ఖజానా ఇలా సంగమయుగీ ఖజానాలు ఏవైతే ఉన్నాయో అవి అందరి దగ్గర ఒకే విధంగా ఉన్నాయి. కొందరికి సర్వ శక్తులు ఇవ్వడం, కొందరికి ఒక శక్తి ఇవ్వడం, లేదా కొందరికి ఆది, మధ్య, అంత్యం యొక్క జ్ఞానం ఇవ్వడం, కొందరికి కేవలం ఆది యొక్క జ్ఞానం ఇవ్వడం, కొందరికి ఒకే గుణం ఇవ్వడం, లేదా కొందరికి సర్వ ఖజానాలు ఇవ్వడం – ఈ తేడా చేయలేదు. అందరి యొక్క బిరుదు ఒక్కటే – ఆది, మధ్య, అంత్యం జ్ఞానం తెలిసిన త్రికాలదర్శి, మాస్టర్ సర్వశక్తివంతులు, అని. కొందరు సర్వశక్తి వంతులు, కొందరు కేవలం శక్తివంతులు ఈవిధంగా కాదు. అందరినీ సర్వగుణ సంపన్నంగా అయ్యే దేవాత్మ అని అంటారు, గుణమూర్తి అని అంటారు. ఖజానా అందరి దగ్గర ఉంది. 50సంవత్సరాల నుండి చదువుకుంటున్న వారు ఏవిధంగా జ్ఞానాన్ని వర్ణన చేస్తున్నారో అలాగే ఒక నెల నుండి చదువుకుంటున్నవారు కూడా జ్ఞానాన్ని అదేవిధంగా వర్ణన చేస్తున్నారు. ఒకవేళ ఒకొక్క గుణం గురించి, శక్తుల గురించి ఉపన్యాసం చెప్పమంటే చాలా బాగా చెప్తారు. బుద్ధిలో ఉంటేనే కదా చెప్పగలరు. ఖజానా అందరి వద్ద ఉంది కానీ తేడా ఎందుకు వస్తుంది? నెంబర్‌వన్ వ్యాపారస్తులు ఖజానాను మననంచేసి స్వయం పట్ల కార్యంలో ఉపయోగిస్తారు. ఆ అనుభవం యొక్క అధికారంతో అనుభవీ అయ్యి ఇతరులకు పంచిపెడతారు. కార్యంలో ఉపయోగించడం అంటే ఖజానాలను పెంచుకోవటం. ఒకరు, కేవలం వర్ణన చేసేవారు

Created by Universal Document Converter

మరియు రెండవవారు మననం చేసేవారు. మననం చేసేవారు స్వయం అనుభవీగా ఉన్న కారణంగా ఇతరులను కూడా అనుభవీగా తయారుచేస్తారు. వర్ణన చేసేవారు ఇతరులను కూడా వర్ణన చేసే వారిగా తయారుచేస్తారు. మహిమ చేస్తూ ఉంటారు కానీ అనుభవీగా అవ్వరు. స్వయం మహాన్‌గా అవ్వరు కానీ మహిమ చేసేవారిగా అవుతారు.

నెంబర్‌వన్ అంటే మననశక్తి ద్వారా ఖజానాల యొక్క అనుభవీగా అయ్యి అనుభవీగా చేసేవారు అంటే ఇతరులను కూడా ధనవంతులుగా చేసేవారు. అందువలన సదా వారి యొక్క ఖజానా పెరుగుతూ ఉంటుంది మరియు సమయప్రమాణంగా స్వయం పట్ల ఇతరుల పట్ల కార్యంలో ఉపయోగించటం వలన సదా సఫలతా స్వరూపంగా ఉంటారు. కేవలం వర్ణన చేసేవారు ఇతరులను ధనవంతులుగా తయారు చేయలేరు మరియు స్వయం పట్ల కూడా సమయప్రమాణంగా ఏ శక్తిని, ఏ గుణాన్ని, ఏ జ్ఞానం యొక్క విషయాలను ఉపయోగించాలో ఆ సమయంలో ఉపయోగించటం లేదు. అందువలననే ఖజానా యొక్క సంపన్న స్వరూపం యొక్క సుఖాన్ని మరియు దాత అయి ఇచ్చేటటువంటి అనుభూతిని చేసుకోవటంలేదు. ధనం ఉన్నప్పటికీ కూడా ధనం ద్వారా సుఖాన్ని పొందలేకపోతున్నారు. శక్తులున్నప్పటికీ సమయానికి ఆ శక్తుల ద్వారా సఫలతను పొందలేక పోతున్నారు. గుణాలున్నప్పటికీ కూడా సమయానుసారం ఆ గుణాలను ఉపయోగించటం లేదు. కేవలం వర్ణన చేస్తున్నారు. ధనం అందరివద్ద ఉంటుంది కానీ ధనాన్ని సమయ ప్రమాణంగా ఉపయోగించటం ద్వారానే ఆ ధనం యొక్క సుఖం అనుభవం అవుతుంది. ఈరోజుల్లో వినాశీధనవంతుల దగ్గర కూడా ధనం బ్యాంకులో ఉంటుంది,బీరువాలో ఉంటుంది లేదా దిండు క్రింద ఉంటుంది. అది స్వయం ఉపయోగించుకోరు ఇతరును ఉపయోగించుకోనివ్వరు. స్వయం లాభం పొందరు మరియు ఇతరులను లాభం పొందనివ్వరు. ధనం ఉన్నప్పటికీ సుఖాన్ని పొందలేరు కదా! ఆ ధనం దిండు క్రిందే ఉండిపోతుంది వారు చనిపోతారు. వర్ణన చేయడం అంటే ఉపయోగించు కోకపోవటం. సదా బీదవారిగానే కనిపిస్తారు. అలాగే ఈ ధనం కూడా ఒకవేళ స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఉపయోగించుకుండా కేవలం బుద్ధిలో ఉంచుకుంటే స్వయం అవినాశి ధనం యొక్క సంతోషంలో, నషాలో ఉండలేరు, ఇతరులకు ఇవ్వలేరు. సదా ఏం చేయాలి, ఏవిధంగా చేయాలి ........ ఈ విధి ద్వారా నడుస్తూ ఉంటారు. అందువలననే రెండు మాలలు తయారవు తున్నాయి. ఒకరు మననం చేసేవారు మరియు మరొకరు కేవలం వర్ణన చేసేవారు. మరి మీరు ఏ రకం వ్యాపారస్థులు? మొదటి నెంబర్ వ్యాపారుస్థులా లేదా రెండో నెంబర్ వ్యాపారస్థులా? ఈ ఖజానా యొక్క నియమం ఏమిటంటే–ఎంత ఇతరులకు ఇస్తారో, ఎంత కార్యంలో ఉపయోగిస్తారో అంతగా పెరుగుతుంది. వృద్ధి అవ్వడానకి విధి ఇదే. ఈ విధి పొందని కారణంగా స్వయం కూడా వృద్ధి పొందడంలేదు మరియు ఇతరుల సేవలో కూడా వృద్ధి జరగటంలేదు. సంఖ్య యొక్క వృద్ధి గురించి చెప్పటంలేదు సంపన్నంగా అయ్యే వృద్ధి గురించి చెప్తున్నాను. సంఖ్యలో అయితే చాలా విద్యార్థులుగా లెక్కలోకి వస్తున్నారు కానీ వారు ఇప్పటి వరకు కూడా యోగం అంటే ఏమిటి ? బాబాను ఎలా స్మృతి చేయాలి? అంటూ ఉంటారు. ఇప్పుడు శక్తి లేదు. విద్యార్థుల వరసలో అయితే ఉన్నారు., రిజిష్టరులో పేరు అయితే ఉంది కానీ ధనవంతులుగా అవ్వలేదు కదా! అడుగుతూనే ఉంటారు. అప్పుడప్పుడు టీచర్స్ దగ్గరకు వెళ్ళి, సహాయం చేయండి అని అడుగుతారు. అప్పుడప్పుడు బాబాతో సహాయం చేయి అని ఆత్మికసంభాషణ చేస్తున్నారు. సంపన్నంగా అవ్వలేదు

Created by Universal Document Converter

కదా! ఎవరైతే  స్వయం మనన శక్తి ద్వారా ధనాన్ని పెంచుకుంటారో వారు ఇతరులను కూడా ముందుకి తీసుకువెళ్తారు. మననశక్తి అంటే ధనాన్ని పెంచుకోవటం. ధనం యొక్క సంతోషాన్ని, ధనం యొక్క సుఖాన్ని అనుభవం చేసుకోవటం. అర్థమైందా? మనన శక్తి యొక్క గొప్పతనం చాలా ఉంది. మొదట కొన్ని సైగలు చేసాను. ఇంకా మననశక్తి యొక్క విశేషత ఇక ముందు చెప్తాను. పరిశీలన చేసుకునే పని ఇస్తూ ఉంటాను. మరలా ఫలితం  తెలిసిన తర్వాత ఈ విషయం మాకు తెలియదు, మాకు బాబా చెప్ప లేదు అని అనద్దు. అందువలననే రోజూ చెప్తున్నాను. చెక్ (పరిశీలన), చేసుకోవడం అంటే ఛేంజ్ అంటే (పరివర్తన) అవ్వటం.

**సర్వశ్రేష్ఠ వ్యాపారస్తులకు, సదా సర్వఖజానాలను సమయ ప్రమాణంగా కార్యంలో ఉపయోగించే విశాలబుద్ధి పిల్లలకు, సదా స్వయం మరియు సర్వులకు సంపన్న స్థితిని అనుభవం చేయించి అనుభవీగా తయారు చేసేటటువంటి అనుభవం యొక్క అధికారం కల్గిన పిల్లలకు సర్వశక్తివంతుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంగమయుగి బ్రాహ్మణ జీవితం యొక్క మూడు విశేషతలు ....14-12-87

**సేవలో తన యొక్క సహాయకారులు అయిన పిల్లలకు వరదాని సమయం యొక్క విశేషతలు చెప్తూ బుద్ధిమంతులకు బుద్ధిమంతుడు అయిన బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు బాప్‌దాదా సదా వెంట ఉండేవారు, సదా సహయోగులై, సేవలో సహాయకారులై సేవ చేసేవారు మరియు వెంట వెళ్ళే తన యొక్క శ్రేష్ఠ పిల్లలను చూసి హర్షిస్తున్నారు. వెంట ఉండేవారు అంటే సహజ మరియు స్వతహా యోగి ఆత్మలు. సదా సేవలో సహాయకారులై నడిచేవారు అంటే జ్ఞాని ఆత్మలు, సత్యమైన సేవాధారులు. వెంట వెళ్ళేవారు అంటే సమాన మరియు సంపన్న కర్మాతీత ఆత్మలు. బాప్‌దాదా పిల్లలందరు ఈ మూడు విశేషతలతో ఎంత వరకు సంపూర్ణంగా అయ్యారు అని పిల్లలందరిలో ఈ మూడు విశేషతలను చూస్తున్నారు. సంగమయుగి శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితం యొక్క ఈ మూడు విశేషతలూ అవసరమే. జ్ఞాని ఆత్మ, యోగి ఆత్మ, బాబా సమాన కర్మాతీత ఆత్మ - ఈ మూడింటిలో ఒకవేళ ఒక విశేషత అయినా లోపం ఉండటం అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతల యొక్క అనుభవీగా కాకపోవటం అంటే సంపూర్ణ బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం లేదా ప్రాప్తుల నుండి వంచితంగా ఉండిపోవటం. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరికీ సంపూర్ణ వరదానాన్ని ఇస్తారు. శక్తిననుసరించి యోగి అవ్వండి, శక్తిననుసరించి జ్ఞాని అవ్వండి అనే వరదానాన్ని ఇవ్వరు. సంగమయుగం అంటే కల్పమంతటిలో విశేష యుగం అందువలన ఈ యుగాన్ని అంటే సమయాన్ని కూడా వరదాని సమయం అని అంటారు; ఎందుకంటే వరదాత అయిన తండ్రి వరదానాలను పంచేటందుకు ఈ సమయంలోనే వస్తారు. వరదాత వచ్చిన కారణంగా సమయం కూడా వరదాని అయిపోయింది.

Created by Universal Document Converter

కదా! ఎవరైతే స్వయం మనన శక్తి ద్వారా ధనాన్ని పెంచుకుంటారో వారు ఇతరులను కూడా ముందుకి తీసుకువెళ్తారు.మననశక్తి అంటే ధనాన్ని పెంచుకోవటం. ధనం యొక్క సంతోషాన్ని, ధనం యొక్క సుఖాన్ని అనుభవం చేసుకోవటం. అర్ధమైందా? మనన శక్తి యొక్క గొప్పతనం చాలా ఉంది. మొదట కొన్ని సైగలు చేసాను.ఇంకా మననశక్తి యొక్క విశేషత ఇక ముందు చెప్తాను.పరిశీలన చేసుకునే పని ఇస్తూ ఉంటాను.మరలా ఫలితం తెలిసిన తర్వాత ఈ విషయం మాకు తెలియదు, మాకు బాబా చెప్ప లేదు అని అనద్దు.అందువలననే రోజూ చెప్తున్నాను. చెక్ (పరిశీలన), చేసుకోవడం అంటే ఛేంజ్ అంటే (పరివర్తన) అవ్వటం.

**సర్వశ్రేష్ట వ్యాపాంస్తులకు, సదా సర్వఖజానాలను సమయ ప్రమాణంగా కార్యంలో ఉపయోగించే విశాలబుద్ధి పిల్లలకు, సదా స్వయం మరియు సర్వులకు సంపన్న స్థితిని అనుభవం చేయించి అనుభవీగా తయారు చేసేటటువంటి అనుభవం యొక్క అధికారం కల్గిన పిల్లలకు సర్వశక్తివంతుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంగమయుగి బ్రాహ్మణ జీవితం యొక్క మూడు విశేషతలు ....14-12-87

**సేవలో తన యొక్క సహాయకారులు అయిన పిల్లలకు వరదాని సమయం యొక్క విశేషతలు చెప్తూ బుద్ధిమంతులకు బుద్ధిమంతుడు అయిన బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు బాప్‌దాదా సదా వెంట ఉండేవారు, సదా సహయోగులై, సేవలో సహాయకారులై సేవ చేసేవారు మరియు వెంట వెళ్ళే తన యొక్క శ్రేష్ట పిల్లలను చూసి హర్షిస్తున్నారు. వెంట ఉండేవారు అంటే సహజ మరియు స్వతహా యోగి ఆత్మలు. సదా సేవలో సహాయకారులై నడిచేవారు అంటే జ్ఞాని ఆత్మలు, సత్యమైన సేవాధారులు. వెంట వెళ్ళేవారు అంటే సమాన మరియు సంపన్న కర్మాతీత ఆత్మలు. బాప్‌దాదా పిల్లలందరు ఈ మూడు విశేషతలతో ఎంత వరకు సంపూర్ణంగా అయ్యారు అని పిల్లలందరిలో ఈ మూడు విశేషతలను చూస్తున్నారు. సంగమయుగి శ్రేష్ట బ్రాహ్మణ జీవితం యొక్క ఈ మూడు విశేషతలూ అవసరమే. జ్ఞాని ఆత్మ, యోగి ఆత్మ, బాబా సమాన కర్మాతీత ఆత్మ - ఈ మూడింటిలో ఒకవేళ ఒక విశేషత అయినా లోపం ఉండటం అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతల యొక్క అనుభవీగా కాకపోవటం అంటే సంపూర్ణ బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం లేదా ప్రాప్తుల నుండి వంచితంగా ఉండిపోవటం. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరికీ సంపూర్ణ వరదానాన్ని ఇస్తారు. శక్తిననుసరించి యోగి అవ్వండి, శక్తిననుసరించి జ్ఞాని అవ్వండి అనే వరదానాన్ని ఇవ్వరు. సంగమయుగం అంటే కల్పమంతటిలో విశేష యుగం అందువలన ఈ యుగాన్ని అంటే సమయాన్ని కూడా వరదాని సమయం అని అంటారు; ఎందుకంటే వరదాత అయిన తండ్రి వరదానాలను పంచేటందుకు ఈ సమయంలోనే వస్తారు. వరదాత వచ్చిన కారణంగా సమయం కూడా వరదాని అయిపోయింది.

Created by Universal Document Converter

ఈ సమయానికి ఈ వరదానం ఉంది. సర్వ ప్రాప్తులలో కూడా సంపూర్ణ ప్రాప్తుల యొక్క సమయం ఇదే. సంపూర్ణ స్థితిని ప్రాప్తింప చేసుకునే వరదాని సమయం ఇదే. కల్పమంతటిలో కర్మానుసారంగా ప్రాలబ్దాన్ని ప్రాప్తింప చేసుకుంటారు కానీ ఈ వరదాని సమయంలో మీరు ఒక అడుగు వేసి కర్మ చేస్తారు మరియు బాబా నుండి  కోటానుకోట్ల రెట్లు సహాయం సహజంగా ప్రాప్తిస్తుంది. సత్యయుగంలో ఒకటికి కోటానుకోట్ల రెట్లు ప్రాప్తి ఉండదు; ఇప్పుడు ప్రాప్తింప చేసుకున్నదే ప్రాలబ్ధం రూపంలో పొందడానికి అధికారులు అవుతారు. ప్రాప్తి సమయం ఇప్పుడే. అక్కడ అయితే జమ చేసుకున్నది తింటారు కానీ జమ చేసుకోరు. జమ చేసుకున్నది తింటూ క్రిందకి వచ్చేస్తూ ఉంటారు. కళలు తక్కువ అయిపోతూ ఉంటాయి. ఒక యుగం పూర్తి అయితే 16 కళల నుడి 14 కళలు అయిపోతాయి. 16 కళాసంపూర్ణులుగా అయ్యి సంపూర్ణ ప్రాప్తిని పొందే సమయం ఏది? దానిని ప్రాప్తించుకునే సమయం ఈ సంగమయుగమే. ఈ సమయంలో బాబా విశాల హృదయంతో సర్వ ప్రాప్తుల యొక్క భండారాను వరదానం రూపంలో, వారసత్వం రూపంలో మరియు చదువుకి ఫలస్వరూపంగా ప్రాప్తి రూపంలో మూడు సంబంధాల ద్వారా మూడు రూపాలలో విశేషంగా భండారాన్ని అంతా తెరిచి పిల్లల ముందు ఉంచుతున్నారు. ఎంతయో అంత అనే లెక్క పెట్టడం లేదు. ఒకటికి కోటానుకోట్లు అనేది లెక్క, మీరు పురుషార్ధం ఎంత చేశారో అంత ప్రాలబ్ధం అని అనటం లేదు. దయాహృదయులై, దాత, విధాత, సర్వ సంబంధీ అయ్యి స్వయం కూడా ప్రతి సెకను సహాయకారి అవుతున్నారు. ఒక సెకను యొక్క ధైర్యానికి అనేక సంవత్సరాలుగా శ్రమ చేసినంత సహాయాన్ని ఇచ్చి సదా సహయోగి అవుతున్నారు. ఎందుకంటే బాబాకి తెలుసు – అనేక జన్మలుగా భ్రమించిన నిర్బల ఆత్మలు, అలసి ఉన్నారు. అందువలన ఇంతగా సహాయాన్ని ఇస్తున్నారు, సహాయకారి అవుతున్నారు.

అన్ని రకాల బరువులను బాబాకి ఇచ్చేయండి అని స్వయం అవకాశాన్ని ఇస్తున్నారు. భారం మోసే అవకాశాన్ని అడుగుతున్నారు. భాగ్యవిధాత అయ్యి జ్ఞాన సాగరులుగా తయారు చేసి, శ్రేష్ట కర్మల జ్ఞానాన్ని స్పష్టంగా తెలియజేసి; భాగ్యరేఖను ఎంత పెద్దగా గీసుకోవాలనుకుంటే అంతగా గీస్కోండి అని భాగ్యరేఖను గీసుకునే కలాన్ని మీ చేతికే ఇస్తున్నారు. తెరిచిఉన్న ఖజానాల యొక్క తాళంచెవిని మీ చేతికే ఇచ్చారు మరియు తాళంచెవి కూడా ఎంత సహజ మైనది! ఒకవేళ మధ్యలో మాయా తుఫానులు వచ్చినా కానీ ఛత్రఛ్ఛాయగా అయ్యి సదా మిమ్మల్ని రక్షిస్తున్నారు కూడా. ఛత్రఛ్ఛాయ ఉంటే తుఫాను ఏమి చేయగలదు! అదేవిధంగా సేవాధారిగా కూడా తయారు చేస్తున్నారు కానీ తన తెలివైన బుద్ధితో వారికి ప్రేరణ కూడా ఇస్తారు. దీని ద్వారా పేరు పిల్లలకు వస్తుంది, బాబా పని సహజంగా అయిపోతుంది. ఎంత గారాభంగా మరియు ప్రేమతో పాలన చేస్తున్నారంటే మిమ్మల్ని సదా అనేక ఊయలలో ఊపుతూ ఉంటారు. పాదం క్రింద పెట్టనివ్వరు. ఒకొక్కసారి సంతోషం అనే ఊయలలో, ఒకొక్కసారి సుఖం అనే ఊయలలో, ఒకొక్కసారి బాబా ఒడి అనే ఊయలలో, ఆనందం, ప్రేమ, శాంతి యొక్క ఊయలలో ఊపుతూ ఉంటారు. ఊయల ఊగటం అంటే మజా జరుపుకోవటం. ఈ సర్వ ప్రాప్తులు ఈ వరదాని సమయం యొక్క విశేషత. ఈ సమయంలో బాబా వరదాత, విధాత కనుక; తండ్రి మరియు సర్వ సంబంధాలు నిలుపుకుంటారు కనుక దయాహృదయుడు. ఒకటికి కోటానుకోట్లు ఇచ్చే విధి ఈ సమయంలోనే. కానీ అంతిమంలో కర్మలఖాతాను పూర్తి చేసే తన సహాయోగిని ఉపయోగిస్తారు. ఆ సహాయోగి ఎవరు? తెలుసు

Created by Universal Document Converter

కదా? అప్పుడు ఒకటి కోటానుకోట్లు అనే లెక్క సమాప్తం అయిపోతుంది. ఇప్పుడు దయాహృదయుడు కానీ తర్వాత లెక్కలఖాతా మొదలవుతుంది. ఈ సమయంలో అయితే పిల్లల్ని క్షమిస్తున్నారు కూడా; కఠిన పొరపాటుని కూడా క్షమించి మరింత సహాయకారి అయ్యి ముందుకి ఎగిరింప చేస్తున్నారు. మనస్పూర్వకంగా పశ్చాత్తాప పడటమే క్షమించటం. ప్రజలు క్షమించమని అడిగినట్లుగా అడిగే విధానం ఇక్కడ ఉండదు. తప్పుని తప్పుగా అనుభవం చేసుకోవడమే క్షమించటం, ఇక్కడ ఇదే విధి. కనుక మనస్సుతో అనుభవం చేసుకోవాలే కానీ ఎవరో చెప్పటం ద్వారా లేదా ఆ సమయానికి ఏదో దాటేయాలనే లక్ష్యంతో క్షమించమని అడిగితే అది అంగీకరించబడదు. కొంతమంది పిల్లలు చతురంగా కూడా ఉంటున్నారు. వాతావరణాన్ని చూసి అంటారు – ఇప్పటికి తప్పుని ఒప్పుకోండి, క్షమించ మనండి తర్వాత చూద్దాం అని. కానీ బాబా కూడా జ్ఞాన సాగరుడు, బాబాకి అన్నీ తెలుసు కనుక నవ్వుతూ వారిని వదిలేస్తున్నారు కానీ క్షమించటం లేదు. ఎందుకంటే విధి లేకుండా సిద్ధి లభించదు. ఒక అడుగు వేయటం అనేది విధి అయితే కోటానుకోట్ల అడుగులు అనేది సిద్ధి. కానీ ఆ ఒక అడుగు వేసే విధి యదార్ధంగా ఉండాలి కదా! ఇలా ఈ సమయం యొక్క విశేషతలు ఎన్ని ఉన్నాయి మరియు ఇది వరదాని సమయం ఎలాగో చెప్పాను.

ఇటువంటి వరదాని సమయంలో కూడా వరదానం తీసుకోకపోతే ఏ సమయంలో తీసుకుంటారు? సమయం సమాప్తి అయ్యిందంటే సమయానుసారం ఈ సమయానికి ఉన్న విశేషతలు కూడా సమాప్తి అయిపోతాయి. అందువలన ఏది చేయాలంటే అది, ఏది తీసుకోవాలంటే అది ఇప్పుడే వరదానం రూపంలో మరియు బాబా సహాయం చేసే సమయంలోనే చేసేయండి లేదా తయారుచేసుకోండి. ఆ తర్వాత ఈ వజ్రతుల్య అవకాశం లభించదు. ఈ సమయం యొక్క విశేషతలు విన్నారు. సమయం యొక్క ఈ విశేషతల ఆధారంగా బ్రాహ్మణ జీవితం యొక్క మూడు విశేషతలు ఏవైతే చెప్పానో వాటిలో సంపూర్ణంగా అవ్వండి. మీ యొక్క విశేష సూక్తి కూడా ఏమిటంటే యోగి భవ! పవిత్ర భవ! – జ్ఞాని భవ! కర్మాతీత భవ! బాబా వెంట వెళ్ళాలంటే సదా వెంట ఉండేవారే వెంట వెళ్ళగలరు. వెంట ఉండని వారు వెంట ఎలా వెళ్తారు? వెంట వెళ్ళడానికి సమయానికి తయారు కాలేరు. ఎందుకంటే బాబా సమానంగా అవ్వటం అంటే తయారవ్వటం. సమానతయే చేతిలో చేయి వేయటం లేదా తోడుగా ఉండటం. స్థూల శరీరమే లేదు ఇక స్థూల చేయి ఎలా ఉంటుంది? ఆత్మ వెళ్తుంది కదా! సమానతయే బాబా చేయి మరియు తోడు. లేకపోతే ఏమవుతుంది? ముందు వెళ్ళేవారిని చూస్తూ వెనుక ఉండిపోతారు. వెనుక వచ్చేవారిని తోడు అని అనరు కదా. తోడు అయిన వారు వెంట నడుస్తారు. చాలాకాలంగా తోడుగా ఉండాలి, తోడు అయ్యి సహయోగి అవ్వాలి చాలాకాలం యొక్క ఈ సంస్కారమే బాబాకి తోడుగా చేసి వెంట తీసుకువెళ్తుంది. ఇప్పుడు కూడా తోడు ఉండటం లేదు అంటే ఇంకా దూరంగా ఉన్నట్లే. దూరంగా ఉండే సంస్కారం వెంట వెళ్ళవలసిన సమయంలో కూడా దూరాన్ని అనుభవం చేయిస్తుంది. అందువలన ఇప్పటి నుండి మూడు విశేషతలను పరిశీలించుకోండి. సదా తోడుగా ఉండండి. సదా బాబా తోడుగా సేవ చేయండి. చేయించేవారు బాబా, నిమిత్తంగా చేసేది నేను. అప్పుడు ఎప్పుడూ కూడా సేవ అలజడిలోకి తీసుకురాదు. ఒంటరిగా భావిస్తే నేను – నేను అనే భావం వచ్చేస్తుంది. అప్పుడు మాయా పిల్లి మ్యావ్, మ్యావ్ అంటూ వస్తుంది. మీరేమో నేను నేను (మై మై) అంటారు అప్పుడు మాయ నేను వస్తాను, నేను వస్తాను (మై ఆవూ, మై ఆవూ) అంటుంది.

Created by Universal Document Converter

మాయను పిల్లి అంటారు కదా! బాబా తోడుగా సేవ చేయండి. కర్మాతీతంగా అయ్యే పరిభాష కూడా చాలా గుహ్యం, అది తర్వాత చెప్తాను. ఈరోజు కేవలం ఈ మూడు విషయాలను పరిశీలించుకోవాలి. సమయం యొక్క విశేషతల లాభాన్ని ఎంత వరకు పొందాను? అని పరిశీలించుకోండి. ఎందుకంటే సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవటం అంటే గొప్పగా తయారవ్వటం. స్వయాన్ని తెలుసుకోవటం మరియు బాబాని తెలుసుకోవటం ఎంత గొప్పతనమో అదేవిధంగా సమయాన్ని తెలుసుకోవటం కూడా అవసరం. ఏమి చేయాలో అర్థమైందా? ఫలితాన్ని బాప్‌దాదా చెప్పే ముందుగా మీ ఫలితాన్ని ముందు మీరే చూస్కోండి. ఎందుకంటే బాప్‌దాదా ఫలితాలను ప్రకటిస్తే అది విని బాబా చెప్పేశారు కదా ఇక ఇప్పుడు చేసేది ఏమి ఉంది, ఎలా ఉన్నానో అలాగే చాలు అని అనుకుంటారు. అందువలన ఫలితాన్ని పరిశీలించుకోండి, పరిశీలించుకోండి అని బాప్‌దాదా మరలా చెప్తున్నారు. పరోక్షంగా ఫలితాన్ని చెప్పేసినట్లే; ఎందుకంటే ఫలితం చెప్తాను అని ఇంతకు ముందే చెప్పాను మరియు సమయం ఇచ్చాను కూడా. ఒకసారి 6 నెలలు, ఒకసారి సంవత్సరం ఇచ్చాను. 6 నెలలు పూర్తి అయిపోయినవి కానీ బాబా ఏమీ చెప్పలేదు ఏమిటి అని కొందరు అనుకుంటున్నారు. ఎందుకు చెప్పలేదంటే చెప్పాను కదా – కొద్ది సమయం బాబా ఇంకా దయాహృదయుడు. వరదాని సమయం ఇంకా ఉంది. చిత్రగుప్తుడు ఇప్పుడు గుప్తంగా ఉన్నాడు తర్వాత ప్రత్యక్షమవుతాడు. అందువలన బాబాకి దయ వస్తుంది – పిల్లలు కదా పోనీలే మరో సంవత్సరం ఇద్దాం అని అనుకుంటున్నారు. బాబా కావాలనుకుంటే చేయలేనిది ఏముంది? అందరి యొక్క ఒకొక్క విషయాన్ని ప్రకటించగలరు. కొందరు బాబాని బోళానాథునిగా భావిస్తున్నారు. అందువలన కొంతమంది పిల్లలు ఇప్పుడు కూడా బాబాని భోళాగా చేసేస్తున్నారు. బాబా బోళానాథుడే కానీ మహాకాలుడు కూడా. ఇప్పుడు ఆ రూపాన్ని పిల్లలకు చూపించటం లేదు, చూపిస్తే ఎదురుగా నిలబడలేరు. అందువలన బాబాకి అన్నీ తెలిసినా కానీ బోళానాథునిగా అవుతున్నారు, ఏమీ తెలియనివారిగా అవుతున్నారు. ఎందుకు? పిల్లలను సంపూర్ణంగా తయారు చేసేటందుకు. అర్థమైందా? బాబా ఈ దృశ్యాలన్నింటినీ చూసి నవ్వుకుంటూ ఉంటారు. ఏమేమి ఆటలు ఆడుతున్నారో అన్నీ చూస్తూ ఉంటారు. అందువలన బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతలను స్వయంలో పరిశీలించుకోండి మరియు స్వయాన్ని సంపన్నంగా తయారుచేస్కోండి. మంచిది.

నలువైపుల ఉన్న యోగి ఆత్మలకు, జ్ఞాని ఆత్మలకు, బాబా సమాన కర్మాతీత ఆత్మలకు, సదా స్వయం యొక్క మరియు సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని గొప్పగా తయారయ్యే మహానాత్మలకు, సదా బాబా యొక్క సర్వసంబంధాల మరియు ప్రాప్తి యొక్క లాభాన్ని తీసుకునే తెలివైనవారికి, విశాల బుద్ధి, స్వచ్ఛ బుద్ధి గల సదా పావన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# కర్మాతీతస్థితి యొక్క గుహ్య పరిభాష..... 18-12-87

**కర్మబంధన యొక్క త్రాళ్ళు నుండి ముక్తి అయ్యి కర్మాతీతస్థితికి సమీపంగా వెళ్ళే యుక్తులు చెప్తూ విదేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు విదేహి బాప్‌దాదా విదేహి స్థితిలో స్థితులైన తన యొక్క శ్రేష్టమైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ విదేహిగా అయ్యే లేదా కర్మాతీతంగా అయ్యే శ్రేష్టలక్ష్యం పెట్టుకుని సంపూర్ణ స్థితికి సమీపంగా వస్తుంది. కనుక ఈ రోజు బాప్‌దాదా పిల్లల యొక్క కర్మాతీత, విదేహిస్థితి యొక్క సమీపత చూస్తున్నారు.ఎవరెవరు ఎంత సమీపంగా చేరుకున్నారు? బ్రహ్మాబాబాని ఎంతగా అనుసరించారు లేదా ఎంతగా అనుసరిస్తున్నారు? అని. అందరి లక్ష్యం అయితే బాబాకి సమీపంగా మరియు సమానంగా అవ్వాలి అని ఉంది. కానీ ప్రత్యక్షరూపంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు.ఈ దేహంలో ఉంటూ విదేహి అంటే కర్మాతీతంగా అయ్యే ఉదాహరణ సాకారంలో బ్రహ్మాబాబాలో చూసారు.కర్మాతీతంగా అవ్వడానికి ఏ విశేషత ఉండాలి? ఎప్పటివరకు ఈ దేహం ఉంటుందో, కర్మేంద్రియాలతో ఈ కర్మక్షేత్రంలో ఎంత వరకు పాత్ర అభినయిస్తారో అప్పటివరకు కర్మ చేయకుండా సెకను కూడా ఉండలేరు. కర్మాతీతం అంటే కర్మ చేస్తూ కర్మ బంధనకి అతీతంగా ఉండటం.

1. బంధన మరియు 2. సంబంధం. కర్మేంద్రియాల ద్వారా కర్మసంబంధంలోకి రావటమనేది వేరే విషయం, కానీ కర్మ బంధనలో బంధించబడటం అనేది వేరే విషయం. కర్మబంధన అనేది కర్మ యొక్క హద్దు యొక్క ఫలితానికి వశీభూతం చేస్తుంది. వశీభూతం అంటే ఏదోక దాని యొక్క వంశంలోకి వచ్చేస్తారు. వశమైపోయినవారు భూతంలా భ్రమించేవారిగా అవుతారు. ఏవిధంగా అయితే అశుద్ధ ఆత్మ భూతంగా అయ్యి ప్రవేశిస్తే మనుష్యాత్మల పరిస్థితి ఎలా ఉంటుంది? పరవశం అయ్యి భ్రమిస్తూ ఉంటారు. అదేవిధంగా కర్మకి వశీభూతం అంటే కర్మ యొక్క వినాశీఫలితం యొక్క కోరికకు వశీభూతం అయితే కర్మబంధనలో బంధించబడి బుద్ధి ద్వారా భ్రమిస్తూ ఉంటారు. దీనినే కర్మబంధన అంటారు కర్మబంధనలో చిక్కుకున్నవారు స్వయం అలజడి అవుతూ ఉంటారు మరియు ఇతరులని కూడా అలజడి చేస్తారు. కర్మాతీతం అంటే కర్మకి వశం అయ్యేవారు కాదు కానీ యజమాని అయ్యి, అధికారి అయ్యి, కర్మేంద్రియాల సంబంధంలోకి వస్తారు. వినాశీ కోరికకు అతీతం అయ్యి కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయిస్తారు. ఆత్మ యజమాని కర్మకి ఆధీనం అవ్వదు కానీ అధికారి అయ్యి కర్మ చేయిస్తుంది. కర్మేంద్రియాలు ఆకర్షితం చేస్తున్నాయి అంటే కర్మకి వశీభూతం అవుతున్నారు, ఆధీనం అవుతున్నారు, బంధనలో బంధిస్తున్నాయి. కర్మాతీతస్థితి అంటే వీటికి అతీతంగా ఉండటం. కళ్ళు పని చూడటం కానీ చూసే పని చేసేవారు ఎవరు? కళ్ళు పనిచేసేవి, మరియు ఆత్మ పని చేయించేది. చేయించే ఆత్మ, చేసే కర్మేంద్రియాలకి వశం అవ్వడాన్నే కర్మబంధన అంటారు. చేయించేవారిగా అయ్యి కర్మ చేయించండి, దీనినే కర్మసంబంధంలోకి రావటం అంటారు.కర్మాతీత ఆత్మ సంబంధంలోకి వస్తుంది కానీ బంధనలో ఉండదు. అప్పుడప్పుడు అంటారు కదా, మాట్లాడాలనుకోలేదు కానీ మాట్లాడేసాము, చేయాలనుకోలేదు కానీ చేసేసాము అని. అటువంటి ఆత్మనే కర్మబంధనకి వశీభూతం అయిన ఆత్మ అని అంటారు. అటువంటి ఆత్మను కర్మాతీతస్థితికి సమీపమైన ఆత్మ అని అంటారా? లేదా

Created by Universal Document Converter

దూరంగా ఉన్న ఆత్మ అంటారా? కర్మాతీతం అంటే దేహం, దేహసంబంధాలు, దేహపదార్ధాలు లౌకికం మరియు అలౌకికం రెండు సంబంధాల బంధనాలకు అతీతంగా ఉండటం. అనటానికి దేహసంబంధం, దేహసంబంధీకుల సంబంధం అని అంటారు, ఇవి సంబంధాలే కానీ దేహానికి, దేహసంబంధాలకు ఆధీనం అయితే ఆ సంబంధం కూడా బంధనగా అయిపోతుంది. సంబంధం అనే మాట అతీతమైన మరియు ప్రియమైన స్థితిని అనుభవం చేయించేది. ఈరోజుల్లో సర్వాత్మల సంబంధం బంధనరూపంలో మారిపోయింది. సంబంధం ఎప్పుడైతే బంధన రూపంలో మారిపోతుందో అది స్వయాన్ని ఏదోక రూపంతో అలజడి చేస్తూ ఉంటుంది, దు:ఖం యొక్క అలను అనుభవం చేయిస్తుంది మరియు ఉదాశీనతను అనుభవం చేయిస్తుంది. వినాశీప్రాప్తులు ఉన్నప్పటికీ అల్పకాలికంగా ఆ ప్రాప్తుల యొక్క సుఖాన్ని అనుభవం చేసుకుంటారు. సుఖంతో పాటు వెనువెంట ఇప్పుడిప్పుడే ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవం అవుతుంది, మరలా ఇప్పుడిప్పుడే ఆ ప్రాప్తులు ఉన్నప్పటికీ అప్రాప్తి స్థితిని అనుభవం చేసుకుంటారు. నిండుగా ఉన్నప్పటికీ కూడా ఖాళీగా అనుభవం చేసుకుంటారు. అన్నీ ఉన్నప్పటికీ కూడా ఇంకా ఏదో కావాలి అనే అనుభూతిని చేసుకుంటూ ఉంటారు. ఎక్కడైతే కావాలి, కావాలి అనేది ఉంటుందో అక్కడ ఎప్పుడు కూడా సంతుష్టంగా ఉండలేరు. మనస్సుతో రాజీగా, తనువుతో రాజీగా మరియు ఇతరులతో కూడా సదా రాజీగా ఉండ లేరు.స్వయం ఏదోక విషయంలో స్వయంతో కోపంలోకి వచ్చి అవసరం లేనప్పటికీ ఇతరులతో కోపగించుకుంటూ ఉంటారు.ఎందుకంటే కోపంలోకి రావటం అంటే రహస్యాన్ని తెలుసుకోలేకపోవటం.అధికారి అయ్యి కర్మేంద్రియాలతో కర్మ చేసే రహస్యం అర్ధం చేసుకోలేదు. కర్మాతీతస్థితిలో ఉన్నవారు ఎప్పుడూ కోపంలోకి రారు ఎందుకంటే వారు కర్మసంబంధం మరియు కర్మబంధన యొక్క రహస్యాన్ని తెలుసుకుంటారు. కర్మ చేయండి కానీ వశీభూతం అయ్యి కాదు, అధికారిగా, యజమాని అయ్యి చేయండి. కర్మాతీతం అంటే మీ వెనుకటి కర్మలఖాతా యొక్క బంధన నుండి కూడా ముక్తి అవ్వాలి. వెనుకటి కర్మలఖాతాకి ఫలస్వరూపంగా తనువుకి రోగం వచ్చినా, మనస్సు యొక్క సంస్కారాలు ఇతర్మాల సంస్కారాలతో కలవకపోయినా కానీ కర్మాతీతంగా ఉంటుంది. కర్మభోగానికి వశం కాకుండా యజమాని అయ్యి పూర్తి చేసుకుంటారు. కర్మయోగి అయ్యి కర్మభోగాన్ని పూర్తి చేసుకోవటం ఇదే కర్మాతీతస్థితికి గుర్తు. యోగం ద్వారా కర్మభోగాన్ని నవ్వుతూ శూలం నుండి ముల్లుగా చేసుకుని భస్మం చేసుకోవాలి అంటే కర్మభోగాన్ని సమాప్తి చేసుకోవాలి. వ్యాధి రూపంగా కాకూడదు.ఎవరైతే వ్యాధి రూపంగా అవుతారో వారు వ్యాధిని వర్ణన చేస్తూ ఉంటారు మనస్సులో కూడా వర్ణన చేస్తారు మరియు నోటితో కూడా వర్ణన చేస్తూ ఉంటారు.రెండవ విషయం, వారు వ్యాధిరూపంగా అయిన కారణంగా స్వయం కూడా అలజడి అవుతారు మరియు ఇతరులని కూడా అలజడి చేస్తారు. వీరు అరుస్తూ ఉంటారు మరియు కర్మాతీత స్థితిలో ఉండేవారు ఒకొక్కరు చిన్న బాధ అయినా కానీ ఎక్కువ అరుస్తారు, ఒకొక్కరు పెద్ద బాధ అయినా కానీ ఓర్చుకుంటారు. కర్మాతీతస్థితిలో ఉండేవారు దేహానికి యజమానిగా ఉన్న కారణంగా కర్మభోగం ఉనప్పటికీ కూడా అతీతంగా ఉండే అభ్యాసిగా ఉంటారు. మధ్యమధ్యలో అశరీరీస్థితి యొక్క అనుభవం జబ్బుకి అతీతంగా చేస్తుంది. ఏవిధంగా అయితే సైన్స్ సాధనాల ద్వారా మత్తు ఇంజక్షన్ చేసి మూర్ఛితులుగా చేస్తారు కదా అప్పుడు రోగం ఉన్నప్పటికీ మర్చిపోతారు. మందు యొక్క నషా ఉన్న కారణంగా రోగం అనుభవం

Created by Universal Document Converter

అవ్వదు. కర్మాతీత స్థితిలో ఉండేవారు అశరీరీ అభ్యాసిగా ఉన్న కారణంగా మధ్యమధ్యలో ఈ ఆత్మిక ఇంజెక్షన్ చేసుకుంటారు. అందువలనే శూలం ముల్లు వలె అనుభవం అవుతుంది. మరొక విషయం ఏమిటంటే - తండ్రిని అనుసరించే వారిగా ఉన్న కారణంగా, విశేష అజ్ఞాకారి అయినందువలన ప్రత్యక్షఫలంగా బాబా నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి 1. అశరీరీ అయ్యే అభ్యాసం 2. ఆజ్ఞాకారి అయినదానికి ప్రత్యక్షఫలంగా బాబా యొక్క ఆశీర్వాదాలు, రోగాన్ని అంటే కర్మభోగాన్ని కూడా శూలం నుండి ముల్లుగా చేస్తాయి. కర్మాతీత శ్రేష్ట ఆత్మ కర్మభోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలోకి మార్చుకుంటుంది.ఇలా అనుభవం చేసుకుంటున్నారా లేదా పెద్ద విషయంగా భావిస్తున్నారా? సహజమా లేక కష్టమా? చిన్న దానిని పెద్ద విషయంగా చేయటం లేక పెద్ద దానిని చిన్నదానిగా చేయటం - ఇది మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. అలజడి అవ్వటం లేదా అధికారి స్థితి యొక్క గౌరవంలో ఉండటం - ఇది మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఏమయ్యింది అనుకోవటమైనా లేదా ఏది జరిగినా మంచిదే అని అనటం కూడా మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఈ నిశ్చయం చెడుని కూడా మంచిగా మారుస్తుంది. ఎందుకంటే కర్మలఖాతా పూర్తి అవుతున్న కారణంగా మరియు సమయ ప్రమాణంగా డ్రామానుసారంగా పరీక్షలు వస్తున్న కారణంగా, కొన్ని విషయాలు మంచిరూపంలో ఎదురుగా వస్తాయి. మరియు కొన్ని విషయాలు మంచివే అయినప్పటికీ బయటికి నష్టం కలిగించే రూపంలో ఉంటాయి.ఇటువంటి విషయాలు చాలా వస్తాయి. ఇప్పటివరకు ఈ రూపాలతో చాలా విషయాలు వస్తూ ఉన్నాయి మరియు వస్తుంటాయి కూడా కానీ ఆ నష్టం యొక్క పరదా లోపల లాభం దాగి ఉంటుంది. బయటికి ఆ పరదా నష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ కొద్ది సమయం ధైర్యంతో, సహనశీలత స్థితిలో, అంతర్ముఖి అయ్యి చూస్తే బయట పరదా లోపల దాగి ఉన్న లాభమే మీకు కనిపిస్తుంది. పైది చూస్తున్నప్పటికీ కనిపించదు. హోలీ హంసలు కదా? హంస ఎలా అయితే రాళ్ళు మరియు రత్నాలను వేరు చేస్తుందో అదేవిధంగా హోలీహంసలైన మీరు నష్టంలో ఉన్న లాభాన్ని తీసుకుంటారు, నష్టం మధ్యలో కూడా లాభాన్ని వెతుకుతారు.అర్ధమైందా? తొందరగా భయపడి పోతున్నారు కదా! దీని ద్వారా ఏమౌతుంది? ఏదైతే మంచిగా ఆలోచించాలను కుంటున్నారో అది కూడా భయపడిన కారణంగా మారిపోతుంది. కనుక భయపడకండి. కర్మని చూసి కర్మబంధనలో చిక్కుకోకండి. ఏమౌతుంది, ఏవిధంగా అవుతుంది, ఇలా అవ్వకూడదు,నాకే ఎందుకు అవుతుంది, నా భాగ్యం ఇంతేనేమో, ఈ త్రాడులతో బంధించుకుంటూ వెళ్ళిపోతున్నారు. ఆ ఈ సంకల్పాలే త్రాడులు. అందువలనే కర్మబంధనలోకి వచ్చేస్తున్నారు. వ్యర్ధసంకల్పాలే కర్మబంధన యొక్క సూక్ష్మత్రాళ్ళు. కర్మాతీత ఆత్మ ఏది జరిగినా మంచిదే, నేను కూడా మంచి వాడిని, బాబా కూడా మంచివాడు, డ్రామా కూడా మంచిది అంటుంది. ఇది బంధనాలు త్రెంచడానికి కత్తెర వలె పని చేస్తుంది. బంధనాలు తెగిపోతే కర్మాతీతంగా అయిపోతారు కదా! కళ్యాణకారి బాబా యొక్క సంతానం అయిన కారణంగా సంగమయుగంలో ప్రతి సెకను కళ్యాణకారియే. ప్రతి సెకను కళ్యాణం చేయడమే మీ వ్యాపారం. సేవయే కళ్యాణం చేయడం. బ్రాహ్మణుల వ్యాపారమే - విశ్వపరివర్తన, విశ్వకళ్యాణి. ఆ విధమైన నిశ్చయబుద్ధి ఆత్మ కొరకు ప్రతి ఘడియ కళ్యాణం నిశ్చితమై ఉంది. అర్ధమైందా? ఇప్పుడైతే కర్మాతీతస్థితి యొక్క పరిభాష చాలా ఉంది. కర్మలగతి ఎంత గుహ్యమైనదో అదేవిధంగా కర్మాతీతస్థితి యొక్క పరిభాష కూడా చాలా గొప్పది. మరియు కర్మాతీతంగా

Created by Universal Document Converter

అవ్వటమనేది తప్పనిసరి. కర్మాతీతంగా అవ్వకుండా వెంట వెళ్ళలేరు. వెంట ఎవరు వెళ్తారు? ఎవరైతే సమానం అవుతారో వారే వెళ్తారు. బ్రహ్మాబాబాను చూసారు కదా, కర్మాతీతస్థితిని ఎలా పొందారు? కర్మాతీతంగా అవ్వటంలో అనుసరించడం అంటే వెంట వెళ్ళడానికి యోగ్యులుగా అవ్వటం. ఈ రోజే ఇంతే చెప్తున్నాను, ఇంత వరకు పరిశీలించుకోండి. తర్వాత మిగిలింది వినిపిస్తాను. మంచిది.

**సర్వ అధికారి స్థితిలో స్థితులయ్యే వారికి, కర్మబంధనను కర్మసంబంధంలోకి మార్చుకునే వారికి, కర్మబోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలో శూలాన్ని ముల్లుగా చేసుకునేవారికి, ప్రతి సెకను కళ్యాణాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా సమీపస్థితిని అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననశక్తి మరియు మగ్నస్థితి ...... 23-12-87

**కిస్‌మిస్ వలె మధురంగా తయారుచేసేటువంటి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి, ప్రతి రోజు సంతోషం యొక్క ఆహారం తినిపించే బాప్‌దాదా మాట్లాడుతున్నారు.**

ఈరోజు డబల్ కిరీటధారి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి బాబా విశేషంగా తన యొక్క డబల్ విదేశీ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా చూస్తున్నారు- నలువైపుల ఉన్న డబల్‌విదేశీ స్నేహి, సహయోగి పిల్లలు సదా ఉత్సాహ, ఉల్లాసాలతో స్నేహం మరియు సేవ రెండింటిలో ముందుకి వెళ్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క ప్రత్యక్షత జెండా ఎగరవేయాలి అనే ఉత్సాహం ఉంది. ప్రతి రోజు ఉత్సాహంతో సంగమయుగం యొక్క ఉత్సవాన్ని అనుభవం చేసుకుంటూ ఎగురుతూ వెళ్తున్నారు. ఎందుకంటే ఎక్కడ ప్రతి సమయం ఉత్సాహం ఉంటుందో, బాప్‌దాదా యొక్క స్మృతి ద్వారా మిలనం యొక్క ఉత్సాహం, సేవ ద్వారా ప్రత్యక్షఫల ప్రాప్తి యొక్క ఉత్సాహం – ఈ రెండు ఉత్సాహాలు ప్రతి సెకను, ప్రతి రోజు ఉత్సవంగా అనుభవం చేయిస్తాయి. ప్రపంచం వారు విశేషంగా ఉత్సవం రోజునే ఉత్సాహాన్ని అనుభవం చేసుకుంటారు కానీ బ్రాహ్మణాత్మలకు సంగమయుగమే ఉత్సవయుగం. ప్రతి రోజు క్రొత్త ఉత్సాహం, ఉల్లాసం స్వతహాగానే అనుభవం అవుతూ ఉంటాయి. అందువలనే సంగమయుగం యొక్క ప్రతి రోజూ సంతోషం యొక్క ఆహారం తింటూ, బాబా ద్వారా లభించిన అనేక ప్రాప్తుల యొక్క గుణాలను పాడుతూ డబల్ లైట్ అయ్యి సదా ఉత్సాహంలో నాట్యం చేస్తూ ఉంటారు.

ఉత్సవంలో ఏమి చేస్తారు? తింటూ ఉంటారు, పాడుతూ ఉంటారు మరియు నాట్యం చేస్తారు. ఇప్పుడు విదేశాల్లో విశేషంగా క్రిస్‌మస్ జరుపుకోవడానికి తయారీలు చేస్తున్నారు. తినటం, పాడటం, బాజాలు మ్రోగించటం, నాట్యం చేయటం – ఇదే చేస్తారు కదా! మరియు అందరూ కలుసుకుంటారు. మీరు ప్రతి రోజు ఏమి చేస్తున్నారు? అమృతవేళ నుండి రాత్రి వరకు ఇదే పని చేస్తున్నారు కదా! సేవ కూడా చేస్తున్నారు, సేవ అంటే జ్ఞానన్పత్యం చేస్తున్నారు. బాప్‌దాదా యొక్క గుణాల యొక్క పాట ఆత్మలకి వినిపిస్తున్నారు! అంటే రోజూ ఉత్సవం జరుపుకుంటున్నారు కదా! సత్యమైన బ్రాహ్మణులు ఈ కార్యం చేయకుండా ఒక రోజు కూడా ఉండరు. సంగమయుగం

Created by Universal Document Converter

అవ్వటమనేది తప్పనిసరి. కర్మాతీతంగా అవ్వకుండా వెంట వెళ్ళలేరు. వెంట ఎవరు వెళ్తారు? ఎవరైతే సమానం అవుతారో వారే వెళ్తారు. బ్రహ్మాబాబాను చూసారు కదా, కర్మాతీతస్థితిని ఎలా పొందారు? కర్మాతీతంగా అవ్వటంలో అనుసరించడం అంటే వెంట వెళ్ళడానికి యోగ్యులుగా అవ్వటం. ఈ రోజే ఇంతే చెప్తున్నాను, ఇంత వరకు పరిశీలించుకోండి. తర్వాత మిగిలింది వినిపిస్తాను. మంచిది.

**సర్వ అధికారి స్థితిలో స్థితులయ్యే వారికి, కర్మబంధనను కర్మసంబంధంలోకి మార్చుకునే వారికి, కర్మబోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలో శూలాన్ని ముల్లుగా చేసుకునేవారికి, ప్రతి సెకను కళ్యాణాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా సమీపస్థితిని అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననశక్తి మరియు మగ్నస్థితి ...... 23-12-87

**కిస్‌మిస్ వలె మధురంగా తయారుచేసేటువంటి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసే టువంటి, ప్రతి రోజు సంతోషం యొక్క ఆహారం తినిపించే బాప్‌దాదా మాట్లాడుతున్నారు.**

ఈరోజు డబల్ కిరీటధారి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి బాబా విశేషంగా తన యొక్క డబల్ విదేశీ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా చూస్తున్నారు- నలువైపుల ఉన్న డబల్‌విదేశీ స్నేహి, సహయోగి పిల్లలు సదా ఉత్సాహ, ఉల్లాసాలతో స్నేహం మరియు సేవ రెండింటిలో ముందుకి వెళ్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క ప్రత్యక్షత జెండా ఎగరవేయాలి అనే ఉత్సాహం ఉంది. ప్రతి రోజు ఉత్సాహంతో సంగమయుగం యొక్క ఉత్సవాన్ని అనుభవం చేసుకుంటూ ఎగురుతూ వెళ్తున్నారు. ఎందుకంటే ఎక్కడ ప్రతి సమయం ఉత్సాహం ఉంటుందో, బాప్‌దాదా యొక్క స్మృతి ద్వారా మిలనం యొక్క ఉత్సాహం, సేవ ద్వారా ప్రత్యక్షఫల ప్రాప్తి యొక్క ఉత్సాహం - ఈ రెండు ఉత్సాహాలు ప్రతి సెకను, ప్రతి రోజు ఉత్సవంగా అనుభవం చేయిస్తాయి. ప్రపంచం వారు విశేషంగా ఉత్సవం రోజునే ఉత్సాహాన్ని అనుభవం చేసుకుంటారు కానీ బ్రాహ్మణాత్మలకు సంగమయుగమే ఉత్సవయుగం. ప్రతి రోజు క్రొత్త ఉత్సాహం, ఉల్లాసం స్వతహాగానే అనుభవం అవుతూ ఉంటాయి. అందువలనే సంగమయుగం యొక్క ప్రతి రోజూ సంతోషం యొక్క ఆహారం తింటూ, బాబా ద్వారా లభించిన అనేక ప్రాప్తుల యొక్క గుణాలను పాడుతూ డబల్ లైట్ అయ్యి సదా ఉత్సాహంలో నాట్యం చేస్తూ ఉంటారు.

ఉత్సవంలో ఏమి చేస్తారు? తింటూ ఉంటారు, పాడుతూ ఉంటారు మరియు నాట్యం చేస్తారు. ఇప్పుడు విదేశాల్లో విశేషంగా క్రిస్‌మస్ జరుపుకోవడానికి తయారీలు చేస్తున్నారు. తినటం, పాడటం, బాజాలు మ్రోగించటం, నాట్యం చేయటం - ఇదే చేస్తారు కదా! మరియు అందరూ కలుసుకుంటారు. మీరు ప్రతి రోజు ఏమి చేస్తున్నారు? అమృతవేళ నుండి రాత్రి వరకు ఇదే పని చేస్తున్నారు కదా! సేవ కూడా చేస్తున్నారు, సేవ అంటే జ్ఞాననృత్యం చేస్తున్నారు. బాప్‌దాదా యొక్క గుణాల యొక్క పాట ఆత్మలకి వినిపిస్తున్నారు! అంటే రోజూ ఉత్సవం జరుపుకుంటున్నారు కదా! సత్యమైన బ్రాహ్మణులు ఈ కార్యం చేయకుండా ఒక రోజు కూడా ఉండరు. సంగమయుగం

Created by Universal Document Converter

యొక్క ప్రతి రోజు ఉత్సాహంతో నిండిన ఉత్సవం యొక్క రోజు. వారైతే ఒకటి, రెండు రోజులు జరుపుకుంటారు. కానీ బాప్‌దాదా సదా కాలికంగా సంపన్నంగా మరియు సదా నిండుగా అయ్యే విధంగా బ్రాహ్మణపిల్లలను శ్రేష్టంగా చేస్తున్నారు, మరియు స్వర్ణిమ బహుమతి ఇస్తున్నారు. వారు ఈరోజు క్రిస్‌మస్ తాత వచ్చి బహుమతులు ఇస్తాడు అని క్రిస్‌మస్ రోజు కోసం ఎదురుచూస్తున్నారు. వారు క్రిస్‌మస్ తాతను జ్ఞాపకం చేస్తారు మరియు మీరు కిస్‌మస్ సమానంగా మధురంగా తయారుచేసే బాబాని జ్ఞాపకం చేస్తున్నారు. 21 జన్మల వరకు ఉండే బహుమతులు లభిస్తున్నాయి. ఆ వినాశీకానుక అయితే కొద్ది సమయం తర్వాత సమాప్తి అయిపోతుంది. ఈ అవినాశి కానుక అనేక జన్మలు మీ వెంట ఉంటుంది. వారు క్రిస్‌మస్ చెట్టుని అలంకరిస్తారు. బాప్‌దాదా ఈ బేహద్ ప్రపంచం యొక్క వృక్షంలో మెరుస్తున్న సితారలకు, సంగమయుగీ శ్రేష్ట సితారలకు, అవినాశి లైట్, మైట్ స్వరూపంలో స్థితులయ్యే అనుభవం చేయిస్తున్నారు. వారు కూడా నక్షత్రాలనే అలంకరిస్తారు. మీ మెరుస్తున్న నక్షత్రాలకు స్మృతిచిహ్నంగానే స్థూలంగా మెరిసే  లైట్స్ రూపంలో చూపిస్తున్నారు. లైట్స్‌తో అలంకరిస్తారు లేదా పువ్వులతో అలంకరిస్తారు, ఇది ఎవరి స్మృతిచిహ్నం? ఆత్మిక సువాసన కల్గిన పువ్వులైన మీ బ్రాహ్మణాత్మల స్మృతిచిహ్నమే. ఈ అన్ని ఉత్సవాలు (పండుగలు) మీ సంగమయుగీ బ్రాహ్మణుల ఉత్సాహంతో నిండిన ఉత్సవాలకు స్మృతిచిహ్నం. సంగమయుగీ కల్పవృక్షంలో మెరిసే సితారలు, ఆత్మిక గులాబీలు  బ్రాహ్మణాత్మలైన మీరే, మీ స్మృతిచిహ్నం మీరే చూసుకుంటున్నారు. అవినాశి బాబా ద్వారా అవినాశి రత్నాలుగా అవుతున్నారు, అందువలనే అంతిమ జన్మవరకు మీ స్మృతిచిహ్నాన్ని చూసుకుంటున్నారు. డబల్‌రూపం యొక్క స్మృతిచిహ్నం చూస్తున్నారు. రకరకాలైన రూపాల ద్వారా, రకరకాలైన పద్ధతుల ద్వారా సంగమయుగీ స్మృతిచిహ్నాన్ని చూస్తున్నారు మరియు రెండు, భవిష్య దేవతాపదవి యొక్క స్మృతిచిహ్నాన్ని కూడా చూస్తున్నారు. కేవలం మీ రూపం యొక్క స్మృతిచిహ్నమే కాదు శ్రేష్టాత్మలైన మీ యొక్క శ్రేష్ట కర్మలకు కూడా స్మృతిచిహ్నం ఉంది. బాబా మరియు పిల్లల యొక్క చరిత్రకి కూడా స్మృతిచిహ్నం ఉంది. కనుక మీ స్మృతిచిహ్నం చూసి ప్రతి కల్పం మేము ఈవిధమైన విశేషాత్మలుగా అవుతున్నాము అని సహజంగా స్మృతి వస్తుందా! ఇంతకు ముందు అలా ఉండేవారు, అలా అవుతున్నారు మరియు ఇక ముందు కూడా  అవుతారు.

బాప్‌దాదా సదా స్మృతిలో ఉండేవారి స్మృతిచిహ్నం చూసి సంతోషిస్తున్నారు. స్మృతిలో ఉండేవారికే స్మృతిచిహ్నం ఉంది.  స్మృతి యొక్క మహత్వం స్మృతిచిహ్న రూపంలో చూస్తున్నారు. డబల్ విదేశీ పిల్లలకు తమ యొక్క స్మృతిచిహ్నం చూసి సంతోషంగా ఉంటుంది కదా! బాప్‌దాదాకి డబల్ విదేశీయులని చూసి డబల్ సంతోషం ఉంటుంది. ఎందుకు? కోనకోనలో కల్పపూర్వం వేరైపోయిన, విడిపోయిన పిల్లలు దొరికారు అని. పోగొట్టుకున్న వస్తువు మరలా దొరికితే సంతోషంగా ఉంటుంది కదా! బాబా దేశ, విదేశ పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. డబల్ విదేశీ పిల్లలు రకరకాలైన ధర్మాలలో ఉంటూ, రకరకాలైన  విధి, విధానాల పరదాలో ఉంటూ కూడా ఈ పరదాను సహజంగా సమాప్తి చేసే బాబా వారిగా అయ్యారు. ఈ పరదాను తొలగించుకునే విశేషత వారిలో ఉంది. పరదా లోపల ఉంటూ కూడా బాబాని తెలుసుకునే విశేషత డబల్ విదేశీయులకు ఉంది. కనుక డబల్ సంతోషం ఉంది కదా! డబల్‌విదేశీ పిల్లల యొక్క నిశ్చయం మరియు నషా అలౌకికమైనది. బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న డబల్‌విదేశీ పిల్లలతో

Created by Universal Document Converter

విశేషంగా సదా ఉత్సాహంలో ఉండే, ప్రతిరోజు ఉత్సవం జరుపుకునే, ప్రతి రోజు వరదాత బాబా ద్వారా విశేషంగా వరదానం లేదా విశేష ఆశీర్వాదాలు తీసుకునే వజ్రతుల్య కానుక విశాల హృదయంతో ఈ పెద్దరోజున ఇస్తున్నారు.సదా ఉత్సాహంతో నిండిన జీవితభవ, సదా సహజంగా ఎగిరేకళ యొక్క అనుభవీ శ్రేష్టజీవనభవ. మంచిది.

ఈరోజు వతనంలో బాప్‌దాదా మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. ఆ మూడు రకాలు ఎవరు? 1.వర్ణన చేసేవారు 2.మననం చేసేవారు 3.అనుభవంలో లీనమయ్యేవారు. దేశ, విదేశీ పిల్లలందరిలో ఈ మూడు రకాలైన పిల్లలను చూసారు, వర్ణన చేసే బ్రాహ్మణులను చాలా మందిని చూసారు. మననం చేసేవారిని మధ్య సంఖ్యలో చూసారు, అనుభవంలో లీనమయ్యేవారిని వారి కంటే తక్కువ సంఖ్యలో చూసారు. వర్ణన చేయటం చాలా సహజం, ఎందుకంటే 63 జన్మల సంస్కారం. ఒకటి, వినటం మరియు రెండు, ఏదైతే విన్నారో దానిని వర్ణన చేయటం, ఇదైతే చేస్తూ వచ్చారు.భక్తిమార్గం అంటేనే వినటం లేదా కీర్తనల ద్వారా, ప్రార్ధనల ద్వారా వర్ణన చేయటం వెనువెంట దేహాభిమానంలోకి వచ్చేసిన కారణంగా వ్యర్ధం మాట్లాడటం అనేది వక్కా సంస్కారంగా ఉంది. ఎక్కడ వ్యర్ధమాటలు ఉంటాయో అక్కడ విస్తారం స్వతహాగానే ఉంటుంది. స్వచింతన అంతర్ముఖీగా చేస్తుంది, పరచింతన వర్ణన చేసే విస్తారంలోకి తీసుకు వస్తుంది. ఈ వర్ణన చేసే సంస్కారం అనేక జన్మల నుండి ఉన్న కారణంగా బ్రాహ్మణజీవితంలో కూడా అజ్ఞానం నుండి జ్ఞానంలోకి వచ్చారు కనుక జ్ఞానాన్ని వర్ణన చేయటంలో చాలా తెలివైనవారు అయిపోతున్నారు. వర్ణన చేసేవారు వర్ణన చేసినంతసేపు సంతోషం మరియు శక్తిని అనుభవం చేసుకుంటారు కానీ సదాకాలికంగా కాదు.నోటి ద్వారా జ్ఞానదాత యొక్క జ్ఞానం వర్ణన చేస్తున్న కారణంగా జ్ఞానానికి ప్రత్యక్షఫలంగా శక్తి మరియు సంతోషం ప్రాప్తిస్తాయి కానీ శక్తిశాలి స్వరూపం, సదా సంతోషస్వరూపంగా కాలేరు. అయినప్పటికీ ఇవి జ్ఞానరత్నాలు మరియు డైరెక్ట్ భగవానువాచ (స్వయంగా పరమాత్మ తెలియచేసినవి) కనుక శక్తిననుసరించి ప్రాప్తిస్వరూపంగా అవుతున్నారు.

మననం చేసేవారు ఏదైతే వింటారో దానిని మననం చేసి స్వయం కూడా ప్రతి జ్ఞానపాయింట్ యొక్క స్వరూపంగా అవుతారు. మననం చేసేవారు స్వతహాగానే గుణస్వరూపంగా, శక్తిస్వరూపంగా, జ్ఞానస్వరూపంగా మరియు స్మృతిస్వరూపంగా అవుతారు. ఎందుకంటే మననం చేయటం అంటే బుద్ధి ద్వారా భోజనాన్ని అరిగించుకోవటం.ఎలా అయితే స్థూలభోజనం కూడా అరగకపోతే శక్తిగా తయారవ్వదు. కేవలం నోటి యొక్క రుచి వరకే ఉండిపోతుంది. అలాగే వర్ణన చేసేవారికి కూడా కేవలం జ్ఞానం నోటి యొక్క వర్ణన వరకు ఉండిపోతుంది కానీ మననం చేసేవారు బుద్ధి ద్వారా ధారణ చేసి శక్తిశాలిగా అవుతారు. మననశక్తితో ఉండేవారు అన్ని విషయాలలో శక్తిశాలి ఆత్మలుగా అవుతారు. మననం చేసేవారు సదా స్వచింతనలో బిజీగా ఉన్న కారణంగా మాయ యొక్క అనేక రకాలైన విఘ్నాల నుండి సహజంగా ముక్తి అవుతారు. ఎందుకంటే బుద్ధి బిజీగా ఉంటుంది. మాయ కూడా బిజీ చూసి తొలగిపోతుంది. రెండవ విషయం - మననం చేయటం ద్వారా శక్తిశాలిగా అయిన కారణంగా స్వస్థితి ఏ పరిస్థితిలో ఓడిపోదు. మననశక్తితో ఉన్నవారు అంతర్ముఖీగా, సదా సుఖీగా ఉంటారు.సమయానుసారం శక్తులను కార్యంలో ఉపయోగించే శక్తి ఉన్న కారణంగా ఎక్కడ శక్తి ఉంటుందో అక్కడ మాయ నుండి ముక్తులుగా ఉంటారు. ఇటువంటి పిల్లలు విజయీఆత్మల జాబితాలోకి వస్తారు.

Created by Universal Document Converter

మూడవ రకం పిల్లలు - సదా సర్వ అనుభవాలలో లీనమై ఉండేవారు. మననం చేయటమనేది రెండవస్థితి కానీ మననం చేస్తూ లీనమవ్వటమనేది మొదటిస్థితి. లీనమై ఉండేవారు స్వతహాగానే నిర్విఘ్నంగానే ఉంటారు కానీ దానికంటే ఉన్నతస్థితి అయిన విఘ్నవినాశక స్థితి వారికి ఉంటుంది అంటే స్వయం నిర్విఘ్నంగా అయ్యి ఇతరులకు కూడా విఘ్నవినాశకులుగా అయ్యే సహయోగం ఇస్తారు. అనుభవం అన్నింటికంటే ఉన్నతమైన అధికారం. అనుభవం యొక్క అధికారంతో బాబా సమానంగా మాస్టర్ సర్వశక్తివంతుని స్థితిని అనుభవం చేసుకుంటారు. లీనస్థితిలో ఉండేవారు తమ అనుభవం యొక్క ఆధారంతో ఇతరులను కూడా నిర్విఘ్నంగా తయారుచేసే ఉదాహరణగా అవుతారుఎందుకంటే బలహీన ఆత్మలు వారి యొక్క అనుభవాన్ని చూసి స్వయం కూడా ధైర్యం పెట్టుకుంటారు, ఉత్సాహంలోకి వస్తారు, మేము కూడా ఆవిధంగా అవ్వగలము అని. లీనమై ఉండే ఆత్మలు సహజంగా బాబా సమానంగా ఉన్న కారణంగా స్వతహాగానే బేహద్‌వైరాగ్యవృత్తి కలిగినవారిగా,బేహద్ సేవాధారిగా మరియు బేహద్ ప్రాప్తి యొక్క నషాలో ఉండేవారిగా అవుతారు. లీనమై ఉండే ఆత్మలు సదా కర్మాతీతంగా అంటే కర్మబంధనకు అతీతంగా మరియు సదా బాబాకి ప్రియంగా ఉంటారు.

మననం చేసే ఆత్మ సదా తృప్తి ఆత్మగా, సంతుష్ట ఆత్మగా, సంపూర్ణతకు అతి సమీప ఆత్మగా ఉంటుంది. సదా అనుభవం యొక్క అధికారం ఉన్న కారణంగా సహజయోగిగా, స్వతహాయోగిగా, శ్రేష్టజీవితాన్ని, అతీతమైన మరియు ప్రియమైన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. వారి నోటి నుండి వచ్చే మాటలు అనుభవీ మాటలు కనుక మనస్సులో నిండిపోతాయి మరియు వర్ణన చేసేవారి మాటలు బుద్ధి వరకు కూర్చుంటాయి. కనుక మొదటి స్థితి ఏమిటి? అనేది అర్థమైందా? మననం చేసేవారు విజయీగానే ఉంటారు కానీ సహజం మరియు సదా అనే విషయంలో తేడా వస్తుంది. లీనమై ఉండేవారు సదా బాబా స్మృతిలో ఇమిడిపోయి ఉంటారు. కనుక అనుభవాన్ని పెంచుకోండి కానీ మొదట వర్ణన నుండి మననంలోకి రండి. మననశక్తి లీనమయ్యేస్థితిని సహజంగా ప్రాప్తింపచేస్తుంది. మననం చేస్తూ ఉంటే స్వతహాగానే అనుభవం పెరుగుతూ ఉంటుంది. మననం చేసే అభ్యాసం చాలా అవసరం. మననశక్తితో ఉన్నవారు మరియు లీనమై ఉండేవారు సదా పూజ్యులుగా అవుతారు, వర్ణన చేసేవారు కేవలం మహిమాయోగ్యంగా అవుతారు. సదా మిమ్మల్ని మీరు మహిమాయోగ్యంగా మరియు పూజాయోగ్యంగా తయారుచేసుకోండి. అర్థమైందా?

ముగ్గురూ సేవాధారులే కానీ సేవాప్రభావమనేది నెంబర్‌వారీగా ఉంటుంది. నెంబర్‌వారీగా కాకూడదు, నెంబర్‌వన్‌గా అవ్వాలి. మంచిది.

**సదా తమని తాము డబల్ రాజ్యాధికారిగా, డబల్ కిరీటధారి శ్రేష్టాత్మగా అనుభవం చేసుకునేవారికి, సదా మననశక్తి ద్వారా లీనస్థితిని అనుభవం చేసుకునే వారికి, సదా బాబా సమానంగా అయ్యే అనుభవీలకు, మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి యొక్క అనుభవీ మూర్తులకు, సదా తమ యొక్క శక్తిశాలి పూజ్యస్థితిని పొందే నెంబర్‌వన్, సదా విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# నిశ్చయబుద్ధి విజయీరత్నాల యొక్క గుర్తులు .... 27-12-87

నిశ్చింతా చక్రవర్తిగా తయారు చేసేవారు, మాయా తుఫానులను దాటించే బాప్‌దాదా తన నిశ్చయబుద్ధి విజయీరత్నాలైన పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క నిశ్చయబుద్ధి విజయీరత్నాలైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క నిశ్చయం యొక్క గుర్తులు చూస్తున్నారు. నిశ్చయం యొక్క విశేష గుర్తులు - 1. ఎంత నిశ్చయమో అంతగా కర్మలో, వాణిలో ప్రతి సమయం ముఖంలో ఆత్మిక నషా కనిపిస్తుంది. 2. ప్రతి కర్మలో, ప్రతి సంకల్పంలో విజయం అనేది సహజంగా, ప్రత్యక్ష ఫలం రూపంలో అనుభవం అవుతుంది. శ్రమ రూపంలో కాదు; ప్రత్యక్ష ఫలంగా లేదా అధికార రూపంలో విజయం అనుభవం అవుతుంది. 3. తమ శ్రేష్ఠ భాగ్యం గురించి లేదా శ్రేష్ఠ జీవితం గురించి, బాబా మరియు పరివారం యొక్క సంబంధ సంపర్కాల ద్వారా ఒక శాతం కూడా సంశయం అనేది సంకల్పమాత్రంగా కూడా ఉండదు. 4. ప్రశ్నార్ధకాలు సమాప్తి అయిపోతాయి, బిందువై ప్రతి విషయంలో బిందువు పెట్టే వారిగా ఉంటారు. 5. నిశ్చయబుద్ధి అయిన వారు ప్రతి సమయం స్వయాన్ని నిశ్చింతా చక్రవర్తిగా సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకుంటారు అంటే మాటిమాటికి స్మృతిలోకి తీసుకురావలసిన శ్రమ చేయనవసరం లేదు. నేను చక్రవర్తిని అని చెప్పవలసిన శ్రమ కూడా చేయనవసరం లేదు, సదా స్థితి యొక్క శ్రేష్ఠ ఆసనం లేదా సింహాసనంపై స్థితులై ఉంటారు. లౌకిక జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవుతుంది. అది దుఃఖం అయినా లేదా సుఖం అయినా కానీ ఆ స్థితి యొక్క అనుభూతిలో స్వతహాగానే ఉంటారు. నేను సుఖిని లేదా నేను దుఃఖిని అని మాటిమాటికి శ్రమించనవసరం లేదు. నిశ్చింతా చక్రవర్తి స్థితి యొక్క అనుభవం స్వతహాగా మరియు సహజంగా ఉంటుంది. అజ్ఞాని జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవుతుంది కానీ శక్తిశాలి అలౌకిక బ్రాహ్మణ జీవితంలో పరిస్థితిని అనుసరించి స్థితి తయారవ్వదు; నిశ్చింతా చక్రవర్తి యొక్క స్థితి ద్వారా లేదా శ్రేష్ఠ స్థితి ద్వారా లేదా బాప్‌దాదా లభించిన జ్ఞానం యొక్క శక్తి లేదా ప్రకాశం ద్వారా లేదా స్మృతి శక్తి ద్వారా, దీనినే బాప్‌దాదా ద్వారా లభించిన జ్ఞాన యోగాల యొక్క వారసత్వం అని అంటారు, బ్రాహ్మణ జీవితంలో లభించిన ఈ వారసత్వం ద్వారా లేదా సద్గురువు యొక్క వరదానం ద్వారా లేదా భాగ్యవిధాత ద్వారా ప్రాప్తించిన శ్రేష్ఠ భాగ్యం ద్వారా స్థితి తయారవుతుంది. పరిస్థితి ఆధారంగా స్థితి ఉంటే శక్తిశాలి ఎవరు అయ్యారు? పరిస్థితి శక్తిశాలి అయిపోతుంది. పరిస్థితి ఆధారంగా స్థితి తయారు చేసుకునేవారు ఎప్పుడూ కూడా అచంచలంగా, స్థిరంగా ఉండలేరు. అజ్ఞాని జీవితంలో ఇప్పుడిప్పుడే చూస్తే సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు, ఇప్పుడిప్పుడే నిద్రపోతారు. అదేవిధంగా అలౌకిక జీవితంలో ఇటువంటి అలజడికర స్థితి ఉండదు. పరిస్థితి ఆధారంగా స్థితి తయారయ్యేవారిగా ఉండరు; మీ వారసత్వం లేదా వరదానం ఆధారంగా లేదా మీ శ్రేష్ఠ స్థితి ఆధారంగా పరిస్థితిని మార్చేవారిగా ఉంటారు. నిశ్చయబుద్ధి అయిన వారు ఈ కారణంగానే నిశ్చింతా చక్రవర్తులు. ఎందుకంటే ఏదైనా అప్రాప్తి లేదా లోటు ఉంటేనే చింత ఉంటుంది. సర్వ ప్రాప్తి స్వరూపులు, మాస్టర్ సర్వశక్తివంతులు అయితే ఇక ఏ విషయం గురించి చింత ఉంటుంది? 6. నిశ్చయబుద్ధి అనగా సదా బాబాకి బలిహారం అయిపోయేవారు. బలిహారం అనగా సర్వస్వ సమర్పణ, సర్వ

Created by Universal Document Converter

వంశ సహిత సమర్పణ. దేహాభిమానంలోకి తీసుకువచ్చే వికారాల యొక్క వంశం అయినా, దేహ సంబంధాల యొక్క వంశం అయినా, దేహం యొక్క వినాశి పదార్థాలపై కోరికల వంశం; సర్వ వంశం అనగా ఇవన్నీ వచ్చేస్తాయి. సర్వ వంశ సమర్పణ అనినా లేదా సర్వస్వ సమర్పణ అనినా ఒకటే. సమర్పణ అవ్వటం అంటే మధువనానికి వచ్చేసి ఉండిపోవటం లేదా సేవాకేంద్రాలకు వచ్చేయటం కాదు, సేవార్థం మిమ్మల్ని అర్పణ చేసుకుంటున్నారు కనుక ఇది కూడా ఒక మెట్టు కానీ సర్వ వంశ సహితంగా అర్పితం అయిపోవటం అనేది గమ్యం. ఒక మెట్టు ఎక్కేశారు కానీ గమ్యానికి చేరుకునే నిశ్చయబుద్ధి అయిన వారి గుర్తు – మూడు వంశ సహితంగా అర్పణ అవ్వటం. మూడు విషయాలు స్పష్టంగా తెలుసు కదా! వంశం ఎప్పుడు సమాప్తి అవుతుందంటే స్వప్నం లేదా సంకల్పమాత్రంగా కూడా అంశం లేనప్పుడు. అంశం ఉంటే వంశం అయిపోతుంది. అందువలన సర్వస్వ త్యాగి యొక్క పరిభాష చాలా గుహ్యం. ఇది కూడా మరలా ఎప్పుడైనా చెప్తాను. 7. నిశ్చయబుద్ధి అయిన వారు సదా నిశ్చింతగా ఉంటారు, ప్రతి విషయంలో విజయం ప్రాప్తిస్తుంది అనే నషాలో నిశ్చింతగా అనుభవం చేసుకుంటారు. నిశ్చయం, నిశ్చింత మరియు నిశ్చితం. వీటిని ప్రతి సమయం అనుభవం చేసుకుంటారు. 8. వారు సదా స్వయం కూడా నషాలో ఉంటారు మరియు వారి నషాని చూసి ఇతరులకు కూడా ఆత్మిక నషా అనుభవం అవుతుంది.

నిశ్చయబుద్ధి అయిన వారి యొక్క లేదా ఆత్మిక నషాలో ఉండేవారి గుర్తులు ఏవిధంగా ఉంటాయి? మొదటి విషయం – ఎంత శ్రేష్ట నషాయో అంత నిమిత్త భావం అనేది జీవితం యొక్క ప్రతి చరిత్రలో ఉంటుంది. నిమిత్త భావం యొక్క విశేషత కారణంగా నిర్మాన బుద్ధి కలిగి ఉంటారు. ఎంతగా నిర్మాన బుద్ధి ఉంటుందో అంతగా నిర్మాణం, నవనిర్మాణం అని అంటారు కదా అందువలన బుద్ధిపై ధ్యాస పెట్టాలి. వారి బుద్ధి నవ నిర్మాణం చేసేదిగా ఉంటుంది. కనుక నిర్మానంగా ఉంటారు మరియు నిర్మాణం కూడా అవుతుంది. ఈ విశేషతలు ఉన్నవారినే నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. నిమిత్తం – నిర్మానం – నిర్మాణం. నిశ్చయబుద్ధి అయిన వారి భాష ఏవిధంగా ఉంటుంది? నిశ్చయబుద్ధి అయిన వారి భాష మధురంగా ఉండటం అనేది సాధారణ విషయమే కానీ వారి మాటలో ఉదారత ఉంటుంది. ఉదారత అంటే సర్వాత్మలను ముందుకి తీసుకువెళ్ళాలనే ఉదారత. మొదట మీరు అంటారు; నేను – నేను అని అనరు. ఉదారత అనగా ఇతరులను ముందు పెట్టడం. బ్రహ్మాబాబా సదా జగదాంబను లేదా పిల్లలను ముందు పెట్టారు – నా కంటే ప్రవీణులు జగదాంబ లేదా ఈ పిల్లలు అని అనేవారు. ఇది ఉదారత యొక్క భాష. ఎక్కడ ఉదారత ఉంటుందో మరియు స్వయం ముందు ఉండాలనే భావన ఉండదో అక్కడ డ్రామానుసారం స్వతహాగానే మనస్సు కోరుకున్న ఫలం తప్పక లభిస్తుంది. స్వయం ఎంతగా కోరికంటే ఏమిటో తెలియని స్థితిలో (ఇచ్ఛా మాత్రం అవిద్యా) ఉంటారో అంతగా అటువంటి వారినే బాబా మరియు పరివారం మంచివారిగా, యోగ్యమైనవారిగా భావించి ముందు పెడతారు. ముందు మీరు అని మనస్సుతో అనేవారు వెనుక ఉండరు. మనస్సుతో ముందు మీరు అని అంటే సర్వుల ద్వారా ముందు మీరే ఉంటారు.కానీ కోరిక కలిగిన వారిగా ఉండకూడదు. నిశ్చయబుద్ధి అయిన వారి భాష ఉదారతతో ఉంటుంది, సంతుష్టత యొక్క భాష, సర్వుల కళ్యాణం యొక్క భాషగా ఉంటుంది. ఇటువంటి భాషలో మాట్లాడేవారినే నిశ్చయబుద్ధి విజయీ

Created by Universal Document Converter

అని అంటారు. అందరూ నిశ్చయబుద్ధియే కదా? ఎందుకంటే నిశ్చయమే పునాది. కానీ ఎప్పుడైతే పరిస్థితులు, మాయ, సంస్కారాలు, భిన్న భిన్న స్వభావాల యొక్క తుఫాను వస్తుందో అప్పుడే నిశ్చయం యొక్క పునాది ఎంత గట్టిగా ఉందో అర్థమవుతుంది. ఈ పాత ప్రపంచంలో రకరకాలైన తుఫానులు ఎలా అయితే వస్తాయో అదేవిధంగా ఇక్కడ కూడా రకరకాల తుఫానులు వస్తాయి. తుఫాను ఏమి చేస్తుంది? మొదట ఎగరేస్తుంది తర్వాత పడేస్తుంది. అదేవిధంగా ఈ తుఫాను కూడా మొదట తన వైపుకి ఆకర్షించుకుని బాగా ఎగరవేస్తుంది అంటే అల్పకాలిక నషాలోకి చాలా పైకి తీసుకువెళ్తుంది; ఎందుకంటే ఏ ప్రాప్తి లేకుండా నా వైపు ఆకర్షితం అవ్వరు అని మాయకి కూడా తెలుసు. అందువలన మొదట కృత్రిమ ప్రాప్తి ఆధారంగా ఎగరవేస్తుంది ఆ తర్వాత పడిపోయేకళలోకి క్రిందకి తీసుకు వచ్చేస్తుంది. చతురమైనది. కానీ నిశ్చయబుద్ధి అయిన వారి దృష్టి త్రినేత్రిగా ఉంటు ంది, మూడవ నేత్రంతో మూడు కాలాలను చూస్తారు అందువలన ఎప్పుడూ మోసపోరు. కనుక తుఫాను సమయంలోనే నిశ్చయానికి పరీక్ష ఉంటుంది. తుఫానులు పెద్ద పెద్ద పాత వృక్షాలను కూడా పెకిలించి వేస్తాయో అదేవిధంగా ఈ మాయా తుఫానులు కూడా నిశ్చయం యొక్క పునాదిని పెకిలించి వేయడానికి ప్రయత్నిస్తాయి. కానీ ఫలితంలో చూస్తే పెకలించబడేది తక్కువ కానీ చలించేది ఎక్కువగా ఉంది. కదలటం ద్వారా కూడా పునాది బలహీనపడుతుంది. ఇటువంటి సమయంలో మీ నిశ్చయం యొక్క పునాదిని పరిశీలించుకోండి. నిశ్చయం పక్కాగా ఉందా? అని మామూలుగా ఎవరినైనా అడిగితే ఏమంటారు? చాలా బాగా ఉపన్యసిస్తారు. ఇలా నిశ్చయంలో ఉండటం కూడా మంచిదే కానీ సమయానికి నిశ్చయం కదలుతుంది అంటే నిశ్చయం కదలటం అంటే జన్మ జన్మల ప్రాలబ్దం కదలటం. అందువలన తుఫానుల సమయంలో పరిశీలించుకోండి – అంటే ఎవరైనా హద్దులోని గౌరవ మర్యాదలు ఇవ్వకపోయినా లేదా వ్యర్థ సంకల్పాల రూపంలో మాయా తుఫాను వచ్చినా, ఏదైనా కోరిక పూర్తి కాకపోయినా ఇటువంటి సమయంలో కూడా నిశ్చయం ఉంటుందా? సమర్థ తండ్రి యొక్క సమర్థ ఆత్మను అనే స్మృతి ఉంటుందా లేక వ్యర్థం సమర్థంపై విజయం పొందుతుందా? ఒకవేళ వ్యర్థం విజయం పొందితే నిశ్చయం యొక్క పునాది కదులుతుంది కదా! అప్పుడు సమర్థ ఆత్మకి బదులు స్వయాన్ని బలహీన ఆత్మగా అనుభవం చేసుకుంటారు, మానసికంగా బలహీనం అయిపోతారు అందువలనే తుఫానులు వచ్చిన సమయంలో పరిశీలించుకోండి అని చెప్తున్నాను. హద్దులోని పేరు – గౌరవాలు, నేను అనే భావం ఆత్మిక గౌరవం నుండి క్రిందకి తీసుకువచ్చేస్తాయి. హద్దులోని ఏ కోరిక అయినా కానీ ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితి నుండి, నిశ్చయం నుండి క్రిందకి తీసుకువచ్చేస్తుంది. కనుక నిశ్చయం అంటే నేను శరీరాన్ని కాదు, ఆత్మను అని అనుకోవటం కాదు; నేను ఎటువంటి ఆత్మను? అనే నషా లేదా స్వమానం సమయానికి అనుభవం అవ్వాలి అటువంటి వారినే నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. ఏ పరీక్ష లేకుండా నేను పాస్‌విత్‌ఆనర్ అయిపోయాను అని అంటే ఎవరు ఒప్పుకుంటారు? సర్టిఫికెట్ కావాలి కదా? ఎవరు ఎంత పాస్ అయిపోయానా కానీ, డిగ్రీ తీసుకున్నా కానీ సర్టిఫికెట్ తీసుకోనంత వరకు దానికి విలువ ఉండదు కదా! పరీక్ష సమయంలో పరీక్షలో పాస్ అవ్వాలి, బాబా నుండి మరియు పరివారం నుండి సర్టిఫికెట్ తీసుకోవాలి అప్పుడే వారిని నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. అర్థమైందా? అందువలన పునాదిని కూడా పరిశీలించు కుంటూ ఉండండి. నిశ్చయబుద్ధి అయిన వారి విశేషతలు విన్నారు కదా! ఎటువంటి సమయమో

Created by Universal Document Converter

అటువంటి ఆత్మిక నషా జీవితంలో కనిపించాలి. కేవలం మీ మనస్సే సంతోషం అవ్వటం కాదు, ప్రజలు కూడా సంతోషపడాలి. అవును, వీరు నషాలో ఉండే ఆత్మ అని అందరూ అనుభవం చేసుకోవాలి. కేవలం మనస్సుకి ప్రియంగానే కాదు; లోక ప్రియంగా మరియు బాబాకి ప్రియంగా అవ్వాలి. అటువంటి వారినే విజయీ అని అంటారు. మంచిది.

నిశ్చయబుద్ధి విజయీరత్నాలందరికీ, నిశ్చింతా చక్రవర్తి పిల్లలకు, విజయం నిశ్చితం అనే నషాలో ఉండే ఆత్మలకు, తుఫానులన్నింటినీ దాటి తుఫానులను కానుకగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా అచంచలంగా, స్థిరంగా, ఏకీరస స్థితిలో స్థితులయ్యే వారికి, నిశ్చయబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రొత్త సంవత్సరం - బాబా సమానంగా అయ్యే సంవత్సరం ..... 31-12-87

సదా దిల్‌కుష్ మిఠాయి (మనస్సుని సంతోషం చేసే మిఠాయి) తినిపించే బాప్‌దాదా ఫరిస్తాగా అయ్యే పురుషార్థం చేసే పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ రోజు త్రిమూర్తి తండ్రి మూడు సంగమాలను చూస్తున్నారు. 1. బాబా మరియు పిల్లల యొక్క సంగమం 2. ఈ యుగమే సంగమయుగం. 3. ఈ సంవత్సరం యొక్క సంగమం. మూడు సంగమాలకు విశేషత ఉంది. ప్రతి సంగమం పరివర్తనకు ప్రేరణ ఇచ్చేది. సంగమయుగం విశ్వ పరివర్తనకు ప్రేరణ ఇస్తుంది. బాబా మరియు పిల్లల యొక్క సంగమం సర్వ శ్రేష్ఠ భాగ్యాన్ని మరియు సర్వశ్రేష్ఠ ప్రాప్తులను అనుభూతి చేయించేది.అలాగే సంవత్సరం యొక్క సంగమం నవీనతకు ప్రేరణ ఇచ్చేది. మూడు సంగమాలు చాలా గొప్పవి. ఈ రోజు దేశ విదేశీ పిల్లలందరూ విశేషంగా పాతప్రపంచం యొక్క క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా సాకారరూపధారి మరియు ఆకారీరూపధారి అయ్యి బుద్ధి యొక్క విమానం ద్వారా చేరుకున్న పిల్లలను చూస్తున్నారు, మరియు క్రొత్త సంవత్సరం జరుపుకునే వజ్రతుల్యమైన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే పిల్లలందరూ వజ్రతుల్యమైన జీవితాన్ని తయారు చేసుకుంటున్నారు. డబల్ హీరోలు అయ్యారు కదా! 1. బాబా యొక్క అమూల్య రత్నాలు, వజ్రతుల్యమైన హీరోలు. 2. హీరో పాత్ర అభినయించే హీరోలు. అందువలననే బాప్‌దాదా ప్రతి సెకను, ప్రతి సంకల్పం, ప్రతి జన్మ యొక్క అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు. శ్రేష్ఠాత్మలైన మీకు కేవలం ఈరోజే శుభాకాంక్షలు ఇచ్చుకునే రోజు కాదు కానీ ప్రతీ సమయం శ్రేష్ఠ భాగ్యం, శ్రేష్ఠ ప్రాప్తి లభిస్తున్న కారణంగా ప్రతి సమయం మీరు బాబాకి శుభా కాంక్షలు చెప్తున్నారు మరియు బాబా పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తూ ఎగిరే కళలోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రొత్త సంవత్సరంలో ఇదే విశేష నవీనత జీవితంలో అనుభవం చేసుకుంటూ ఉండండి-ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో బాబాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు, కానీ పరస్పరం సంబంధ,సంపర్కంలోకి బ్రాహ్మణ ఆత్మ వచ్చినా లేదా అజ్ఞానీ ఆత్మ వచ్చినా కానీ బాబా సమానంగా ప్రతీ సమయం ప్రతీ ఆత్మ పట్ల మనస్సు ద్వారా సంతోషం యొక్క శుభాకాంక్షలు లేదా అభినందనలు రావాలి. ఎవరు ఏవిధంగా ఉన్నా కానీ మీ సంతోషం

Created by Universal Document Converter

అటువంటి ఆత్మిక నషా జీవితంలో కనిపించాలి. కేవలం మీ మనస్సే సంతోషం అవ్వటం కాదు, ప్రజలు కూడా సంతోషపడాలి. అవును, వీరు నషాలో ఉండే ఆత్మ అని అందరూ అనుభవం చేసుకోవాలి. కేవలం మనస్సుకి ప్రియంగానే కాదు; లోక ప్రియంగా మరియు బాబాకి ప్రియంగా అవ్వాలి. అటువంటి వారినే విజయీ అని అంటారు. మంచిది.

**నిశ్చయబుద్ధి విజయీరత్నాలందరికీ, నిశ్చింతా చక్రవర్తి పిల్లలకు, విజయం నిశ్చితం అనే నషాలో ఉండే ఆత్మలకు, తుఫానులన్నింటినీ దాటి తుఫానులను కానుకగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా అచంచలంగా, స్థిరంగా, ఏకీరస స్థితిలో స్థితులయ్యే వారికి, నిశ్చయబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## క్రొత్త సంవత్సరం - బాబా సమానంగా అయ్యే సంవత్సరం ..... 31-12-87

**సదా దిల్‌కుష్ మిఠాయి (మనస్సుని సంతోషం చేసే మిఠాయి) తినిపించే బాప్‌దాదా ఫరిస్తాగా అయ్యే పురుషార్థం చేసే పిల్లలతో మాట్లాడుతున్నారు :-**

ఈ రోజు త్రిమూర్తి తండ్రి మూడు సంగమాలను చూస్తున్నారు. 1. బాబా మరియు పిల్లల యొక్క సంగమం 2. ఈ యుగమే సంగమయుగం. 3. ఈ సంవత్సరం యొక్క సంగమం. మూడు సంగమాలకు విశేషత ఉంది. ప్రతి సంగమం పరివర్తనకు ప్రేరణ ఇచ్చేది. సంగమయుగం విశ్వ పరివర్తనకు ప్రేరణ ఇస్తుంది. బాబా మరియు పిల్లల యొక్క సంగమం సర్వ శ్రేష్ట భాగ్యాన్ని మరియు సర్వశ్రేష్ట ప్రాప్తులను అనుభూతి చేయించేది.అలాగే సంవత్సరం యొక్క సంగమం నవీనతకు ప్రేరణ ఇచ్చేది. మూడు సంగమాలు చాలా గొప్పవి. ఈ రోజు దేశ విదేశీ పిల్లలందరూ విశేషంగా పాతప్రపంచం యొక్క క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా సాకారరూపధారి మరియు ఆకారీరూపధారి అయ్యి బుద్ధి యొక్క విమానం ద్వారా చేరుకున్న పిల్లలను చూస్తున్నారు, మరియు క్రొత్త సంవత్సరం జరుపుకునే వజ్రతుల్యమైన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే పిల్లలందరూ వజ్రతుల్యమైన జీవితాన్ని తయారు చేసుకుంటున్నారు. డబల్ హీరోలు అయ్యారు కదా! 1. బాబా యొక్క అమూల్య రత్నాలు, వజ్రతుల్యమైన హీరోలు. 2. హీరో పాత్ర అభినయించే హీరోలు. అందువలననే బాప్‌దాదా ప్రతి సెకను, ప్రతి సంకల్పం, ప్రతి జన్మ యొక్క అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు. శ్రేష్టాత్మలైన మీకు కేవలం ఈరోజే శుభాకాంక్షలు ఇచ్చుకునే రోజు కాదు కానీ ప్రతీ సమయం శ్రేష్ట భాగ్యం, శ్రేష్ట ప్రాప్తి లభిస్తున్న కారణంగా ప్రతి సమయం మీరు బాబాకి శుభా కాంక్షలు చెప్తున్నారు మరియు బాబా పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తూ ఎగిరే కళలోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రొత్త సంవత్సరంలో ఇదే విశేష నవీనత జీవితంలో అనుభవం చేసుకుంటూ ఉండండి-ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో బాబాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు, కానీ పరస్పరం సంబంధ,సంపర్కంలోకి బ్రాహ్మణ ఆత్మ వచ్చినా లేదా అజ్ఞానీ ఆత్మ వచ్చినా కానీ బాబా సమానంగా ప్రతీ సమయం ప్రతీ ఆత్మ పట్ల మనస్సు ద్వారా సంతోషం యొక్క శుభాకాంక్షలు లేదా అభినందనలు రావాలి. ఎవరు ఏవిధంగా ఉన్నా కానీ మీ సంతోషం

Created by Universal Document Converter

యొక్క శుభాకాంక్షలు వారికి కూడా సంతోషం యొక్క ప్రాప్తిని అనుభవం చేయించాలి. అభినందనలు ఇవ్వడమే సంతోషాన్ని ఇచ్చి, పుచ్చుకోవటం. ఎవరికైనా ఎవరైనా సంతోష సమయంలోనే శుభాకాంక్షలు ఇస్తారు, దు:ఖ సమయంలో శుభాకాంక్షలు ఇవ్వరు. ప్రతి ఆత్మను చూసి సంతోషించడం లేదా సంతోషం ఇవ్వడం ఇవే మనస్సు యొక్క శుభాకాంక్షలు లేదా అభినందనలు. భలే ఇతరాత్మ ఏవిధంగా వ్యవహరించినా కానీ బాప్‌దాదా నుండి ప్రతి సమయం శుభాకాంక్షలు తీసుకునే మీరు సదా ప్రతి ఒక్కరికి సంతోషాన్ని ఇవ్వండి. వారు ముళ్ళు ఇచ్చినా కానీ మీరు ఆత్మిక గులాబి ఇవ్వండి. వారు దు:ఖం ఇచ్చినా కానీ సుఖదాత పిల్లలైన మీరు సుఖాన్ని ఇవ్వండి. అజ్ఞానికి అజ్ఞాని అవ్వకండి. సంస్కార, స్వభావాలకు వశమైన ఆత్మలకు మీరు వశీభూతులు కావద్దు.

శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క ప్రతీ సంకల్పంలో సర్వులకళ్యాణం యొక్క, శ్రేష్ట పరివర్తన యొక్క, వశీభూతుల నుండి స్వతంత్రంగా తయారు చేసే మనస్సు యొక్క ఆశీర్వాదాలు, లేదా సంతోషం యొక్క శుభాకాంక్షలు సదా స్వతహాగా కనిపించాలి. ఎందుకంటే మీరందరూ దాత అంటూ దేవత అంటే ఇచ్చేవారు. కనుక ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా సంతోషం యొక్క శుభాకాంక్షలు ఇస్తూ ఉండండి, కేవలం ఈ రోజు లేక రేపు నడుస్తూ , తిరుగుతూ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు అని చెప్పుకొని క్రొత్త సంవత్సరం ప్రారంభించటం కాదు. భలే, చెప్పుకోవాలి కానీ మనస్సుతో చెప్పాలి. కానీ సంవత్సరమంతా చెప్పాలి, కేవలం ఈ రెండు రోజులు కాదు. ఒకవేళ ఏ ఆత్మకైనా మనస్సుతో శుభాకాంక్షలు చెప్తే ఆ ఆత్మ మనస్సు యొక్క శుభాకాంక్షలు తీసుకుని సంతోషం అయిపోవాలి. ప్రతి సమయం దిల్‌కుష్ మిఠాయి పంచిపెడుతూ ఉండాలి. కేవలం ఒక రోజు మిఠాయి తినటం లేదా తినిపించటం కాదు. ఈరోజు నోటితో తినే మిఠాయిలు ఎన్ని కావాలంటే అన్ని తినండి, అందరికీ పెట్టండి కానీ అదేవిధంగా ప్రతి ఒక్కరికీ మనస్సుతో దిల్‌కుష్ మిఠాయి తినిపిస్తూ ఉంటే ఎంత సంతోషంగా ఉంటుంది! ఆ స్థూల మిఠాయిలు తినడానికి బయపడతారు కానీ ఈ దిల్‌కుష్ మిఠాయిలు ఎన్ని కావాలంటే అన్ని తినవచ్చు మరియు తినిపించవచ్చు.వీటి ద్వారా ఎటువంటి అనారోగ్యం రాదు.ఎందుకంటే బాప్‌దాదా పిల్లలను సమానంగా తయారుచేస్తున్నారు.కనుక విశేషంగా ఈ సంవత్సరంలో బాబా సమానంగా అయ్యే విశేషత విశ్వం ముందు మరియు బ్రాహ్మణ పరివారం ముందు చూపించండి. ప్రతి ఒక్క ఆత్మ " బాబా " అంటూ మధురత మరియు సంతోషాన్ని అనుభవం చేసుకుంటుంది. " ఓహో బాబా " అనగానే నోరు మధురంగా అవుతుంది. ఎందుకంటే ప్రాప్తి లభిస్తుంది. అదే విధంగా ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ మరొక బ్రాహ్మణాత్మ పేరు వినగానే సంతోషం అయిపోవాలి. ఎందుకంటే బాబా సమానంగా మీరందరూ కూడా బాబా ద్వారా లభించిన విశేషతల ద్వారా పరస్పరం ఇచ్చి, పుచ్చుకోవటం చేస్తున్నారు, పరస్పరం ఒకరికొకరు సహయోగిగా, తోడుగా అయ్యి ఉన్నతిని పొందుతున్నారు. భలే ఎవరినైనా కార్యానికి తోడుగా చేసుకోండి కానీ జీవితానికి తోడుగా మాత్రం చేసుకోకండి. ప్రతి ఒక్క ఆత్మ తమ విశేషతల ద్వారా పరస్పరం సంతోషం ఇచ్చి పుచ్చుకుంటూ ఉంటారు మరియు ఇక ముందు కూడా ఇచ్చుకుంటూ ఉండాలి. ఎలా అయితే బాబాని స్మృతి చేస్తూ సంతోషంలో నాట్యం చేస్తున్నారో అదే విధంగా ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ మరొక బ్రాహ్మణాత్మను జ్ఞాపకం చేసినప్పుడు ఆత్మిక సంతోషాన్ని అనుభవం చేసుకోవాలి, హృద్దు యొక్క

Created by Universal Document Converter

సంతోషం కాదు. బాబా యొక్క సర్వప్రాప్తులకు సాకారనిమిత్త రూపంగా అనుభవం చేసుకోవాలి. దీనినే ప్రతి సంకల్పంలో మరియు ప్రతి సమయంఒకరికొకరు శుభాకాంక్షలు ఇచ్చుకోవటం అంటారు. అందరి లక్ష్యం ఒక్కటే, బాబా సమానంగా అవ్వాలి అని. ఎందుకంటే సమానంగా అవ్వకుండా బాబా వెంట స్వీట్‌హోమ్‌కి (మధురమైన ఇంటికి) వెళ్ళలేరు మరియు బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి రాలేరు. ఎవరైతే బాప్‌దాదా వెంట ఇంటికి వెళ్తారో వారే బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి వస్తారు. పై నుండి క్రిందకి వస్తారు కదా! కేవలం వెంట వెళ్ళడమే కాదు, వెంట వస్తారు కూడా. బ్రహ్మాబాబాతోనే పూజ్యులుగా కూడా అవుతారు మరియు పూజారులుగా కూడా బ్రహ్మాబాబాతోనే అవుతారు అంటే చాలా జన్మలు తోడుగా ఉంటారు కానీ దానికి ఆధారం ఈ సమయంలో సమానంగా అయ్యి వెంట వెళ్ళాలి.

ఈ సంవత్సరం యొక్క విశేషత చూడండి - నెంబర్ కూడా 8,8. 8కి ఎంత మహిమ ఉంది! ఒకవేళ మీ పూజ్యరూపాన్ని చూసినా కానీ అష్టభుజధారి, అష్టశక్తులు వీటికే స్మృతిచిహ్నాలు ఉన్నాయి. అష్టరత్నాలు, అష్టరాజధానులు ఇలా 8కి రకరకాల రూపాల ద్వారా మహిమ ఉంది. అందువలన ఈ సంవత్సరాన్ని విశేషంగా బాబా సమానంగా అయ్యే దృఢసంకల్పం యొక్క సంవత్సరం జరుపుకోండి. ఏ కర్మ చేసినా బాబా సమానంగా చేయండి. ఏ సంకల్పం చేసినా, మాటలు మాట్లాడినా, సంబంధ, సంపర్కంలోకి వచ్చినా కానీ బాబా సమానంగా ఉండండి. బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అయితే సహజం కదా! ఎందుకంటే సాకారంగా ఉన్నారు. బ్రహ్మాబాబా 84 జన్మలు తీసుకున్న ఆత్మ. పూజ్యులుగా అవ్వటంలో మరియు పూజారీగా అవ్వటంలో అన్నింటిలో అనుభవీ ఆత్మ. బ్రహ్మాబాబా పాత ప్రపంచం యొక్క, పాత సంస్కారాల యొక్క, పాత కర్మలఖాతా యొక్క, సంఘటనలో నడవటం మరియు నడిపించటం - అన్ని విషయాలలో అనుభవీ. అనుభవీని అనుసరించడం కష్టం అనిపించదు. మరియు బాబా కూడా చెప్తున్నారు - బ్రహ్మాబాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేయండి అని. క్రొత్త మార్గమేమీ కనిపెట్టకండి. ప్రతి అడుగుపై అడుగు వేయాలి. బ్రహ్మాబాబాని కాపీ చేయండి. ఈ తెలివైతే ఉంది కదా! ఎందుకంటే బాబా మరియు దాదా ఇద్దరూ మిమ్మల్ని వెంట తీసుకువెళ్ళడానికి ఆగారు. నిరాకారి బాబా పరంధామనివాసీయే కానీ సంగమయుగంలో సాకారపాత్ర అభినయించాల్సి వస్తుంది కదా! అందువలనే ఈ కల్పంలో మీ పాత్ర పూర్తి అయిపోయిన తర్వాత బాప్‌దాదాల ఇద్దరి పాత్ర కూడా పూర్తయిపోతుంది. మరలా కల్పం పునరావృత్తం అవుతుంది. అందువలనే నిరాకారి బాబా కూడా పిల్లలైన మీ పాత్రతో బంధీ అయ్యి ఉన్నారు. ఇది శుద్ధ బంధన కానీ పాత్ర యొక్క బంధన అయితే ఉంది కదా! కానీ ఇది స్నేహబంధన, సేవాబంధన ... కానీ మధురమైనబంధన. కర్మభోగంతో కూడిన బంధన కాదు.

ఈ క్రొత్త సంవత్సరం సదా శుభాకాంక్షల సంవత్సరం, సదా బాబా సమానంగా అయ్యే సంవత్సరం, బ్రహ్మాబాబాని అనుసరించే సంవత్సరం, బాబాతో పాటు శాంతిధామంలో మరియు రాజధానిలో వెంట ఉండే వరదానం పొందే సంవత్సరం. ఎందుకంటే ఇప్పటి నుండి సదా వెంట ఉంటున్నారు. ఇప్పుడు తోడుగా ఉండటం అంటే సదా వెంట ఉండే వరదానం పొందటం. లేకపోతే పెళ్ళికొడుకు యొక్క సమీప సంబధీకులకు బదులు దూర సంబంధీకులుగా అవుతారు. అప్పుడప్పుడు కలుసుకుంటూ ఉంటారు. అప్పుడప్పుడు కలుసుకునే వారు కారు కదా! మొదటి

Created by Universal Document Converter

జన్మలో మొదటి రాజ్యసుఖం మరియు మొదటి నెంబర్ యొక్క రాజ్యాధికారి, విశ్వమహారాజు, విశ్వమహారాణి యొక్క ఉన్నతమైన కుటుంబీకుల మెరుపు అతీతంగా ఉంటుంది. రెండవ నెంబర్ విశ్వ మహారాజు, మహారాణీ యొక్క ఉన్నతమైన కుటుంబంలోకి వచ్చినా కానీ మొదటిస్థితికి మరియు రెండవస్థితికి చాలా తేడా ఉంటుంది. ఒక జన్మకి కూడా తేడా ఉంటుంది. దీనిని కూడా తోడు అనరు. ఏదైనా వస్తువుని ఒకసారి ఉపయోగించినా కానీ వాడిన వస్తువు అనే అంటారు కదా! క్రొత్తది అని అయితే అనరు కదా! వెంట వెళ్ళాలి, వెంట రావాలి, వెనువెంట మొదటి జన్మ యొక్క రాజ్యభాగ్యం యొక్క ఉన్నతకుటుంబీకులుగా అవ్వాలి. దీనినే సమానంగా అవ్వటం అంటారు. కనుక ఏమి చేయాలి? సమానంగా అవ్వాలా లేదా పెళ్ళికొడుకు యొక్క సంబంధీకులుగా అవ్వాలా?

బాప్‌దాదా అజ్ఞాని మరియు జ్ఞానీ ఆత్మలలో ఒక తేడాను చూస్తున్నారు. అది కూడా ఒక దృశ్యం రూపంలో చూస్తున్నారు. బాబా పిల్లలు ఎలా ఉన్నారు మరియు అజ్ఞానీ ఆత్మలు ఎలా ఉన్నారు? ఈ రోజుల్లో వికారీ ఆత్మలు ఏవిధంగా అయిపోయారు? ఈరోజుల్లో ఫ్యాకర్టీలలో లేదా ఎక్కడైనా మంట మండుతూ ఉంటే ఆ పొగ పోవడానికి పొగగొట్టం తయారు చేస్తారు కదా! దాని ద్వారా పొగ బయటికి వచ్చేస్తూ ఉంటుంది మరియు సదా ఖాళీ అయిపోతూ ఉంటుంది. అదేవిధంగా ఈరోజుల్లో మానవులు వికారీ అయిపోయారు కనుక, ఏదోక వికారానికి వశమై సంకల్పం ద్వారా, మాట ద్వారా ఈర్ష్య, అసూయ లేదా ఏదోక వికారీగుణం యొక్క పొగను వదులుతున్నారు. కళ్ళ నుండి కూడా వికారాల యొక్క పొగ వస్తూ ఉంటుంది మరియు జ్ఞానీ పిల్లల యొక్క ప్రతి మాట ద్వారా లేదా సంకల్పం ద్వారా, ఫరిస్తాస్థితి ద్వారా ఆశీర్వాదాలు వస్తూ ఉంటాయి. వారిది వికారాల అగ్ని యొక్క పొగ మరియు జ్ఞానీఆత్మల ఫరిస్తారూపం ద్వారా ఆశీర్వాదాలు వస్తాయి. ఎప్పుడూ కూడా సంకల్పంలో అయినా వికారానికి వశం అయ్యి, వికారాల పొగను వ్యాపింపచేయకూడదు. సదా ఆశీర్వాదాలు రావాలి. కనుక పరిశీలించుకోండి, ఆశీర్వాదాలకి బదులు పొగ రావటంలేదు కదా? అని. ఫరిస్తాయే ఆశీర్వాదాల స్వరూపం. ఎప్పుడైనా ఆవిధమైన సంకల్పం లేదా మాట వస్తే ఈ దృశ్యం ఎదురుగా తెచ్చుకోండి – నేను ఏవిధంగా అయిపోయాను, ఫరిస్తా స్వరూపం నుండి మారిపోలేదు కదా? వ్యర్ధసంకల్పాలు కూడా పొగ, వికారలనేవి మండుతున్న అగ్ని యొక్క పొగలు. వ్యర్ధసంకల్పాలనేవి సగం మండుతున్న అగ్ని యొక్క పొగలు. పూర్తి మంట లేకపోయినా కానీ పొగ వస్తుంది కదా! ఫరిస్తా రూపం ద్వారా సదా ఆశీర్వాదాలు వస్తూ ఉండాలి. వీరినే మాస్టర్ దయాసాగరుడు, మాస్టర్ కృపాసాగరులు అంటారు. ఇప్పుడు ఈ పాత్ర అభినయించండి. మీపై మీరు దయ చూపించుకోండి మరియు ఇతరులపై దయ చూపించండి. ఏది చూసినా, ఏది విన్నా – వర్ణన చేయకండి, ఆలోచించకండి. వ్యర్ధం చూడకుండా, ఆలోచించకుండా ఉండటమే మీపై మీరు దయ చూపించుకోవటం. మరియు ఎవరైతే వ్యర్ధం చేసారో మరియు చెప్పారో వారిపైన కూడా దయ పెట్టుకోండి, కృప పెట్టుకోండి అంటే వ్యర్ధం విన్నారు లేదా చూసారో వారిపై కూడా శుభ భావన, శుభకామన యొక్క దయ చూపించండి. చేతితో వరదానం ఇవ్వక్కర్లేదు కానీ వాటిని మనస్సులో ఉంచుకోకూడదు ఇదే ఆ ఆత్మ పట్ల దయ చూపించటం. ఒకవేళ ఏవైనా వ్యర్ధవిషయాలు చూస్తున్నారు, వింటున్నారు లేదా వర్ణన చేస్తున్నారు అంటే వ్యర్ధబీజం యొక్క వృక్షాన్ని పెంచుతున్నారు. వాయుమండలంలో వ్యాపింపచేస్తున్నారు ఇదే వృక్షంగా అవుతుంది. ఎందుకంటే ఏదైనా చెడు విషయాలు విన్నా, చూస్తే

Created by Universal Document Converter

అది వారి ఒక్కరి మనస్సులోనే పెట్టుకోరు ఇతరులకి తప్పకుండా వినిపిస్తారు, వర్ణన చేస్తారు. ఒకరి నుండి ఒకరికి చేరటం ద్వారా ఏమౌతుంది? ఒకరి ద్వారా అనేకమందికి వ్యాపిస్తుంది. మరియు ఎప్పుడైతే ఇలా ఒకరి నుండి మరొకరికి, ఇలా వ్యాపించడం ద్వారా మాల తయారవుతుంది మరియు ఎవరైతే చేసారో వారు ఆ వ్యర్థాన్ని స్పష్టం చేయడానికి మొండితనంలోకి వచ్చేస్తారు. అంటే ఇలా చేయటం ఆ్వరా వాతావరణంలో ఏమి వ్యాపింపచేస్తారు? వ్యర్థం అనే పొగ వ్యాపింపచేసారు కదా! ఇవి ఆశీర్వాదాలు అయ్యాయా లేక పొగ అయ్యిందా? అందువలన వ్యర్థం చూస్తూ, వింటూ స్నేహం ద్వారా శుభభావన ద్వారా మార్చుకోండి. విస్తారం చేయకండి. దీనినే ఇతరులపై దయ చూపించడం, కృప చూపించడం, అంటే ఆశీర్వాదాలు ఇవ్వడం అంటారు. సమానంగా అయ్యి వెంట వెళ్ళేటందుకు మరియు వెంట ఉండడానికి తయారవ్వండి. ఇప్పుడు ఇక్కడ ఉండటమే మంచిది అని అనుకోవటంలేదు కదా? వెంట వెళ్ళడానికి ఇప్పుడింకా తయారుకాలేదు కనుక కొద్దిగా ఆగుదాం అనుకోవటంలేదు కదా? ఆగుదామనుకుంటున్నారా? ఒకవేళ ఆగాలనుకుంటే బాబా సమానంగా అయ్యి ఆగండి. మీరు ఎవరెడీ కదా? సేవ గురించి ఆగటం లేదా డ్రామా ఆపటం అనేది వేరే విషయం కానీ మేము తయారవ్వలేదు కనుక ఆగాలి అని అనుకోకండి. కర్మబంధనకి వశం అయ్యి ఆగిపోకండి. కర్మలఖాతా యొక్క పుస్తకం స్వచ్ఛంగా, మరియు స్పష్టంగా ఉండాలి.

**నలువైపుల ఉన్న పిల్లలందరికీ క్రొత్త సంవత్సరం యొక్క మహానత ద్వారా మహాన్‌గా అయ్యే శుభాకాంక్షలు సదా వెంట ఉండాలి. ధైర్యంతో ఉండే పిల్లలకు, బ్రహ్మాబాబాని అనుసరించే పిల్లలకు, సదా ఒకరికొకరు దిల్‌కుష్ మిఠాయి తినిపించుకునేవారికి, సదా ఫరిస్తాగా అయ్యి ఆశీర్వాదాలు ఇచ్చేవారికి, ఈవిధంగా బాబా సమానమైన దయాసాగరులు, కృపాసాగరులైన పిల్లలకు సమానంగా అయ్యే శుభాకాంక్షలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter